శ్రీరామచంద్రాయనమః.

శ్రీ కృష్ణ లీలామృతము.

వావిలికొలను సుబ్బారాయ.

విరచితము.

భవతారకలీల.

అను

తృతీయ సోపానము.

రెండవ కూర్పు.

2-47

౧౯౩౫.

 [వెల ...

వేంకట్రామ్ పవర్ ప్రెస్,
పవరుపేట : : ఏలూరు.

శ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత
శ్రీ రామచంద్ర పరబ్రహ్మణే నమః.
శ్రీ గోపాలకృష్ణ పరబ్రహ్మణే నమః.
శ్రీ శారదాయై నమః.



శ్రీ కృష్ణలీలామృతము.

భవతారక లీల.

తృతీయ గుళికము.

సాంత్వన లీల.



ధర్మిష్ఠుండైన ధర్మనందనుం డజాతశత్రుండైన తననిమిత్తం బుగఁ బదునెనిమిది యక్షౌహిణులు నిహతంబయి దేశంబు నిర్వీరప్రాయంబును, బాలవృద్ధాతురావశిష్టం బును, విధవాబహుళంబు నగుటయుఁ దా నట్టివారి సుఖంబునకై రాజ్యకాంక్షవహించె నట్టివారెల్ల రూపుమాయుటయు సంహ విశేషించి వంశాంకురంబైన యభిమన్యుం డీల్గుటయు దూ జించి దూజించి యింటింట నగయు నాక్రందనధ్వను లాలించి రాజ్యంబుపై నాసఁ జాలించి సింహాసనంబుఁ దిరస్కరించి వానప్రస్థా శ్రమం బంగీకరించి యడవులనుండ నిశ్చయించియున్న నన్నుం గని భీమార్జున నకుల సహదేవులును బ్రియురాలగు ద్రౌపదియు న

న్నెన్ని విధములనో బోధించియు నతనిఁ దేర్పఁజాలకయుండి రంత నర్జునుండు కృష్ణుంగని నీవైన నిమ్మహారాజునకు మనస్సమాధానంబుఁ గల్పింపుమని వేఁడిన నారదుండు సృంజయున కుపదేశించిన విధంబున.

సీ. బాల్యంబు మొదలు భీభత్సుని కంటెను
దనవాఁడఁ బ్రీతి యత్యధికముగుటఁ
దనమాట ధర్మరాజున కనతిక్రమ
ణీయ మౌటను మెల్ల నాయనేగి
చందన లిప్తంబు శైలాగ్ర శోభమం
బగు కేలిఁ దన కేల నల్లఁబట్టి
చారులోచనమును హారిసుదంష్ట్రింబు
నగుమోము సూర్య కరావబుద్ధ
తే. పద్మ మనఁగ వికాసశోభను వహింప
మోదసంపదతోడ వినోదసూక్తి
బావ! నామాట వినవయ్య పరమరక్తి
ననుచు నిట్లను భక్తజనార్తిహరుఁడు.

ఉ. ఏమిటికయ్య యూరకయు వేఁడిచి వేఁడిచి మేనువాడఁగా
నీమొయి సంతపింప? నిటు లేడ్చిన యంతన చెల్లవారు సం
గ్రామమునందు నీల్గిన నరప్రవరుల్ చనుదెంతురోటు? రా
జా! మదినింత మాత్రము విచారము సేయవ దేమి చెప్పదున్.

మ. కలలోఁగాంచిన యా పదార్థములు కల్గున్ నేర్చునే మేల్కనన్?
గెలనం గూలిన రాజులట్టిర సుమీ, క్ష్మాభృద్వ్రతుల్ వారు వీఁ
పులగాయంబులు లేక పోరిహతులై పూతాత్ములై వీరరాట్
సులభంబౌ దివికేగి నారలు, వృథా శోకింప నీకేటికిన్.

కం. సాంగశ్రుతిపారగులై
భంగేతర రాజధర్మ పరిపాలకులై
సంగర శూరోత్తములై
యంగంబులు వదలి రేల యడలెద నధిపా.

కం. సుతశోకార్తుఁడు సృంజయు
నతదీర్ఘంగ నారదుండు వినిచిన సూక్తుల్
క్షితిపా! వినిపించెద విను
మతినించుక యీఁచువయ్య మామాటలకున్.

ఉ. ఈవును నేను నీప్రజలు నెల్లరముం మరణించు వారమే;
కావునఁ జన్నవారికయి కారణమేమిటు దుఃఖమొందఁగా?
నీవన నేల భూపతులు నీకను మిన్నలు శౌర్యభాగ్యసం
భావితకీర్తులెందఱో దివంబున కేగిరి గాక నిల్చిరే.

కం. వారలచరితంబును వ్యా
హారింతును వినుము నీకు నణఁగెడిని వ్యథా
భారము; మహాత్ము లందఱు
భూరియశోధనులు, విశదముగ వివరింతున్.

కం. ధరణీశ్వర! యీచరిత మనో
హర మాయుర్వృద్ధికరము నఘసంహరమున్
బరుషగ్రహశమకరమున్
బరిపాటిన్ వినఁగదయ్య వ్యసనము దొలఁగున్.

సీ. అవిక్షితుఁడు మరుదాఖ్యుండు విశ్వసృ
డ్యాగంబుఁ జేయుండు నమరగురునిఁ
గోర శక్రప్రియకారి యాతఁడు రామి
సంవర్తు గురుననుజాతు వేఁడి
వేల్వంగ నింద్రుండు ద్వేషించి పై నెత్తఁ
గారించె; నతని యాగమున విశ్వ
దేవతల్ సభ్యులు దేవతల్ పరిచరుల్
సాధ్యులు తోడ్పడి సలిపిరెల్ల.

ఆ. నింద్రవరుణగురులమేతులై వేల్పులు
క్రతువునాదరించి కనిరి నిలిచి
వానిపాలనమున వసుధ మున్నక పండెఁ
బైరులెల్ల బుడమిఁ బ్రబలియుండె.

కం. ఆతఁడు సలిపిన క్రతువునఁ
బ్రీతినిడిన దక్షిణలను వేల్పులు మనుసం
జాతులు గంధర్వులు మున్
ఖ్యాతిగ నొసఁగినది లేదు ధర్మావరచంద్రా!

కం. ఆవిభుఁడు జ్ఞాన ధర్మ
శ్రీ వైరాగ్యంబులందు శ్రేష్ఠుఁడు నీకున్
నీవరసుతుఁ గంటెను బు
ణ్యావస్థితుఁ డరిగె నేల యడలెదు సుతుకై.

సీ. సార్థకనామ్నియై యలరారె వసుమతి;
పైఁడివర్షం బొక పోఁడొసంగి
మఘువుఁ జేళుల మత్స్యమకర కచ్ఛపములఁ
గనకమయంబులుగా నొసర్చె;
నవియెల్ల గ్రహియించి యవనీశ్వరుఁడు కడు
జాంగలంబునఁ జల్పె సవనవరము
ధారుణీసురులకు దక్షిణల్ కొదలేక
శాస్త్రసమ్మతిగ నొసంగెనయ్య

ఆ. యతిథియను నృపాలు నాత్మజుండు సుహోత్రుఁ
డనెడి భూమినాథుఁ డతులకీర్తి
యట్టివాఁడు చనియె నమరేంద్రభువికిన్
కృతుల నేమి నీసుతుఁడు సలిపె?

కం. ఆవిభుఁడు జ్ఞానధర్మ
శ్రీ వైరాగ్యంబులందు శ్రేష్ఠుఁడు నీకున్
నీవరసుతుఁ గంటెను బు
ణ్యావస్థితుఁ డరిగె నేల యడలెదు సుతుకై.

సీ. అంగదేశమున బృహద్రథుండను రాజు
విశ్వపదాఖ్య పృథ్వీధరమునఁ
గ్రతుసప్తకంబును గావించె శ్వేతాశ్వ
సాహస్రముల యథాశాస్త్రముగను,

కనకపరిష్కృత కన్యాసహస్రముల్
వేనవేల దంతి వితానములను
హాటకమాలా సమావృత వృషభముల
శతసహస్రంబుల సంత్యజించెఁ

ఆ. గోట్లకొలఁది నిచ్చె గోవరేణ్యంబుల
సోమపానమునను సురపతిఁ దనిపి
దక్షిణలను విప్రతతిముదించె నరేంద్ర!
తరమె యతనిదానగరిమ పలుక.

కం. దేవతలకు గంధర్వుల
భూవరులకు మున్నుచనిన పురుషులు తత్పూ
ర్వావనగు వారె యయియుందురు
భావిని జనియింప రట్టిపరమవదాన్యుల్.

సీ. ఖేటకం బనఁగ నీ క్షితియెల్లఁ ద్రిప్పెను
నాకుండ గెలిచె నీ యుర్వినెల్ల
నీ కాతపత్రమ్ముగా యొసఁగి వస్త్రంబులఁ
బశువుల నావుల వాజితతుల
దానంబుగా నిచ్చెఁ దన కేన లేకుండ
ధరణిభారము మోచె ధాత మెచ్చ
హరిహయుతోఁ సాటి యగుచు విక్రమమున
రథఘోషమున నించెఁ బృథివినెల్ల

తే. సత్యకీర్తి యుశీనరనందనుండు
శిబియనంగ నృపాలుండు స్థిరముగాఁగ
తనను మన లేక నశించె కాలమునకు
నట్టి కృతులేమి సల్పె నీయాత్మజుండు.

సీ. కలిమి లేకుండెను విత్తకోశమువాఁడు
యమునానదీతటి నశ్వములను
త్రిశతం బొసంగెను దేవతలకు నిరు
వదిటి సరస్వతీ నది తటమునఁ

బహునాళ్లు జాహ్నవీ పరిసరంబున నిచ్చె
నశ్వమేధ సహస్ర మాచరించె
రాజసూయశతంబు తేజమీఱఁగఁ జల్పె
గరముల నభ మీఁదఁగాని యట్లు
ఆ. లతని మీఱరాదు యజ్ఞశతంబుల
హయసహస్రముల ననంతధనము
కణ్వునకు నొసంగెఁ గద భరతుండు శ
కుంతలాసుతుండు గుణధనుండు.

కం. జనకునివలె సమబుద్ధిని
దనుపఁగ లోకులను దశరథప్రభు సుతుఁడున్
దనరాఁడు దరిద్రుఁడు మఱి
వినరా దొకకీడు రామవిభు రాజ్యమునన్.

సీ. కాలంబు దప్పక కలిగె వర్షంబులు
పైరులు పచ్చలు ప్రబలుచుండెఁ
గఱవను మాటకే కఱవు దాపురమయ్యెఁ
బ్రాణులకును నీటిభయము దొలఁగె
హానికరంబుగ నగ్ని కాల్పకయుండెఁ
బాములచే మృతి భయము మానెఁ
గడుపార బిడ్డలఁ గనిరి పెక్కుర జనుల్
వేయివర్షములు జీవించియుండి
ఆ. రామయంబు బాధ లాత్మ నెఱుంగరు
కోర్కులెల్లనిండఁ గూరుచుండెఁ
గన్న సుతులఁబోలె క్ష్మాజనంబుల నెల్లఁ
గరుణ రామవిభుఁడు కాచు వేళ.

క. తరుణులె వాదాడ రనం
బురుషుల వచియింపనేల ? భూమీజనముల్
తరలరు ధర్మపథంబునఁ
బొరలరు సత్యమున రామభూవరుఁ డేలన్.

కం. ఇష్టపిశాచులు కేవల
దుష్టులు నిర్దయులు పితరపాపచరిణాల్
శిష్టులు వ్రతనిష్ఠులు సం
తుష్టులు మానవులు రామభూవరు నేలన్.

కం. గోవులు తామయము పెంచెను
బావులు పంటలును జెట్టు గోలుపుగవింతల్
బ్రోవులుగా, బనిభిక్షల
చావులు లేకుండె రామజనవరు నేలన్.

చ. వనముల నాలుగుంబదియు వర్షములుండె దపస్వియుక్తులై
వినుతగతిన్ ఘటించె బదివీతిసవంబు లసర్గళంబుగా
విను పదివేలవర్షములు పెండియు నేడులు వేయు లోకులన్
[illegible] రఘురామచంద్రుడున్.

కం. రాముడు నీలాంబుధర
శ్యాముడు నాజానుబాహు వని సుముఖుండు న
గ్రాముడు సత్యాభిధాముడు సుగు
ధాముడు సాకేతనగర ధాముడు భూపా.

సీ. ఎవ్వని క్రతువున నింద్రుండు సోమము
త్రాగి [illegible] బ్రొంది నాడె
నెవ్వాడు వేలము నిచ్చ భూసుతకన్య
కాసారంబులం గనకరథము
లంపించి తేరికె స్వస్తిశతంబుగా
స్వస్తి స్వస్తికి వేయి యశ్వములుగ
నశ్వంబునకు వేయి యావులుగా నావు
నావును వేమేక లనుసరింప

ఆ. దనసమీపమందు దారసిల్లినయోని
కలుషపునందు గంగ కూరుచుండి
దానగాంచనుర్వి నీనామమున్ మున్ను
భూమిదత్తనామడు భగీరథుండు.

కం. త్రిపథగయగు జాహ్నవియే
నృపవర్య తనూజయనఁగ నెగడె ధరిత్రిన్
దపనాన్వయుఁడు భగీరథుఁ
డపహత దోషుండనిల్చెనా నిత్యుండై ?

సీ. కీర్తింతు రెవ్వని కీర్తి నేఁటికి విప్ర
వరులా దిలీపుని వార్త వినుము
వసుపూర్ణ వసుధను వసుధాధిపుఁ డొసంగ
దక్షిణగా వేల్మి తరుణమునను
సవముసవంబున స్వర్ణ వారణముల
ఋత్విజులకు దాన మిచ్చుచుండె
యూపచషాలముల్ దీపించెఁ బైఁడివై
తీర్చును గృత్యముల్ దేవతాళి

తే. దేవగంధర్వు లాఊ వేల్ దినముదినము
నృత్యమొనరింప వీణవాయించుచుండెఁ
దాన విశ్వావసుండు శ్రోతలు దలంపఁ
దనరుఁ దనరుఁగఁ బాడె నతం డటంచు.

కం. బంగారు భూషణంబులు
రంగారఁగ నతనిదంతి రాజులు మత్తా
పొంగారఁగ వీథులలో
నంగంబులు తెలియలేక యవనిఁ బరుండున్.

ఆ. సత్యభాషణుండు శతధన్వుఁ డానృపు
దర్శనంబుఁ జేయు ధరణిజనులు
నాకమేగిరనఁగ నాతని సుకృతంబు
మహిమ నేమి చెప్ప మనుజవర్య.

కం. వేదాధ్యయన రవంబును
గోదండ గుణారవంబు గొల్లగ నిడుఁడర్
నాదము లీమురఁడే వృ
ద్ధ్యదయితుని వీట నెపుడు వినఁబడుచుండున్.

సీ. యువనాశ్వుఁడను పేరి యుదరంబునఁ బ్రసూ
దాజ్యంబుచే గర్భ మునిచె గల్గ
నతని పార్శ్వమునుండి యుదయించి వెలిఁగించి
యతులిత తేజుఁ డా సుతునిఁ గాంచి
దేవ్వఁడు ధాతయుద్యమ సీని కన విని
దేవదౌహిత్రుఁడౌ నింద్రుఁడనుట
మాంధాతయుద్య నా మాంధాతయని పేర
సార్థకముఁ జేసెఁ దన యశంబు

ఆ. నదియు పాలుగురియు నదిగ్రోలి బాలుండు
పదియు రెండువాళ్ళఁ బదియు రెండు
వత్సరములవిద్ధ పగిదిఁ గన్పట్టె నా
తండ్రి యొక్క నాఁట ధరణి గలిగె.

ఉ. సూరన రేన్యుఁ డా నముచిసూదనతుల్యుఁడు యూవనాశ్వుఁ డా
గారు బ్రహ్మాగ్రజుఁడు గనుచు నాకసుకీర్త్యసి సాహసమ్మునన్
జోర జయించె, భాస్కరుఁడు పూర్వాద్రిఁ దేనమునుండి గ్రుంకునా
ధారణిదాఁక నాతనిది; నాఁటి మహీతలమెల్ల మేలగున్.

ఆ. రాజసూయ శతంబును దేజమొప్పు
సలిపి ద్విజులకు కోటి రత్నములిచ్చె
యోజనోత్సేధమున దనరె నాఁటి
తమ్ములగువారిఁ గనకమయమ్ము లగుచు.

ఆ. అనవిసుముఖుఁడొంగ నవశిష్టమును దక్క
జనములెల్లఁ బంచి కోరి యిమిని
నట్టికీర్తిశాలి యుదిగ కనుకకు
గాలమును దరింపఁగాను నతఁడు.

సీ. నహుషమహీపాల నందనుండను యయాతి
జలధిసమేతంబు గెలిచి ధరణి
సింధుపర్యంతంబుఁ జిత్రించెను దమిరే
చీలపాటగు దవ్వు నేలలందు

యజ్ఞవేదులనిల్పి హయమేధశతమును
సలిపి దక్షిణగాఁగ స్వర్ణవసుధర
ములమూఁటి నొసఁగె దైత్యుల నెల్లనోడించె
బూరుని రాజ్యసంపూజ్యుఁ జేసి

ఆ. యదుఁడు ప్రముఖ్యుడనెడి యాత్మజులకు నేమి
ధరణి పంచియిడక దారతోడఁ
దా వనంబుఁ జేరె ధరణీశ ! నీసుతుం
డేమిచేసెనయ్య యెఱుఁగఁ జెప్పుము.

సీ. సాకారమైన పుణ్యంబని జనులెల్లఁ
దలపోయుచుండు నా ధన్యచరితు
నయుతయాజుల వసుధాధీశ్వరులని చెప్ప
నతిథిసేవార్హమై యజ్ఞవేళ
నంతకుఁ బూర్వంబుఁ దత్సంతరం బటు
క్రతువుచేసినవారు కలుగరనుచు
శ్లాఘించి రెవ్వని సైంధవాధ్వరములు
దాక్షిణ్యశాలి యా ధరణివిభుఁడు

ఆ. సత్యకీర్తిశాలి నాభాగునందనుం
డంబరీషునతని ననుగమించి
రెల్లనృపులు దక్షిణాయన మరుగంగ
నతనితోడఁ బుణ్యమనుభవింప.

సీ. చైత్రరథుండగు శశిబిందు పోకనూఱు
వేలభార్యల వేయినేలసుతులఁ
గనియెఁ: వారెల్లరుఁ గాంచనకవచులు
నుత్తమధన్వులై యొక్కఁడొక్కఁడు
కన్యాశతంబును గైకొని సతులుగా
వారొక్కరొక్కరు వారణములు
పదిపదులుగాఁ బ్రతివారణమునకును
దేరులు నూఱుగాఁ దేగసత్తును

ఆ. హాయనశతంబుగాఁగ సర్వసస్యములను
నాలు నూఱులుగాఁగ నాజ్యపథముల
నన్ని మేషములను నందఱకు నేవాని
నల్లవారి నెల్ల నేని నిచ్చె.

సీ. అమూ_ర్తరజసుండను హాయనశతంబు
హుతశిష్టభోజియై యుండి యగ్ని
దానమిచ్చుకోలంది తొలఁగిన సత్త్రంబు
ధర్మసంశ్రద్ధ తద్దయును బెరుగ
సత్యంబునందును శాంతంబునందును
వరములుగాఁ గోరి పడసెవాని
వర్ణసహస్రంబు నానాముఖంబుల
మహనీయపుణ్యను లలనఁజెలిమిఁ

తే. బ్రహ్మసవాంతరంబున నీ యమితధనము
ధేనువుల నుల్లసిల్లఁగ నమరముడియు
వేలుపులనెల్ల తనిపెను, నిజ పుత్రులను
స్వధను బితరులఁ గోర్కుల సతులఁ దనిపె.

కం. నిడివిని నిడుపది బారలు
వెడలుపు పదిబారఁ బ్రణతి నోపు ప్రియఁడై
బుడమిపతి గయుఁడు హేమం
బిడి యోగ దక్షిణగ బుధులకీఁ దగఁగ దక్షిణ.

తే. ఇసుము భాగీరథీనది నెంతగలదో
యన్ని యావుల నొసఁగె నా నమరవిభుఁడు
దానముగఁ బట్టి నాఁడును దరలించనిదాఁ
గాలమును మీఁదఁ జెక్కుంను గాదు సద్విధి.

సీ. రంతిదేవుండను రాజు సంకృతిసుతుఁ
డింద్రునిచే వరముల నిట్టుగోరియు

సన్న్యాసిలోపం బేని యతిథిలోపం బేని
శ్రద్ధాలోపము లేక జరుగుచుండఁగ నాత
మొరుల నూచింపక యుండుసు దనకుఁ గాన్పుత
మని యాతఁ డొనరించు యాగములకు
వనములనుండియుఁ బల్లెలనుండియుఁ
బసువులు తమయంత వచ్చుచుండు

తే. చర్మరాసులఁ గాఱిన సారమేఱు
గాఁగఁ జర్మణ్వతీసమాఖ్యను వహించెఁ
జాలుఁ జాలుననక నిష్కశతము గాని
నిష్కసాహస్ర మొసఁగ నా నియమరతుఁడు.

కం. హాటకమయమ్మై యుండెను
బీటలు పేటలును ఘటులు విపులస్థాలుల్
సాటివసంబే కనఁ బరి
పాటిగ నాతం డొసఁగు బహుళభాండారముల్.

తే. ధేనువులు వేలకొలఁది వధించి సూద
కారులు సుమృష్టకుండలహారితనులు
తినుఁడు తినుఁడని యిడుచు నీదినమునందు
మునుపటట్లు లేదని యనుచుండ్రు.

సీ. సగరుఁ డైక్ష్వాకుఁడు సలిపె సహస్రాశ్వ
సవముల దేవతల్ సంతసింప
రేరాజు వెన్నంటు తారకకోటి నా
సుతులఱువదివేవు రతని వెంటఁ
జనుచుండ్రు హాటక సౌధంబులను వస్తు
పూర్ణంబులిడి యవి తీర్ణి యగుచుఁ
గోపించి త్రవ్వించెఁ గుతలంబు నయ్యది
సాగరంబనఁగఁ బ్రశస్తమయ్యె

ఆ. వాంఛలెల్లఁ దీర్చె బ్రాహ్మణకోటికి
నొంటిగొడుగు చేసె నుర్వినెల్ల

రాజవర్య సురపరాక్రమముఁ జాతేము
కాలమును దరలింపఁ జాలెనే కొఱ్కె.

సీ. వేనుని తనయుండు పృథునను భూపాలు
యభిషిక్తుఁ జేయ మహర్షు లడవిఁ
బృథివిఁ బృథివిఁ జేసి పృథుఁడనఁ బ్రఖ్యగాంచె
జనములరక్షించె శాస్త్రగాంగి
క్షతమునసుండి రక్షణామొనరించు నట
క్షత్త్రియుండను పేరుఁ గాంచెనతఁడు
ప్రజలాతనినిగని రక్తులమనియంట
ననురాగవశమున నయ్యెరాజు

తే. మన్నకడుప పండుధారిణి, సోమములను
ధేనువులుపిండఁ, జెట్టులఁ దేనెలూరఁ
బత్రములఁ బత్రముల; రోగబాధలేక
సర్వసిద్ధార్థులై జనుల్ సంతసిలిరి.

కం. పొలములలోఁ గృహములలోఁ
నభికించుకలేక జనము లావాసించెన్
లలితగతి నిచ్చకోలఁదిని
సలిలము స్తంభించెనతఁడు జలధిఁ దరింపన్.

కం. పురుషత్రయప్రమాణపు
గిరులన్ నవజాతరూప కీలితములఁ దా
నిరువదియొక్కటి భూసురి
వరులకు దానముగనొసఁగె వాజసనమునన్. అంగ్రజుఁడు.

నృపాలా! నామాటలు నీ వినుచుంటివా? ఏమో ధ్యానించుచున్నవాఁడవే. చావంగోరువాని కిడు పథ్యమువలె నా హితభాషణములు వ్యర్థములయ్యెనా యని నారదుండనుగ సృంజయుండను మునీంద్రా! యమృతతుల్యంబులైన నీపలుకుల మనంబు కలఁకదేఱి ప్రసన్నంబయ్యె. పుణ్యాంబైన పూర్వరాజచరిత్రంబు విని శోకంబుఁ బాసితినని నారదప్రసాద పునర్లబ్ధ జీవితుండైన

సువర్ణష్ఠీవి యను పుత్రునితో సతతంబు సుఖంబుండెను. అనిన ధర్మజుం డిట్లనియె.

అయ్యో! సువర్ణష్ఠీవి యను పేరు సార్థకమా? లేక నిరర్థక కాయనంటిదా? అతని నేల నారదుండు మరల బ్రతికించెఁ జెప్పు మనినఁ గృష్ణుం డిట్లనియె.

పర్వత నారదులను దేవర్షులు భూలోకంబునఁ గొంతకాలము నివసింపఁగోరి సృంజయుండను రాజుంగని నరేంద్రా! మేము పర్వత నారదులము. భూలోకంబునఁ గొంతకాలము వసింపఁ దలంపుగొంటిమి. నీయింట నిలువవచ్చునే యనిన నతండును దేవర్షులారా! నేనే ధన్యుండను నిలువుఁడని వారికిఁ దగిన యావాసంబుఁ గల్పించి పరిచారకావృత్తయైన సుకుమారియను తనకుమారిని సుశ్రూషకై యప్పగించె. సార్థకనామయగు సుకుమారియు నేమఱక వారి కెల్ల విధంబులఁ బరిచర్య సేయుచుండె.

నారదముని మేనల్లుఁడే పర్వతుండు. వారిరువురు భూలోకమునకు వచ్చుసమయంబునఁ దమలో నొకసమయ మొనర్చికొనిరి. ఎవరి మనస్సులో నెట్టి యభిప్రాయమున్నను దాఁపక రెండవవానికి నెఱింగింపవలయును. అట్లు దాఁచినవాఁడు శాపంబున కర్హుఁడగు. అని కలయఁబలికికొని సృంజయునింటం గొన్నినాళ్లుండిరి.

అట్టి సమయంబున సుందరియు సుకుమారియు రాజకుమారియు నగు సుకుమారిపై నారదునకు మనంబునిలిచె. మారనారాచ పీడితుండై నారదుండు నానాటికి గృశియింపఁ దొడంగెఁగాని యుల్లంబునఁ గల తెఱంగల్లునకుఁ దెలిపినవాఁడు కాఁడు. మామ దురవస్థకుఁ గారణంబు పర్వతుండు నిజతపశ్శక్తి నెఱింగి మామయు నన్ను వంచించెగదా యని కుపితుండై మామా మన సమయమునకు విరోధముగ నీ మనోగతంబును దాఁచితివి. కావున శాపార్హుఁడవైతివి. నీవు సుకుమారిని వివాహమైన వెంటనే నీముఖము వానర ముఖంబుగ వికారంబునొందుఁగాక యని శపించె. నారదుండును గోపించి నీకు స్వర్గలోక గమనశక్తి సమయుంగాక యని శపించె.

ఇట్లహంకారము వహించి కోపించి కలసికొనుచు నొల్లుచు బర్వతేంద్ర
ఉదగ్నిముఖవిశిష్టి రెండవ నసిదెను. నారదుడు దశస్వయంవరమునందే
క్రమక్రమంబుగా దశస్వయంవరము రాజున కొలిచింప సతిమానసు
నక్కన్య నతనికిచ్చి వివాహంబుగావించె. పెండ్లిపీటలమీఁద వధూ
వరులుండఁగనే శాపబలంబున నారదు మొగంబు క్రోతిముఖమై
యుండెను. అటులయ్యును నారదుని నుతించి ప్రసాదము వివాహము
కేవల కాముసంబంధవర్త్మమేగాక సుజ్ఞానసంబంధమునేయు నతఁడగు
మతిమతి గావున నామహాత్మునకు నారదు ముఖవికారము గలుగుటం
చియు మనోవికారంబు గానక సర్వవిధముల సేవించుచు సతిగాఁ
గొలిచియుండెను.

ఇట్లుకొన్నినాళ్ళరుగ నొకనాఁడు నారదుండు పురబాహ్య
ప్రదేశంబున నొక వనంబున విహారార్థి విహరించువాఁ డందరుఁ గాంచిన
పర్వతుండగనిరు. ఇట్లిద్దరు మహామునులు మగలఁ గాంచినారి.
అప్పర్వతుం డిట్లనుచు మహామునీ! నీవు నా సన్మానార్థముగ స్వర్గ
లోక గమనంబు లేకుండఁ జేసితివి. శాపంబు గ్రహింపుమనిన నీవే
కదా తొలుత శపించితివి. నీవు నీ శాపంబు గ్రహించుకొందునేని నా
శాపంబు నేనుఁ గ్రహించెదననియు. పర్వతుం డిట్లు కావించ నారదుం
డును దన శాపంబు మాన్చె. వారిరువురు సహానుభావమున గ్రామం
బునకేగ సుకుమారి నారదుంగని యతఁడు పర్వతుండని
దాయక నమస్కరింపక దూరంబునందు నిలుచుండె. పర్వతుం
డాబిడకుఁ దన సమయంబు నెఱిఁగించి నారదమునులు కినిసిన శాప
విధంబును, దన్నివృత్తియు నెఱింగించి యుత్తముఁడు నీ భర్తయు నితఁడేనని
ప్రార్థించె. ఆమెయు సంతసించి యట్లు కావించె. అవలఁ బర్వత నార
దులు రాజునకు సంతుష్టులై యామునకు కీర్తనసుపకారముచేసి
పోవలయునని తలంచి యుట్లుండిరి.

—♦ సువర్ణస్త్రీని చరిత్రము. ♦—

రాజేంద్రా! నీదాదాడంబున మా సంతానము సంతసిల్లె.
మా యుట్టివారికి నీకు సమానమేమియు సేయక పోరాదు. నీకు కీర్తుకాల

ముగఁ బుత్రవాంఛ గలను. నీవు శక్రతుల్య పరాక్రముండును వీరుండు నగు కుమారుఁ బడయఁగోరెదవు. అట్టివాఁడు నీ కుదయించును గాని శక్రునిబరిభవించు నతనిని శక్రుబారిఁ బడకుండ నెట్లు రక్షించెదవో సుమీ. అతండు సువర్ణష్ఠీవి యగుటచే సువర్ణష్ఠీవియను పేరఁ బ్రసిద్ధిం గనునని పర్వతుండు వరమిచ్చె.

సృంజయుండును మునీనుభావా! యింద్రుఁ డెక్కడ? నాకొడుకెక్కడ? నే నెట్లు పురుహూతునిబారిని బడకుండ బాలుని రక్షింపఁ గలను? అనుగ్రహించి యిచ్చియుఁ గొఱవర మిచ్చితి రేయనిన నింద్రునందలి పక్షపాతంబునఁ బర్వతుం డేమియుఁ బలుకండయ్యె.

అంత నారదుండు నృపాలా! నీ బాలుండు గాలము సేసెనేని నన్ను స్మరింపుము. నేను బ్రతికించెదనని పలికె.

ఆవలఁ గొన్నినాళ్ళకు నారాజునకుఁ గుమారుండు జనియించె. ఆ బాలుని దేహమునుండి వెడలు సర్వము బంగారమైయుండెఁ గావున సువర్ణష్ఠీవియను పేరతనికిఁ దగియుండె. ఆ యద్భుత చరిత్రము క్రమక్రమంబునభూలోకమునం దెగాక నాకలోకంబునందును వ్యాపించె. ఆవింతవిని శచీకాంతుఁడు సాధ్వసాక్రాంత స్వాంతుండై విచారించి యితండు వృద్ధింగనెనా పర్వతుండు వచించినట్లు నా కవమానంబు ఘటించునని వజ్రాయుధంబుగని యోకులిశమా! నీవు సమయము వేచియుండి యానృపాలబాలు వధించి రమ్మనియె. అదియుఁగాచి తిరుగుచుండె.

బాలుండు పంచాబ్దంబులవాఁడయ్యె. ఒకనాఁ డాకుమారుఁడు దాదితోడ గంగాతీరంబునఁ దిరుగునెడ వజ్రంబు వ్యాఘ్రమైవచ్చి యచ్చిఅతవాని బ్రచ్చి వధించి చనియె. హతుండైన రాజసుతుంగని దాదియు మొఱ్ఱోయని వాపోయె. అంతఃపుర కాంతలెల్ల నాక్రందించిరి. రాజును జీలినెత్తురు స్రవించు నురంబుగల కుమారుఁ దోడ నిడుకొని బిట్టు వాపోయె. నారదు వాగ్దానంబు చందం బెఱింగిన రాజరాజానన లతనిమొద్దకుఁ బరువెత్తుచుఁ బోయిరి. నృపాలుండును

నారదు స్మరించె. అంత ధరాకాంతుఁడు వ్యాసనారదముం డింద్రప్రసమ్మతి నక్కునారదుఁ బ్రాప్తుపూర్ణం గావించె. అతండును జనకు ననంతరము పరలోకగమనవేళ నేర్చిన ధర్మపాలనంబు గావించి జన్మంబులు పెక్కు నరించి దివంబున కరిగె. కావున నీవును వీతశోకుండవై ధరా భారంబు వహించి క్రతువులొనరించి యశంబు గడింపుమని బోధించి మఱియు నిట్లనియె.

ధర్మనందనా! మృతుండినవారికై మిగుల శోకింపఁదగదు. అట్లు శోకించువారు మరణించినవానిని మిక్కిలి సంతాపపడఁ జేయుదురు. పంక శంకగలదేని యాప్త దక్షిణలతోడ నానాయజ్ఞములఁ జేయుము. దేవతలను సోమంబునను, పితృదేవతల స్వధను, నతిథుల నన్నపానం బులచేతను, దరిద్రుల వాంఛాపూర్తిచేతను దృప్తులఁ గావింపుము. నీయట్టి తగవరి కిట్టి వగపు దగదు. ఎఱుఁగఁదగినదంతయు నెఱింగి తివి. చేయఁదగినవన్నియుఁ జేసితివి, రాజధర్మాదుల నెల్ల భీష్మ నారద వ్యాసాదుల వలన వింటివి. మూఢుల స్మృతిని నీ వవలంబింపరాదు. కావునఁ బిత్రైతామహంబగు స్మృతిని గొనియాడి రాజ్యభారంబు వహింపుము. క్షత్రియులు సత్కీర్తిచే స్వర్గసుఖానుభవ యోగ్యు లగుదురు. భారత రణమృతులందఱు బరాఙ్ముఖులై హతులై న శూరుఁ లొకండును లేఁడు. రాజా! శోకంబు విడుము. భవితవ్యం బది యట్లయ్యె. నీ వెంతటివాఁడ వంటో సంతాపంబు సంతాపించినను రణ హతులం దొకరైనను మరలఁ జూడఁజాలవు. అంతియకాదు వినుము.

కామాది వక్రమార్గంబు సర్వంబు మృత్యుపదంబు. శమాది యగు నవక్రమార్గంబు మోక్షపదంబు జ్ఞానవిషయం బింత మా త్రంబ. ఇది యెఱుంగక ప్రలాపించువాఁ డేమి చేయఁగలఁడు? నీవా కర్మముల ననుష్ఠించినవాఁడవు కావు. శత్రువుల జయించిన వాఁడవును గావు. నీ శరీరంబునందుండు విరోధుల నీ వెఱుంగ లేక యున్నాఁడవు. ఈ విషయంబున నింద్రవృత్ర యుద్ధచరిత్రంబుఁ జెప్పెద వినుము,

ముగఁ బుత్రవాంఛ గలదు. నీవు శక్రతుల్య పరాక్రముఁడును వీరుఁడు నగు కుమారుఁ బడయఁగోరెదవు. అట్టివాఁడ నీ కుదయించును గాని శక్రునిబరిభవించు నతనిని శక్రుబారిఁ బడకుండ నెట్లు రక్షించెదవో సుమా. అతండు సువర్ణష్ఠీవి యగుటచే సువర్ణష్ఠీవియను పేరఁ బ్రసిద్ధిం గనునని పర్వతుండు వరమిచ్చె.

సృంజయుండును మహానుభావా! యింద్రుఁ డెక్కడ? నాకొడుకెక్కడ? నే నెట్లు పురుహూతుబారిని బడకుండ బాలుని రక్షింపఁ గలను? అనుగ్రహించి యిచ్చియుఁ గొఱవర మిచ్చితి రేయనిన నింద్రు నందలి పక్షపాతంబునఁ బర్వతుం డేమియుఁ బలుకండయ్యె.

అంత నారదుండు నృపాలా! నీ బాలుఁడు గాలము దీఱెనేని నన్ను స్మరింపుము. నేను బ్రతికించెదనని పలికె.

ఆవలఁ గొన్నినాళ్ళకు నారాజునకుఁ గుమారుండు జనియించె. ఆ బాలుని దేహమునుండి వెడలు సర్వము బంగారమైయుండెఁ గావున సువర్ణష్ఠీవియను పేరతనికిఁ దగియుండె. ఆ యద్భుత చరిత్రము క్రమక్రమంబున భూలోకమునందె గాక నాకలోకంబునందును వ్యాపించె. ఆవింతవిని శచీకాంతుఁడు సాధ్వసాక్రాంత స్వాంతుఁడై విచారించి యితండు వృద్ధింగనెనా పర్వతుండు వచించినట్లు నా కవమానంబు ఘటించునని వజ్రాయుధంబుగని యోకులిశమా! నీవు సమయము వేచియుండి యానృపాలబాలు వధించి రమ్మనియె. అదియుఁగాచి తిరుగుచుండె.

బాలుండు పంచాబ్దంబులవాఁడయ్యె. ఒకనాఁ డాకుమారుఁడు దాదితోడ గంగాతీరంబునఁ దిరుగునెడ వజ్రంబు వ్యాఘ్రమైవచ్చి యచ్చటవాని బ్రచ్చి వధించి చనియె. హతుండైన రాజసుతుంగని దాదియు మొత్తుకొని వాపోయె. అంతఃపుర కాంతలెల్ల నాక్రందించిరి. రాజును జీలి నెత్తురు స్రవించు నురంబుగల కుమారుఁ దొడ నిడుకొని బిట్టు వాపోయె. నారదు వాగ్దానంబు చందం బెఱింగిన రాజరాజానన లతనియొద్దకుఁ బరువెత్తుచుఁ బోయిరి. నృపాలుండును

నారదు స్మరించె. అంత ధరాకాంతుఁ డాసి నారదుం డింద్రునిసమ్మతి నక్కుమారుఁ బ్రాణప్రతిష్ఠుం గావించె. అతండును జనకు ననంతరము పదునొకండువేల సంవత్సరము ధర పాలనంబు గావించి జన్నంబులు పెక్కొనరించి దివంబున కరిగె. కావున నీవును వీతశోకుండవై ధరా భారంబు వహించి క్రతువులొనరించి యశంబు గడింపుమని బోధించి మఱియు నిట్లనియె.

ధర్మనందనా! ప్రమందినవారికై మిగుల శోకింపరాదు. అట్లు శోకించువారు మరణించినవారిని మిక్కిలి సంతాపపడఁ జేయుదురు. పంక శంకగలదేని యాప్త దక్షిణలతోడ నానాయజ్ఞములఁ జేయుము. దేవతలను సోమంబునను, బిత్రుదేవతల స్వధను, నతిథుల నన్నపానం బులచేతను, దరిద్రుల వాంఛాపూర్తిచేతను దృప్తులఁ గావింపుము. నీయట్టి భాగవతి కిట్టి వగపు దగదు. ఎఱుఁగఁదగినదంతయు నెఱింగి తివి. చేయఁదగినవన్నియుఁ జేసితివి. రాజధర్మాదుల నెల్ల భీష్మ నారద వ్యాసాదుల వలన వింటివి. మూఢుల వృత్తిని నీ వవలంబింపరాదు. కావునఁ బిత్రుపితామహాచరితంబగు వృత్తిని గొనియుండి రాజ్యభారంబు వహింపుము. క్షత్రియులు సత్కీర్తిచే స్వర్గసుఖానుభవ యోగ్యు లగుదురు. భారత రణమృతులందఱుఁ బరాఙ్ముఖులై హతులఁ డైన శూరులఁ గాన శోకింపను లేదు. రాజా! శోకంబు విడుము. భవితవ్యం బది యట్లయ్యె. నీ వెంతటివంత సంతతంబు సంతపించినను రణ హతులం దొకరినైన మరలఁ జూడఁజాలవు. అంతియకాదు వినుము.

కామాది వక్రమార్గంబు సర్వంబు మృత్యుపదంబు. శమాది యగు నవక్రమార్గంబు మోక్షపదంబు జ్ఞానవిషయం బింతె మా త్రంబ. ఇది యెఱుంగక ప్రలాపించువాఁ డేమి చేయఁగలఁడు? నీవా కర్మముల ననుష్ఠించినవాఁడవు కావు. శత్రువుల జయించిన వాఁడవును గావు. నీ శరీరంబునందుండు విరోధుల నీ వెఱుంగలేక యున్నాఁడవు. ఈ విషయంబున నింద్రవృత్ర యుద్ధచరిత్రంబుఁ జెప్పెద వినుము.

ఇంద్ర వృత్రుల యుద్ధము.

తొల్లి వృత్రుండు గంధవతియగు భూమి నావేశించి తద్విషయంబగు గంధంబు గ్రహించుటఁ జేసి మహా దుర్గంధంబు పొడమెను. దానికి నింద్రుండు కోపించి వృత్రునిపై వజ్రంబు వైచిన వృత్రుండును జలంబుల నావేశించి దాని రసగుణంబు హరించె. ఇంద్రుండు నతనిపైఁ గులిశంబు మరలఁ బ్రయోగించె. అంతట నుగ్రుండై యతండు జ్యోతిర్మండలంబుఁ బ్రవేశించి దాని రూపగుణంబు హరించె. శక్రుండును వానిపై భిదురంబు వైచిన దాని విడిచి యతండు వాయువునందుఁ జొచ్చి దాని స్పర్శగుణంబు హరించె. బిడౌజుండును గినిసి వానిపై హ్రాదిని వైచిన వాఁడు దానిని విడిచి యాకాశంబుఁ జొచ్చి దాని శబ్దగుణంబు హరించె. అగ్గలంబునఁ బురందరుండు పవిని వైచిన దానిని విడిచి వృత్రుండు నింద్రునియం దావేశించె. దాన మఘవుండును మోహితుండయ్యె. ఇట్లు మోహితుండైన పాకశాసనుని వసిష్ఠుండు తేర్చ నింద్రుండును నదృశ్యమైన వజ్రంబున నతని వధించె నని వినుము. ఈ ధర్మ్యంబు రహస్యంబునగు వృత్తంబు మహర్షుల కింద్రుం డెఱింగించె. ఋషులు నాకెఱింగించిరి. దీని యర్థంబు నీ వెఱింగికొనుము.

కృష్ణుండు యుధిష్ఠిరునకు నాధివ్యాధులఁ గూర్చి తెల్పుట.

యుధిష్ఠిరా ! వ్యాధులు శారీరములని మానసములని రెండు విధములు. ఈ రెంటికి జన్మమునకుఁ బరస్పరసంబంధము కలదు. మానసికము లేక శరీరవ్యాధియు శారీరము లేక మానసికము కలుగదు. శరీరమునఁ బుట్టిన వ్యాధి శారీరమనియు మనస్సునఁ బుట్టినది మానసమనియుఁ జెప్పఁబడును. ఉష్ణము (కఫము–పైత్యము–)శీతము–వాయువు ననునవి శరీరమునఁ బుట్టిన గుణములు. ఇవన్నియు సమముగ నుండునట్టివాఁడు స్వస్థుఁడనఁబడును. శీత ముష్ణము – నుష్ణము శీతమును బాధించును. సత్త్వరజస్తమస్సులు మూఁడు మనోగుణ

ములు. ఈ మూఁడును సమముగనుండిన వాని మనస్సు స్వస్థమని చెప్పఁబడును. వీనిలో నేదైన నొకటి హెచ్చినపుడు దానిని శమింప నుపాయములు తెలుపఁబడినవి. శోక మతిశయించెనేని హర్షమును స్మరింపవలయును. హర్షము హెచ్చినపుడు శోకము స్మరణీయము. దుఃఖితుఁడు సుఖస్మరణంబున స్వస్థుఁడగు. లబ్ధసుఖుఁడు దుఃఖమును స్మరించును. నీవు సుఖమును స్మరింపనొల్లవు. దుఃఖమును స్మరింప నొల్లవు. దైవము బలవత్తరముగ దానినే చేయుచున్నది, ? లాఁగ దేని నిన్నిప్పుడు లోపఱుచుకొనినది నీ స్వభావమేమో. ఏకవస్త్రయు రజస్వలయు సభాగతయునగు పతివ్రత పాంచాలసుత సభయందుఁ బాండవులందఱుఁ జూచుచుండఁ బడినపాటు స్మరింపనొల్లవు. రాజ్యభ్రష్టతయు, వనవాసము, జటాసురువలని బాధ, చిత్రసేన యుద్ధము, సైంధవకృత పరాభవము అజ్ఞాతచర్య క్లేశము, కీచకుఁడు నీ భార్యను గాలఁదన్నుటయు, నీకును భీష్మద్రోణులకు జరిగిన యుద్ధము, వీనిలో నొకటైనఁ దలఁపనొల్లవు.

ఇప్పుడు ప్రాణమనుష్యులను ... యసహాయుఁడవై నీ మనస్సుతో యుద్ధము చేయవలసినకాలము నీకును దటస్థించినది. నీవు చేసిన పుణ్యపాప కర్మములను సాహాయ్యముగఁ గాని యంతర్ధ్యాన బలముచే నిట్టిదని తెలియరాని రూపముగల మనసము నవలికొడ్డు చేరవలసియున్నది. ఈ యుద్ధమున శరములతో నైనను భృత్యులు బంధువులు లోనగువారితోనైనను బని లేదు. నీ వొకఁడవే యుద్ధ మసహాయుఁడవై చేయవలయును. ఈ యుద్ధమున నీవు జితుఁడవైతివేని పుట్టి నీచగతిని బ్రాపింతువు. ఇట్లెఱిఁగి వర్తించితివా కృతకృత్యుఁడవగుదువు. ఈ తెలివిగలవాఁడవై భూతముల రాకపోకల విధమెఱిఁగి పితృపైతామహంబైన రాజ్యంబును బాలింపుము.

ధర్మనందనా! రాష్ట్రాది బాహ్యపదార్థముల వదలుటచే మోక్షసిద్ధి లేదు. శారీరద్రవ్యంబులైన కామాదుల వదలుటచేతనే సిద్ధి కలుగునో కలుగదో, బాహ్యద్రవ్యముల వర్జించి శారీర ద్రవ్య

ములనార్జించుటచేఁ గలుగు సుఖధర్మంబులు నీ పగతురకుఁ గలుగుఁ గాక. రెండక్షరములు మృత్యువు. మూఁడక్షరములు శాశ్వత బ్రహ్మము. మమ (నాది) యను రెండక్షరములే మృత్యువు. నమమ (నాదికాదు) యను మూఁడక్షరములే శాశ్వతబ్రహ్మప్రాప్తికిఁ గారణము. కావున మృత్యువు బ్రహ్మము నను నీ రెండును భూతముల యాత్మ యందే కానరాకయుండి యొండొంటితోఁ బోరెడి. ఈ భూతములకు వినాశము లేమి నియతమైనచో నొకరి దేహములను మఱియొకరు భేదించుట హింసగానేరదు. 'ఇది నాది' యను మమత్వ మెవనికి లేదో వానికి స్థావరజంగమసహితంబైన సమస్త భూరాజ్యము లభించినను దానివలన వాని కేమి ప్రయోజనము? ఒకవేళ వనములోఁ గందమూలాదులు దిని జీవించుచున్నవానికి ధనాదులందు మమకారముండెనేని వానిపాలిటి మృత్యువు వాని నోరనే యున్నది. ధర్మజా! బాహ్యాభ్యంతర శత్రువుల స్వభావ మెఱింగికొనుము. వానిపాల నెవఁడు పడకుండునో వాఁడు సంసారభయమునుండి ముక్తుఁడగును. లోకము కామాత్మునిఁ బ్రశంసింపదు. నిష్కామవ్యాపారము లోకమున నొకటియు లేదు. అన్ని కామములు మనస్సునకు సంగములు. కావునఁ బండితు లది యాలోచించియే కామమును సంహరింతురు. గతానేక జన్మంబులఁ బలుమాఱు యోగమభ్యసించిన యోగి సారమార్గంబు యోగ మొక్కఁడేయని యాలోచించును. దానము వేదాధ్యయనము తపము వైదికకర్మము లివియన్నియుఁ గామ్యములు. కావున నాత్మ కావించునది ధర్మము నీతి గాదనియు, గామమును జయించుటే ధర్మమనియు, నెఱింగినవారు దానాధ్యయనాదులను ఫలముఁగోరి చేయనొల్లరు. ఈ విషయమునఁ బూర్వులు పఠించిన కామగీతలను వినుము.

—♦ కృష్ణుఁడు ధర్మరాజునకుఁ గామగీతలఁ దెలుపుట. ♦—

కాముఁ డిట్లనుచున్నాఁడు. యోగబలమునఁ గోరికల జయించు నుపాయ మెఱుఁగనివాఁ డెవ్వఁడు నన్నుఁ జంపలేఁడు. ఎవ్వఁడు దేనిని

సాధనముగాఁగొని నన్నుఁ జంపఁదలఁచునో వాని మాయుధమునై మరల జనించుచుందును. వివిధ దక్షిణలతోడి యజ్ఞము లొనర్చి నన్నెవఁడు చంపఁజూచునో జంగమములందు నతఁడే ధర్మాత్ముని వలె నతని మనస్సులో మరలఁ బుట్టుచుందును. వేద వేదాంత సాధనములచే నన్నెవఁడు చంపఁదలంచునో స్థావరంబులందు ధర్మాత్ముని వలె నతనియం దుదయింతును. సత్యపరాక్రముఁడగు నెవ్వఁడు ధృతిబలముచే నన్ను జయింపనెంచునో నేను వాని భావముగానే యగుదును. దానిచేత వాఁడు నన్ను నెఱుఁగఁజాలఁడు. సంశితవ్రతుఁడై యెవఁడు తపస్సుచే నన్ను జయింపనెంచునో నేను వాని తపస్సుగానే వానియందుఁ బుట్టుదును. ఎవ్వఁడు జ్ఞానియై మోక్షము చెందఁగోరి నన్ను జయింపనెంచునో నేను వాని యెదుట యాడుచు నవ్వుచు నుందును. సర్వభూతములందు శాశ్వతుఁడను నవధ్యుఁడను నే నొక్కఁడనే. అని కాముఁ డిట్లు చెప్పెను.

కావున నీవు వివిధ దక్షిణలుగల యజ్ఞము లొనర్పుము. నీ కామమును ధర్మమార్గమునఁ బోనిమ్ము. దానివలన నీకు మేలుగలుగు. విధియుక్త దక్షిణలతో నశ్వమేధ మొనర్పుము. ఇతర యాగములను జేయుము. వృథా దుఃఖింపకుము. చచ్చినవారి కేడ్చినంత వారు మరల రాఁబోరు.

అని ధర్మరాజునకు దుఃఖోపశమనంబు గావించె. ఆ పాండవాగ్రజుండు మేకొని పట్టాభిషిక్తుండై వారికివారికిఁ దగినరీతుల దానాదులొనరించి సంతృప్తులఁగావించి యా రాత్రి సుఖంబుండి మఱునాఁటి యుదయంబున నిర్వర్తితకల్యకార్యుండై కృష్ణుఁజూడ నేగిన నా మహానుభావుండు ధ్యానరతుండై యచంచలిత గాత్రుండై నిమీలిత నేత్రుండై యున్నంగని ధర్మనందనుం డాయనతో నిట్లనియె. కృష్ణా! యేమిది? నీ వెవరిని ధ్యానించెదవు? ఈ చిత్రచరిత్రంబునకుఁ గారణంబు రహస్యంబుగాదేని యెఱింగింపుమనినఁ గృష్ణుం డిట్లనియె.

శరతల్పగతుండైన భీష్ముడు నన్ను ధ్యానించుచున్నవాఁడు; కావున నా మనస్సెల్ల నతనిపై నిలిచె.

సీ. గంగామహాదేవి గర్భమునం బుట్టుఁడు
పెరిఁగి వెలింగించె భరతకులము
సాంగంబులగుచున్న సకలవేదములు వ
సిష్ఠుతోఁ జేరిచె శిష్యుఁడగుచు
ధీమంతుఁ డెవ్వఁడు దివ్యాస్త్రముల నెల్లఁ
బాండిత్యము వహించి ప్రౌఢిఁ గాంచె
వజ్రనిర్ఘోషంబు పగిది మ్రోగెడు నెవని
జ్యానాదమో వాఁడు శక్రుఁడైన

తే. కన్యకలు ముగ్గురకుఁగాఁగఁ గలనసీమ
రాజవరులను గెల్చెఁ బరాజితులుగ
నఖిల విద్యల కాధారమైనయట్టి
శాంతనవుఁడయి నేఁగె నా స్వాంత మధిప!

క. ఇరువది మూఁడుదినంబులు
గురువగు భార్గవునితోడ ఘోరరణమునన్
సరిపోరె నతఁడు నన్నున్
శరణాగతుఁడగుట మనము చనె నాతనిపై.

తే. ఇంద్రియగ్రామమంతయు నేకపఱిచి
మనసు బంధించి మేధచే మనుజనాథ!
చిత్తమెల్లను నామీఁదఁ జేర్చియుంటఁ
దద్గతంబయ్యె నాదు స్వాంతంబు నిపుడు.

క. జరిగినయవి జరగెడునవి
జరగంగలవెల్ల నతఁడు చక్కఁ దెలుపంగన్
మరణింప నాతఁ డీయు
ర్వర చంద్రుఁడు లేనిరాత్రివలె నగుఁ జుమ్మీ.

సీ. కావున గాంగేయుఁ గానఁగాఁ జనుటొప్పు
సందేహముల నెల్లఁ జక్క ననుచు
నాలుగు విద్యల నాలుగాశ్రమములఁ
జాతుర్వర్ణ్యక విశేష ధర్మములను
రాజధర్మము లెల్లఁ బ్రశ్నింపు మాతఁ డుత్త
మించిన జ్ఞానంబు గొంత నొసఁగు
నని దేవకీసుతుం డాడిన నాక్రోశ
మందుచుఁ గుంతీసుతుండు పల్కు.

తే. భీష్మ మహిమంబు నేనును వినినవాఁడఁ
బుణ్యవృత్తులు బ్రాహ్మణుల్ పొగడుచుండ
నీవు నచటికి నేను నరుగుదము కృష్ణ
నీ సంకల్పమునకు సంకోచపడక. *

అయినను లోకసంరక్షణంబు సేయు వినిపింపఁ దగినవాఁడవు
వాఁడవే. నిన్ను మున్ను పలికినయట్ల సంగీకరించితిమి. ఉత్తరాయణంబు
బరికించెదనని యమ్మహాత్ముండు దేహంబుఁ జాలించు. కావున దద్ద
ర్శనం బవశ్యకర్తవ్యంబని సోదరులును సోదరయుక్తుండైన దామోద
రుండును గోవిందుఁడు మొదలుగాఁ గల వారలును భీష్ముఁ గాన నేగె. వ్యాస
దేవశ్రవసులు వాత్స్య నారదాసిత వసిష్ఠ వాల్మీకి విశ్వామిత్ర
లోమశ జైమినులు శుక్రుండు నశ్మక సుమంతు పైల మహర్షులు దేవ
స్థాన శాండిల్య దేవల మైత్రేయ హారీత బృహస్పతి చ్యవన సన
త్కుమార కపిల తుంబురు మౌద్గల్య తృణబిందు పిప్పలాద వాయు
సంవర్త పులహ కచ కాశ్యప పులస్త్య క్రతు దక్ష పరాశర మరీచ్యం
గిరః కాణ్వ గౌతమ గాలవ ధౌమ్య విభాండ మాండవ్య ధౌమ్ర
కృష్ణానుభౌతిక కోలూక మార్కండేయ భాస్కరి పూరణ కృష్ణ సూ
తాది తపోధనులును బరివేష్టింప నక్షత్రమధ్యంబునఁ జంద్రుంబోలి

* ఈ చిహ్నము నంటి పద్యములన్నియు మూలాంధ్రభారతములోనివి.

యుండు భీష్ముండు సమాగతుండైన వాసుదేవుంగని ప్రాంజలియై మనోవాక్కాయంబు లొక్కటిగాఁ జేసి విష్ణుఁ జిష్ణు శ్రీకృష్ణు నిట్లు సంస్తుతించె.

— భీష్మస్తవరాజము. —

ఉ. ఏమహనీయమూర్తి భజియింపఁగఁగోరి సవిస్తరంబుగా
నో మతిసంగ్రహంబుగనో సూక్తుల నెయ్యవి పల్కఁబూనితిన్
నామదిఁ గల్గువానిఁ గరుణామతి వాని గ్రహించి భక్తర
త్నామహిమోన్నతుండు సితకంజదళాక్షుఁడు నన్నుఁ బ్రోచుతన్.

ఉ. ఏపరమేష్ఠి హంసు జగదీశు ప్రజాపతి వాస్తవంపు స
ద్రూపమెఱుంగఁజాల రమరుల్ మునులేనియు నట్టి బ్రహ్మమున్
దాపసవంద్యునిం బరముఁ దత్పురుషున్ శుచిషత్తు నానత
ప్రాపకు భక్తిఁ గొల్చెద ననాద్యు ననంతు శుచిన్ మహామహున్.

కం. నీరూపము జగదీశ్వర
నారాయణుఁ డొక్కఁ డెఱుఁగు నాతని చే సం
సారార్తిభేషజం బని
ధీరమతుల్ సురలు మునులు దెలిసిరి పదపన్.

కం. ఏవాఁడ వెందుఁ గలిగితి
వీవని గంధర్వసురుదహిప్రవరులు ప్రా
గ్దేవతలును దేవతలును
భావింపఁగఁ జాలరీశ పాపవినాశా.

ఉ. ఎవ్వనియందు భూతతతు లెల్ల వసించును, జొచ్చుఁ గల్పమం
దెవ్వని నాశ్రయించు గుణబృందము సూత్రము రత్నపాళియ
ట్లెవ్వని నాత్మతత్త్వవిదు లెల్లకుఁ గర్తయు భర్తయందు, రే
నవ్విభు నాదిదేవుఁ బరమాత్ము ననంతు సమాశ్రయించెదన్.

కం. విశ్వము సదసద్గ్రథితము
శాశ్వతుఁడగు నెవ్వనియందు స్రజమున నిలుచున్

విశ్వాంగు విశ్వకర్తను
నశ్వేరు భజియింతు భక్తి నారాయణునిన్.

౬. ఘను సహస్రశీర్షు సాహస్రనేత్రు స
హస్రచరణు మఱి సహస్ర బాహు
మకుట వదను విశ్వమయుని నారాయణు
డనఁగఁబడెడు దేవు నాశ్రయింతు.

౭. వరద ! యణువులందుఁ బరమాణువవు నీవ
స్థూలములను మిగుల స్థూల మీవ
గురుపదార్థములను గురుతమంబవు నీవ
శ్రేష్ఠతతులఁ జాల శ్రేష్ఠుఁ డీవ.

౮. పాకసముదాయములును సనుపాకములను
గలిగి నిమనుపనిమనోఘములును నిన్న
సత్యకర్తఁ డటంచును సంస్తుతించు
సత్యసాధనంబులను నిన్ను సత్యసాను.

౯. నాలుగు సూత్రులుగల నిను
నాలుగు గోష్యంపుఁ జేర్న నతలోకపతిన్
మూఁల నొక్కింగిన వేత్తలు
పోలఁగ భజియింత్రు సిద్ధబుద్ధిస్తుతులన్.

౧౦. ఎవ్వనియందుఁ దపంబులు
నివ్వటిలున్ నిత్యముగను నాఱువేర్చినచో
నవ్వి ఫలదంబులగు నిపు
డెవ్వనినే యఁ జేరు నట్టియాశ్వరుఁ దలఁతున్.

౧౧. సర్వాత్ముని సర్వేశ్వరు
సర్వజ్ఞుని సర్వశక్తు సర్వు నభర్వున్
సర్వవిభు సర్వభావను
సర్వాధారుం దలంతు శ్రద్ధాయుక్తిన్.

కం. అరణిని జనించు హుతవహు
నరణిని వసుదేవునలన సతి దేవకి నుఁ
ర్వర వేదభూమి తోనా
ధ్వాగరతుఁడు గలిగినట్టి ప్రసనము గొలుతున్.

కం. అసలను గోసి యుత్తర
వ్యాసంగము గోసి నిన్ను యనఘాత్ముని మా
తోసి సత్తుండు గనుగొను శ్రీ
వాసా! తనయాత్మయందు ధ్యానసులీలన్.

కం. అతివాయు శక్రకర్తృని
సతిసూర్య జ్వలన తేజ నారాయణునిన్
అతిబుద్ధీంద్రియుని ప్రజా
పతినిన్ దుర్జ్ఞేయుఁ దలఁతుఁ బరమాత్ము హరిన్.

గీ. పురుషుఁడనఁగఁబడెదు భూరిపురాణములందు
యుగము తొలుత బ్రహ్మసూక్తి గనెదు
ఉదయము వేళ నీవ సంకర్షణుండవు
నిను నుపాస్యుఁ గొలుతు నీరజాక్ష.

కం. ఒక్కఁడవయ్యు దేవా!
పెక్కగు రూపముల నుద్భవించెదు నీవే
దిక్కని యనన్యభక్తులు
చక్కఁగఁ గ్రియలన్ భజింత్రు సర్వార్థప్రదా.

కం. నీవే కోశము జగతికి
జీవచయంబెల్లనున్ వసించును నీయం
దే వలయందలివిహగము
లై విశ్వము తెల్లనుండు సనయము నీతోన్.

కం. మతిఁ దెలియ లేరు బ్రహ్మము
ఋతసదసత్పరంబు నే కాక్షరమై
పతివై యనాదిమధ్య
క్షితివగునిను నెఱుఁగ లేరు సంయములు సురల్.

క. సురగంధర్వులు సిద్ధులు
నురగులు ఋషివరులు ననురాగింపఁగ నిన్నుం
బరమున్ సుఖక్షేమజమున్
స్థిరమతి నర్చింతు నెప్పుడు శ్రేయోనిధిన్.

గీ. హరి ననాదినిధను నారాయణుని లోక
విభుని నాత్మయోని విశ్వవిష్ణు
సాధుల దేవదేవు సత్ప్రసేవ్యు నవ్యక్తు
సంస్మరింతుఁ గొలుతు సన్నుతింతు.

గీ. దైత్యనాశనకార్య తత్పరతయొక్కఁ
డయ్యుఁ జంద్రేంద్రమూర్తుల నదితిగర్భ
మునను జనియించినట్టి కాంచనసవర్ణు
సౌఖ్యదాయకు సూర్యాత్ము సంస్తుతింతు.

గీ. అసురనిచయంబుఁ బూర్వపక్షమునయందు
బహుళపక్షమునయందుఁ బితరుల స్వసుధఁ దనిపి
ద్విజుల కెల్లను రాజువై వెలుఁగుచున్న
సౌమ్యరూపుని సోమాత్ము సంస్తుతింతు.

గీ. హుతవహాస్యంబులగు దేవతలచేత
సకల జగముల భరియింపఁ జలిపి వెండి
హవిసుఁ బ్రథమంబునందు నాహారగించు
సవనమూర్తిని హోత్రాత్ము సంస్తుతింతు.

గీ. అతుల సమధిక తేజుండునై మహాత
మంబు నావల వెలుఁగు నే మహితమూర్తిఁ
దెలిసినంతన మృత్యువు నొలఁగునట్టి
జ్ఞానగమ్యుని జ్ఞేయాత్ము సంస్తుతింతు.

గీ. శస్త్రమైన బృహదృక్క సవమునన్ బ్ర
హ్మోత్తమంచు మహాధ్వరమందు నగ్ని
లంచు నధ్వర్యువని విప్రబృందమెల్ల
సన్నుతించెడి వేదాత్ము సంస్తుతింతు.

గీ. వాక్యసముదాయ మెవ్వనికిఁ బాపములగు
సంధు లొప్పారు గనుపులై స్వరచయంబు
వ్యంజనంబులు భూషలై యతిశరాఖ్య
జగతిసురు లెన్ను వాగాత్మ సంస్తుతింతు.

గీ. మూఁడులోకంబు లోలి సముద్ధరింప
నెవఁడు యజ్ఞాంగ సూకరాకృతివహించి
యీవసుంధర రక్షింప నెత్తినట్టి
సారసత్త్వుని వీర్యాత్మ సంస్తుతింతు.

గీ. ఋగ్యజుస్సామముల కెల్ల నిక్కయగుచుఁ
బంచమహావిరాకృతిని బూని ప్రాకటముగ
సప్తతంతుస్వరూపమ్ము జానుమీఱు
సర్వ నందితు యజ్ఞాత్మ సంస్తుతింతు.

గీ. నాలుగింటను మఱియును నాలుగింట
రెంట నేనింట వెండియు రెంట నెవనిఁ
గూర్చి హోమంబు గావింత్రు కోవిదాగ్ర
జాతులమ్మూర్తి హోమాత్మ సంస్తుతింతు.

గీ. ఏ సుపర్ణుండు యజురాఖ్య వాసిగాంచు
ఛందములు మేను శీర్షంబు సవముగాఁగఁ
దనరఁగా రథంతర బృహత్పృథుఁడైన
సకల సంధాత స్తోత్రాత్మ సంస్తుతింతు.

గీ. విశ్వసృష్టికిఁగా ఋషుల్ వేయిసమము
లొప్పు సత్రంబు సాగింప సురదిగఘుల
పక్షులై వారలకుఁ గాసఁబడినయట్టి
సర్వమూలునిఁ దార్క్ష్యాత్మ సంస్తుతింతు.

గీ. ముక్తిఁ గాంక్షించు సజ్జనపుంజములకు
ధర్మ సద్వ్యవహార సాధనము లూని
సత్య మాధారముగ భవజలధి సేతుఁ
జక్క బంధించు సత్యాత్మ సంస్తుతింతు.

గీ. భిన్న ధర్మంబులన్ నెఱనేర్చువారు
వేఱువేఱు ఫలంబు లపేక్షింతురు
భిన్న ధర్మాళి నర్పింతు రెన్న నీకు
సర్వమయు నట్టి ధర్మాత్మ సంస్తుతింతు.

గీ. సర్వ మెవ్వనివలనను జన్మమొందుఁ
గామ మయ్యైన దేహంబుఁ గలుగు సర్వ
భూత తతులకు నున్మాద హేతు వెవఁడు
స్వాంతభవు నట్టి కామాత్మ సంస్తుతింతు.

గీ. వ్యక్తమందు మహర్షు లవ్యక్తు నెవని
రోయుచుందురో క్షేత్రజ్ఞుఁ డై యెవండు
క్షేత్రమునయందుఁ జక్క నాసీనుఁడగునో
సర్వమయు నట్టి క్షేత్రాత్మ సన్నుతింతు.

గీ. పదియు నాలుగుణంబులఁ బరివృతుని
నాత్మ దృక్కును నాత్మస్థుఁ ద్రష్ట సదవనిఁ
బదియు నేడవ వానిఁగ మదిఁ దలంత్రు
సాంఖ్య జనులట్టి సాంఖ్యాత్మ సంస్తుతింతు.

గీ. విడిచి నిద్దుర శ్వాసంబు బిగియఁబట్టి
సంయతేంద్రియులగుచును సంతసమున
యోగు లెవ్వని గాంతురు జ్యోతిరీతి
స్వాంతముల నట్టి యోగాత్మ సంస్తుతింతు.

గీ. పాపములయట్లు పుణ్యముల్ పాఱఁదోలి
మరలఁ బుట్టెదమనుభీతి మాని శాంతు
లగుచు సన్న్యాసు లెవ్వని నాశ్రయింత్రు
సౌఖ్యకరు నట్టి మోక్షాత్మ సంస్తుతింతు.

గీ. అగ్నియాస్యంబు దివిశిరం బాకసంబు
నాభి ధారిణిపదములు నయనములును
సూర్యుఁడుగ దిగ్వితానంబు శ్రోత్రములుగ
జానుమీఱిన లోకాత్మ సంస్తుతింతు.

గీ. మాస ఋత్వయన శరదంశములచేత
యుగములందు నావర్తించుచున్నవాని
సర్గలయముల కర్తయై జరుగువాని
శాశ్వతుని హరిఁ గాలాత్మ సంస్తుతింతు.

గీ. ప్రజ్వలద్వహ్ని భీషణ జాలికలను
యుగ సహస్రంబు కడపట నుగ్రభంగి
లోకముల భూతతతుల భక్ష్యీకరించు
సర్వ సంహారు ఘోరాత్మ సంస్తుతింతు.

గీ. ఆహరించి సమస్త భూతాళి నొకట
ప్రబలి లోకంబు నేకార్ణవంబుఁ జేసి
యేకతంబుగ బొలుఁడై యెలమిఁ గూర్కు
సర్వకారణు మాయాత్మ సంస్తుతింతు.

గీ. వేయుశిరములు గలిగిన వేల్పునకును
నాదిపూరుషునకు సమితాత్మునకును
కామకంధి చతుష్టయ కాండనుత్తు
శాంతునిఁ యోగనిద్రాత్మ సంస్తుతింతు.

గీ. పుష్కరాక్షునాభిపుష్కరమునయందుఁ
బుష్కరం బొకండు పుట్టెఁ నొలుత
సంభవించెదాన సర్వజగంబు లా
మూలపురుషుఁ బద్మమూర్తిఁ దలఁతు.

గీ. వారిధరతతి కేశ సంభారములను
నంగ సంధుల నిమ్నగ లమరియుండ
నుదరమున నాల్గు సంద్రంబు లొదిగియుండ
సంరమించెడు లోకమయాత్మ సంస్తుతింతు.

గీ. సర్గ మెవ్వానిచేతను సాగుచుండు
విక్రియనుగాంచు సర్గంబు వేనివలనఁ
జొచ్చు నెవ్వానిఁ బ్రళయంబు వచ్చువేళ
శ్రద్ధచే నట్టి హేత్వాత్మ సంస్తుతింతు.

గీ. శర్వరులయందు నీవుండు నిష్కృఢుండుగుచుఁ
బగల విష్టితుండగుచు నెవ్వాఁడు నెలఁగి
యప్రియప్రియముల సాక్షియై యుండునట్టి
జాగ్రదాఖ్యుని ద్రష్టాత్మ సంస్తుతింతు.

గీ. కార్యములనెల్ల నెవ్వఁడు కార్యుఁడగుచు
ధర్మకామార్థములను దత్పరుండు నగుచు
వెలుఁగు వైకుంఠుఁ డనుపూర్వుఁ గలుగు దేవు
సర్వఘటకుని గార్యాత్మ సంస్తుతింతు.

గీ. బ్రాహ్మణులు నీదువక్త్రంబు బాహుయుగము
క్షత్రవర్ణంబు వైశ్యులు సక్థితలము
పాదములయందు శూద్రులు పరఁగునట్టి
సర్వవర్ణుని వర్ణాత్మ సంస్తుతింతు.

గీ. అన్నపానేంధనమయుండ వగుచు రసము
ప్రాణములు వర్ధిలఁగ వ్యాపకుండవగుచు
భూతధారణ కార్య సంపూర్ణతఁగను
శస్త చరితుని బ్రాణాత్మ సంస్తుతింతు.

గీ. ప్రాణికోటుల ప్రాణధారణముపొంటె
నన్నమును నాల్గువిధముల నాహరించి
యదియు జీర్ణింప జఠరంబునందు నగ్ని
సరణి వర్తించు పాకాత్మ సంస్తుతింతు.

గీ. విషయములయందు సాదరవృత్తి నెలఁగు
వారు వైషయికంబులై పలుగుణవి
తానములచేత విషయగోష్ఠగ వచించు
చతుర చర్యుని గోత్రాత్మ సంస్తుతింతు.

గీ. అప్రమేయ శరీరంబు దీప్రముగను
సర్వగతములు బాహులు లోచనములొప్పఁ
బార హీనమహా పరిమాణపటిమ మమరు
సర్వ నిలయుని దివ్యాత్మ సంస్తుతింతు,

గీ. పరుఁడు కాలంబుకంటెను బరుఁడు యజ్ఞ
మునకు సదసత్తులకుఁ బరుండను నెవం డ
నాది యయ్యును విశ్వాది యగు నెవండు
సర్వవిభు నట్టి విశ్వాత్మ సంస్తుతింతు.

గీ. వైద్యుతుండును జఠరసంవర్తి మఱియు
పావకుండును శుచి సర్వభక్షణముల
దహనుఁడగుచును లోకంబుఁ దనరఁజేయు
శస్తతేజస్వి వహ్న్యాత్మ సంస్తుతింతు.

గీ. ప్రభువు శ్రీమంతుఁడెవఁడు భూభరణకేళి
సలుపుచుండు రసాతల స్థాయియగుచు
నట్టి భగవంతుని ననంతు నవ్యయాత్మ
సాధు వందితు శేషాత్మ సంస్తుతింతు.

గీ. జ్వలన సూర్యేందు తారకావర్గమునకు
మొనసి తేజస్వులగు దివ్యమూర్తులకును
తేజ మెవ్వండు గూర్చు స్వతేజమునను
నట్టి భగవంతుఁ దేజోమయాత్ముఁ దలఁతు.

గీ. భూతపంచకావస్థితముగఁ బరఁగు
నాత్మసుజ్ఞానమును జ్ఞానమని యెఱింగి
వేని జ్ఞానంబుచేతఁ బ్రకాశింతు రట్టి
సకల వేదిని జ్ఞానాత్మ సంస్తుతింతు.

గీ. పరమ ఋషులును సాధ్యులు భక్తియుక్తి
సాంఖ్య యోగంబులను వినిశ్చయము దెలిసి
యెవని తత్త్వంబు సారంబు నెఱుఁగువారు
జ్ఞానమయునట్టి గుహ్యాత్మ సంస్తుతింతు.

గీ. కేల దండంబు శిరమునఁ దూలు జడలు
ప్రేలు పొట్టను గలుగు శరీర మమరఁ
దాలిచి కమండలువును నిత్యంబు వెలయు
సత్త్వవర్తిని బ్రహ్మాత్మ సంస్తుతింతు.

గీ. మూఁడు కన్నులు ధరియించి మూఁడు మొనల
వాలు దాలిచి భస్మలేపనము గలిగి
యూర్ధ్వ లింగస్వరూపమ్ము గనుపఁ బ్రమథ
సంఘ నాయకు రుద్రాత్ము సంస్తుతింతు.

గీ. అర్ధ చంద్రుని శీర్షంబు నందుఁ దాల్చి
విషధరంబులు యజ్ఞోపవీతములుగ
శూలముఁ బినాకమును దాల్చి కేల లోక
శంకరుండగు నుగ్రాత్ము సంస్తుతింతు.

గీ. దేవకీ గర్భమున వసుదేవునకును
యదుకులంబున జనియించి యబ్జచక్ర
గదలు హస్తాంబుజంబులఁ గ్రాలు దురిత
సంహరణుని దేవాత్ముని సంస్తుతింతు.

గీ. తలల పుఱ్ఱెల పేరులు దాల్చి మేన
వ్యాఘ్ర చర్మాసనముఁ జేసి భస్మములను
మేనియం దెల్లఁ బూయుచు నమేయగుణప్ర
సార కెదలోన రుద్రాత్ము సంస్తుతింతు.

గీ. సర్వపాశానుబంధన సంచయముల
సకలలోకరక్షణ శాలి యగుచు
మొనసి భక్తకదంబంబు మోహపఱుచు
శక్తియుతుని మోహనాత్ము సంస్తుతింతు.

గీ. సర్వగతుఁడయ్యు నిత్యంబు సకలజీవి
హృదయములయందు సాక్షిత్వరీతి నిలిచి
తనుతఁ దనరి సంగాతీతుఁడునైన స
సారసాక్షుని సూక్ష్మాత్ము సంస్తుతింతు.

గీ. పంచభూతాత్మభూతుఁడై ప్రబలిభూత
నిచయములకెల్ల నాదియై నిధనమునకు
హేతువై ద్రోహ మోహ కోపేతరతను
జరుగువేల్పును శాంతాత్ము సంస్తుతింతు.

గీ. ఎవనియందుండు సర్వంబు నెవనివలనఁ
గలుగు నెవ్వఁడు సర్వంబు గలుగు నెల్ల
యెడల సర్వమయుండగు నెవ్వఁడట్టి
సకలు భగవంతు సర్వాత్ము సంస్తుతింతు.

గీ. భోగ సాహస్రరచితసా భోగదివ్య
నాగరాజవిభూషితా భోగముగ్ధ
విమలపర్యంకమున నిద్ర రమణఁగొను
శార్ఙ్గకోదండు నిద్రాత్ము సంస్తుతింతు.

గీ. రుద్రు లాదిత్యులు వసుమరుత్తు లశ్వి
నితనూజులు విశ్వులు నిఖిలసురులు
వసువులును సిద్ధసాధ్యు లెవ్వాఁడో యట్టి
చక్రహస్తుని దేవాత్ము సంస్తుతింతు.

* * * * *

అని స్తుతించి నమస్కరించినఁ గృష్ణుండు నిజకటాక్షంబున నతని దేహతాపంబు వాపి, గాంగేయా! నీతోడ ధర్మజ్ఞానం బంతరించుఁగావున నీవీధర్మనందనునకు నెఱుఁగఁదగినవెల్ల నెఱింగింపుమనిన నాయనయు నట్లు గావించె. అవల నుత్తరాయణంబగుడు దేవ భీష్ముండు కృష్ణసన్నిధి దేహంబు చాలించె. కృష్ణసమాహితుఁడై పాండవులు హాస్తినాపురంబున కరుదెంచి సుఖంబుండిరి.

ఇట్లు భగవంతుండైన శ్రీకృష్ణుండు ధర్మనందనుండును ధర్మిష్ఠుండునైన యుధిష్ఠిరు సింహాసనంబునఁ బ్రతిష్ఠించి దేశంబు నకంటకంబొనరించి,

శ్లో. పరిత్రాణాయ సాధూనాం, వినాశాయ చ దుష్కృతామ్,
ధర్మసంస్థాపనార్థాయ, సంభవామి యుగే యుగే.

అను తన నియమంబును సంపూర్ణంబుగఁ గొనసాగించినవాఁడయ్యె.

అంత నొక్కనాఁడు కృష్ణుండు ద్వారకానగరమునకుఁ బోవనుద్యుక్తుఁడగుటయు నది యెఱింగి దివ్యసభాంగణంబునఁ గృష్ణుని

తోడ నిచ్చావిహారంబు సలుపుచుండు సమయంబున నర్జునుండు గృష్ణునితో నిట్లనియె.

మహాత్మా! యుద్ధసమయమున నీ ప్రభావంబు దెలిసికొంటిని. నీ యైశ్వర్య రూపంబుఁ గంటి. అప్పుడు సౌహృదబలంబున నీవు వచించిన వాక్యములను మఱచితిని. అవి మరలమరల వినఁ గోరుచుఁ జాలం బద్యెడితిని. నీవు ద్వారకకుఁ బోవ యత్నించుచున్నవాఁడ వగుట నా కవి మరలఁ దెలుపుమనినఁ గృష్ణుఁ డిట్లనియె.

దేశికలీల.

అనుగీత.

అర్జునా! యప్పుడు నీకు సనాతనము రహస్యము నగు ధర్మమును బోధించితిని. ధర్మతత్త్వము శాశ్వతలోకవిషయ ముపన్యసించితిని. నీవు మతిహీనుఁడవై గ్రహింపవైతివి. ఇది నాకు మిక్కిలి యప్రియమైనది. అది యంతయు నిప్పుడు చెప్పుటకు స్మృతి కలుగదు. నీవు శ్రద్ధాహీనుండవు. దుర్బుద్ధివి. అప్పుడు చెప్పినదంతయు నిప్పుడు చెప్ప సాధ్యపడదు? అప్పుడు నేను నీ కుపదేశించినది బ్రహ్మము నెఱుంగుటకు సుపర్యాప్తము; యోగయుక్తుఁడనై నీకుఁ బరబ్రహ్మ విషయముఁ జెప్పితిని. ఆ విషయమైన పురాతనేతిహాస మొండుగలదు వినుము. దీనినినీవుమనస్సుననిలిపితేని యుత్తమగతిని బ్రాపింపఁగలవు.

ఒకానొక బ్రాహ్మణుఁడు స్వర్గబ్రహ్మలోకములనుండి మా కడకు వచ్చెను. ఆయనను మేము పూజించితిమి. మే మడుగఁగా మా కాయన చెప్పిన విషయము నీకుఁ జెప్పెద వినుము. నాతో బ్రాహ్మణుఁ డిట్లనియె. నీవు మోక్షధర్మమునుగూర్చి ప్రశ్నించుచున్నవాఁడవు. నీ వీ విషయముఁ జెప్ప నన్నుఁ నడుగుట నాయందలి దయచేతఁగాని నీ వెఱుంగక కాదు. కావున నేను జెప్పు మాటలను సావధానుఁడవై వినుము.

మున్ను కాశ్యపుఁడను బ్రాహ్మణుఁడు తపోయుక్తుఁడు, ధర్మవిత్తముఁడు, శాస్త్రరహస్యవేది, యూహాపోహములయందు నిపుణుఁడు, వేదరహస్యజ్ఞుఁడు, జ్ఞానవిజ్ఞానపారగుఁడు, లోకతత్త్వార్థకుశలుఁడై, సుఖదుఃఖముల నెఱింగి జాతిస్మరణతత్వజ్ఞుఁడై, పాపపుణ్యకోవిదుఁడై, కర్మములచే దేహి యొందు నుచ్ఛనీచ గతులఁ గని సిద్ధుఁడై ముక్తునివలెఁ దిరుగుచుఁ బ్రశాంతుఁడు సంయతేంద్రియుఁడున్నన తటాలున కానరాకపోవు మార్గమెఱిఁగి, యంతర్హితులైన సిద్ధులతోఁ జక్రధరులతో సంచరించుచు, నేకాంతమున వారితో సంభాషించుచు, దేనియందును దగులుపడక గాలివలెఁ దిరుగుచు నొకానొక బ్రాహ్మణుఁ జూచి తాను విన్న గుణములన్నియు నాయనయం దుండుటగని సద్భక్తిఁ దచ్చరణంబుల వ్రాలి నమస్కరించి గురువునొద్ద శిష్యుఁడువలెఁ జేతులు కట్టుకొని వినయయుక్తుఁడై యతని యనుగ్రహమునకై వేచియుండె. ఇట్టి సద్గుణములచే నా సిద్ధుఁడు సంతోషించి శిష్యునియెడఁ బ్రసన్నుఁడై యిట్లనియె.

నానావిధ కర్మములచేతను, కేవల పుణ్యయోగముచేతను మనుష్యు లీ లోకములో నానా గతులనుగాని స్వర్గలోక స్థితినిగాని పొందుదురు. అత్యంతసుఖ మెందును గానరాదు. శాశ్వతస్థితియు నెందును లేదు. అతికష్టపడి సంపాదించిన గొప్ప పదవులనుండి మరలమరల భ్రష్టులై పడుచుందురు. కామక్రోధవశుఁడనై యాశకుఁ బాలుపడి పాపము నాచరించుటవలన నానేకములు నీచములు దుఃఖకరములు నగు గతులు ప్రాప్తించెను. మరలమరలఁ జచ్చితిని. మరలమరలఁ బుట్టితిని. అనేకవిధములైన యాహారముల భుజించితిని. నానావిధములైన చన్నులనుండి పాలు త్రావితిని. పెక్కుతరగతులుగల తల్లులు, పరస్పర భిన్నగుణులైన తండ్రు లెందఱో యైరి. విచిత్ర సుఖదుఃఖముల ననుభవించితి. ఎన్నిమారులో ప్రియపదార్థములను జనులను బాసితిని. ఎన్నితడవలో యప్రియ పదార్థములను జనులనుగూడి యుండవలసివచ్చెను. ఎంతో కష్టపడి సంపాదించిన ధనము నష్టమయ్యెను. ఇతరులవలనను బరులవలనను

మిగులఁ గష్టములు ననవమానములు పడితిని. శరీర సంబంధములు మానస సంబంధములు నగు బాధల ననేకములకు లోనైతిని. ఉగ్రములైన యవమానములు బంధములు వధలు ననుభవించితిని. నరకములలోఁబడి యమలోకమున యాతనలకు లోఁబడితిని. ముసలితనము రోగము సర్వదా నేదో యొక వ్యసనము ద్వంద్వబాధలు లోకమున నన్నియో లభించెను. ఆవల నేకానేకప్పుడు నాకు మనస్సులో నేమి యీ పుట్టుట యేమి యీ గిట్టుట యేమి దుఃఖానుభవము. ఎప్పటికి వీనినుండి తప్పించుకొనుట యని మిక్కిలి నిర్వేదము నైరాశ్యము జనించెను. ఇట్లు విచారించి విచారించి మిగుల దుఃఖితుఁడనై లోకతంత్రములను సుఖములను దుఃఖములను నన్నిటిని వదలుకొంటిని. అప్పుడీ మార్గమెఱిఁగి దీని ననుష్ఠించితిని. ఆవల మనశ్శాంతి కుదురుపడ నిప్పుడు నీవు చూచు సిద్ధి కలిగెను. దీనిని విడిచిపోయిన పిమ్మట నీ లోకమునకు మరల రాను. నేను సిద్ధిని పొందువఱకుఁ బ్రతియుగమువఱకు లోకములగిరియు నాకుఁ గలుగఁ బోవును శ్రమగలిగియుఁ బరికించుచుందును. ఇట్టి యుత్తమసిద్ధి పొందినవాఁడనై యిక్కడనుండి సత్యలోకమున కరిగి యచ్చటనుండి బ్రహ్మపదము నొందెదను. ఈ విషయమున నీవు సందేహింపవలదు. నేను మనుష్యలోకమునకు మరల రాను. నీ కేమి కావలయునో కోరుము. నీ యుద్దేశ్యము నాకుఁ దెలియును. అది నెఱవేఱు కాలము వచ్చినది. కావుననే నేను నీ కిది చెప్పవలసివచ్చెను. శీఘ్రకాలముననే నీ లోకమువిడిచి పోయెదను. నీ నడవడికిఁ జెలిమికి మిగుల సంతసించితిని. నీ కోరుచొప్పున నీవు తెలియఁదగిన విషయము నుపన్యసించెదను. నీ బుద్ధి శ్లాఘ్యము. దాననే నీవు నన్నడుగఁగలిగితివి.

అనిన నమ్మహీసురుఁడు సిద్ధుని పదముల వ్రాలి నమస్కరించి యిట్లనియెను. మహాత్మా ! యీ దేహ మెట్లు నశించును ? ఎట్లు మఱియొక దేహము ప్రాప్తించును ? ఎట్లనేక జన్మకష్టములు పలుమాఱ ననుభవించి ముక్తుఁడగును ? కొంతకాలము ప్రకృతి సాంగత్యము గలిగియు జీవుఁడు ప్రకృతిదత్తమైన తద్దేహంబు నెట్లు విడువఁగలఁడు?

జీవుఁడు శరీరమును వదలి యెట్లు తద్భిన్నంబైన బ్రహ్మంబును బొందును ? మనుష్యుఁడు తానార్జించిన శుభాశుభకర్మంబుల ఫలంబుల నెట్లనుభవించును ? దేహరహితుండైన జీవుఁ డెచ్చట కర్మఫలముల ననుభవించును ? అని యడిగిన సిద్ధుఁ డీ ప్రశ్నములకు వరుసగ నిట్లు ప్రత్యుత్తర మిచ్చెను.

ఆయుష్యకర్మంబు లీ దేహమునందే తీవ్రఫలదంబులగు. ఆయుః కీర్తికరంబులైన కర్మంబులు చేయు దేహి యనేక దేహంబులఁ బ్రాప్తించు సమయంబున నాయువు తగ్గుచుండఁగా విపరీతకార్యంబులఁ జేయ నారంభించు. వినాశము సమీపించ బుద్ధియు విపరీతమగును. నిజ దేహ సత్త్వబలకాలంబులఁ దెలిసినవాఁడును దెలియనివాఁడును నపరిశుద్ధాత్ముఁడై విరుద్ధాహారమును మితిమీరి యకాలంబుల భుజించును. అట్టి సమయంబున హానికరంబైన కార్యంబులఁ జేయును. ఒక్క సమయమున నెక్కువగ భుజించును. వేఱొక సమయంబునఁ బస్తులుండును. పరస్పరము విరోధించు దుష్టాన్నపానముల నామిషంబుల సేవించు. గురుపదార్థంబుల నమితంబుగ భుజించు. లేదేని మున్ను భుజించిన పదార్థము జీర్ణింపకముందే భుజించును. దేహ పరిశ్రమము సురతము నతిమాత్ర మొనరించును. మలమూత్రముల విడువవలసి యుండినను బనులయందలి యాసక్తిచేత విడువక బిగించును. రసవంతమైన దానిని మిక్కిలి భుజించును. పగట నిద్రించును. జీర్ణముకాని యాహారము దాని సమయము వచ్చినప్పుడు వాయు పైత్త్యాది దోషములఁ గలిగించును. ఇట్లు దోషము లుద్భవించుటచే రోగములు పుట్టును. అవి ప్రాణముల హరించును. కొన్ని సమయంబుల నివి యురిపోతలు లోనగు విపరీతవిధంబులఁ బరిణమించుటయుఁ గలదు. ఆ కారణములచేత జీవి కా శరీరము వదలిపోవును. నేను జెప్పినది చక్కఁగ బోధపఱచికొనుము. తీవ్రవాయు ప్రేరితంబై దేహంబున నుష్ణంబు ప్రకోపించి దేహమంతయు వ్యాపించి సర్వప్రాణముల నిరోధించును. ఉష్ణంబు తీవ్రమై ప్రకోపించి జీవస్థానముల భేదించి వానివాని కర్మములు సాగకుండ నాఁపును. అంతట

బాధపడుచు జీవుఁడు దేహమును వదలును. మర్మస్థానము లెట్లు భేదిల్ల వేదన సహింపలేక జీవుఁడు దేహమును విడచిపోవును. జలగ పులకుఁ బ్రాణము పోవునట్టి వేదనయు గర్భప్రవేశమునందలి వేదనయు గర్భమును వెలువడునప్పటి వేదనయు సమానములు. మర్మస్థ [illegible] జననమరణ [illegible]ములు. అంగసంధులు భేదిల్లును. గర్భమునీటిచే నిండఁబడినట్లు బాధ కలుగును. [illegible] ప్రకోపితంబై శైత్యము నొందించును. దానివలన దేహోష్మము నశ్యించి పంచభూతములు తమ కారణమైనవానిని విడిచిపోవును. [illegible] మయంబుగా దేహమునందుండి ప్రాణాపానములని పేరొందిన వాయువులు కష్టముమీఁద శరీరము వదలి యూర్ధ్వముగఁ బోవును. ఇట్లు ప్రాణవాయువు దేహమును వదలిపోవ నుచ్ఛ్వాస నిశ్వాసములు నిలుచును. దేహము చేష్టలేక శ్వాసములేక [illegible] చేష్టలు వదలి యుండువానినే మృతుఁడందురు. [illegible]ము స్రోతస్సులవలన [illegible]ములను [illegible] ప్రాణము [illegible]ములు. వాని దేహమున [illegible] స్రోతస్సుల యందుఁ గలిగియున్నవి. దేహమునందు పంచభూతము [illegible] దృఢముగ సంక్షోభవించియుండును. వానినే మర్మస్థానము లందురు. [illegible] మాయము. ఆ మర్మములు భిన్నములు కాఁగా [illegible] ప్రవేశించి శీఘ్రముగఁ బ్రాణాధారమగు దేహసత్వమును నిరోధించును. అప్పుడు చైతన్య ముండియు దేహ [illegible] తెలిసికొనలేఁడు. మర్మస్థానములు సంవృతములగుటవలనఁ దమస్సుచే జ్ఞానము కప్పఁబడిపోవును. అప్పుడు జీవుఁడు నిలువ స్థానములేక వాయువుచేఁ జలనము నొందును. ఆకాలమున దారుణమై దీర్ఘమగు నుచ్ఛ్వాసమును విడుచుచు నచేతనమగు దేహము వణఁకఁగ జీవుఁడు దేహమును వదలిపోవును. జీవుఁడు దేహమును వదలినను వాఁడు చేసిన పుణ్యపాపకర్మములు వానిని వదలక వెలువంకల నంటుకొనియే యుండును. జ్ఞానసంబంధ

న్నులు శ్రుతనిశ్చయులు నగు బ్రాహ్మణులు జీవుఁడు పుణ్యుఁడో పాపియో తెలిసికొనఁగలరు. కన్నులుగలవారు చీఁకటియందు వెలుఁగు మిణుఁగురు పురుగుఁజూచి తెలిసికొనురీతి జ్ఞాననేత్రముగల యోగసిద్ధులు దివ్యచక్షువులచే జీవుఁడు గర్భమునఁ బ్రవేశించుటయుఁ బుట్టుటయు దేహమునువదలి పోవుటయుఁ జూతురు. జీవుని వివిధస్థానములు శాస్త్రమువలన నెఱుఁగవలయును. జంతువులందు నీ భూమియే కర్మభూమి. ఇందు శుభాశుభములైన కార్యంబులొనర్చి యా కర్మములకుఁ దగినట్లు కొంచమో గొప్పో భాగము ననుభవించును. ఇందుఁ బాపకర్మము నాచరించువారు నరకము పాలగుదురు. తలక్రిందుగఁ గూలు నీగతి మిగుల గష్టమైనది. ఇందు మనుష్యులు వండఁబడుదురుగదా. కావుననే మోక్షము దుర్లభము. దానంజేసి తన్నుఁ దాను రక్షించుకొనుటకుఁ బ్రబలప్రయత్నము చేయవలయును. ఊర్ధ్వలోకమునకుఁ బోయినవారి గతులు వివరించెదను వినుము. వానిని వింటివేని యే కర్మము మంచిదో యేది చెడ్డదో యను విషయమున నీకు నిశ్చయజ్ఞానము కలుగును. ఆ లోకములు నక్షత్రరూపములుగను జంద్రమండల రూపముగను నున్నవి. ఈస్థానములు పుణ్యము చేసినవారివని యెఱుఁగుము. అందేగినవారు వారిందుఁ జేసిన పుణ్యకర్మఫలము క్షయింపఁగా మరలమరల నా స్థానములందుండి పడిపోవుదురు. ఆ స్వర్గమందును గొప్పయది కొంచెమని మధ్యమని తరగతులు గలవు. ఆ స్వర్గమందుఁ దమకంటె నెక్కువ తరగతియందుండువారిని జూచువారికి సంతోషము లేదు. ఇతరుల యభ్యుదయముఁ గని యతృప్తి పడుచుందురు. ఈ గతులు నీకు వివరించితిని. ఇఁక జీవుఁడు గర్భస్థుఁడగు విధమును దెలిపెద వినుము.

పుణ్యకర్మములకుఁ బాపకర్మములకు నీ లోకమున నాశము లేదు. వానికి వానికిఁ దగినట్లు ఆయా దేహమునందుఁ దవిలి యవి జీవుని ఫలముఁ గుడువఁ జేయుచుండును. ఒక ఫలబీజమును నాటిన దాని వలన ఋతువున నెన్నియో ఫలము లుద్భవించునట్లు శుద్ధమైన మనస్సుతోఁ జేయు పుణ్యము విస్తార ఫలము నొసఁగును. పాప మన

స్సుచేఁ జేయు పాపములు నట్లే ఫలించును. జీవుఁడు మనస్సును ముందుంచుకొని కార్యములుచేయుటయందు వర్తించును. కావున కామక్రోధ యుక్తుఁడై కర్మముల నాచరించి జీవుఁడెట్లు గర్భమునఁ బ్రవేశించునో యావిధమును దెలిపెద వినుము.

రక్తముతోఁ గూడి శుక్లము స్త్రీల గర్భాశయమునఁ బ్రవేశించి పూర్వ కర్మబలంబున శుభమో యశుభమో యగుక్షేత్రముగ నేర్పడుచున్నది. క్షేత్రగతుండగు జీవుఁడు సాత్మ్యుఁడగుటచేతను సవ్యక్తుఁడగుటచేతను దేనికిని నష్టుఁడుగాఁడు. కావుననే యతఁడు శాశ్వత బ్రహ్మమనంబడును. సర్వభూతముల కతఁడే బీజము. అతని చేతనే జంతువులు జీవించుచున్నవి. ఆ జీవుఁడు సర్వభూతముల గర్భముల నన్నిభాగముల నావేశించి ప్రాణస్థానములం దన్నిటనున్న వాఁడై మనోగుణమును బురస్కరించుకొని ప్రాణరక్షణమును గావించును. ఆ కారణముచే మనస్సుతోఁ గూడి గర్భమంగములఁ గదలింప నారంభించును. ఇనుమును గరఁగించి బొమ్మవంటి యచ్చుపోఁ బోసిన బొమ్మవంటి యాకారముగల దెట్లగునో యట్లే జీవుని ప్రవేశ విధము నెఱుంగుము. అగ్ని యినుపగుండునందుఁ బ్రవేశించి దాని నెల్ల నెట్లు వేఁడిగఁ జేయునో యట్లే జీవుఁడును దేహమునందని యెఱుంగుము. దీపంబు తానొక్కచోనుండియు నింటినెల్ల నెట్లు ప్రకాశింపఁ జేయునో యట్లే జ్ఞానము దేహమునంతయుఁ బ్రకాశింపఁ జేయును. పూర్వదేహమునఁ జేసిన కర్మము శుభమో యశుభమో యది సర్వమీదేహమున ననుభవించును. ఆ పూర్వకర్మము క్షీణించిపోవ నాజన్మమునఁ జేసిన కర్మముల ననుభవింప వేఱొక దేహమున బ్రవేశించుచుండును. మోక్షసాధన యోగధర్మంబు నాచరించువఱకు నిట్లు మరల మరల జన్మించుచుండవలయును. జనన మరణములను సుడిగుండమునుండి తప్పించుకొనిపోవు జీవి సుఖపడు ధర్మము నీకుఁ జెప్పెదను వినుము.

దానము, వ్రతము, బ్రహ్మచర్యము, యథోక్త వ్రతధారణము, దమము, ప్రశాంతి, భూతదయ, సంయమము, ఆనృశంస్యము, పరుల

ద్రవ్యము గ్రహింపకుండుట, సమస్త భూతముల విషయమున వంచనము లేక వాని కపాయము కలిగింపక వర్తించుట, బ్రాహ్మణశ్రేష్ఠుల సేవ, దేవపూజ, అతిథిపూజ, గురుపూజ, దానము, ఇంద్రియనిగ్రహము, శుభకర్మములయందు వర్తించుట, ఇవి సజ్జనప్రవర్తనలని చెప్పఁబడును. ఇట్టి ధర్మవర్తనము ప్రజలను శాశ్వతముగ రక్షించును. సజ్జనులాచరించు ధర్మమే సదాచారము. అది యుగయుగాంతరములఁ బ్రయోజనపడును. ఈ సదాచారమును సజ్జనులయందు ప్రధానముగ నెలకొని కానవచ్చును. ఈ ధర్మమును నుడువువాఁడు మూర్ఖుఁడుగాఁడు. లోకము భ్రష్టమైనప్పుడు మరల సదాచారముచేతనే యుద్ధరింపఁబడును. వీరిలో యోగి యుత్తముఁడగుఁ గావున శ్రేష్ఠుఁడు. సదా ధర్మమున నెప్పుడెప్పుడెట్లెట్లు వర్తింపవలయు నట్లట్లు వర్తించు పురుషుఁడు దీర్ఘకాలమున సంసారముక్తి గనును. ఈవిధముగఁ బూర్వకర్మమును సమస్త జంతువు లనుభవించును. ఈ భూమిమీఁద మరల మరల జన్మించుట కదే కారణము.

ఏ కారణముచే శరీరగ్రహణము మొదటఁ గలిగెనని కొందఱు సందేహింతురు. ఆవిషయము చెప్పెద వినుము. సర్వలోకపితామహుండైన బ్రహ్మ తొలుత శరీరమును గ్రహించి స్థావర జంగమాత్మకమైన త్రిలోకమును సృజించెను. తొలుతఁ బ్రధానమును శరీరులచేతనమును సృజించెను. అది సర్వలోకముల వ్యాపించియున్నది. దానినే యుత్తమమని యందురు. దీని పేరు క్షరము. దీనికంటె నుత్తమమైనది యక్షరము. అదియే యమృతము. ఈ మూఁటిలో వేఱువేఱుగ భావించినచోఁ బ్రతి పురుషునందు క్షర మక్షరమను రెండును గానవచ్చును, తొలుత గోచరించినవాఁడై బ్రహ్మ స్థావరములను మహాభూతములను దొలుత సృజించెను. ఈ భూతములకుఁ గాలపరిమాణము, భూతములకు మరల మరల రాకపోకలను, గల్పించెను. ఆత్మసాక్షాత్కారమును గలిగి పూర్వజన్మవిషయజ్ఞానముగల మేధావి యెట్లు చెప్పెనో యట్లు చెప్పెద వినుము. సుఖదుఃఖము లనిత్యము లనియుఁ గాయ మమేధ్యస్థానమనియు, నది

...కర్మాదులవలన నశించునది యనియుఁ, దలఁచుచు నవ్వడిందలి
...ంచితసుఖమును సుఖముగా నే తలంచునో యట్టివాఁడు దాఁటరాని
...యీ ఘోర సంసారసాగరమును దరించును. దేహము జరామరణ
...రోగపీడితమయ్యుఁ బ్రధానతత్త్వ మెఱింగినవాఁడు చేతనావంతుఁడై
...మైన సమస్తభూతంబు లందలి స్థైర్యమును సమముగాఁ జూచును.
...యట్టివాఁడు పరమపదమును నెదకుచున్న తీరాగమములు దప్ప నిన్నే
...దముఁ జెందును. ఈ విషయమై యనన్య ... దేహి యనెను.
శాశ్వతము నవ్యయము నగు పదమును గూర్చిన యుక్తిమార్గమును
దెలిపెదను.

ఎవ్వఁ డేకాంతముగఁ గూర్చుండి మానసిమై కొంచెమైన దేనిని
జింతింపక క్రమక్రమముగ స్థూలములనెల్ల సూక్ష్మములఁ గలు
పునో వాఁడు నిరారంభకుఁడగును. సర్వమిత్రుఁడు సర్వసహుఁడునై
యనుమును రక్తుఁడై యింద్రియయుక్తుఁడై భయక్రోధములు లేక కామ
మును జయించినవాఁడును, సదాశుచియై సర్వభూతములు తనవలె నే
యని తలంచుచు నియతేంద్రియుఁడై మానాభిమానముల వదలిన
వాఁడును, జననమరణములందును సుఖదుఃఖములందును లాభా
లాభములందును, ప్రియాప్రియములందును సమబుద్ధి గలవాఁడును,
కోరికలెల్ల మాని యెవ్వరి ననమానింపక నిర్ద్వంద్వుఁడై వీతరాగమైన
మనస్సుగలవాఁడును, శత్రుహీనుఁడును బంధుహీనుఁడును సనత్సు
త్యుఁడు ధర్మార్థకామ వర్జితుఁడు నిరాకాంక్షియగువాఁడును, ధర్మా
ధర్మములఁ బొందఁ బోవక పూర్వసంచిత కర్మఫలముల నాశింపక
యుత్తమగతి నొందఁగోరి ప్రశాంతాత్ముం డగువాఁడును, నకర్ముఁడు
నవికాంక్షుఁడునై జగ మశాశ్వత మనియు నస్వస్థ మనియు నవశ
మనియు సర్వదా జన్మమృత్యు జరాయుతమనియు నిశ్చయజ్ఞానము
గలిగి వైరాగ్య బుద్ధియుక్తుఁడై తనయందలి దోషములందే దృష్టి
నిలుపువాఁడును శీఘ్రకాలమునందే యాత్మ బంధములవలన విడివ
డును. ఆత్మ రూపరసగంధ స్పర్శ శబ్ద పరిగ్రహ రహితమని తెలియ
రానిదని యెవ్వఁడెఱుఁగునో వాఁడు ముక్తుఁడు. పంచభూత గుణహీ

నుఁడని, యమూర్తియని, యకారణుఁడని, యగుణుఁడయ్యు గుణముల ననుభవించునని యాత్మ నెవ్వఁడు చూచునో వాఁడు ముక్తుఁడు. శరీర మానస సంబంధములైన కోరికలనెల్ల వదలినవాఁడు కట్టెలు లేని యగ్ని యాఱిపోవునట్లు మెల్లగ నిర్వాణమును బ్రాపించును. సర్వ సంస్కారములను వదలి నిర్ద్వంద్వుఁడై దేనినైనను నిది నాది యని తలంపక తపస్సుచే నింద్రియముల నడపించువాఁడు ముక్తుఁడే. ఇట్టివాఁడు సర్వసంస్కార నిర్ముక్తుఁడై సనాతనము పరమము సశాంతము నచంచలము నిత్యము నక్షరము నగు బ్రహ్మమును బొందును. ఇఁక దేనిని దెలిసికొనిన యోగు లాత్మను జూడఁగలరో దేనికంటె నుత్తమమైనది లేదో యట్టి యోగశాస్త్రమును జెప్పెద వినుము.

తొలుత తీవ్రముగఁ దపస్సుచేసి యనంతరము మోక్షయోగమునకై యత్నింపవలయు. వ్రతోపవాసములచే దేహమును దపింపఁజేయని వాఁడు మోక్షయోగాధికారి గాఁజాలఁడు. తపస్వి యింద్రియముల నుపసంహరించి మన స్స్వాత్మయందు నిలుపవలయును. తపస్వియై సర్వదా యేకాగ్రచిత్తుఁడై దంభాహంకార రహితుఁడై ప్రజ్ఞావంతుఁ డగు బ్రాహ్మణుఁడు తనయందలి యాత్మను గనుఁగొనఁ గలఁడు. ఏ సాధు వాత్మయందు మనస్సు నిలుపఁ గలుగునో యట్టివాఁ డేకాంత శీలుఁడై యాత్మావలోకనము గలవాఁడగును. మనోనిగ్రహము గలిగి యోగియై పరిశుద్ధ మనస్కుఁడై జితేంద్రియుఁడైనవాఁడు గాఢ యోగాభ్యాసముచే నాత్మ నవలోకించును. కలలో నొకని రూపముఁ జూచినవాఁడు మేలుకనినతరువాత వానిని జూచి వాఁడే వీఁడని యెట్లు గుర్తించునో యట్టులే సమాధియం దాత్మలోఁ గనిన దానినే సమాధినుండి లేచిన పిమ్మటను వెలుపలఁ గనుచున్నాఁడు. ముంజయనెడి దర్భలోనుండి నడిమి బెండువంటి పోగును వేఱుగ లాగి చూచునో యట్లు యోగి యగువాఁడు దేహమునుండి యాత్మను వేఱుగఁ దీసి చూచుచున్నాఁడు. ముంజగడ్డియే శరీరమనియు నందలి యిషీకమే యాత్మయనియు యోగవిదులు నిదర్శనము చెప్పుదురు. ఏ దేహధారి చక్కఁగ నాత్మను జూడఁగలుగునో వానిని మించిన

వాఁడు మూఁడులోకములందును లేఁడు. వాఁడే మూఁడులోకము
లకుఁ బ్రభుఁడు అట్టివాఁ డన్ని దేహములైన వాని యిష్టానుసార
మెత్తుచుండునుగాని కర్మబద్ధుఁడై మనసువచ్చినట్లు దేహధారి గాఁడు.
జరామరణముల జయించి దేనికిని సంతోషింపఁడు శోకింపఁడు.
వాఁడు యోగయుక్తుఁడై దేవతలకును దేవత్వమును గలిగించును.
వాని కిష్టము వచ్చినప్పు డాత్మేచ్ఛతో దేహమును వదలి యన్యయు
బ్రహ్మమును బొందును. లోకమంతయును నతనిచేత నెన్నఁడును బీడయు
భయపడఁడు. సర్వభూతములు క్లేశపడుచుండినను వాఁడు దేనికిని
క్లేశపడఁడు. యోగయుక్తుఁడగువాఁడు నిస్పృహుఁడు శాంతచిత్తుఁడు
నై సంగస్నేహజాతంబులైన ఘోరములైన దుఃఖశోకము లను
మలములచేఁ జలింపఁడు. వానిని శస్త్రములు ఛేదింపవు. మృత్యువు
చెనకదు. అంతకంటె సుఖతరమైన దేదియు ముల్లోకముల నతనికిఁ
గానరాదు. చక్కని యోగముతోఁ గూడినవాఁడై మనస్సు
నాత్మయందు నిలిపి జరాదుఃఖముల వదలి సుఖముగ నిద్రించును.
అట్టివాఁడు మనుష్యదేహమును విడిచి తన కిష్టమైన దేహమును
ధరించును. అనుభవించుదానికై యెప్పుడు విచారపడరాదు. తన
మనసుచేఁ దన్నుఁ జూచుకొనుచు యోగయుక్తుఁడై యుండువాఁ
డింద్రునైన లక్ష్యముచేయఁడు. ఏకాంతశీలుఁ డెట్లు యోగయుక్తుఁ
డగునో వినుము.

వేదములఁ జెప్పఁబడిన మార్గము ననుసరించి యే దేహము
నందుఁ దా నున్నాఁడో యా దేహమునోపల మనస్సును నిలుపవల
యునుగాని వెలుపలికిఁ బోనీయరాదు. దేహమునఁ దానుండు
హృదయమందు బాహ్యాభ్యంతర సంచారముగల మనస్సునఁ జూడ
వలయును. ఏ దేహమున నే హృదయమునఁ దన్నుఁ దానిట్లు చక్కఁగఁ
జూచుకొనునో వాని మనస్సు వెలుపలికిఁబోదు. ఏ దేహము హృద
యమునఁ దానుండునో యా హృదయమునందే బాహ్యాభ్యంతర
సంచారముగల మనస్సును దృఢముగ ధరింపవలయును. అట్లు చూచు
నేని మనస్సు బాహ్యసంచారమునకై పోదు. ఇంద్రియముల నియ

నుంచినవాఁడై నన్ను చెప్పవలెనని నిర్విరామధ్యానము గలవాఁడై యేకాగ్ర చిత్తుఁడై తన్నుఁదాను ధ్యానింపవలయును. దంతములు - దక్కిళ్లు - నాలుక-మెడకంఠము వీనితోఁ గాత్రముగూడ చేరకుండునట్లు నీసుపై మనస్సు నిలుపవలయును. అట్లులే హృదయమును హృదయబంధనముల గుఱించియు ధ్యానింపవలయును.

అని చెప్పిన మేధావియగు శిష్యుఁ డిట్లనియె.

భుజింపఁబడిన యన్నమెట్లు జీర్ణమగును? అది యెట్లు రసమగును? మరల నెత్తు రెట్లగును? అది మాంసమును మేదస్సును నరములను, ఎముకలను నెట్లుపోషించును? బల మెట్లు వృద్ధియగును? నీరసములైన మలము లెట్లు దేహమునుండి వెలికిఁబోవును, ఉచ్ఛ్వాస నిశ్వాసము లెట్లు కలుగును? ఈ దేహమున జీవుఁ డే ప్రదేశమున వసించును? ఎట్టి చేష్టలచే జీవుఁడు దేహము భరించును? ఈ దేహమును విడిచి వేఱొక దేహమునకుఁ బోవునపు డెట్టి వర్ణముగల దెట్టి దానికై పోవును? ఇవన్నియు యథాతథ్యముగ నుపదేశింపుమనిన సిద్ధుఁ డిట్లనియె.

ఒక యమూల్యపదార్థమును గదిలోనుంచి మనస్సంతయు దానియందే యుంచునట్లు తన కాయమునఁగల జీవునియందే నిశ్చల మనస్సంతయు నుంచవలయును. ఏమాత్రము ప్రమాదపడక యక్కడ నాత్మను వెదకవలయును. ఈ ప్రకారము సర్వదా వెదకు వానికి జీవుఁడు సాక్షాత్కరించును. దానివలన వాఁడు ప్రధానమును దెలిసికొనిన వాఁడగును. ఈ విధముగఁగాక జీవుఁడు కన్నులచేతను సర్వేంద్రియములచేతను గ్రహింపఁబడఁజాలఁడు. మనస్సను దీపముతో వెదకిన మహాత్మ గానవచ్చును. ఆ మహాత్మ యన్నిచోట్లఁ బాదములు పాణులు నన్నిచోట్లఁ గన్నులు ముఖములు శిరస్సులు చెవులునై సర్వత్ర వ్యాపించియుండును. జ్ఞానోదయము వలన దేహమునుండి వెడలిపోవు జీవుఁడు తన్నుఁదాను ముంజయుందలి యీనెను వెలుపలఁ దీసినట్లు తెలిసికొనఁగలఁడు. ఆ విధముగ దేహమును వదలి కేవల బ్రహ్మమును బొందును. తన్నుఁదాను మనస్సుచే నవశీలగఁ దెలిసికొనును. ఈ విధముగ

బ్రహ్మమును నాశ్రయము చేసికొని యున్నవాల శిష్యుడనై యుండు
మోక్ష మనుభవించెను. బ్రాహ్మణా! యీ సర్వరహస్యము నీకుం
దెలిపితిని. ఇఁక నీ యిష్టము వచ్చినట్లు పొమ్మని యాతఁడు వెడలి
పోయెను. ఇట్లు నాతో బ్రాహ్మణుఁడు చెప్పి యంతటను దిరో
ధానము నొందెను.

అర్జునా! నేను చెప్పినదంతయును శ్రద్ధతో వింటివా? యేకాగ్ర
రంగమున నీవు తెలిసి సమాధానపడిన నేను నీకు చెప్పిన ఫలము.
ఇది కలవరపాటు గలవారికి, సంగము వదలనివారికి పరిశుద్ధము
యంతరంగము లేనివారికిఁ దెలియ సాధ్యపడదు. ఇది దేవతలలోని
రహస్యము. మనుష్యుఁ డెవ్వఁ డిదివఱకు విని లేదు. నీవుగాక మనుష్యు
లందు దీనిని వినఁదగినవాఁడు లేఁడు. దీనిని వ్యాకుల మనస్కుఁ
డెఱుఁగఁదగఁడు. అర్జునా! ధర్మమును జేయువారు దేవలోకమునకుఁ
బోదురు. మోక్షమార్గమున వర్తింప యత్నించువారలఁ గని దేవత
లసూయపడుచుందురు. దేవతలకు మనుష్యు లుత్తమగతిఁ బొందుట యిష్టము
గదా యను వారికి మనసు లేదు. కావున మనుష్యు లుత్తమమార్గమున
వర్తింప వారు కష్టపడుదురు. బ్రహ్మమును బ్రాపించిన మోక్షము నొందుటయే సదా
సుఖకరమగు గతి యుత్తమగతి. పాపజాతి స్త్రీ వైశ్య శూద్రులైనను
శ్రద్ధతో నా మార్గమున నుండి రేని పరమగతిని బ్రాపింతు
రనిన నిక స్వధర్మనిరతులైన బ్రాహ్మణ క్షత్రియులు మోక్షము నొందుట
బ్రహ్మ క్షత్రియుల విషయము చెప్పనేల? యింతకంటె సుఖకరమైనది
లేదు. బుద్ధి శ్రద్ధ శక్తి గలిగి యీ విధముగ సర్వదా విడువక
వర్తించువాఁడు జ్ఞానయోగియగును.

కృష్ణుఁ డర్జునునకు దంపతిసంవాదము చెప్పుట.

అర్జునా! యీ విషయమున దంపతీసంవాదము నొక యితి
హాసము గలదు వినుము. ఒక బ్రాహ్మణస్త్రీ యొంటరిగఁ గూర్చుండిన
తనభర్తను జ్ఞానవిజ్ఞానపారగునిఁ జూచి యిట్లనియె. నాథా! భర్త చేయు
పుణ్యములు భార్యకును బ్రాపించుననియు, భర్తపోవు లోకములకు

భార్యయుఁ బోవుననియు శ్రుతులవలన వింటిని. నీవు కర్మము లేవియుఁ జేయక, భార్యకుఁ బతియే గతి యని తెలియక యూరక కూర్చుండి యున్నాఁడవు. ఇట్టి నిన్ను మగనిఁగాఁగల నే నేలోకములకుఁ బోదునో చెప్పుము. అనిన విని శాంతాత్ముఁడైన యా బ్రాహ్మణుఁడు నవ్వుచు భార్యతో నిట్లనియె.

ఓసీ! నీ మాటలకు నేను గోపింపను. ఏది గ్రాహ్యమని యేది దృశ్యమని యేది శ్రావ్యమని కర్మము చేయఁబడునో దానిని గర్మకులు కర్మ మందురు. జ్ఞానము లేక కర్మములు చేయువారు మోహముపాలే యగుదురు. లోకమున నొకక్షణమైనఁ గర్మము చేయక యూరకుండ సాధ్యపడదు. భూమిమీఁద జన్మించినది మొదలు మనస్సు చేతనో వాక్కు చేతనో కాయము చేతనో శుభమో యశుభమో యేదో యొకవిధమైన కర్మము చేయకయుండు టసాధ్యము. కనవిన వచ్చునట్టి కర్మములను రాక్షసులు ధ్వంసము చేయుచుండుటచే వానిని వదలి నా దేహమందుండు నాత్మస్థానమును మనస్సుచేతఁ జూచుచున్నాఁడను. అందే నిర్ద్వంద్వుఁడగు బ్రహ్మముండును. అందే సోముఁడు నగ్నియు నుందురు. అందే బుద్ధిప్రేరకుఁడగు వాయువు భూతధారకుఁడై సంచరించును. ఆ స్థానమునిమిత్తమై యోగయుక్తులై బ్రహ్మాదు లక్షరము నుపాసింతురు. దానికై విద్వాంసులు సువ్రతులు శాంతచిత్తులు జితేంద్రియులు నగువారు యత్నింతురు. దానిని ముక్కుచే మూర్కొనరాదు. నాలుకచే నాకరాదు. దేహముచేఁ దాఁకరాదు. అది మనస్సుచేతనే తెలియఁబడును. అది కన్నులకు వీనులకు నతిక్రమించినది. అది గంధము రసము స్పర్శము రూపము శబ్దము లేనిది. దానివలననే లోకతంత్రమంతయు వర్తించుచున్నది. దానియందే నిలిచియున్నది. ప్రాణాపాన వ్యానోదానసమానములను ప్రాణవాయువులు దానినుండియే వెడలుచున్నవి. మరల దానియందే ప్రవేశించుచున్నవి. అపాన ప్రాణములనడుమ నుదానము వ్యాపించియున్నది. కావున నిద్రించు పురుషునిఁ బ్రాణాపానములు వదలిపోవు. ఏది ప్రాణవాయువులను నుపహతము చేయునో దానిని నుదానమందురు. ఈ విధముగఁ బ్రాణ

వాయువుల వలననే లోక వ్యవహారము జరగవలయును. అవి జీవు ననుసరించియుండి యతని వివిధభోగముల ప్రాప్తికిఁ గారణము లగుచున్నవి. ఆ ప్రాణవాయువు లుదానమునకు లోబడి వర్తించును. ఆ యుదానము తపస్సుచే నియమింపఁబడును. కావున బ్రహ్మవాదులు భగవత్ప్రాప్తికై తపస్సు చేయుదురు. దేహమున సంచరించుచు సర్వోత్కృష్టములైన యన్ని వాయువులనుమను వైశ్వానరుఁడను నగ్ని యేడు జ్వాలలతో వెలుఁగుచుండును. ఘ్రాణము - జిహ్వ - కన్నులు - త్వక్కు - శ్రోత్రము - మనస్సు - బుద్ధియును నేడును వైశ్వానరుని జ్వాలలు మూర్కొనఁబడునవి తినఁబడునవి చూడఁబడునవి స్పృశింపఁబడునవి వినఁబడునవి యాలోచింపఁబడునవి తెలియఁగఁబడునవి యవి యేడును వైశ్వానరునకు సమిధలు. మూర్కొనువాఁడు భక్షించువాఁడు చూచువాఁడు తాఁకువాఁడు తెలిసికొనువాఁడు వినువాఁడు నాలోచించువాఁడు నీ యేడ్వురు శ్రేష్ఠులైన ఋత్విజులు. ఓసి ముగ్ధురాలా! యీ ఋకఁగల హోత్ర తేజోమయులను నేడువిధముల నేడగ్నులయందు వేల్తురు. ఘ్రేయము పేయము దృశ్యము స్పృశ్యము శ్రావ్యము మంతవ్యము బోద్ధవ్యమునునవి యేడును సమిధలని చూడుము. ఈ విధముగ విద్వాంసు లీ శిష్టుల నేడగ్నులయందు నేడువిధముల వేల్చి వానిని దమ గర్భములందే సృజించుచున్నారు. పృథివ్యప్తేజో వాయ్వాకాశ మనోబుద్ధులను నేడును సన్నిటికిఁ దన్మకారణములు. హవిస్సులై సగుణములన్నియు నగ్నివలనఁ గలిగిన గుణమునఁ బ్రవేశించును. ఇట్లు ప్రవేశించి లోపలనే వసించియుండి మరల నాయాగర్భముల జన్మించుచుండును. భూతముల కుత్పత్తికిఁ గారణమగు దానియందే ప్రలయకాలమున నణఁగియుండును. దానినుండియే గంధము దానినుండియే రసము, దానినుండి రూపము దానినుండి స్పర్శము దానినుండి శబ్దము దానినుండి సంశయము దానినుండి నిశ్చయించును. దీనికే యేడువిధములైన సృష్టియనిపేరు. పూర్వులందఱు దీని నిట్లెఱిఁగియున్నారు. పూర్ణమగునది పూర్ణాహుతులచేఁ దేజస్సుచేఁ బూర్ణమగుచున్నదని బోధించెను.

అనిన నర్జునుం డిట్లనియె. కృష్ణా! ముందుపలికిన దానిలో శ్రేష్ఠము నగు బ్రహ్మవిషయము నాకు విస్తరింపుము. నీయనుగ్రహము వలన నిట్టి సూక్ష్మ విషయములం దాసక్తి గలుగుచున్నది. అనినఁ గృష్ణుఁ డిట్లనియె.

—♦ శ్రీకృష్ణుఁ డర్జునునకు గురుశిష్య సంవాదము చెప్పుట. ♦—

ఈ విషయమున గురుశిష్య సంవాదంబు పురాతనమగు కథనము గలదు. చెప్పెద వినుము. బ్రహ్మవిద్యా ప్రతిష్ఠుండును, గురుభక్తుఁ డును; సుశీలుండును, వినయసంపన్నుండును, బుద్ధిమంతుండు నగు శిష్యుఁ డొకఁడు తన గురువును సమీపించి నమస్కరించి వినయముగ నిట్లనియె.

గురువరా! నన్నుఁ గొన్ని సందేహములు బాధించుచున్నవి. వానిని దీర్ప నీవుగాక సమర్థుఁ డన్యుఁడును లేఁడు. నేనెచ్చటనుండి వచ్చితిని? మీ రెందుండి వచ్చితిరి? జంగమ స్థావరములైన భూత ములన్నియు దేనినుండి కలుగుచున్నవి? దేనివలన జీవించుచున్నవి? వాని కాయుఃపరిమాణ మెంత? సత్యమనఁగా నేమి? తపస్సనఁగా నేమి? గుణములనఁగా నేమి? మోక్షమనఁగ సన్మార్గ మేది? సుఖ మేది? దుష్కృత మేది? బ్రాహ్మణోత్తమా! యీ ప్రశ్నముల కన్నిటికి యథార్థముగఁ బ్రత్యుత్తర మిమ్మనిన గురుం డిట్లనియె.

నాయనా! ఋషిశ్రేష్ఠ సేవితంబైన యీ ధర్మమును బూర్వము బ్రహ్మదేవుఁడే కొందఱు ఋషీశ్వరులకు బోధించెను. బ్రహ్మ ఋషులకు బోధించిన విధమున నేను నీకుఁ దెలిపెదను. తెలిసికొనఁ దగిన దానిలో శ్రేష్ఠమైనది జ్ఞానము. అన్నిటియందు సంగము వదలుటయే యుత్తమ తపస్సు. నిరాబాధమైన జ్ఞానతత్త్వ మనఁగా సమస్తభూత ములయందుండు నాత్మను నెవ్వఁ డెఱుంగునో వాఁడు వాని యిష్ట ప్రకారము సంచరింప సమర్థుఁడై యుత్తముఁడని భావింపఁబడును. సమస్త పదార్థము లొక్క దానియందే వసించియుండుటయు, మరల నవి విడివడిపోవుటయు, నానా విధములఁ గానవచ్చు వానియం దేక త్వము నెవ్వఁ డెఱుఁగునో వాఁడు దుఃఖభాగి కాఁడు. ఎవఁడు కొంచె

మైనను దేనిని గోరఁడో, దేనిచేతను నిది నాది యను నభిమాన ముండదో వాఁడే శోకమునఁ బాపుకొని బ్రహ్మభూతుఁ డగుచున్నాఁడు. ప్రధాన మనఁబడు ప్రకృతి తత్త్వము సర్వభూతముల యుత్పత్తి విధము నెఱిఁగి నేను నాది యను భావములేక యుండువాఁడు నిస్సంశయ ముగ ముక్తుఁడే. అవ్యక్తము బీజముగను, బుద్ధి స్కంధముగను, మహాహంకారము శాఖలుగను, నింద్రియములు లంకురములు జనించు తొఱ్ఱలుగను, పంచమహాభూతములు పుష్పములుగను, శుభా శుభములను నాకులను ఫలములను సదా గలిగియుండు సర్వబ్రహ్మమే బీజముగాఁగల సనాతభూతములకు నాధారమైయుండు సూక్ష్మభూత ములు దమ్ములుగాఁగల వృక్షతత్త్వము నెఱిఁగి దానిని జ్ఞానమనెడి కత్తిచే నఱికి యమరత్వమును బ్రాపించువాఁడు జనన మరణముల నుండి విడివడుచున్నాఁడు. పూర్వకల్పములను సంబంధించి సనాత నమై స్థిరములై యక్కడఁ దెలిసిన భూత భవిష్యద్వర్తమానములయు, ధర్మార్థకామములయు నిశ్చయజ్ఞానము నీకుఁ దెలిపెద వినుము. దాని నెఱింగి మునిమంతులు నిందే సంసిద్ధులగుచున్నారు. తొల్లి బృహస్పతి భరద్వాజులు గౌతముఁడు భార్గవుఁడు వసిష్ఠ కశ్యప విశ్వామిత్రాదులు తరింపఁగోరి సర్వమార్గముల వర్తించి స్వకర్మములచే విసివి హరి శ్రాంతులై వృద్ధుఁడగు నాంగిరస మునిఁ జేరి బ్రహ్మను గానఁ దరిగి యాయనకు నమస్కరించి సవినయముగ నిశ్శ్రేయసకరంబైన దీనిఁ బ్రశ్నించిరి. సాధువు కర్మమో స్వీకరింపవలయును ? కిల్బిషమువలన నెట్లు ముక్తుఁడగును ? మాకు శుభమార్గము లెవ్వి ? సత్యమన నేమి ? దుష్కృతమన నేమి ? ఎట్లు వర్తించిన నుత్తర దక్షిణ మార్గంబులు లభించును ? నరకమన నేమి ? మోక్షమన నేమి ? భూతములకు జనన మన నేమి ? మరణమన నేమి ? అని యడిగిన ఋషీశ్వరులకుఁ జతుర్ముఖుం డిట్లనియె.

—♦ సత్యప్రశంస. ♦—

స్థావర జంగమంబులగు భూతంబులు సత్యమువలనఁ బుట్టు చున్నవి. తపమును కర్మముచేనవి జీవించుచున్నవి. సువ్రతమే జీవితము,

అవి తాముచేసిన కర్మముచేతనే తమ జన్మస్థానమగు బ్రహ్మమునుండి వేఱువడి నైష్కర్మ్యముచే మరల బ్రహ్మమును బొందుచున్నవి. గుణయుక్తమైన సత్యమునకుఁ బంచలక్షణములు నియతములు. బ్రహ్మము సత్యము. తపస్సు సత్యము. ప్రజాపతి సత్యము. సత్యమువలననే భూతములు పుట్టుచున్నవి. భూతమయమైన జగత్తు సత్యము. ఈ కారణముచేతనే యోగపరాయణులు నతీత క్రోధసంతాపులు నియత ధర్మసేతువులునగు విప్రులు సదా సత్యమునే యాశ్రయింతురు. పరస్పర నియతులై జ్ఞానవంతులై ధర్మసేతుప్రవర్తకులైన వారికి నేను చెప్పెదవినుము. వర్ణములు నాలుగు. ఆశ్రమములు నాలుగు. ధర్మ ముక్కటి. అది నిత్యము. దానికిఁ బాదములు నాలుగని జ్ఞానులు చెప్పెదరు. పూర్వమనీషులు నడచినట్టులు బ్రహ్మప్రాప్తికి నియతమైనట్టియు శుభము క్షేమంకరమునగు మార్గము చెప్పెదవినుము. ఈ పరమపదమార్గ

—♦ఆశ్రమ చతుష్టయ ప్రశంస♦—

మితరులకుఁ దెలియదు. మొదటిది బ్రహ్మచర్యము. రెండవది గార్హస్థ్యము. మూఁడవది వానప్రస్థము. దాని కొనలిది యధ్యాత్మము. జ్యోతి, ఆపస్సు, ఆకాశము, ఆదిత్యుఁడు, వాయువు, ఇంద్రుఁడు, ప్రజాపతి వీరధ్యాత్మము లభింపకుండువఱకుఁ గానరారు. ఆ యధ్యాత్మ మార్గమును జెప్పెదవినుఁడు.

ఫలములు మూలములు గాలి భుజించుచు వనములఁ గాఁపురంబుండు వానప్రస్థము తొలిమూఁడు వర్ణములవారికి విధింపఁబడినది. అన్ని వర్ణములవారికి గార్హస్థ్యము ప్రశస్తమైనది. ధర్మమునకు శ్రద్ధయే ముఖ్యలక్షణమని ప్రాజ్ఞులు చెప్పుదురు. ఈ విధముగ మీకు దేవలోక మార్గము చెప్పితిని. వీనిని జ్ఞానముగల సజ్జను లాచరింతురు. ఇవి ధర్మ సేతువులు. వీనిలో నేదైన నొకటి నియతముగా నాచరించువారు, కాలక్రమమున భూతముల జనన మరణ విధాన మెఱుఁగుదురు. ఇఁక నన్ని పదార్థములందుండు భూతములను వాని భాగములతోఁ జెప్పెదను.

మహత్తు-అవ్యక్తము-అహంకారము-పదునొకం డింద్రియములు, పంచమహాభూతములు పంచభూత విశేషములు భూతసృష్టికి కారణములని వేదములు చెప్పును. ఈ తత్త్వము నిరువదినాలుగు. ఈ తత్త్వముల యుత్పత్తివినాశ మెఱుంగు పండితుండు మోహమునకు వశపడఁడు. ఉన్న దున్నట్లు ఈ తత్త్వములను గుణములను దేవతలను నెఱుంగువాఁడు పాపరహితుఁడై బంధములనుండి విడివడి నిర్మల లోకముల సుఖించును.

—♦ త్రి గు ణ ప్ర శం స . ♦—

అవ్యక్తము - అనుద్రిక్తము-సర్వవ్యాపి - ధ్రువము-స్థిరము - నగునదిదే తొమ్మిది ద్వారములు మూఁడు గుణములు పంచధాతువులు గల పురమగుచున్నది. వస్తువుల వివరించి తెలిసికొను మనస్సుతోఁ గూడఁ బదునొకటిచే వ్యాప్తములు. బుద్ధిని స్వామిగఁ గలిగినదిదే పరమైకాదశము. మూఁడు గుణములు, పంచభూతములు, పంచేంద్రియ సముదాయ మొకటి, యహంకారము, బుద్ధి యివి పరమైకాదశము. ఈపదునొకంటిని మరలమరల మూఁడు స్రోతస్సులు భరించి యుండును. ఈ మూఁడు స్రోతస్సులు మూఁడు నాడులు. ఇవి గుణాత్మకములై ప్రవర్తించుచుండును. సత్త్వము రజస్సు తమస్సనునవియే మూఁడు గుణములు. ఈమూఁడును నొకదానితో నొకటి జతగూడి పరస్పర మాశ్రయించి పరిపూరాను జీవులై యొకదాని నొకటి ననువర్తించుచుండును. అవి యన్యోన్యాసక్తంబులై యుండు. పంచ ధాతువులు త్రిగుణాత్మకంబులై యుండు. తమస్సత్త్వంబులు, సత్త్వరజస్సులు, రజస్సత్త్వములు, సత్త్వతమస్సులు మిథునంబులగు. ఎచ్చటఁ దమస్సు నియమిత మచ్చట రజస్సు వర్తించును. రజస్సు నియమితమైనచోడ సత్త్వంబు ప్రవర్తించును. తమస్సు నిశాత్మకము. అది మూఁడు గుణములు మోహమను పేరుగలది. దాని లక్షణ మధర్మము. పాపకర్మంబులం దది నియతమై కానవచ్చును. ఇది తమస్సు స్వరూపము. ఇది యితర గుణములతోఁ గలసి యుండును.

రజస్సు ప్రకృత్యాత్మకము. కార్యము లంటిని గాక ప్రయత్నముచేయు చుండుట దాని లక్షణము. దాని ప్రవర్తనమువలన దుఃఖభోగముల నుత్పత్తి కానవచ్చును.

సర్వ భూతములందును ప్రకాశము లాఘవము శ్రేష్ఠ మనిన సత్వ

తమోగుణ లక్షణము.

లక్షణములు. ఇఁక వీని గుణార్థములు చెప్పెదవినుము. అజ్ఞానము సమ్మోహము, అత్యాగము, కర్మములందాసక్తియు బుద్ధిలేకుండుట, నిద్ర, స్తంభభయలోభ శోకములు, సుకృత దూషణము, మూఢత్వము, అపక్వ బుద్ధి, నాస్తిక్యము, భిన్నవృత్తులందు వర్తించుట, యుక్తాయుక్త జ్ఞాన హీనత, గుడ్డితనము, నీచగుణవృత్తులందు వర్తనము, కార్యములు చేయకయే చేసినట్లును జ్ఞానము లేకున్నను జ్ఞానినని యెప్పుకొనుట స్నేహభావము లేకుండుట, వికృతభావము, అశ్రద్ధ, మూఢభావన, ఋజుత్వము లేకుండుట, యితరులతోఁ గలసి మెలసి యుండ లేకుం డుట, పాప కార్యాసక్తి, తెలివి లేమి, తన్ను గొప్పగా నెంచుకొనుట, భేదము, ఇంద్రియజయము లేమి, నీచకార్యగమనము, లోనగు నివి యన్నియుఁ దమస్సు గుణములు. భావ సంజ్ఞితమ్ముగాఁ దమస్సునకు సంబంధించినభావము లన్నియుఁ దమస్సు గుణములని చెప్పఁ బడును. సర్వదా పరులనిందించుట, దేవబ్రాహ్మణ విరోధము, అత్యా గము, అతిమానము, మోహము, కోప, మోర్పు లేమి, భూతము లందు మచ్చరము, లోనగు నివి తామసవృత్తులు వ్యర్థకార్యములు చేయఁబూనుట, వ్యర్థత్యాగము, వ్యర్థభక్షణ మివియుఁ దమోగుణ ములు. అతివాదము, సహనము లేమి, దురభిమాన మాత్సర్యములు, శ్రద్ధలేమి యివియుఁ దమోవృత్తములే. పాపకర్ములు శాస్త్రమర్యా దకు లోపడనివారు తామసులని యన్నఁబడుదురు. ఇఁకఁ బాపకర్మ నిరతులగు వారి జన్మస్థానములవివరించెద. వీరుఘోరనరకములపాలై స్థావరములుగాను పశువులుగాను వాహనములుగాను ఘాతుకమృగ ములుగాను, సర్పములుగను, క్రిమికీట పక్షులుగను, నండజములు

గను, జాత్యపస్మారులుగను, నాస్తికులు, చెవిటివాండ్రు, మూఁగలుగను, పాపరోగులుగను, తాము చేసిన పాపముల లక్షణములు గలవారై తామసులు జనింతురు.

ఇఁక సత్త్వవంతులు ముఖ్యస్థలముల యుత్తమలోకములు లభించు విధము చెప్పెదను. స్వర్గ స్థానగతులై లోకక్షేమముఁ గోరు బ్రాహ్మణులచే సత్కర్మములందు ప్రవర్తింపఁబడి మనుష్యాంతర జాతు లందు జనించినవి పుణ్యలోకములు గాంచునని వేదములు చెప్పు చున్నవి. ఇట్లాతే యుచిత తమ శ్రేయస్సునకై యత్నించి తుదకు బ్రాహ్మణులు పుణ్యలోకములనే పొందుదురు. ఈవిధముగ మనుష్యే తర జాతులందు జనించినవియు వారి వారికర్మములచేఁ బునరావృత్తి ధర్ములైన మనుష్యులుగా జనింతురు. పాపయోనులందును, చండాలుర గను, మూఁగలుగను, అస్పష్ట వాక్కులుగను వర్తించువారును, క్రమ క్రమముగ నున్నతజాతి దాఁటి యుత్తమజాతులఁ బుట్టుదురు. కామాసక్తమైన మహామోహము. సుఖముఁగోరు ఋషులు మునులు దేవతలును మోహము పాలగుచున్నారు. తమోమోహ మహా మోహ క్రోధ మరణాంధతామిస్రములు దానికి బంధక్లేశములు. బ్రాహ్మణోత్తమా! తమోలక్షణములు దానికిఁ సంబంధించిన గొప్ప కొలఁది గుణములున్నవియు వివరించితిని. అసత్యమునందు సత్యబుద్ధి యుండుట తమోగుణ లక్షణము. దీనిని మనస్సునం దుంచుకొని వర్తించువాఁడు తమోగుణముచే విడువఁబడును.

—♦ రజోగుణ లక్షణము. ♦—

ఇఁక రజోగుణమును వివరించెద వినుము. సంతాపము చక్కఁదనము, ఆయాసము, సుఖదుఃఖములు, చలివేఁడిమి, ఐశ్వర్యము, విగ్రహము, సిద్ధి, హేతువాద, మరతి, క్షమ, బలము, శౌర్యము, మదము, రోషము, వ్యాయామము, కలహ, మీర్ష్య, కోరిక, లోభితనము, యుద్ధము, మమత్వము, ప్రజాపాలనము, వధ, బంధము, పరిక్లేశము, క్రయవిక్రయములు, నఱకుట, విఱుచుట,

పగులఁగొట్టుట, పరులరహస్యముల వెల్లడించుట, యుగ్రము, దారుణ, మాక్రోశము, పరధనానురాగము. లోకచింత, యనుచింత, మచ్ఛరము, పరనింద, వృథాశాస్త్రము, మృషావాదము, వికల్ప పరిభాషణము, నింద, స్తుతి, ప్రశంస, ప్రతాపము, పరిగర్హణము, పరిచర్య, గురుశుశ్రూష, సేవ, తృష్ణ, సామగ్ర్యము, ప్రాగల్భ్యము, నయము ప్రమాదము, పరివాదము, పరిగ్రహము, సంశయము, స్త్రీ పురుషులందు భూతములందుఁ బదార్థములందు నిర్ణయమందు లోకమున వేఱువేఱుగఁ బెక్కువిధములఁ గానవచ్చు సంస్కారములు, సంతాపమవిశ్వాసము, వ్రతములు, నియమములు, ప్రతిఫలముఁ గోరి చేయు దానములు, స్వాహాకారము, నమస్కారము, స్వధాకారము, వషట్కారము, యజన యాజనము లధ్యయనాధ్యాపనములు, దాన ప్రతిగ్రహములు, ప్రాయశ్చిత్తములు, మంగళ కార్యములు, నాకిది కావలయు నదికావలయు నను కోరిక యితరుల గుణములవలనఁ గలిగిన స్నేహభావము, ద్రోహము, మాయ, నికృతి, మానము, స్తైన్యము, హింస, జుగుప్స, పరితాపము, ప్రజాగరము, దంభము, దర్పము, రాగము, భక్తి, ప్రీతి, ప్రమోదనము, జూద, మపవాదము లాడుట, స్త్రీనిమిత్త సంబంధములు, నృత్యవాదిత్ర గీతములు, వీనికి సంబంధించిన ప్రసంగములు, నీ మొదలగున వన్నియు రజోగుణ సంబంధ గుణములు, భూత భవిష్యద్వర్తమానములను గుఱించి యాలోచించువారు త్రివర్గ నిరతులు. కామప్రవృత్తులు, సర్వకామ సమృద్ధి సంతుష్టులు, నగువారు రాజసవృత్తి నవలంబించి స్వర్గమున కంటె నధమములు భూమికంటె నుత్తమములగు లోకముల పాలగుదురు. వీరు మరలి మరలి భూమిపై జన్మించుచు. నిందలి. సుఖముల తోనే సంతోషించుచుందురు. రజోగుణమును గుఱించి విస్తరించి చెప్పితిని. దీనిని సర్వదా మనస్సులో నుంచుకొనువారు రాజస గుణములచే ముక్తులగుదురు.

ఇఁక మూఁడవదియగు నుత్తమగుణమును వివరించెద వినుఁడు. ఈ సత్త్వగుణము సర్వభూతహితమై, సజ్జను లనుష్ఠించునదియై

యనిందింపఁబడెను. ఆనందము, ప్రీతి, గొప్పతనము, ప్రాకామ్యము, సుఖము, గర్వము లేమి, యౌదార్యము, సంతోషము, శ్రద్ధ, క్షమ, ధృతి, యహింస, సమత్వము, సత్య, మక్రోధ, మార్దవ, మనసూయ, శౌచము, దాక్షిణ్యము, పరాక్రమ మివి సాత్త్వికగుణములు. యోగయుక్తుఁడగు జ్ఞానము, వృత్తము, సేవ, శ్రమము, వ్యర్థములనిలలఁదు వాఁడు పరలోకమున నుత్తమ సుఖమును బొందును. అహంకార మమకారములు వదలి, సమాధిమాని. యుండాయుండు సముద్రుడై కాము హానిలఁదు కాకుండు [illegible] నిర్గ్రమము. సన్మతి, లజ్జ, యోగ్యు, త్యాగము, శౌచము, సోమరితనము లేకుండుట, క్రౌర్యము లేమి, మోహము లేమి, గురు, గురుతరుల నిందలాడకుండుట, సార్థము, తుష్టి, విస్మయము, వినయము, సాధువృత్తి, శాంతి, కర్మశుద్ధి, భావశుద్ధి, సంఘమునుండి మోదనము, లసేకు, బ్రహ్మచర్యము, సర్వపరిత్యాగము, స్వేష్టప్రాప్తియం దాశ లేకుండుట, ధర్మమునం దస్థలనము, దాన యజ్ఞాధ్యయన వ్రత ప్రతిగ్రహ ధర్మతపములు వ్యర్థములను జ్ఞానము నివి సాత్త్వికగుణములు. ఇట్టి గుణములుగల వారై ధర్మనక్తులై సాధుదర్శనులగు బ్రాహ్మణులు సర్వపాప ముక్తులై నిశ్శోకులై జరా మరణములు లేని దివ్యశరీరముల ధరించి యచ్చట నిష్టమునచ్చిన శరీరములతో సుఖింతురు. ఇట్టివారు దేవతలవలె నీశిత్వ వశిత్వ లఘిమాద్య ష్టైశ్వర్యములను సంకల్పమాత్రముననే చేయఁ గలరు. వీరు సార్వభౌమకోటిగాములు. వీరే దేవతలై ప్రకృతిచేతనే యన్నిటిని సార్వ శక్తిగలవారగుదురు. వారు కోరినవన్నియు వారికి లభించును. ఇది సాత్త్విక వృత్తము. దీని నెఱింగినవారు సంగాసక్తి రహితులై సత్త్వగుణ నిష్ఠులగుదురు.

తమోరజస్సత్త్వగుణములు సంపూర్ణముగ వేఱువేఱుగునట్లు చెప్ప నసాధ్యము. అవి యొకదానితో మఱియొకటి కలసియే గాని వచ్చుచుండును. అవి యన్యోన్యానురాగముగలవై యన్యోన్యానుజీవులై యన్యోన్యాశ్రయములై యొకదాని నొకటి యనువర్తించుచుండును. సత్త్వము వర్తించుచున్నంతకాలము రజస్సు వర్తించును;

ఎంతవఱకు సత్త్వతమస్సులు వర్తించు నంతవఱకు రజస్సు వర్తించును. ఇవి మూఁడును గలిసిమెలిసియే గుంపుగఁ గూడి యాత్ర జరపు చుండును. ఇవి సంఘముగనే దేహమున పృథక్పృథగ్గయు లేకయు వర్తించుచుండును. తమస్సతిశయించియుండు నిద్ర్యస్థలములందు రజస్సల్పముగను, సత్త్వ మల్పతరముగనుండు. రజస్సతిశయించి యుండు మధ్యగతులందుఁ దమస్సల్పముగను, సత్త్వ మల్పతరముగనుండు, సత్త్వ మతిశయించియుండు నూర్ధ్వగతులందుఁ దమస్సల్పముగ రజస్సల్పతరముగనుండును. ఇంద్రియవికారములకు సత్త్వమే జన్మభూమి, అది యే ప్రకాశకరమైనది. సత్త్వమునకంటె నుత్తమమైనది లేదు. సత్త్వమందుండు వారూర్ధ్వలోక గాములగుదురు. రజస్సులు మధ్యమున నుందురు. జఘన్యగుణ యుక్తులైన తామసు లధోగాములగుదురు. శూద్రులందుఁ దమస్సు, క్షత్రియులయందు రజస్సు, బ్రాహ్మణులందు సత్త్వము విశేషించి యుండును. స్థూలదృష్టిచేఁ జూచినను నందఱి యందన్నియు సంఘముగ వర్తించుట తెలియనగు. ఇవి మూఁడొకటే గలయక వేఱుగనుండుట విని యెఱుఁగము. సూర్యోదయము కుత్సితచోరులకు భయావహము. పాంథులు మధ్యాహ్నమున నెండ వేఁడిమిఁ దపింతురు. సూర్యుఁడు సత్త్వగుణ ప్రధానుఁడు. కుత్సిత చోరులు తమోగుణ ప్రధానులు. పాంథులఁ దపింపఁజేయు వేఁడిమి రజస్సు. ప్రకాశించు సూర్యరశ్మి సత్త్వగుణము. సంతాపము రజోగుణము. పర్వములందలి గ్రహణములు తమోగుణము. ఈ విధముగ జ్యోతిర్మార్గములందు గుణత్రయ పర్యాయంబుగ నానా విధముల వర్తించు స్థావరములందు గుణత్రయ పర్యాయంబుగ నానావిధముల వర్తించు స్థావరములందుఁ దమస్సు లతిశయించు చుండు. రజోగుణబలంబున వానియందు మార్పులు కలుగును. వానియందలి స్నేహభావము సత్త్వగుణము. ఇట్టులే పగలు మూఁడు విధములు రాత్రులు మూఁడువిధములు. మాసములు పక్షములు, సంవత్సరములు ఋతువులు సంధులు మూఁడువిధములు. దానము యజ్ఞము లోకము దేవతలు విద్యలు మూఁడువిధములు. భూత

భవిష్యద్వర్తమానములు ధర్మాధర్మ కామములు, ప్రాణాపానోదానములు సూక్ష్మవిధములు సత్త్వరజస్తమస్సులు ప్రవర్తిల్లు. ఈ మూఁడు గుణములు నవ్యక్తమునకె నిత్యములై యుండును. గుణత్రయ సృష్టి సమానమగును. ఈ మూఁడు గుణములుగల యవ్యక్తము చీకటై తెలియరానిదై శివమై నిత్యమై యక్షరమై సనాతనమై ప్రకృతియై వికారమై ప్రళయమై ప్రధానమై ప్రభవమై యనుద్రిక్తమై యనూనమై ధ్రువమై సత్యమై యకంపమై యుండును. ఆధ్యాత్మ భావజ్ఞులు వాని పేర్లన్నియు నెఱుంగ దగును. అవ్యక్తనామములు గుణములు వానిగతులు నెవ్వఁడు యథార్థముగ నెఱుఁగునో వాఁడు ముక్తదేహుఁడై సర్వగుణవర్జితుఁడై నిరామయుఁడు సుఖముఁబొందును.

అవ్యక్తమునుండి మొదట మహత్తత్త్వమగు మహాత్మ యుత్పన్నుఁడయ్యెను. సర్వగుణములకు నాయనయందుండి ప్రభవించెను. ఇదియే సృష్టియందు మొదటిది. మహాత్మ, మతి, విష్ణువు, జిష్ణువు, శంభువు, వీర్యవంతుఁడు, బుద్ధి, ప్రజ్ఞ, యుపలబ్ధి, ఖ్యాతి, ధృతి, స్మృతి, యివి మహాత్మునకుఁ బర్యాయ నామములు. ఆయన నెఱిఁగి బ్రాహ్మణులు మోహముపాలఁబడరు. ఆయనకు సర్వత్ర కాళ్ళు చేతులు కన్నులు శిరస్సులు ముఖములు వీనులుగలవు. ఆయన సర్వవ్యాపి మహాప్రభావముగల పురుషుఁడై యందఱి హృదయములందుండును. అణిమ, లఘిమ, ప్రాప్తి, యాయనకు సంబంధించినవి. ఆయనయే సర్వప్రపంచమున కీశ్వరుఁడు; జ్యోతిస్సు, అవ్యయుఁడు, బుద్ధిమంతులు, సద్భావనిరతులు, ధ్యాననిష్ఠులు, యోగనిత్యులు, సత్యసంధులు, జితేంద్రియులు, జ్ఞానులు, నలుబ్ధులు, జితక్రోధులు, ప్రసన్న మనస్కులు, ధీరులు, నిర్మములు, నిరహంకారులు, నాయనయందే యుందురు. వీరందఱు సంగముక్తులై మహాత్త్వమునొంది యుత్తమపుణ్యగతులు ప్రాపింతురు. అట్టివారు సర్వలోకములందును మోహము పాలుగారు. సృష్టియందు విష్ణువే ప్రథముఁడు. ఆ ప్రభుప్రు తనంతఁ దానే కలిగెడివాఁడు. ఇట్లు హృదయ గుహయం దుండువాఁడును లోక ప్రభువును, గుణములకుఁ బరుఁడైనవాఁడును బురాణపురుషుఁ

డును, విశ్వరూపుఁడును, హిరణ్మయుఁడును, బుద్ధిసంబోధకుఁ బరమగతియునగు విష్ణువు నెఱుంగు నుపాయంబోధను బుద్ధిని దాలుపవాడగును. తొలుత బుట్టిన మహత్తను నహంకారమని పేరు. ' నేను అనునదియే రెండవ సృష్టి. అహంకారమునుండి భూతములు కలిగెను. దాని వికారములే యవి యందురు. అది తేజస్సు, చేతన, ధాతువు ప్రజాసర్గము. అదియే ప్రజాపతి. అదియే దేవత. అదియే దేవతలయు మనస్సునుత్పత్తిని గలిగించునది. మూడులోకముల సృష్టించునది. అదియే "యిదంతయు నేను" అను నభిమానముగలది. అధ్యాత్మ జ్ఞానతృప్తులగును, మునులకు, నాత్మధ్యాన నిష్ఠులకును, స్వాధ్యాయవ్రత సిద్ధులకును, సద్యోలోకము. ఆదిసనాతనము. భూతాదియు భూతకారణుఁడనగు నతఁడే భూతములనెల్ల సృష్టి సృజించును. ఇవన్నియు నాయన వికారములే. ఆయన నంటునే యన్నియుఁ గదలుచున్నవి. స్వతేజస్సుచే లోకమును వెలిగించును.

అహంకారమునుండి భూమి వాయు తేజస్సు జల మాకాశ మనెడి పంచభూతము లుత్పన్నములయ్యెను. వాని గుణములైన శబ్ద స్పర్శన రూపరస గంధక్రియలవలన జంతువులు మోహపడుచున్నవి. మహాభూతప్రలయము సమీపించినపుడు సర్వప్రాణులకు మిక్కిలి భయము పొడముచును. దేనినుండి యేది సంభవించునో దాని యందది మరల లీనమగుచున్నది. అనులోమముగ నుత్తరోత్తరముగ జనించిన వన్నియుఁ బ్రతిలోమముగ లీనమగును. స్థావరజంగమము లిట్లు లీనమగు కాలంబున స్మృతిమంతులగు జ్ఞానులు లీనులుగారు. శబ్ద స్పర్శ రూపరస గంధములైనను గరణయుక్తములైన క్రియలుననిత్యములు. మోహమను పేరుగలవి లోభముచే జనించి విశేష భేదము లేకనిత్యముగాక రక్తమాంస సాంగత్యముకలవై యన్యోన్యోపజీవులై యాత్మకు వెలియై దీనములై శక్తిహీనములై యుండును. ప్రాణాపాన వ్యానోదాన సమానములను నైదు వాయువులు నంతరాత్మ సంబంధములు. అవి వాఙ్మనోబుద్ధులతోఁ గలసి యష్టాత్మక మగుచున్నది. త్వగ్ఘ్రాణశ్రోత్ర చక్షూరసనావాక్కులెవనికి వశపడియుండునో యతని

మనస్సు శుద్ధమై, బుద్ధి బలవంతమగునప్పుడే సత్యజ్ఞానోదయము, గురూ
యనియిది యున్నలచే నాను యను శరీరము దహింపబడినయట్టి
వాఁడు ముక్తిమున్నుని బ్రహ్మమును పొందును. ఇంద్రియములు పది
నాలుగింటను మను గాకారసాధనములు. శ్రోత్రము త్వక్కు చక్షుస్సు
జిహ్వ నాసిక పాదములు పాయూపస్థములు హస్తములు వాక్కు నునవి
యింద్రియములు. ఇవియే మనస్సుతోఁ గలసి పదునొకండగుచున్నవి.
ఈ పదునొకండిటిని జయించిన వాఁడు ఆత్మ ప్రకాశించును. ఇందైదు
జ్ఞానేంద్రియములు. ఐదు కర్మేంద్రియములు: శ్రోత్రాదులు జ్ఞానేం
ద్రియములు. పాదాదులు కర్మేంద్రియములు. మనస్సు రెంటను
జేరుచున్నది. బుద్ధి పండ్రెండవ యింద్రియము. ఇది యేకాదశేంద్రి
యముల వరుస. ఇవి తెలిసిన బుద్ధిమంతులు సర్వము కృతమని దో
తలంతురు. భూతములకు జన్మస్థానములు భూమి జలాకాశములు
మూఁడే కాని నాల్గవది లేదు. అండజములు, నుద్భిజ్జములు, స్వేదజ
ములు, జరాయుజములని జన్మములు నాలుగు విధములు. ఖేచరములు
కొన్ని గలవు. అవియు సరీసృపము లండజములని యెఱుఁగవలయు.
చెమటలోఁ బుట్టు క్రిములులోనైనవి స్వేదజములు. ఇది రెండవజన్మ
క్రమము. ఇది జఘన్యము. కాలక్రమమున భూమిని బెకలించుకొని
వచ్చునవి యుద్భిజ్జములు. రెండు పాదములు పెక్కు పాదములు
తిర్యగ్గమనము గలవియు జరాయుజములు. వీనిలోఁ గొన్ని వికారా
కారములు గలవియుఁ గలవు. సనాతనంబైన బ్రహ్మయోని ద్వివిధము.
తపము పుణ్యకర్మము నని విద్వాంసులు తలంతురు. యజ్ఞము,
యజ్ఞవేళ దానము, వేదాధ్యయనము, ననునివి పుణ్యకార్యములు.
కర్మము బహువిధములని వృద్ధానుశాసనము. ఇదంతయు నెఱిఁగిన
వారు పాపముక్తు లగుదురు. ఇఁక నింద్రియముల వివరించెద.

—♦ భూతేంద్రియముల కధ్యాత్మాది నిరూపణము. ♦—

ఆకాశము ప్రథమ భూతము. అధ్యాత్మము చెవి, అధి
భూతము (విషయము) శబ్దము, అధిదైవతము (అధిష్ఠాన దేవత)
దిక్కులు. రెండవది వాయువు: అధ్యాత్మము త్వక్కు. అధిభూతము

స్పృశింపవిషయము. అధిదైవతము విద్యుత్తు. మూడవది జ్యోతి. అధ్యాత్మము చక్షువు. అధిభూతము రూపము. అధిదైవతము సూర్యుడు. నాలుగవది జలము. అధ్యాత్మము జిహ్వ, అధిభూతము రసము, అధిదైవతము సోముడు. ఐదవది పృథివి. అధ్యాత్మము ఘ్రాణము, అధిభూతము గంధము, అధిదైవతము వాయువు. ఈ విధముగఁ బంచభూతములు నాలుగు తెగలయ్యె. ఇంకఁ దక్కిన యింద్రియముల గుఱించివివరించెద. అధ్యాత్మము పాదములు. అధిభూతము గమనము. అధిదైవతమువిష్ణువు. అధోగమనముగల యపానమునకు నధ్యాత్మము పాయువు. అధిభూతము మలము, అధిదైవతము మిత్రుడు. సర్వభూతములకు జన్మకారణమైన యుపస్థ మధ్యాత్మము, శుక్ర మధిభూతము. దైవతము ప్రజాపతి. అధ్యాత్మము హస్తములు, అధిభూతము కర్మములు, అధిదైవము శక్రుడు. మనఃపూర్వకమై సర్వదేవతాసంబంధముగల వాక్కధ్యాత్మము. అధిభూతము మాట. అధిదైవతము వహ్ని. అధ్యాత్మము మనస్సు. ఇది పంచభూతములందు సంచారముగలది. అధిభూతము సంకల్పము. అధిదైవతము చంద్రుడు. అధ్యాత్మ మహంకారము. ఇదియు సర్వసంసారకారణము అధిభూత మభిమానము. అధిదైవతము రుద్రుడు. అధ్యాత్మము బుద్ధి. ఇది యాఱింద్రియముల జయించును. అధిభూతము తెలియఁదగినది. అధిదైవత మహస్సు. ఈ జ్ఞానముగలవారు జ్ఞానులనఁబడుదురు.

ఇంద్రియము లింద్రియార్థములు పంచమహాభూతము లివి యన్నియు మనస్సుచే ధరింపఁబడవలయును. ఇవన్నియు మనస్సంభవములు. కావునఁ దద్భిన్నములు కానేరవు. సర్వము మనస్సునందు క్షీణింపఁ జేయుటే జన్మసుఖము. జ్ఞానసంపన్ను లదియే యుత్తమమని భావింతురు.

సూక్ష్మభావకరము శుభమునగు నివృత్తిమార్గమును మృదువుగను దారుణముగను నీకు వివరించెద. గుణములు గుణములు కావని తలంచుట, సంగరాహిత్యము, నేకాంతవాసము, బ్రహ్మచింతనము,

వీనినే సుఖమందురు. [illegible] యొక్క [illegible] పెక్కులు లేవు. తాబేలు తన యంగములను దనలోనికి ముడుచుకొనునట్లు కామము నుల్లమునందు [illegible] సర్వసంగములు వదలుకొనినవాఁడు సుఖపురుషుఁడు. కామములెల్ల మనస్సునఁ [illegible] తృప్తాంతరంగుఁడై, ధ్యానము [illegible], సర్వప్రాణులకు [illegible] మిత్రుఁడు నగువాఁడు బ్రహ్మభావముఁ బొందును. విషయములందుఁ గోరికలు లేనింద్రియముల నిరోధించి ప్రాణములు వదలి మనసు నిలుపుకొనువాఁడు [illegible]ని ప్రజ్వలింపఁ జేయును. కట్టెలు నేయుచుండు నగ్ని వెలుఁగునట్లు యింద్రియ నిరోధముచే నాత్మ ప్రకాశించును. ప్రసన్నచిత్తుఁడై యెవఁడు సర్వభూతములు తన హృదయమందున్నట్లు భావించునో యప్పుడు స్వప్రకాశముచే సూక్ష్మమునకు నతి సూక్ష్మమును యుత్తమమగు దానిఁ బురుషుఁడు ప్రాపించును. ఈ దేహమునకు నగ్నిరూపము. జలము [illegible] ద్రవ్యప్రవాహము. వాయువు స్పర్శనము. భూమి గంధము ధరించునది, ఆకాశము శబ్దము, దృష్టి సూర్యుఁడు గాఁ గలది యనియు, [illegible] చెప్పుదురు. రోగశోక సమావిష్టమనియుఁ, బంచప్రాణసన్నల గూడినదనియుఁ, బంచభూత యుక్తమనియు, నవద్వారములు గలదనియు, జీవాత్మ పరమాత్మలను [illegible] యుగ్మము గలదనియు, రజోయుక్తమనియు, నపవిత్రమగుటచేఁ జూడ యోగ్యముగానిదనియు, వాతపిత్తశ్లేష్మములను త్రిగుణములు [illegible] ధాతువులుగలదనియు, [illegible] [illegible]శక్తిగలదనియు మోహయుక్తమనియు నీ శరీరమును చెప్పుదురు. ఇది జీవలోకంబున దుశ్చరము. బుద్ధిగా [illegible]ముగాఁ గలది. మోహము దుస్సాధ్యమగుట వలన నీ దేహము జనన మరణ చక్రంబునఁ దగిలి సదా భ్రమించుచుండును. కావున దేహమే కాలచక్రము. ఈ దేహము భయంకరమై యగాధమై మోహమను పేరిటిసముద్రము ఇదియె సర్వ జగమును సృజించును. సంకుచితమును జేయును. మోహింపఁ జేయును. నిద్రింపఁ జేయును. ఇంద్రియ నిరోధంబున దుస్త్యజంబులైన కామ క్రోధ భయ లోభ ద్రోహాదివృతంబులను నరుఁడు విడువ

శక్తుఁడగును. త్రిగుణములను బంచభూతములను గెలిచినవాఁడు దివంబున నంతములేని యుత్తమస్థానము నొందును. పంచేంద్రియములను నోడ్డులు, భయానకమైన ప్రవాహము. మోహమను నదీ మడుఁగులుగల నదిని దాఁటువాఁడు శోకక్రోధముల జయించును. అట్టి వాఁడు సర్వదోష విముక్తుఁడై మనస్సు మనస్సునందుంచి తనయందలి యాత్మను గనుఁగొనును. అట్టివాఁడు గాక యపర్యాప్తుఁడై యొక్కటిగాను పెక్కులుగాను మాఱుచుండు సర్వ భూతములందలి యాత్మను దన యాత్మతోఁ జూచుచున్నాఁడు. ఒక దీపముచే పలువురు దీపములను జూడఁ గలిగినట్లు తన యాత్మను దెలిసినవాఁడు దేహసమూహములఁ జూడఁ గలుగును. అతఁడే విష్ణువు మిత్రుఁడు వరుణుఁడు ప్రజాపతి యగ్ని. అతఁడె ధాత విధాత ప్రభువు సర్వతోముఖుఁడు. అతనియందు సర్వ భూతహృదయుఁడైన మహాత్మ ప్రకాశించును. అతనినే విప్రులు సురాసురులు యక్షపిశాచపితృ గరుడరాక్షసులు భూతగణములు మహర్షులు సదా స్తోత్రము చేయుచుందురు.

ఉత్తమపదార్థ నిరూపణము.

మనుష్యులలో క్షత్రియులు రజోగుణ ప్రధానులు. అట్లె వాహనములలో నేనుఁగులయందును, నరణ్యవాసులలో సింహము నందును, పశువులలో మేకలయందును, బిలవాసులలో సర్పము లందును, గోవులలో వృషభములందును, స్త్రీలలోఁ బురుషులయందును, రజోగుణము ప్రధానము. మఱ్ఱి, నిమ్మ, రావి, బూరుగు, శింశుపము, మేషశృంగము, కీచక మను వెదుళ్లు వృక్షరాజములు. హిమవంతము, సహ్యము, పారియాత్రము, వింధ్యము, త్రికూటము, శ్వేతము, నీలము, భాసము, కాష్ఠవంతము, భృశస్కంధము, మహేంద్రము, మాల్యవంత మనునవి పర్వతరాజములు. గణములలో మరుద్గణము శ్రేష్ఠము. గ్రహములకు సూర్యుఁ డధిపుఁడు. నక్షత్రములకుఁ జంద్రుఁడు, పితరులకు యముఁడు, నదులకు సముద్రుఁడు. జలములకు వరుణుఁడు, మరుత్తుల కింద్రుఁడు, వేదములకు నర్కుఁడు,

వెలుఁగులకుఁ జంద్రుఁడు, భూతములకు నగ్ని. బ్రాహ్మణులకు బృహస్పతి, ఓషధులకు సోముఁడు, బలవంతులకు విష్ణువు, రూపములకుఁ త్వష్ట, పశువులకు శివుఁడు, యజ్ఞములకు దక్షిణ, వేదములకు ఋగ్వేదము, దిక్కులకు నుత్తరము, విప్రులకు సోముఁడు, సర్వరత్నములకుఁ గుబేరుఁడు, దేవతలకు నింద్రుఁడుఁ బ్రభువు. ప్రజలయందుఁ బ్రజాపతి శ్రేష్ఠుఁడు. సర్వభూతములకును బ్రహ్మణ్యుఁడగు నేను గొప్పవాఁడను. నాకు సమస్తమునకు స్వయంభువగు [illegible] విష్ణువు రాజాధిరాజు. లోకమునకు యున్నత నీశ్వరుఁడు. అతఁడే విభుఁడు. అతఁడే ప్రజాపతియైన కిన్నర యక్ష రక్ష గంధర్వోరగ దేవ దానవ నాగాది సర్వమునకు నా విష్ణువే యధిపతి. కాముకలగు స్త్రీలను సతిసమాగమునకు భార్యయగు సుమహేశ్వరి యధికురాలు. స్త్రీల యందును శ్రేష్ఠురాలు. ప్రీతి సుఖకారిణులగు స్త్రీలయందుఁ దేజోవతులైన యప్సరసలు శ్రేష్ఠురాండ్రు. రాజులు ధర్మకాములు. బ్రాహ్మణులు ధర్మసేతువులు. కావున రాజులు బ్రాహ్మణరక్షణము ప్రయత్నంబునఁ గావింపవలయును. ఎవని రాజ్యమున సాధువులు దుఃఖింతురో సర్వగుణహీనుఁడై యతఁడు నరకమార్గగామియగు. ఎవని రాజ్యమున సాధువులు సురక్షితులో వాఁడు నాలోకమున నానంద మనుభవించు.

పదార్థధర్మలక్షణ నిరూపణము.

ఇఁక నియతధర్మలక్షణముఁ దెలిపెదను. అహింసయే ధర్మలక్షణము, హింసయే యధర్మలక్షణము. దేవతలు ప్రకాశలక్షణులు, మనుష్యులు కర్మలక్షణులు. ఆకాశ లక్షణము శబ్దము. వాయు లక్షణము స్పర్శము. జ్యోతిస్సు లక్షణము రూపము. జల లక్షణము రసము. సర్వభూతధారిణి భూమిలక్షణము గంధము. అచ్చులని హల్లులని సంస్కారముపొందిన వాక్యలక్షణము శబ్దము. మనస్సు లక్షణము చింత. మనస్సు చింతించిన విషయములను బుద్ధివ్యవసాయములచే దృఢీకరించుచున్నది. వ్యవసాయముచే బుద్ధి సర్వము తెలిసికొనుచున్నది. సందేహములేదు. మనోలక్షణము ధ్యానము.

తాపము చేయునది ప్రకటించుకొనకుండుట సాధులక్షణము. యోగలక్షణము. కార్యములందుఁ బ్రవృత్తి. సన్న్యాసిలక్షణము జ్ఞానము. కావున జ్ఞానమును సంపాదించిన వెనుకనే బుద్ధిమంతుఁడు సన్న్యసింపవలయు. జ్ఞానయుక్తుఁడైన సన్న్యాసి పరమగతిఁ బొందును. ద్వంద్వాతీతుండై [illegible]. ఇఁక గుణగ్రహణమును వివరించెద. భూమిగుణమైన గంధము నాసికచే గ్రహింపఁబడును. ఘ్రాణస్థమైన వాయువు గంధజ్ఞానమున విధింపఁబడెను. జలగుణమైన రసము నాలుకచే గ్రహింపఁబడును. జిహ్వయందుండు సోముఁడు రసజ్ఞానమున విధింపఁబడెను. తేజస్సు గుణమైన రూపమును నేత్రములు గ్రహించును. చక్షుస్సునందుండు సూర్యుఁడు రూపజ్ఞానమున విధింపఁబడెను. వాయుగుణమైన స్పర్శమును త్వక్కు గ్రహించును. త్వక్కునందుండు వాయువు స్పర్శమును గ్రహించుటయందు విధింపఁబడెను. ఆకాశగుణమైన ఘోషమును శ్రోత్రములు గ్రహించును. చెవులయందుండు దిక్కులు శబ్దమును దెలిసికొనును. మనోగుణమైన చింత ప్రజ్ఞచే గ్రహింపఁబడును. బుద్ధి యధ్యవసాయముచేతను, మహత్తు ధ్యానముచేతను గ్రహింపఁబడును. అవ్యక్తమైన ప్రకృతి నిశ్చయించుటచే సర్వము గ్రహించును. తానను తెలివియుఁ బదార్థములు పరస్పర భిన్నములను తెలివియుఁ బ్రకృతి గ్రహించుచున్నది. "నేనిట్టివాఁడను, అది యట్టిది" యను జ్ఞానము ప్రకృతి వలనఁ గలిగినదని గ్రహింపవలయును. నిత్యుఁడు నిర్గుణాత్మకుఁడునైన క్షేత్రజ్ఞునిఁ దెలిసికొను లక్షణములు లేవు. కావునఁ జిహ్నరహితుండైన క్షేత్రజ్ఞుఁడు కేవల జ్ఞానలక్షణుఁడు. క్షేత్రజ్ఞుఁడు గుణకారణమైన శరీరమునందు వసించును. అది కానరాకయుండినను నేను జూచుచున్నాను. వినుచున్నాను. తెలిసికొనుచున్నాను. దానిని బురుషుఁడు తెలిసికొనును గావుననే క్షేత్రజ్ఞుఁడని చెప్పఁబడును. గుణముల వ్యాపారములను క్షేత్రజ్ఞుఁడు చక్కఁగా జూచుచున్నాఁడు. పలుమాఱు సృజింపఁబడుచున్నను నచేతనములగుటచేఁ దాము సృజింపఁబడుచున్నామని తమకు నాదిమధ్యాంతము లున్నవని గుణములు దెలిసికోఁ జాల

కున్నవి. గుణములను గుణములవలనఁ గలిగిన వానిని క్షేత్రజ్ఞుఁడు మాత్రమే దాఁటి పరిశ్రమ నొప్పినయెడల దానిని బొందగలఁడు. ఇతరములకు చేసిక సదశక్యముగాదు. కావునఁ దత్త్వమెఱింగినవాఁడు గుణములను బుద్ధిని వదలి క్షేత్రజ్ఞుఁడై గుణములను దాఁటి క్షేత్రజ్ఞునిఁ బ్రవేశించుచున్నాఁడు. నిర్ద్వంద్వుఁడు, నొకరికి నమస్కరింపనివాఁడు, స్వధాగ్రహితుఁడు, నశించుఁడు, నపి కేవలుఁడు నగు క్షేత్రజ్ఞుఁ డున్నచోటఁ బిరుగుఁడును పీఁడు.

ఇఁక నానావిధభూతములు గలిగిన సూక్ష్మవిషయములు గలవానిని వివరించెదను. మొదటిది పగలు; ఆవల రాత్రి; మాసములు శుక్లాదులు; నక్షత్రములు శ్రవణాదులు; ఋతువులు శిశిరాదులు. గంధములందు భూమి యుండు. రసములందు జలము. రూపములం దగ్ని. స్పర్శములందు వాయువు, శబ్దమునకు నాకాశము మొదలని యెఱుంగవలయు. భూతములందును మొదటివానిని తెలిపెదను. ప్రకాశించు వానియందు సూర్యుఁడు, భూతములం దగ్ని, సర్వవిద్యలయందు సావిత్రి, దేవతలయందుఁ బ్రజాపతి, సర్వవేదములం దోంకారము, వాయువులందుఁ బ్రాణవాయు వాదియని యెఱుంగవలయు. ఛందస్సులందు గాయత్రి, నలుగాల జీవములం దావు, మనుష్యులందు బ్రాహ్మణులు, పక్షులందు డేగ. యజ్ఞములందు హుతము, ప్రాకులాడువానియందు సర్పములు, యుగములందుఁ గృతయుగము, రత్నములందు బంగారు, ఓషధులయందు యవలు, భక్ష్య భోజ్యములందన్నము, త్రాగనుపయోగించు ద్రవపదార్థములందు జలము, స్థావరములందు బ్రహ్మక్షేత్రమైన ప్లక్షము. ప్రజాపతులయందు నేను నుత్తములని గ్రహింపవలయు. నాకంటె నుత్తముఁడు స్వాయంభువు నచింత్యాత్ముఁడునైన విష్ణువు. పర్వతములందు మహామేరువు మొదటిది. దిక్కులందు విదిక్కులందుఁ దూర్పు మొదటిది. నదులందుఁ త్రిపథయగు గంగ మొదటిది. సరస్సులందు సముద్రము మొదటిది. దేవదానవ పిశాచోరగ రక్షో నర కిన్నర యక్షులకు నీశ్వరుఁడు ప్రభువు. సర్వప్రపంచమునకు బ్రహ్మమయుఁడు విష్ణువు మొదటివాఁడు,

త్రిలోకముల నాయకునకంటె శ్రేష్ఠమైన దేదియు లేదు. ఆశ్రమములందు గార్హస్థ్యము శ్రేష్ఠము, లోకమున కాది యవ్యక్తము, అంతము నదియే. దినము లస్తమయాంతములు. రాత్రు లుదయాంతములు. సుఖాంతము దుఃఖము దుఃఖాంతము సుఖము. సంచితధనములు క్షయాంతములు. పెరిగినవానికి విఱుగుట యంతము. సంయోగములు వియోగాంతములు. జీవితము మరణాంతము. కృతములన్నియు వినాశాంతములు. పుట్టువు మరణాంతము. ఈలోకమున స్థావర జంగమములన్నియు నశాశ్వతములు. ఇష్టము దత్తము తపస్స్వధ్యాయనము నియమములు వ్రతములు నివియన్నియు వినాశాంతములు. జ్ఞానము మాత్ర మంతములేనిది. కావున జ్ఞానముచేత శుద్ధుడై శాంతాత్ముడును జితేంద్రియుడునై యహంకార మమకారములు నవలిన వాఁడు ముక్తుడగును.

ఇక సంసారచక్రము ప్రవర్తించువిధము వినుము. దానికి బలము బుద్ధి. స్తంభము మనస్సు. బంధన మింద్రియసమూహము. నాభి పంచమహాభూతములు. చుట్టువలయము గృహము. జరాశోకసమావిష్టము. వ్యాధివ్యసనములు సంతానము. అది దేశకాలసంచారము గలది. శ్రమవ్యాయామములు దాని ధ్వని. అహోరాత్రములు దాని తిరుగుటలు. శీతోష్ణములచేఁ జుట్టఁబడియున్నది. సుఖదుఃఖము లతుకుసంధులు. క్షుత్పిపాసలు మేకులు. ఛాయాతపములు చక్రమార్గములు. అది తెప్పపాటులోఁ గలవరపఱచును. శోకమోహజలాకీర్ణము. అది యెప్పుడు తిరుగుచుండును. అచేతనము. మాసములఋతువులచే గుణింపఁబడును. దానికి సమత్వము లేదు. అన్నిలోకముల సంచరించుచునే యుండును. తమస్సు బురద. దానిని త్రిప్పునది రజోవేగము. అహంకారముచే దీప్తము. గుణసమూహ మండలము గలది. ఆశాభంగమువలన నగు నప్రీతియే బిగువులు. శోకసంహారముల నడుమ నది తిరుగుచుండును. అది క్రియాకారణ యుక్తము. అది నిడుపై రాగముచే విస్తరించుచుండును. ఇచ్ఛాలోభముచే నిలుకడలేక యుండును. అది యజ్ఞానజనితము,

దాని పరివారములు భూతములు తామసములు. దాని కార్యము ప్రాణుల మోహింపఁజేయుట. ఇంద్రియముల వంచనగ గనుపించును. కామ క్రోధములు దాని వ్యాపారములు. [illegible] భూతము లంతి ముగాఁ గలది. [illegible] దాని చిహ్న ములు. [illegible] ద్వంద్వములు [illegible] తనదైన [illegible] వదలవలయును. [illegible] యును. [illegible] కొనువాఁడు [illegible] [illegible] ద్వంద్వాతీతుఁడై ముముక్షు సర్వపాపవ్యపేతుఁడై పరగతిని బ్రాపించును.

—♦ గృహస్థ ధర్మములు. ♦—

బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్న్యాసము నని యాశ్రమములు నాలుగు. గార్హస్థ్య మన్నిటికి మూలము. ఈ యాశ్రమములకు విధింపఁబడిన విధుల ననుసరించి యోగముముట్ట వర్తించుట శ్రేయస్కరము. కీర్తికరము. సంస్కారముచేఁ బరిశుద్ధుఁడై యథావిధి వ్రతములాచరించి గుణవిశిష్టమైన వంశమునఁ జనించి వేదాధ్యయనముఁ గావించి గురువునాజ్ఞగొని తన యింటికి మరలి పోవలయు. స్వదార నిరతుఁడై శిష్టాచారమున నిలిచి, జితేంద్రియుఁడై పంచమహాయజ్ఞములు శ్రద్ధావంతుఁడై కావింపవలయు. దేవతలను నతిథులకుఁ బెట్టఁగా మిగిలినది భుజింపవలయు. వేదోక్త కర్మము లాచరింపవలయు. యథాశక్తి యథావిధి యజ్ఞము లొనరింపవలయు. పాణిపాద చపలుఁడు నేత్రచపలుఁడు కారాదు. మనన శీలుఁడై యుండవలయు. వాక్చాపల్య మంగచాపల్యము లేకుండవలయు. ఇట్టివాఁడు శిష్టుఁడు. యజ్ఞోపవీతి యెల్లవేళ ధరింపవలయు. తెల్లని వస్త్రములు కట్టవలయు. శుచివ్రతుఁడై యుండవలయు. యమదానంబులందు నియతిగలిగి శిష్టసహవాసము గావింపవలయు. సన్న్యాసి వెదురుకఱ్ఱను నీటిచే నిండిన కమండలువును ధరింపవలయు. ఆచమనీయార్థము పాదధావననిమిత్తము శౌచవిధానార్థముగ

సజలకమండలువు ధరింపవలయు. అధ్యయన మధ్యాపనము యజనము యాజనము దానము ప్రతిగ్రహము నను నీయాఱువృత్తులు గృహస్థుఁ డాచరింపవలయును. ఇం దధ్యాపనము యాజనము పరిశుద్ధాత్ముల నుండి ప్రతిగ్రహము బ్రాహ్మణజీవిక కృత్యములు. మిక్కిన మూఁడు వేదాధ్యయనము యజ్ఞాచరణము దానము మూఁడు వర్ణములవారి ధర్మకార్యము. ధర్మజ్ఞుఁ డీమూఁటిచేతను బ్రహ్మాదిపదము నొందును. శుచియు మననశీలుఁడునై శాంతి మైత్రి యనుసర్వభూతసమత్వము యథాశక్తి నాచరించు గృహస్థుఁడు బ్రాహ్మణుఁడు స్వర్గమును జయించును.

—♦ బ్రహ్మచారి ధర్మములు. ♦—

పూర్వోక్తరీతిని యథావిధి యథాశక్తి వేదాధ్యయనంబుఁ గావించి బ్రహ్మచారి బ్రహ్మచర్యవ్రతుఁడై స్వధర్మనిరతుఁడై సర్వేంద్రియముల నియమించి మననశీలుఁడై సత్యధర్మపరుఁడు శుచియునై గురుహితప్రియం బాచరించుచు గురువునాజ్ఞఁగొని యన్నమును నిందింపక భుజింపవలయు. భైక్ష్యంబును హవిష్యంబుఁ గావించి భుజింపవలయు. విధియుక్తముగ నిలువవలయును, కూర్చుండవలయును, విహరింపవలయును. శుచియు సమాహితుఁడునై ద్వికాలముల నగ్నిని వేల్వవలయు. బిల్వదండముగాని పాలాశదండముగాని ధరింపవలయును. తెల్లని నారచీరగాని దూదివస్త్రముగాని మృగాజినముగాని సర్వము కాషాయముగఁగాని యెఱ్ఱగఁగానియుండు వస్త్రమును ధరింపవలయు. మౌంజి మొలత్రాడుగఁ గట్టవలయు. జడలు ధరింపవలయు. ప్రతిదినము స్నానము చేయవలయు. ఎల్లవేళల యజ్ఞోపవీతము ధరింపవలయు. వేదాధ్యయనము గావింపవలయు. వ్రతములు లోపింపరాదు. నిర్మల జలముల దేవతర్పణమును నియతభావముతోఁ గావింపవలయు. ఈ విధము వర్తించు బ్రహ్మచారి శ్లాఘ్యుఁడై యూర్ధ్వరేతస్కుఁడై స్వర్గమును జయించును. వాఁ డుత్తమపదంబుఁ బ్రాపించి మరల జన్మింపఁడు.

—♦ వానప్రస్థ ధర్మము. * ♦—

సర్వ[illegible] [illegible] బ్రహ్మనిర్మితమైన మనుస్మృ
చిన పవిత్ర [illegible] [illegible]ములతో సంగ
రహితుడై [illegible] [illegible], [illegible] [illegible]
చీర [illegible] [illegible] [illegible] [illegible]నాచరించుచు
సరణ్యా[illegible] [illegible] [illegible] [illegible]. [illegible]
వచ్చిన [illegible] [illegible] [illegible] [illegible]
నాహారముగా [illegible] [illegible]. [illegible] వసుగ [illegible]
నడవియం[illegible] [illegible] [illegible] [illegible]ముగ [illegible]
నవలెను. [illegible] [illegible] [illegible] [illegible]వలయు.
అంతియుగా[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
నీయవలెను. [illegible] [illegible] [illegible] [illegible]
వహించి [illegible]. [illegible] [illegible].
అల్పముగ [illegible]. [illegible] [illegible] [illegible]
యుండవలెను. [illegible] [illegible] గలవాడై యుండవలయు.
గడ్డము [illegible] [illegible]. [illegible] [illegible]. సత్యధర్మపరా
యణుడై [illegible] [illegible] గావింపవలయు. దేహము
శుద్ధముగను [illegible] [illegible] [illegible] [illegible], యుండే
యేకాగ్ర[illegible] [illegible] గలవాడై వానప్రస్థుడు
స్వర్గమును [illegible]. [illegible] గల బ్రహ్మచారిగాని గృహస్థు
కాని వానప్రస్థుడుగాని వానికి వానికి నియమితములైన వృత్తుల
జరింపవలయు.

—♦ సన్న్యాసి ధర్మము ♦—

సన్న్యాసి సర్వ[illegible]ముల [illegible] బోసంగవలయు. నిష్క
ర్ముడై యుండవలయు. సర్వభూత హితము, మైత్రి, సర్వేంద్రియ
నియతి, [illegible]గలవాడు కావలయు. యాచింపక యాదృచ్ఛి

* వానప్రస్థ సన్న్యాసము లీ కాలమున నిషిద్ధములు.

కంబుగ లభించిన యాహారమును గ్రస్తముగాఁ గొనవలయును. యాచిం
చెనేని యిండ్లయందు దండలు భుజించిన పిమ్మటఁ, బాగిరాఁజూట నిలి
చిన తరువాత, వంటపాత్రములు కడిగిన పదపడి మోక్షకాము భిక్ష
మర్థింపవలయు లభించిన సంతోషము గాని లభింపకుండిన వ్యసనము
గాని కారాదు. ప్రాణము శరీరమున నిలుచుట కెంతకావలయునో
యంతమాత్రమే భిక్షింపవలయును గాని యెక్కువ భిక్షింపరాదు.
నలువురితోపాటు లాభము కోరరాదు. గౌరవించినవారి యింట
భుజింపరాదు. గౌరవింపఁబడినపుడు భుజింపరాదు. సన్న్యాసికి
భిక్ష వేసి నమస్కరింపరాదు. అట్లెవ్వరైన నమస్కరించిరేని యా
దిన మతఁ డుపవసింపవలయు. తన్నెవరైన గౌరవించి పూజింతురో
యను జుగుప్సచే సన్న్యాసి తలదాఁచుకొని యుండవలయు. ఇతరులు
భుజింపఁగా మిగిలిన యెంగిలియన్నముగాని చేఁదు నగరు కారము
గల పదార్థముగాని రసవంతములైన వానినిగాని దీపుగాని తినరాదు.
ప్రాణములు నిలుపుటకు దేహయాత్ర సాగుటకు మాత్రము భుజింప
వలయు. ఇతరుఁడు భిక్షించిన యన్నము దాను భక్షింపరాదు.
తా నితరుల భిక్షకు నాటంకము గలిగింపరాదు. భిక్షాటనమునకై
మఱియొక భిక్షుకునితోఁ జోరాదు. జనశూన్యమైన యిల్లుగాని
యడవిగాని చెట్లమొదళ్లుగాని నదినిగాని కొండగుహగాని నిలుచు
నెలవుగఁ జేసికొనవలయును. వేసవియందు నొకరాత్రియొకగ్రామమం
దుండవలెను. వానకాలమంతయు నొక్కచోటనే యుండనగు.
సూర్యనిర్దిష్టమైన మార్గమున భూమిమీఁదఁ బురుగువలె నడవ
వలయునుగాని జనకల్పితమైన వెలుఁగున నడవరాదు. జీవహింస
గావింతునో యను భయముచే దయగలిగి నేలఁజూచుచు నడవ
వలయు, దేనిని గూడఁబెట్టరాదు. స్నేహముగలచోట వసింపరాదు.
మోక్షకామి యగువాఁడు నిర్మలజలముతోఁ దన యన్ని కార్యములు
తీర్చుచుండవలయును. అతఁ డెల్లవేళలఁ దాను ముంచుకొనియో
చేఁదియో తెచ్చిన నీట స్నానమాడవలయునుగాని యేఁళ్లయందును
సరస్సులయందును మునుఁగరాదు. అహింస బ్రహ్మచర్యము సత్య

మార్జవ మక్రోధ మనసూయ దమము పైశున్యము నను నవియిది గుణములుగలవాఁడు గావలయు. ఆహారము నిర్వంచనము, నిర్వ క్రమము గను వ్యాప్తిం జరింపవలయు. ఆపత్తుకుఁ దనకు లభించినదా నిలో నిస్సంపృహుఁడై యొకఁడు తనకేమైన నీయవలయు. ధర్మముగ లభించినదానినే భుజింపవలయు. కష్టమువచ్చినట్లు చరింపరాదు. కూడఁగూడినను తప్పు మాట దేనిని నానగచ్చినను గ్రైకొనరాదు. అసారమైనను దాని వలనెంత పనిగలదో యంతమాత్రమే గ్రహింపవలయును గాని యెక్కువ గొనరాదు. దానము గొనరాదు. చేయనురాదు. పరుల ద్రవ్యములఁ దాను గ్రహింపరాదు. యాచింపను రాదు. ఒకసారి యనుభవించిన పదార్థమందు మరల రెండవసారి యనుభ వించు కోరికఁ గలిగించునంత ప్రీతి యుంచరాదు. ఏదైనఁ గార్యము చేయుటయందు నితరుల పదార్థములగానట్టి మన్ను నీళ్ళు గులకరాలు నాకులు పూలు పండ్లు గ్రహింపవచ్చును. శిల్పమున జీవింపరాదు. బంగారుఁ గోరరాదు. ఒకరిని ద్వేషింపరాదు. అడుగనివానికి నుప దేశింపరాదు. తన వస్తువులని వేనిని జేర్చుకొనరాదు. శ్రద్ధచేఁ బవి త్రమైనదానినే భుజింపవలయు. వివాదము కూడదు. దేనియందు నాసక్తి గారాదు. ఏ ప్రాణితోడను మిగుల స్నేహము చేయరాదు. ఫలాశ, హింస, పదార్థసంగ్రహము దీనితోఁ గూడిన యేకార్యమై నను దాను జేయరాదు. [illegible] యితరులచేఁ జేయింపఁబడరాదు. అన్నితలంపులు వదలి కొంచెమునకేఁ దృప్తిపడుచు నిలువ నీడలేక చరించుచుఁ జరాచరభూతములందన్నిట సముఁడై వర్తింపవలయు. ఎట్టివానినైనను భయపెట్టరాదు. ఒకరికిఁ దాను భయపడరాదు. ఎవనియందు సమస్తభూతములు నమ్మికకలవై యుండునో మోక్షాధి కారులలో వాఁడే మొదటివాఁడు. కడచినదానిని రాఁబోవుదానిని జింతింపరాదు. జరుగుచుండుదానిని నుపేక్షింపవలయు. నియతచిత్తుఁ డై కాలమున కెదురుచూచు చుండవలయును. కన్నులచేఁ గాని మనస్సుచేఁగాని యెప్పుడు పరుల నగ్గాడరాదు. పరోక్షమున నొండెఁ బ్రత్యక్షమున నొండె దుష్కార్యము చేయరాదు. తాఁబేటివలె

నింద్రియముల నుపసంహరించి యింద్రియ మనోవ్యాపారముల క్షీణింపఁజేసి కోరికలులేక తత్త్వమెఱింగి నిర్ద్వంద్వుఁడై నిర్మమకారుఁడునై నిష్పరిగ్రహకారుఁడై యెవరికిని నమస్కరింపక నిర్గుణుఁడై స్వాత్మచింతన చేయుచు నాశలను భోగములను మాని శాంతుఁడై నిరాసక్తుఁడు నిరాశ్రయుఁడునై యాత్మసంగమము గోరని యుండువాఁడు నిస్సందేహముగ ముక్తుఁడు.

కాలు సేతులు వ్రేళ్ళు శిరస్సు నడుము గుణకర్మములులేక నేకమై విమలమై స్పర్శరూపగంధశబ్ద రసస్పర్శరూపములులేక యనాసక్తము సమానమునై భావింపఁదగనిది నిత్యానందమయము దివ్యమునై యుంటనుండియు సర్వభూతములయందుండిన యాత్మను నెవరు చూతురో వారు ముక్తులు. అట్టివారు పుస్తకములకుఁగాని యింద్రియములకుఁగాని దేవతలకుఁగాని వేదయజ్ఞశాస్త్రలోకములకుఁగాని తపోవ్రతములకుఁగాని ప్రవేశము లేదు. జ్ఞానవంతులైనవారు శీఘ్రమే ప్రాపించు దానికి విఘ్నములు లేవు. కావున వలెంగ ధర్మజ్ఞుఁడు నవాఁడు ధర్మవర్తనమునఁ జరింపవలయు. గుణ ధర్మ మాశ్రయించి విజ్ఞానమార్గమున జరించు జ్ఞానియయ్యు మూఢునివలెనె ధర్మమును దూషింపక చరింపవలెను. సాధుధర్మమును నిందింపక లోకసమ్మతముగ వర్తించిన నితరులు తన్ను నవమానించినను యుక్తముగ శాంతుఁడై పడుచుకోవలయును. ఇట్టి వృత్తిసంపన్నుఁడైనవాఁడు మునిశ్రేష్ఠుఁడు. ఇంద్రియములను నింద్రియార్థములను బంచమహాభూతములను మనోబుద్ధ్యహంకారములను నవ్యక్తమును బురుషుని దత్త్వనిశ్చయముచే నెఱుంగవలయును. అట్టివాఁడు సర్వబంధముక్తుఁడై ముక్తినొందును. ఇదంతయు నంతకాలమునఁ దత్త్వవేత్త యేకాగ్రచిత్తుఁడై ధ్యానించిన నిరాశ్రయుఁడై ముక్తుఁడగును. ఆకాశమునందలి వాయువువలె సర్వసంగములు మాని సంచితపాపములవలన విడివడి నిరాతంకుఁడై పరమపదంబుఁ బ్రాపించును.

నిశ్చయమెఱింగిన వృద్ధులు సన్న్యాసమును దపమందురు. బ్రహ్మయోనులగు బ్రాహ్మణులు జ్ఞానము పరబ్రహ్మమందురు. అతి

దూరాత్మకమైన బ్రహ్మము పరవిద్యచేత నెఱుఁగఁదగు. అవినిర్ద్వం
ద్వము నిర్గుణము నిత్యము [illegible] గుణము సుస్థానము.
దానిని జ్ఞానులైనవారు దర్శింపఁగలరు [illegible] లగువారు గనరు. నిష్క-
ల్మషమానసులు [illegible] గుణహీనులు సమానులు దానిని
గందరు. సన్న్యాసులు బ్రహ్మనిష్ఠులగువారు తపస్సుచే క్షేమ
మార్గమును [illegible] గాంచరు. సత్యము శీలము, ఆచారము ధర్మ
సాధకము, జ్ఞానము శ్రేష్ఠము. సన్న్యాసము [illegible] తత్త్వవిని
శ్చయమునే పరమార్థము. జ్ఞానము నెఱిఁగి సర్వభూతములయం
దుండు నాత్మ నెఱుఁగువాఁడే సర్వజ్ఞుఁడు. సహవాస వివాస
ములను [illegible] జీవత్వము నెఱుఁగుచున్న వాఁడు
దుఃఖము [illegible]. [illegible] దేవి నవమానింపరో
వా [illegible] బ్రహ్మభూతుఁడగువాఁడే ప్రధాన
గుణాత్మకమైన సర్వభూతనిధానము నెఱిఁగి నిర్గుణుఁడు నిరహంకారుఁడు
నగువాఁడు నిజముగ ముక్తుఁడు. నిర్ద్వంద్వుఁడు నిర్మముఁడుఁడు
నిస్స్వార్థుఁడు నగువాఁడు నిర్గుణము నిత్యము నిర్ద్వంద్వమునగు
బ్రహ్మమును బ్రహ్మానందముచేఁ జేరును. గుణములయుక్తమైన సర్వ శుభా
శుభ కర్మములు నిష్కామకృతములు వదలినవాఁడు ముక్తుఁడే. సనాతన
మై సర్వభూతములకు జీవనాధారమైన బ్రహ్మవృక్ష మవ్యక్తమను
స్వతఃమునఁ బుట్టును. దానికి బోధ బుద్ధి. అహంకారము చిగుళ్లు.
ఇంద్రియములు తొఱ్ఱలు. మహాభూతములు కొమ్మలు. రెమ్మలు
శుభాశుభ ఫలములు. ఇది సదా యాకులుగలిగి సదా పుష్పించి
యుండును. ఈవృక్షమును తత్త్వజ్ఞానమను కత్తిచేఁ దునుకలుగ నఱికి
జనన మరణ జరాదులకుఁ గారణమైన సంగమనెడి పాశములను వదలి
యహంకార మమకారములు లేనివాఁడు నిజముగ ముక్తుఁడగును.
దీనియందు నచేతనములు నిత్యములు స్థిరములు నగు రెండుపక్షులు
గలవు. దీనికంటెఁ బరమైనది చైతన్యముగలది నటియొకటిగలదు.
ప్రకృతి జ్ఞానరహితమై యచేతనమువలెఁ గన్పట్టు నంతరాత్మ ప్రకృతి
కంటెఁ బరముగుదాని నెప్పుడు దెలిసికొనుచున్నదో యప్పుడు క్షేత్ర

జ్ఞానము గలిగి గుణముల నతిక్రమించు శక్తిగలట్టి సర్వము నెఱింగి సర్వపాపములనుండి విముక్తముగుచున్నది.

కొందఱు బ్రహ్మమును స్వతఃముగను కొందఱు ననముగను గొంద అవ్యక్తముగను కొంద అనామయముగను భావించెదరు. అందఱును నిది యవ్యక్తమునుండి పుట్టి యవ్యక్తమందు లీనమగుచున్నదని తలంచెదరు. ఎవఁడంతకాలమునకు నొకసారి శ్వాసము విడుచునంతమాత్రకాలమైనను సముద్రశాంతమగు నాత్మను గూడినవాఁడై యుండునో వాఁడు ముక్తి కర్హుఁడు. అట్టివాఁడు కాలమైనను నాత్మను నాత్మయందు నిలిపియుంచి యాత్మను ప్రసన్నముగను జేసినవాఁడు విద్వాంసులుపొందు సద్యస్స్థానమునకుఁ బోవును. ప్రాణాయామ విధానము చేయలేకపోయినను బదిరెండుగాని పండ్రెండుగాని * ప్రాణముల మరల మరల నియమించినవాఁడు దీనుకంటె గొప్పకాలమునుండి దానిని పొందుచున్నాఁడు. తొలుత నిట్లు ప్రసన్నమైన యాత్మగలవాఁడు కోరినదెల్లఁ బొందుచున్నాఁడు. అవ్యక్తమునుండి పుట్టినదానియందు సత్త్వగుణ మెప్పుడతిశయించునో యపుడు మోక్షయోగ్యత కలుగుచున్నది. సత్త్వము నెఱింగినవారు దానికంటె నుత్తమమైనది లేదందురు. పురుషుఁడును సత్త్వమును నాశ్రయించి యున్నాఁడని యూహించి తెలిసికొనవచ్చును.

పురుషప్రాప్తి యితరవిధముల లభింపదు. అహింస క్షమ ధృతి యార్జవము సమత్వము సత్యము జ్ఞానము త్యాగము సన్న్యాసము ననునివి సాత్త్వికవృత్తములు. దీనినిబట్టి బుద్ధిమంతులు సత్త్వమే పురుషుఁడని యనుమానించుచున్నారు. కొందఱు క్షేత్రజ్ఞుఁడే ప్రకృతియనుచున్నారుగాని యదిసరిగాదు. ప్రకృతికంటెఁ బురుషుఁడు భిన్నుఁడనుటయు సరిగాదు. ప్రకృతి పురుషులకూడికయు వేఱిమియు నెఱుఁగవలయు. అట్టులే యేకత్వము నానాత్వము వానికిఁ జెప్పఁ

*యమాద్యష్టాంగములు + తర్క వైరాగ్యములు = ౧౦. యమాద్యష్టాంగములు + మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష = ౧౨. †ఇరువదియైదవ తత్త్వమాత్మ.

బడెను. అది పండితాభిప్రాయము. మీరిప్పుడనుచున్న దానియందలి దోషయుగము నైష్కర్మ్యమును బ్రహ్మగార్హ్యమును గానవచ్చుచున్నది. నీరు దానిలోనిచేప వేఱు నీరు వేఱుకదా. అట్లే ప్రకృతి పురుషుల కుండి కయు. తామరాకునకు నీటిబిందువున కెట్టి సంబంధమో ప్రకృతి పురుషుల కట్టి సంబంధమే.

అని బ్రహ్మ పలుకఁగా విని విప్రు లిట్లనిరి. ధర్మమార్గముల నేకములు భిన్నములు పరస్పర విరుద్ధములుఁ గానవచ్చుచున్నవి. ఇందేది తప్పక యనుష్ఠింపవలయునో మేము నిష్కర్షింపఁ జాలకున్నారము. మరణానంతర మఱి యున్నదని కొందఱు లేదనికొందఱు నందురు. కొందఱు సర్వము సందేహమందురు. కొంద ఱంతయు నిశ్చయమే యందురు. కొందఱు సత్యమని కొంద ఱనిత్యమని కొందఱు కలదని కొందఱు లేదని కొంద ఱదిమూఁడని కొందఱు రెండని కొంద ఱది సంకీర్ణమని బ్రహ్మజ్ఞులే చెప్పుచున్నారు. ఒక్కఁడది యేకమనును. మఱియొకఁడు భిన్నమనును. ఒక్కఁడు పెక్కులనును. కొందఱు దేశకాలములు కలవనినఁ గొందఱు లేదందురు, కొందఱు జడలుధరింతురు, కొందఱు బోడులు, కొందఱు దిగంబరులు, కొందఱు స్నానము చేయరు, కొందఱు దినమునకు మూఁడుమార్లు మునుఁగుదురు, కొంద ఱాహారముఁగొందురు, కొందఱుపవాసములుందురు, కొందఱు కర్మములు మేలందురు, కొందఱు భోగములఁ బ్రశంసించెదరు, కొందఱు ధనములఁ గోరుదురు, కొందఱు దారిద్ర్యమునుగోరుదురు. కొందఱు ధ్యానాద్యుపాయముల సాధింపవలయునందురు. కొందఱు లేదందురు, కొంద ఱహింసారతులు, కొందఱు హింసారతులు, కొందఱు పుణ్యములచేఁ గీర్తి సాధ్యమందురు, కొందఱు కాదందురు, కొందఱు సద్ధ్యాననిరతులు, కొందఱు సంశయచిత్తులు, కొందఱు సుఖమును మెత్తురు, కొందఱు ధ్యానము మేలందురు, కొందఱు యజ్ఞములను దానములను శ్లాఘింతురు, ఒకఁడు తపస్సు వేఱొకఁ డధ్యయనము నింకొకఁడు జ్ఞానము నొండొకఁడు సన్న్యాసముఁ గొండాడును. భూతచింతకులు సర్వము స్వభావమందురు, ఒకఁడు సర్వముఁ గొప్పగాఁ

జెప్పెను, ఒకఁడు దేనిని మెచ్చఁడు. ఇట్లు విప్రులు బహువిధములఁ జెప్పుటచే నిందు శ్రేయస్కరమేదో గ్రహింపఁజాలకున్నారము. వారు వారు తామొనర్చుదానినే యిది శ్రేయస్కరమని శ్రేయస్కరమని మెచ్చుచుందురు. కాబట్టి శ్రేయస్కరమేదో చెప్పుము. ప్రకృతి పురుషులకు నే కారణముచే సంబంధము కలిగెను, అని యడిగిన యా బ్రాహ్మణులకు బ్రహ్మ యథార్థవిషయ మిట్లు చెప్పెను.

మునుపొకగురువు తన శిష్యునకుఁ జెప్పినట్లు వివరించెదను. అది యంతయువిని నిశ్చయించుకొనుఁడు. దేనిని హింసింపకుండుట ప్రథమధర్మము. అదియే సర్వయుక్తము శ్రేష్ఠమౌ ధర్మలక్షణమనుచుందుము. నిశ్చితదర్శనులగు వృద్ధులు జ్ఞానమేసుఖమని చెప్పిరి. కావున శుద్ధ జ్ఞానమువలన సర్వపాపములు నశించును. హింసాపరులును నాస్తికులు లోభమోహయుక్తులు నరకములఁబడుదురు. ఫలములఁగోరి కర్మములు చేయువారు మరల మరల జన్మించుచుందురు. శ్రద్ధావంతులై ఫలములు గోరక కార్యములు చేయువారలు సాధువర్తనులు. ఇఁక ప్రకృతి క్షేత్రజ్ఞసంయోగ వియోగముల గురించి వివరించెద. ఇందొకటి విషయము. ఒకటి విషయి పురుషుఁడు. విషయము ప్రకృతి. ఈ రెంటికిఁగల సంబంధము మశకోదుంబరములవంటిదని ముందే చెప్పితిని. అనుభవింపఁబడునది ప్రకృతి. అది యచేతనమగుట తా ననుభవింపఁబడుచుండుట దానికిఁ దెలియదు. అనుభవించువాఁ డెఱుఁగును. ప్రకృతి యనిత్యము, ద్వంద్వయుక్తము. క్షేత్రజ్ఞుఁడు నిర్ద్వంద్వుఁడు నిత్యుఁడు నిర్గుణాత్మకుఁడు విభాగశూన్యుఁడు. అన్నిట నుండువాఁడు. జ్ఞానయుక్తుఁడై యన్నిటియందు సమముగ వర్తించువాఁడు. నీటియందలి తామరపాకువలె నన్నిగుణములతో సంపర్కము కలిగినను సక్తుఁడుగాఁడు. తామరాకునందుఁ జలించు నీటిబిందువుల వలె నిస్సందేహముగాఁ బురుషుఁ డసంయుక్తుఁడు. ప్రకృతి పురుషుని ద్రవ్యము మాత్రము. ప్రకృతి పురుషులకుఁ గల సంబంధము ద్రవ్యమునకుఁ గర్తకుఁ గలసంబంధమువంటిది. దీపము తీసికొని చీఁకటిలోఁ బోవువానివలెఁ బరమర్షులు ప్రకృతియనెడి దీపమును గొనిపోవుచుం

దురు. ద్రవ్యము [illegible] దీపము వెలుఁగుచుండును. ద్రవ్యము [illegible] దీప మారిపోవును. పురుషుఁ డవ్యక్తుఁడు. [illegible] వ్యక్తము. బుద్ధిలేనివానికి వెయ్యి చెప్పినను జ్ఞానము [illegible] [illegible]లుగవ భాగము చెప్పినను బుద్ధిగలవాఁడు [illegible]. [illegible] విధముగ ధర్మసాధనముపాయముచేఁ దెలియఁగ[illegible]. [illegible] బుద్ధిమంతుఁడు మిక్కిలి సుఖించును. [illegible] [illegible]దిగుల శ్రమపడును. [illegible] వానను గూడఁ జెప్పును. [illegible]లో కర్మములను [illegible]ము. వారిబత్తెము జ్ఞానము. వాఁడు [illegible] పుణ్య[illegible]ముల వలననే వానికి సుఖము గల[illegible] [illegible]. మునుపు చూడని నూతనమార్గమునఁ గాల్నడ[illegible] [illegible] జ్ఞానములేనివాని దేహ యాత్రయు [illegible]. [illegible]గమనముగల గుఱ్ఱములను గట్టిన [illegible] ప్రయాణము [illegible] బుద్ధిమంతుల గమన మట్టిది. కొంత మీఁదికి [illegible] ఘోరా[illegible]ము మరల చూడ [illegible] జ్ఞానము [illegible] కర్మముల నాచరింపఁ బనిలేదు. [illegible]ములుగల నేలయందు దేరిపైఁ [illegible] శ్రమకరమని [illegible] యంతవఱకు సుఖముగఁ దేరిపైఁ బయనింప వచ్చును. [illegible] బయనించి యావల బుద్ధిమంతుఁడు దానిని వదలును. [illegible] యోగము [illegible]లిసిన మేధావియు నంతవఱకుఁ గర్మము[illegible] సుఖకరములో యంతవఱకుఁ గావించి యావల వానిని వదలును. ముందుముందుండు స్థానములఁ దెలిసికొని క్రమముగఁ [illegible] [illegible] తెలివిగలవాఁడును నొక దానివెనుక నొకటి [illegible] కర్తవ్యమో తెలిసికొని వర్తించును. మొదట ఫలకాంక్షచేఁ గర్మము నాచరించి యావల ఫలకాంక్ష విడిచి కర్మములొనర్చి యావల జ్ఞానమునొందును. వీనినే వరుసగఁ గర్మమని యోగమని పరమహంసత్వమని యందురు. ఘోరసముద్రమును నోడలేక తన చేతులతోనే యీఁదువాఁడు చచ్చును. తెలివిగల

వాఁడు తెడ్డులుగల నావను సంపాదించుకొని బడలిక లేక యావలి యొడ్డుచేరి నావను వదలి నిర్మమత్వమును బొందును. రథికపదాతులకుఁ గల భేదము మున్నే చెప్పితినిగదా. స్నేహవశమున మోహము పాలయి యాపదనొందినవాఁడు నావను గోలుపోయినయట్టి బెస్త వానివలె మమత్వమును బొందుచు యుండునే పెట్టుఁబెట్టుకొనును. నావయెక్కి నేలమీఁదఁ బోవ సాధ్యపడదు. రథమెక్కి నీట ప్రయాణము చేయరాదు, అట్లే భిన్నవిషయములకు భిన్నకర్మమార్గములు విధింపఁబడినవి. ఎవఁ డెట్టికర్మము చేయునో యట్టిఫలమునే వాఁ డనుభవించును. గంధము రసము స్పర్శము రూపము శబ్దము లేనిదై మనోబుద్ధులచే గ్రహింపరాని దేదియో యది ప్రధానమందురు. ప్రధానము వ్యక్తము. అవ్యక్తముగుణమే మహత్తు. ప్రధానభూతమైన మహత్తు గుణమే యహంకారము. అహంకారమువలనఁ గలిగినవే పంచమహాభూతములు. వీని గుణములే విషయములు. అవ్యక్తము బీజధర్మము కలది. అది ప్రసవించుగుణము కలది. గొప్పయాత్మయుఁ బ్రసవమనియు బీజధర్మము గలదనియు వినుము. అహంకారము ప్రసవమే. అదియు బీజధర్మము గలదియే. పంచమహాభూతములు బీజధర్మము ప్రసవధర్మము గలవి. అందాకాశ మొకటి, వాయువు రెండు, నగ్ని మూఁడు, జలము నాలుగు, చర స్థావర సంకులమైన భూమి యైదుగుణములు గలది. శబ్ద స్పర్శ రూప రస గంధము లనునవి యైదుగుణములు. ఈ యైదును భూమిగుణములు. భూమి గుణమైన గంధ మనేకవిధములు. ఇష్ట మనిష్టము తీపు పులుసు కారము దూరవ్యాపి సమీపవ్యాపి స్నిగ్ధము రూక్షము విశదమని గంధము పదివిధములు. శబ్ద స్పర్శ రూప రసములు జలగుణములు. ఉప్పు తీపు పులుసు కారము చేఁదు వగరని రసము లాఱువిధములు. శబ్ద స్పర్శ రూపము లగ్నిగుణములు. తెలుపు నలుపు రక్తవర్ణము నీలము పసు పరుణమని, పొడుగు పొట్టి లావు సన్నమని రూపము పది భేదములు గలది. శబ్ద స్పర్శములు వాయుగుణములు. ఉష్ణము శీతము సుఖము దుఃఖము స్నిగ్ధము విశదము

కఠినము చిక్కణము శ్లక్ష్ణము పిచ్ఛిలము దారుణము మృదువని స్పర్శ మునఁ బండ్రెండు భేదములు. శబ్దమొక్కటి యాకాశ గుణము. షడ్జము ఋషభము గాంధారము మధ్యమము పంచమము, నిషాధము ధైవత మిశ్రము మనిష్టమని శబ్దమున భేదములు. ఆకాశ ముత్తమ భూతము. దానికిఁ దరువాత నహంకారము. అహంకారమున కావల బుద్ధి. బుద్ధి కావల నాత్మ. దాని కావల నవ్యక్తము. దాని కావలఁ బురుషుఁడు. భూతములు నుత్తమభూతములు కర్మవిధియు సర్వ భూతములను నాత్మజ్ఞులైనవారు [illegible] తెలిసినవాఁడు ముక్తుడగును.

పంచభూతములకు మనస్సు నియామకము. భూతముల నియమించునది స్వామియనది మనస్సే. పంచభూతముల యధిష్ఠాతయు మనస్సే. ప్రధానమును సయు బుద్ధియే క్షేత్రజ్ఞుఁడు. సారథి గుఱ్ఱములను గట్టినట్టులు మన స్సింద్రియములఁ గట్టును. ఇంద్రియములు మనస్సు బుద్ధి క్షేత్రజ్ఞునిచేఁ గట్టఁబడి యుండును. బుద్ధియను కళ్లెము గల యింద్రియములను గుఱ్ఱములుపూన్చిన తేరి నెక్కి జీవాత్మ సంచరించుచుండును. బ్రహ్మమయమైన తేరికి నింద్రియసమూహము గుఱ్ఱములు. మనస్సు సారథి, బుద్ధి పగ్గములు ఇట్టి బ్రహ్మమయ రథమును దెలిసినవాఁడు మోహము నొందఁడు. ఈ బ్రహ్మవనమునకు నాది యవ్యక్తము. వేద [illegible]యములు. సరోవరములు దాని యందున్నవి. సూర్యచంద్రులు దాని వెలిఁగింతురు. గ్రహనక్షత్రములచే నలంకరింపఁబడినది. నదీ పర్వతజాలము ననుభూషణములచే నలుప్రక్కలఁ జెక్కఁబడినది. వివిధ జలములచే శోభితమైనది. సర్వ భూతములకు జీవింపఁ దానిది. సర్వప్రాణులకు నదియే గమ్యస్థానము. ఇట్టి బ్రహ్మవనమందు క్షేత్రజ్ఞుఁడు సంచరించును. లోకమున గల చరాచర సత్త్వములన్నియుఁ దొలుత లీనమైపోవును. తరువాత భూత గుణములు లీనములగును. ఆవల భూతములు లీనమైపోవును. దేవ మనుష్య గంధర్వ పిశాచాసుర రాక్షసులు లోనగువారు స్వభావముచే సృష్టింపఁబడిరిగాని క్రియలవలనంగాదు. కారణమువలనఁ

గాను. ప్రపంచ స్రష్టలైన బ్రహ్మలు నిట్టి నానాలోకములఁ బుట్టించుం
దురు. సముద్రమునందలి యలలవలె భూతములనుండి పుట్టినవన్నియు
భూతములందే యాయాకాలమున లీనములగుచున్నవి. విశ్వోత్పత్తియం
దగు భూతములకంటె మహాభూతములు పరములు. ఇవన్నింటిని
దాఁటినవాఁడు ముక్తుఁడు. మనస్సుచేతనే బ్రహ్మ సర్వము సృజించెను.
ఆ విధముగఁ దపోబలముచే ఋషులు దివ్యత్వము బ్రాపించిరి. అట్టులే
ఫలమూలములు భక్షించుచుఁ దపస్సుచేయుచు సిద్ధులైనవారు ము
ల్లోకములను దపస్సుచేతనే కనఁజాలుదురు. ఓషధులు ఆరోగ్యములు
నానావిద్యలు తపస్సుచేతనే లబ్ధములు. సాధనముల కన్నిటికిఁ దపమే
మూలము. పొందరానివి తెలియరానివి జయింపరానివి దాటరానివి
నన్నియుఁ దపస్సుచే సాధ్యములు. సారాయి త్రాగువాఁడు, బ్రహ్మ
హత్య చేసినవాఁడు, దొంగ, గర్భపాతము గలిగించినవాఁడు, గురు
తల్పగుఁడును, దపస్తప్తుఁడై కిల్బిషములఁ బాయును. మనుష్యులు
పితరులు, దేవతలు పశువులు మృగములు పక్షులు వివిధ చరాచర
భూతములు తపస్సునందు నిలిచి యా తపస్సుచేతనే సిద్ధిపొందుచు
న్నవి. తపస్సుచేతనే దేవతలు స్వర్గమును బొందిరి. ఫలములఁగోరి
కర్మములు చేయుచు నహంకారయుక్తులగువారు బ్రహ్మసాన్నిధ్యముఁ
జేరుదురు. శుద్ధమైన ధ్యానయోగముచే మమకారాహంకారములు
విడిచినవారుత్తమమైన లోకమును నవ్యక్తమును బొందుదురు.
ప్రసన్నమనస్కులై ధ్యానయోగరతులై యాత్మ నెఱింగినవా రవ్యక్త
సుఖమయ మనుభవింతురు. రజస్తమోవర్జితులై కేవల సత్త్వయుక్తులై
యవ్యక్తతత్త్వమునుండి పుట్టి మరల నచ్చటికే చేరుదురు. సర్వ
పాపముక్తులై విభాగరహితులై సర్వము సృజింతురు. అట్టివానిని
క్షేత్రజ్ఞుఁడని తెలియవలయును. వేదములఁ జదివినవాఁడు వేదజ్ఞుఁడు
కాఁడు. క్షేత్రజ్ఞునిఁ దెలిసినవాఁడే వేదజ్ఞుఁడు. మనస్సును నియ
మించి యాత్మనిగ్రహము గలవాఁడై ముని కూర్చుండవలయును.
ఎవఁ డెట్టిదానియందు మనస్సు నిలుపునో వాఁ డట్టివాఁడే యగును.
ఇది సనాతన రహస్యము. అవ్యక్తము మొదలు విషయముల వఱకు

సర్వము వి[illegible] తెలియగవలయును. '[illegible]' యను రెం
డక్షరములు [illegible]. '[illegible]' యను [illegible] శాశ్వత
బ్రహ్మము. [illegible] బ్రహ్మమును [illegible]. [illegible]
త్మను [illegible] బ్రహ్మమును [illegible]. [illegible]
[illegible] [illegible] [illegible] దేవ [illegible]
[illegible]. [illegible] ([illegible]) [illegible]
యభి[illegible] [illegible]. [illegible]
[illegible]. కావున [illegible]
[illegible] కర్మము [illegible]. [illegible]
[illegible]. [illegible], సంగరహితుని,
[illegible]; [illegible], నశురుని, నివ
[illegible]. [illegible], [illegible],
నిత్యుఁడు, [illegible], [illegible] ఇట్టివాఁడని తెలియగలఁడు
వాఁడు సగుణ [illegible] ఇట్టివాఁడని [illegible] వాఁడు [illegible]
సాధనములచే [illegible]. [illegible] గముల
న్నిఁ [illegible] యాత్మ నాత్మయందే నియమించువాఁ డంతకంటెను
శ్రేష్ఠుఁడు లేని బ్రహ్మము నెఱుఁగుచున్నాఁడు. చిత్తము ప్రసన్నమైన
వెంటనే శాంతి కలుగుచున్నది. ప్రసన్నచిత్తమునకు సర్వము
స్వప్నమువలె నగుచున్నది. జ్ఞానసిద్ధులకు ముక్తులగుట
యిదియే. వీరు [illegible] బరిణామములవలనఁగలిగినగతి
కదా యని తలంతురు. ఇదియే విరక్తులగతి. ఇదియే సనాతనధర్మము.
జ్ఞానులప్రాప్తి యిదియే. ఇదియే యనిందితవృత్తము. సర్వత్ర
సమదర్శిత్వము సర్వభూతములందు సముఁడై నిస్పృహుఁడై కోరికలు
లేని వాఁ డిట్టిగతిని బొంద సాధ్యమగును. బ్రాహ్మణోత్తమా! మీకు
సర్వమును వినిపించితిని. ఈ ప్రకారము శీఘ్రముగ సిద్ధిపొందుఁడు.
అని బ్రహ్మవాక్యములు వినిపించి గురువిట్లనియె. ఆ బ్రాహ్మణులా
ప్రకార మాచరించి యుత్తమలోకములు ప్రాపించిరి. కావున నీవు
బ్రహ్మవాక్యముల నేను వచించినచొప్పున నడిచి సిద్ధిపొందుము.

అని చెప్పి కృష్ణుం డర్జునున కిట్లనియె. అర్జునా! గురువు చెప్పినట్లు నడచుకొని శిష్యుండు కృతకృత్యుండై మోక్షసిద్ధిం గాంచును. అనిన నర్జునుం డిట్లనియె. కృష్ణా! నీవు చెప్పిన బ్రహ్మిష్ఠుం డెవండు? శిష్యుం డెవండు? వీరినిగుఱించి నేను వినఁగోరుచున్నాఁడను నిజము చెప్పుము. అనినఁ గృష్ణుం డిట్లనియె.

నేను గురువను. నా మనస్సే శిష్యుండు. నీయందలి ప్రీతిచే నీ కీరహస్య మెఱిఁగించితిని. కురుకులోద్భవా! నాయందు నీకుఁ బ్రీతిగలదేని నీవిపుడు విన్న యధ్యాత్మవిషయ మెల్లప్పుడు చక్కఁగ నభ్యసింపుము. ఈ ధర్మము నీవు చక్కఁగ నాచరించితివేని సర్వపాపముక్తుండవై మోక్షముఁ గాంతువు. ఇదియే నీకు యుద్ధకాలమందును నుపదేశించితిని. కావున నీయందు నా మనసు నిలుపుము. అర్జునా! నా తండ్రిని సందర్శించి చాల దినములయ్యెను. నీవు సమ్మతింతువేని యాయనను జూడఁబోయెదను. అనిన నర్జునుం డిట్లనియె.

ఈశ్వరా! నీ యిష్టమువచ్చినట్లు వర్తింపుము. మాకెల్ల నీవే ప్రభువు. కావున నీ వెంటనుండినను మమ్ముఁ బాలించుచుందువు. లోకాత్మకా! నారాయణా! నమస్కారము. మనోబలముచేఁ దపస్సుశక్యము. అవిద్యచేఁ గర్మము నాశము. అర్థహీనతచే దానమసాధ్యము. కావునఁ గలియందు నీ నామస్మరణమే కర్తవ్యము. నీవు ద్వారకకుఁ బోవఁ గోరుదువేని పొమ్ము. హస్తినాపురమునకు నేఁడు పోయి ధర్మజున కెఱింగించి పోవుట తగును

అనినఁ గృష్ణుండు దారుకుఁ దేరుదేర నియోగింప నతండును జవంబున నరదంబుఁ బన్నికొనివచ్చె. అంతఁ గృష్ణార్జునులు సపరివారంబుగ హస్తిపురంబునకు బయనించి పోవుచుండఁ ద్రోవలో నర్జునుండు కృష్ణుంగని యిట్లనియె.

యదూత్తమా! నీ యనుగ్రహంబునంగదా నీవను నావ నండగొని మేము సంగరంబను సాగరంబు దరించి దరిచేరి నిహతకంటకంబైన రాజ్యంబును గాంచఁగలిగితిమి. విశ్వాత్మకా! నమస్కారము. నాపై నీ దయ యెంతమాత్రమో యంతమాత్రమే నేను నిన్నెఱుఁ

గుదును. ఎవరును నిన్ను [illegible] గాఁదగుననీ నీ సంకల్పమే యంతయే. [illegible] వ దేహముగ లేదుకదా. జగత్సృష్టి [illegible] నీ క్రీడలు. సర్వము నీయందె నిలకడనొందుచున్నది. [illegible] భూతసముదాయములు [illegible] ములు నీవుగానే [illegible] నీ [illegible] బుద్ధులు నీ యింద్రియములు. [illegible] నీ నిశ్వాసము. నీ క్రోధమే మృత్యువు. [illegible] దేవి [illegible] వసుంధర. [illegible]యు తుష్టియు ధృతియు [illegible] నీవేకదా. యుగాంత ప్రళయము నీవకదా కృష్ణా. నీ మహిమాలము వర్ణించినను నీ గుణములన్నియు వర్ణింపఁజాలను గావున కృష్ణా నమస్కారము. నారద దేవల వ్యాస భీష్ములవలన నీవు సాక్షాద్ధర్ముఁడవని వింటిని. నా యందలి ప్రీతిచే నీవు దేని నుపదేశించితివో దాని జక్కఁగ నాచరించెదను. సంగర రంగంబున మున్ను నీచే దగ్ధమైన యుద్ధసైన్యమునుగదా పడిపడి నేను వధించుచుంటిని. ఆశ్చర్యము. నీ బుద్ధి పరాక్రమము వలనఁగదా కర్ణాదుల నేను వధింపఁగలిగితిని. కావున నేది మేలో యది నీవే యాలోచించి చేయుము. నీవు చెప్పినట్లు నడచుకొనెదనని చెప్పుచు హస్తినాపురంబు జేసి నగరిఁజొచ్చి గాంధారీ ధృతరాష్ట్ర విదుర ధర్మజ భీమ నకుల సహదేవులను సుభద్రా ద్రౌపదులను గాంచి నమస్కరింపఁదగువారి నమస్కరించి సన్నవారిని కౌఁగిలించి యాదరించె. అవలఁ గృష్ణు నభిప్రాయంబు నర్జునుఁడు ధర్మజున కెఱింగింప నతఁడును వల్లెయని యంగీకరించి యిట్లనియె.

కృష్ణా! నీ యనుగ్రహంబున దరిఁజేరితిమి. నిన్ను మేమిట్లు సత్కరింపఁగలము. నీవు ద్వారకకరిగి తల్లిదండ్రుల దర్శించి మరల నా చేయు నశ్వమేధయాగంబుఁ జూడ సబంధుఁడవై యరుగుము. అనినఁ గృష్ణుఁడు ధర్మనందనా! నేనును నా సర్వద్రవ్యంబులు నీయవి. మేము నీవారము. నీ యిచ్చవచ్చిన వినియోగింపుమని వీడుకోలు వడసి యెల్లవారు తోడ నరుదేర సుభద్రఁ దోడ్కొని సాత్యకి దాను బయనించె.

ద్వారకాలీల.

శ్రీకృష్ణుండు ద్వారక కరుగుట.

ఇట్లు ప్రయాణసన్నాహము గావించి ధర్మజుచే వీడుకొలుపఁబడి యనుజ్ఞాతుఁడై యాలింగనంబు గావించి నమస్కరించిన పిన్నవారి యాలింగనాభివాదంబుల సంగీకరించి రథారోహణంబు గావింపఁ దద్విరహతాపంబున కోర్వని ద్రౌపదీ కుంతీ సుభద్రోత్తరా గాంధారీ ధృతరాష్ట్రి యుయుత్సు కృప ధౌమ్య నకుల సహదేవ వృకోదరాదులు మోహపరవశులైరి. అది యట్లకాదె యగు సజ్జన సాంగత్యంబు వలన దుష్టసాంగత్యంబు వదలిన బుధుండు శ్రవణరసాయనంబును గీర్త్యమానంబు నగు హరికీర్తి విని గుణమయుని నెట్లు విడువఁగలఁడు? ఇట్లుండఁ దర్శన స్పర్శన సల్లాప శయనాసన భోజనంబుల సర్వదా యాయనయందే డెందంబుఁ బెనఁగొలిపిన కుంతీనందనాదు లెట్లు తద్విరహంబు సైఁతురు. అందఱును స్నేహసంబంధంబుల కతంబున అపూర్వక యాయనయందే దృష్టినిలిపి చూచుచు నిలుచుండఁ జరించిరి. దేవకీనందనుండు గృహంబువీడి పయనింపఁగని యుత్కంఠాతిరేకంబున కనుఁగొలుకుల వెలువడనున్న కన్నీటిని నశుభశంక లోలో నణఁచికొనిరి.

అంత మృదంగ శంఖ భేరీ వీణా పణవ గోముఖ నాదంబులు విస్తరిల్లె. దర్శనకాంక్షఁ బ్రాసాద శిఖరారూఢలైన కౌరవస్త్రీలు ప్రేమ వ్రీడాస్మితేక్షణలై కృష్ణునిపైఁ బుష్పంబులు వర్షించిరి. ప్రియుండైన యర్జునుండు ప్రియతముండైన కృష్ణునకు రత్నదండంబును ముక్తాదామ విభూషితంబు నగు శ్వేతచ్ఛత్రంబుఁ బట్టె. ఉద్ధవ సాత్యకులు వ్యజనహస్తులైరి. అందందు విప్రులు ప్రాకృతగుణరహితుండును, జ్ఞానశక్త్యాది షాడ్గుణ్య స్వభావుండును నగు యదుపతి నామరూపాను రూప సత్యాశీర్వచనంబులు పేర్కొనుచుండిరి. కృష్ణాసక్తచిత్తలైన హస్తినాపురీ మత్తకాశినులు సర్వశ్రుతి మనోహరంబులైన వాక్కుల నిట్లు పరస్పరంబు సల్లాపించిరి.

అక్కా! సత్త్వాది గుణంబు లస్తమింపకపూర్వము కర్మరూప
శక్తులు నిద్రాభిభూతములై ఫలప్రదానంబునఁ బ్రవర్తింపకయున్న ప్రలయ
దశయందు జగదాత్మకుఁడు సర్వజ్ఞుఁడు నగు తాను నివృత్తి సృష్ట్యాది
సంకల్పుఁడై యున్నసమయంబునఁ బృథివ్యాది భూతంబులు నామ
రూప విభాగరహితంబులై యుండ నేమియు లేక యొక్కఁడై యుండు
పురుషుం డీయనయే కదా. [illegible]మాత్మ యవును. అట్లొక్కండు
నద్వితీయుండై యుండి సురల నిజవీర్యచోదితంబై స్వసంకల్ప ప్రేరి
తంబై [illegible] నాలుగువిధంబుల జేయు ప్రకృతిసృష్టి కున్ముఖంబుగాఁగ
నం దంతరాత్మగాఁ బ్రవేశించి నామరూపంబులు లేని జీవులకు నామ
రూపంబులు గల్పించు వేదప్రవర్తకుం డైనయతం డీ శ్రీకృష్ణుండే.
అమ్మా! యజ్ఞునవా? జితేంద్రియులు జితప్రాణులు నైన సూరులు
భక్తియుక్తులై [illegible]కారణంబున నిర్మలచిత్తులై యంతఃకరణంబు
శోధించి గాంతురు. అట్టివాఁ డీ కృష్ణుఁడే కదా. అవునే! యీతని
చరితంబులు వేదాంతంబులఁ దత్త్వోపదేష్టలు కీర్తింతు రీయీశ్వరుం
డొక్కఁడై యుండి లీలచే జగంబు సృజించు రక్షించు హరించు
జగదంతరాత్ముఁడై యుండియుఁ దద్గతదోషంబుల నంటఁబడక యుం
డువాఁ డీ కృష్ణుఁడే. అట్టి మహానుభావుం డైన పరమపురుషుండు
తమోనిర్మగ్నులై [illegible]లధర్మప్రవర్తకులై చరింప దుష్టశిక్షార్థంబు
శిష్టరక్షార్థంబు నిజస్వభావధర్మంబు లైన యైశ్వర్యము సత్యము శ్రోత్ర
వర్త్వ పుణ్యావహకర్మము దయ యశస్సు విడనాడక యుగయుగంబున
శుద్ధసత్త్వమయ రూపంబుల ధరించుచుండు. ఆకారణంబుననే
యిప్పుడు యదుకులంబున నవతరించి దాని శ్లాఘ్యంబుగావించి యీ
శ్రియఃపతి పలుమాఱు తాను సంచారంబుగావించుట మధువనంబు
పావనంబయ్యె. ఆహా! స్వర్గలోక యశంబుఁ దిరస్కరించుచు భూలో
కంబునఁ బుణ్యయశోదం బైన * కుశస్థలీపురంబు చేసిన పుణ్యం బే
పుణ్యంబు. ఏలంటివా, యందలి ప్రజలు దరహాస సుందరవదనుండై
యనుగ్రహార్థం బందువసించు నీ పరమపురుషు స్వపతిగా నిత్యం బవ

* కుశస్థలి = ద్వారక.

లోకింతురుకదా. ఈయనను పాణిగ్రహణంబు గావించిన స్త్రీలు సత్యంబుగఁ దొలిజన్మంబుల వ్రతస్నాన దాన హోమాదులఁ గావించిన వారే. కావున నేకదా సఖీ యీయనయందు మనంబునిలిపి గోపస్త్రీలు పలుమా రధరామృతంబుఁ బానంబు గావింతురు. మత్తుండైన చైద్యుని మర్దించి వీర్యశుల్కయగు రుక్మిణిని హరించె. అట్టులే జాంబవతీ సత్యాదుల గ్రహించె. నరకాసురవధ గావించి షోడశ సహస్రస్త్రీల వివాహమయ్యె. వారలకెల్లఁ బతియగు యీ కమలాక్షుండు రుక్మిణీ యిటరమ్ము. జాంబవతీ యిటురమ్ము. లక్షణాయిటు రమ్మని యీవిధముగ హృదయంగమోక్తులఁ బిలుచుచు వారి నెట్టి వేళ విడనాడక తిరుగుచుండు. ఇట్టి పుణ్యసాధ్వులే కదా యపవిత్రమమార్గనంబైన స్త్రీత్వంబు పరమసాధువుగఁ జేయువారు. అని యిట్లు పలుకు పురతరుణుల వాక్యంబులు వినుచు శ్రీకృష్ణుండు సమందహాసావలోకనంబుల వారల నభినందించుచుఁ జని నిజరక్షణార్థంబు ధర్మజుండు పంపిన సేనావారంబుగూని స్నేహకారణంబున దూరాగతులై విడిచిపోవలేని కౌరవుల నెల్లట్లో మరలించి ద్వారకాభిముఖుండై చనుచు మధ్యేమార్గంబున నుతంకాశ్రమమున నిలిచి

—♦ శ్రీకృష్ణుం డుతంకు దర్శించుట. ♦—

నమ్మహాభావు సందర్శింప నతండును గృష్ణుండు కురు పాండవులకు సంధికుదిర్చి వచ్చుచున్నాఁడని తలఁచి యాచేత మిగులఁ బ్రశంసించెఁగాని కృష్ణుండు పాండవావశేషంబుగ స్వసైన్యులై సబాంధవముగఁ గౌరవులును బాండవ సేనావారము హతముగుటవిని రోషించి యిట్లనియె. కృష్ణా! నీవు శక్తిమంతుఁడవయ్యు నయుభయంబుల సంధి కుదుర్పక యుపేక్షించి యెల్లభూపతుల హతులం గావించితివి. ఇట్టి నీ చర్య ప్రశంసనీయంబు గాదు. కావున నిన్ను శపించెద ననినఁ గృష్ణుఁ డిట్లనియె.

బ్రాహ్మణోత్తమా! నా ప్రత్యుత్తరంబు వినువఱకు క్షమింపుము. ఆవల నీ యిష్టము వచ్చినట్లు గావింపుము. నీవు మహా తప

స్వంపన్నుండనని గాంగుధ స్వుండవని యెఱుంగుము. శ్రమించి తపశ్శక్తి నార్జించితివి. అట్టి నీ శక్తి వ్యర్థంబగుటకు నా మనస్సు సమ్మతింపమిం జెప్పుచున్నాను. [illegible] తెలుసు సఖ్యముగాని క్రోధముగాదు. క్రోధంబునం దపస్సుల నాశమొందించి కీర్తి నదవు? నీ శాపమువలన నా కెట్టి కీడును గలుగం బోదుగాని నీ తపస్సు వ్యర్థవ్యయ మగుట మాత్రము సత్యము. నే నెవండని నీవు నన్ను శపింపందలంచితివి? సత్త్వరజస్తమస్సులు నాయందున నాశ్రయించి యుండును. బ్రహ్మవిష్ణ్వాది నామంబుల నేన సృష్టిస్థితిలయంబులం గావింతు. ప్రణవాత్మకుండను నేన. సర్వభూతములు నాయందున్నవి. నాగ గంధర్వ యక్ష, రాక్షసాది గణంబులెల్ల నావలనం గలిగినవని యెఱుంగుము. సదసత్తులని వ్యక్తావ్యక్తములని క్షరాక్షరములని చెప్పంబడునది సర్వము మదాత్మకములు. వైదికధర్మములన్నియు మదాత్మకములు. సదసత్తులు సదసత్తులకుం బరమైనది సర్వము నావలనం గలిగినవే, దేవదేవుండను సనాతనుండ నైన నాకంటె పరమైనది వేఱొండు లేదు. ఓంకార మొదలుగాఁగల వేదములు నేనని యెఱుంగుము. అధ్వర్యుండు కల్పకుండు నా హవిస్సు నుద్గాత సర్వము నేనని యెఱుంగుము. ప్రాయశ్చిత్తమునం జెప్పంబడు మంగళవాచకంబులచే నన్నే స్తోత్రము చేయుదురు. సర్వభూత దయాత్మకమగు నా మనస్సునందు జనించిన జ్యేష్ఠపుత్రుండగ ధర్ము నెఱుంగుము. లోకమున నిప్పుడుండునట్టియు లోకమువిడిచి పోవునట్టియు వారి సాహాయ్యముచే నా పుత్రుని రక్షించుటకై నానారూపములు వేసముల నానాయోనులయందు నేను ముల్లోకముల జనించుచుందును. నే నాకార్యార్థమై పుట్టి ముల్లోకముల విష్ణుండని బ్రహ్మయని శక్రుండని పేరొందితి. సర్వభూత సమూహ మునకు సృష్టికర్తను సంహారకర్తను నేన. నా స్వధర్మమును నేను విడువక పాపభాజనులగు వారినెల్ల సంహరించుచుందుదు. యుగ యుగమునం బ్రజల హితముఁగోరి ధర్మసేతువు గట్టుటకై యాయా యోనులయందు నేను ప్రవేశించుచుందును. భృగునందనా! దేవయోనులం దెప్పుడు ప్రవేశింతునో యప్పుడు నిస్సంశయ

ముగ దేవతలవలెనే వర్తింతును. గంధర్వయోనిఁ బ్రవేశించినప్పుడు సర్వము గంధర్వునివలెనే చరింతును. అట్లే నాగ యక్ష రాక్షసు లందు జనించినప్పు డాయా కులమర్యాదల ననుసరించి నడచుచుందును. ఇప్పుడు మనుష్యునియందు వర్తించుటఁజేసి మనుష్యులవలెనే చరింప వలయును గావునఁ గృపణుండనై కౌరవులఁ బ్రార్థించితిని. వారు మోహపరవశులై నామాట పాటింపరైరి. క్రుద్ధుండనై గొప్ప ముప్పు తప్పదని చెప్పి భయపెట్టితిని. మరల సౌమ్యము వహించితి. సామదానభేదమార్గముల సంధికై యెంతో శ్రమించితి. వా రధర్మ సంయుక్తులు గావునఁ గాలపాశవశులై ధర్మయుద్ధముఁ జేసి స్వర్గ మేగిరి. లోకమునఁ బాండవులు కీర్తిభాజనులైరి. నీవడిగిన విషయము నంతయు వివరించితిని. అనిన నుతంకుం డిట్లనియె.

జనార్దనా! నీవు జగత్కర్తవని యెఱుంగుదు. నిస్సందేహ ముగ నా కీజ్ఞానము నీ యనుగ్రహఫలము. నామనస్సు నీయంద నిలుచుటచేతనే సుప్రసన్నమైయుండు. నా కోప ముపశమించె. కృష్ణా! నాయందు నీకనుగ్రహము కలదేని నీ వైష్ణవరూపంబుఁ గనఁ బఱుపుము. అనినఁ గృష్ణుం డాయనకుఁ దొల్లి యర్జునునకుఁ జూపిన వైష్ణవరూపంబుఁ గనఁబఱిచె. మహాభుజంబును, సహస్ర సూర్యప్రతి మంబును, జ్వలత్పావకోపమంబును, సర్వతోముఖంబును నై యాకాశమెల్ల నావరించియుండు విశ్వరూపంబును గని విస్మయావిష్ట మనస్కుండై యుతంకుం డిట్లనియె.

విశ్వాత్మ! విశ్వకారణా! విశ్వసంభవ! నీపాదములు భూమి యందంతయు వ్యాపించెను. శిర స్సాకాశము నంతయుఁ గప్పెను. అంతరాళ ముదరముచే వ్యాప్తము. హస్తములు దిక్కులు నిండెను. ఈ సర్వము నీవుగాఁ దోఁచెదవు. అక్షయ్య మను త్తమమునగు రూప ముపసంహరింపుము. నీవు మరల నీశాశ్వతస్వరూపము ధరిం పుము. అని వేఁడినఁ గృష్ణుండును బ్రసన్నుఁడై వరంబుఁ గోరు మొసంగెద ననిన నతండును నాయందనుగ్రహించి నా కీరూపముఁ జూపుటేచాలు. అనినఁ గృష్ణుఁడును మహాభాగా! నాదర్శనం

బమోఘము. నీకు వరమొసఁగెద వేఁడుము. కోరుమనిన నేను వరము కోరుటవశ్యమని నీ యభిప్రాయమేని యీ యెడారియందు నేను గోరిన చోటనెల్ల జలంబు లభించఁ జేయుము. ఈ మరుభూమిని జలంబు దుర్లభం బనినఁ గృష్ణుండు నీకు జలంబు వలసినపుడు నన్నుఁ స్మరింపు మని ద్వారక కరిగె.

అవల నొకపరి మరుభూమి సంచరించుచు నుతంకుండు తృషితుండై జలకాంక్షఁ గృష్ణుఁ స్మరించె. అప్పుడు దిగంబరుండును మల పంకితగాత్రుండును శ్వగణా పరివృతుండును భయంకరుండును నైన యధఃకాయమునుండి నీరు స్రవించుచుండ నొకమాతంగుం డెదురఁ దోఁచి యుతంకునితో నిట్లనియె.

ఉత్తంకా! రమ్ము. పిపాసాపీడితుండ వైన నిన్నుఁ గనినననుకంప పొడమెడిని. నచ్చి యీ జలంబుఁ ద్రావుమనినఁ దపస్వి యా మాలని దేహంబునుండి స్రవించు నీరు గొననొల్లక యతని రూక్షం బుగఁ బలికెను. చండాలుండును బ్రాహ్మణా! రారమ్ము. అంబు పానంబు గావింపుమని పలుమారు పిలిచిన రోషకలితస్వాంతుండై యతండు త్రావనొల్లండయ్యె. ఇట్లు ప్రత్యాఖ్యాతుండై యా పుల్కసుండును కుక్కలతోడ నంద యదృశ్యుండయ్యె. అదిగని యుదంకుండు లజ్జించి యిది కృష్ణుని వంచన యని తలంచుచుండ నా మార్గంబుననే శంఖచక్రగదాధరుండైన శ్రీకృష్ణుం డరుదెంచిన నుదంకుం డిట్లనియె. కృష్ణా! బ్రాహ్మణునకు మాలవాని మొదలి నీళ్లు దప్పితీరఁ ద్రావనిచ్చు నీచరితంబు యుక్తంబుగాదు. అనినఁ గృష్ణుండు విప్రోత్తమా! నీయోగ్యతకు నీకట్టిది ప్రియమో యట్టి దానినే నేను నీకొసంగితినిగాని నీవు తెలిసికొనలేక పోయితివి. నీ కమృత మిమ్మని నీకై నే నింద్రునిఁ బ్రార్థించితి. అతండును మర్త్యు లమృతపానార్హులుగారని కావున మఱి యేవరమైన నాయన కిమ్మని వచించె. నేనును నమృతమే యిమ్మని మఱిమఱి బలవంతపెట్టితి. అంత నింద్రుండు ప్రసన్నుండై యిట్లనియె. ఆయన కమృతమే యవశ్యదేయ మందువేని నేను జండాలరూపంబు ధరించి యాయన

కిచ్చెద. అట్టి దానిని గ్రహించితి" నని. [illegible]
చేసినా నీ [illegible] నను [illegible] నయంబు
పలికి ఇట్లు గోచరించె. నిన్ను [illegible] నీవేమి
చేయుదును? [illegible] మునర్చెద.
నీకుదకంబు కావలసిన వేళ నన్ను స్మరింపుము. వారిదంబు లవారిగ
వారి [illegible] నొసగ్గెదను. అని
యనుగ్రహించి కృష్ణుండు [illegible] కృష్ణునికిని మరు
భూమియందుం దాదంక మేఘములు వర్షింపసాగెను. ఇట్లు కృష్ణుం
డుదంకునకు వరమిచ్చి యని కురుజాంగల [illegible] బ్రహ్మా
వర్త కురుక్షేత్ర మత్స్య [illegible] దేశంబుల నతిక్ర
మించి ఆనర్తంబుల జొచ్చె.

ఇట్లు స్వరాష్ట్రంబైన యానర్తంబుల జొచ్చి యచ్చటివారల విషాదంబు శమింపఁజేయునో నాఁ బాంచజన్యంబొత్త, జగద్భయంకరులకు భయంకరంబైన యా నినదంబు విని సంతసించుచు జనంబులు రవికి దీపం బర్పించినట్లు పూజాద్రవ్యంబులు గొని యాత్మారాముండును బూర్ణకాముండును నగు నప్పురుషోత్తముఁ దండ్రిని బిడ్డవలెఁ గదసి హర్షగద్గదవాక్యంబుల నిట్లనిరి.

కృష్ణా! శచీశ వాగీశ సనకసనందనాది వందితంబులును, క్షేమార్థులకుఁ బరాయణంబులును నగు నీ పదాంబుజంబులకు నమస్కరించుచున్నారము. మాకుఁ దల్లివైనను దండ్రివైనను నాథుఁడవైనను నీడయైనను సుహృదుండవైనను గతివైనను గురువైనను దైవమైనను సర్వము నీవే కావున మా కెయ్యది యభ్యుదయంబో యది గావింపుము. నాకలోకవాసులకును జూడ దుర్లభంబై సుందరంబైన ప్రేమస్మితస్నిగ్ధ నిరీక్షణంబైన నీ యాననంబును మేము చూడఁగలుగుట దిక్కుగలవార మైతిమి. అంబుజాక్షా! మిత్రదర్శనార్థంబు నీవు కురు మధు జనపదంబుల కరిగిన దినంబులందు నిమిషమొక కల్పంబై సూర్యుఁడు లేని కన్నులవలె నగుదుము. అని వచింప భక్తవత్సలుండు వారి సమాధానపఱిచె. కృష్ణుని రాకవిని ద్వారకాపురవాసులు

నగరంబు నలుదెసల బంగారు కలశంబుల శృంగారించిరి. తోరణంబులు గట్టిరి. ధ్వజంబు లెత్తిరి. వారి వస్త్రి రంగవల్లులు దీర్చిరి. యాదవకుల శ్రేష్ఠుం డును శ్రేష్ఠులగు నుగ్రసేన రాకమను విని వసుదేవోగ్రసేనా క్రూరబలరామాదులును, ప్రద్యుమ్న చారుదేష్ణ సాంబాదులును పర్వ వేగంబున శయనాసన భోజనాదుల విడిచి యచ్చట నెల్లున్నవా రట్టి తేజంబు దేరి దంతావళంబు మున్నిడుకొని బ్రాహ్మణ మంగళ పదార్థయుక్తులై యెదురేగిరి. లసత్కుండల కపోల వదనలగు వార ముఖ్యలును నృత్తమత్తోత్క వనితా గానపరాయణులై నటనర్తక గంధర్వ సూత మాగధ వందిజనులును జనిరి. ఇట్లు వచ్చినవారి నెల్లరఁ దగురీతి నాదరించి జనక గృహంబులకు కరిగి దేవకీరు తల్లులకుఁ గృష్ణుండు సవినయంబుగ నమస్కరించె. స్నేహస్నుత *పయోధరలగు నా తల్లులు పర్యవిష్వాలిత నేత్రలై పుత్రుని దొడపైఁ గూర్చుండఁబెట్టు కొని యానందాశ్రుల నతని శిరంబు నభిషేకించిరి. అంత వారల యనుమతిగొని సర్వకామ పూర్ణంబై యనుత్తమంబైన స్వగృహంబుఁ జొచ్చి షోడశసహస్ర పత్నుల ప్రాసాదంబుల కరిగె. వచ్చుచున్న చిరకాల ప్రవాసి ప్రియుం దూరంబునంద కని సంజాత మనోమ హోత్సవలై రుక్మిణ్యాది పత్నులు వ్రతంబుతోడ † నాసన శయనాదుల విడిచి వెంటనే లేచి వ్రీడాలోచన వదనలై దేహంబులఁ గౌఁగిలింపఁ దడవు సహింపలేక దూరంబునంద మనంబుల మేనఁ బులకలెగయఁ గౌఁగిలించిరి. ఆలింగనానంతర జాయఁ గుమారుల సందిచ్చు నెపం బునను, నేత్రంబులను, సంతతాత్మచేతను నగాధ స్నేహయుక్తలైన యా సాధ్వులు పరిరంభించిరి.* వారు నిలుపుకొన నెంత యత్నిం చియు వార్ధ్యంబులేని బాష్పంబుల నా లజ్జావతుల కనుకొలంకులనుండి

---

* స్తనయుగళ. † వ్రతము = క్రీడాం శరీరసంస్కారం, సమాజో త్సవదర్శనం । హాస్యం పరగృహేయానం, త్యజేత్ప్రోషిత భర్తృకా॥ యన్నట్లుశృం గార సుఖాదుల మానియున్న వ్రతము.

* వయస్సువచ్చిన పుత్రులు ప్రద్యుమ్న సాంబాదులు కూడనుండిన కారణ ముచే దేహములచేఁ బ్రత్యక్షముగఁ గౌఁగిలింప వలనుపడక పోవుటచేత.

బాష్పంబులు స్రవించె. కృష్ణుండును వారలవల్లఁ దనియుచు మూర్తి
ప్రేమభామలగు నవ్వరారోహలు కృష్ణుండు తమ పార్శ్వమం
దుండినను, నేకాంతంబున నుండినను దివ్యగీత యుగళంబు వారికిఁ
గ్రొత్తగ్రొత్తలై తోచుచుండ నాకసమునఁ దేలియున్నట్లుగను విడనాడఁ
జాలకుండిరి. చంచలయగు లక్ష్మియు తన స్వభావంబు విడిచి పేరు
నిరర్థకంబుగ నెవ్వని పాదంబుల విడువక సేవించుచు నట్టివాని
నెవ్వతె విడఁబాసి యుండనోపు. స్వేచ్ఛచే నరలోకంబున నవ
తరించిన భగవంతుఁడు స్త్రీలతోఁ బ్రాకృతపురుషునివలెఁ గ్రీడించుచు
వారల సమ్మోదపఱచుచుండె. స్ఫురించు మందహాసను నవ్వారి సుందర వ
దన భాసురాననంబులఁ గని చూచు భావల నొనరె. మదనుని
చాపంబునఁ గానిపించు నవ్వారు కటాక్షవీక్షణంబున సాధింతు రట్టి
యుదారభావలు స్త్రీసహస్రంబులు కృష్ణుని మనంబును దమ వంశ
పాయంబుల మథింపఁజేయఁజాలకుండిరి కాని కృష్ణుండును వారిని వన
కేళుల జలక్రీడల వేళావిహారంబులఁ బలువిధంబుల నానందింపఁ
జేయుచు విలాస గమనాలాపాలోకస్మితంబుల పరిహాసాలింగనంబుల
బుల వారి హృదయంబు నాఁచికొనియె. ఆ చారుహాసినులు మన
బెల్లఁ గృష్ణునందే నిలిపి యున్మత్తలవలె జడములవలెనై యితర కార్య
ములు మాని యాయననే చింతించుచుఁ బలుకుచుండిగి యొకొక్క
వేళ ఇట్లు పలుకుచుండిరి.

ఓసి కురరీ! యీ రాత్రివేళఁ గృష్ణుఁడు నిద్రించుచుండ
నేటికే పండుకొననుగూడ నొల్లక విలపించెదవు? నిద్రాభంగమ
కావించుట నీకుఁ దగదుసుమా. అపరాధము నీది కాదు. అరవి
దాక్షుని హాసోదార లీలావలోకనంబుల గాఢనిర్భిన్న హృదయవై
మావలె నీవును నిద్రగానక వగచెదవు కాఁబోలు.

ఓసి చక్రవాకీ! యీ రేయి నీ పతిని గానక కన్నులుమూ
కొని యున్నదానవా లేక యయ్యో సకరుణంబుగ విలపించుచున్న
దానవా. మావలెఁ బతిదాస్యంబె పరమార్థసాధకంబుగ నెం
పూలసరంబును శిరంబున ధరింపందలఁచెదవా యేమి?

ఓయి సముద్రుఁడా ! నీవు నిద్రలేక జాగరణంబుసేయుచు నెల్లవేళల నూరక ధ్వనించుచుందువు. మాకుఁ బట్టిన దుర్దశ నీకును బట్టెనా యేమి ? కష్టము కష్టము. ముకుందుండు మా కుచకుంకుమాది లాంఛనంబుల హరించినట్లు నీ శ్రీకౌస్తుభాది లాంఛనంబులు కూడ హరించెఁగదా.

చంద్రుఁడా ! బలిష్ఠంబైన క్షయముచేఁ బీడితుఁడవగుటఁ గాఁబోలు నీ కిరణంబులచేఁ జీఁకట్లఁ జక్కఁగ విరియింపఁ జాలకున్నవాఁడవు. విరించిజనకుఁడు వచించిన రహస్యంబుల మఱచి తదేకచిత్తలమై స్తబ్ధవాక్కులమైన మావలె నీవును గానఁబడెదవు. ఓరిమందమారుతుఁడా ! నీకు మేమేమి యప్రియము గావించితిమి. అనంగజనకు సమాగమాభావనంబుల నిర్భిన్నహృదయులమై తపించు మమ్ము నేరములేకయే మన్మథుని బ్రేరేపించి బాధింపఁ జేసెదవు.

ఓసి ముగ్ధా ! ఏల ధ్యానించెదవే. ముందు కానవచ్చు వికాసోన్ముఖంబగు కుందకుసుమంబును గ్రహింపరాదా ? నాకేటికి యీ హీనము. అట్లైన నీకెట్టి పుష్పమునందే ప్రీతి ? శ్రుతిశిరోభూషావిశేషాయిత పున్నాగప్రియనే నేను. వానియందేమి విశేషమే. గళితసూనపున్నాగామోదప్రకర్షంబున గోవులును వానిని వెదకుచుండును. ఇంక నామాట చెప్పనేటికే.*

శ్రీమంతుఁడైన మేఘుఁడా ! శ్రీకృష్ణునకు నిక్కముగ నీవే ప్రియుండవు. ఏలన మావలె నీవును శ్రీవత్సాంకు నిశ్చలత ధ్యానించు

---

*ముందు కానవచ్చు కుందము=ముకుందము. హీనము = మువర్ణము లేనిది. కుందగ్రహణము చేయరాదా యని యొకతె యడుగ నది నాకేటికి నేను ముకుందగ్రహణాభిలాష గలదానని వేఱొకతె ప్రత్యుత్తర మిచ్చుచున్నది. శ్రుతి శిరోభూషావిశేషాయిత పున్నాగప్రియను=(1) చెవియందు శిరస్సునందు భూషణము వంటిదైన సురపొన్నపూవునందుఁ బ్రీతిగలదానను (2) వేదశిరస్సునందు భూషణప్రాయమైన పురుషశ్రేష్ఠుని (కృష్ణుని) యందుఁ బ్రీతిగలదానను. గళితసూన = జాఱిన పుట్టువులు గలయునఁగా నశించని భావము. ఆమోదము = కల్యాణ గుణగణము. గోవులు = వేదవాక్కులు.

చున్నవాఁడవా ? ఉత్కంఠాతిరేకంబునఁ మావలె దలఁచుకొని తలఁచుకొని నీవును మీఁదమీఁద బాష్పధారలఁ గార్చుచున్నవాఁడవు. ఇది యుక్తమే. ఆయన ప్రసంగము సుఃఖకరమని మేము నెఱుంగుదుము.

ఓ కోకిలా ! మాప్రియుని కంఠస్వరమువంటి స్వరముచే మృతసంజీవక వాక్కుల నీవు భాషించుచున్నావు. ఓకలకంఠమా ! నీకు మేలెది సేయఁగలమో చెప్పుము. శుకరాజమా ! యదుదేవ సచ్చరితంబుల గానంబొనర్పుము. విరహానల తప్తంబులైన మా హృదయంబులను రమారామారమణకథాసుధాధారలఁ దడిపితివేని నిన్నుఁ క్షీరంబుల నభిషేకింతుము.

క్షితిధరా ! కదలవు మెదలవు పలుకొక్కటైనఁ బలుకవు. ఏదో గొప్పవిషయం బాలోచించునట్లు తోఁచెడి. శ్రీకృష్ణు చరణంబులను బయోధరంబుల ధరించు కోరికగల మావలె నీవును శిఖరంబుల ధరింపఁ గోరెదవా ? సింధుసింధుర గమనలారా ! శ్రీకృష్ణు ప్రణయావలోకనము లేక తపించు హృదయంబుల మిక్కిలి కృశించియుండు మావలె మీరును ప్రియభర్తృసంగమము గానలేక యెండఁబాఱిన మడుఁగులతో వాడిన కమలంబులతోఁ జిక్కియున్నవారు.

ఓ హంసమా ! నీకు స్వాగతము. ఇందు గూర్చుండుము. ఇవె పాలు ద్రావుము. మధువైరికథలఁ జెప్పుము. నీవు దూతవని యెఱింగితిమి. ఆ యజితునకు సేమమే కదా ? చంచల ప్రేమగల యతండు మాతోడ రహస్యంబుగ, జెప్పినపలుకులు స్మరించునా! స్మరించుటచేఁగదా నన్ను మీకడకు మిమ్ముఁ దోడుకొనిరాఁ బంపెనందువా ! క్షుద్రదూతా ! మేమేల యతని భజింతుమే నీవే యా కాముని నిచ్చటికిఁ దోడ్కొనిరమ్ము పోకుము పోకుము. నిలిచి మాపలుకు వినుము. మమ్ము వంచించి యొక శ్రీతోడ రమించుచున్నవాఁడు. మా స్త్రీలలో నట్టి యేకనిష్ఠగలది లక్ష్మి యొకతెయే. మే మట్టివారము గాముసుమా. అని యిట్లాభావములు ప్రేమావేశ

భరంబునఁ గాతరచిత్తలై కృష్ణగమనంబునను బరోక్షంబునను బలుకు
చుండిరి. ఇంతయేల యేకధ్యాన నిష్ఠాగరిష్ఠలైన యా ప్రేష్ఠలు
కృష్ణుండు తమ కౌఁగిట నుండినను విస్మృతిచిత్తలై హా కృష్ణా యేడీ
హా కృష్ణా యేడీ కృష్ణా కృష్ణా యని పిలుచుచు రోయుచుందురు *

యోగీశ్వరేశ్వరుండైన శ్రీకృష్ణునందుఁ దదేకధ్యాననిష్ఠలై సర్వదా యాతనినే చింతించుచు వారెల్ల ముక్తలైరి. తన పేరు విన్నంత మాత్రమున స్త్రీలనందఱఁ బావనంబుగ నొనర్చుచు శ్రీకృష్ణుండు తన్నేకవిధభక్తులఁ జూచుచుఁ గనులారఁ గనుచునుండు సుందరుల డెందంబు లెట్లుండునో చెప్పనేల? లోకభర్తను దమభర్తగాఁ గొని ప్రేమచే పాదసంవాహనాదులఁ బరిచర్యసేయ నాతోయజాక్షు లెంత తపంబు సేసి జన్మించిరో. కృష్ణ వేదోక్తకర్మ లనుష్ఠించుచు గృహస్థుండై యుండి యితరాశ్రమస్థులకు ధర్మార్థకామంబు లాచరించు మార్గంబుఁ జూపెను. ఆయనకుఁ బదునాఱువేల యెనుబదినార్ల మంది భార్యలైరి. అందు రుక్మిణ్యాదు లెనమండ్రు ముఖ్యభార్యలు. అందఱు భార్యలకు నొక్కొక్కతెకుఁ బదుగురు పదుగురు పుత్రులు జనించిరి. అందఱిలోఁ బ్రద్యుమ్నుఁడు దీప్తిమంతుఁడు భానుఁడు సాంబుఁడు మిత్రుఁడు బృహద్భానుఁడు మిత్రవిందుఁడు వృకుఁ డరుణుఁడు పుష్కరుఁడు వేదబాహుఁడు శ్రుతదేవుఁడు సునందనుఁడు చిత్రభానుఁడు వరూథుఁడు కవిన్యగ్రోధుఁడు ననుకొడుకులు ననిరుద్ధుఁడను మనుమఁడు ముఖ్యులు. త్రివక్రయం దుదయించిన పుత్రుం డుపశ్లోకుం డనువాఁడు కృష్ణానువ్రతుండై నారద శిష్యుండై ముక్తిదంబైన సాత్వతతంత్రంబు ప్రతిపత్తి సౌకర్యమునకై నాతిసంగ్రహంబుగ నాతివిస్తరంబుగ వచించె. అందే స్త్రీశూద్రదాసులకును విష్ణుప్రాపకంబులైన తాపపుండ్రాది సంస్కారంబులు పేర్కొనం

* దీనిని బోపదేవుఁడు వైచిత్ర్య విప్రలంభనమని తన ముక్తాఫలాది గ్రంథముల వ్రాసియున్నాఁడు. గొఱ్ఱె చంకఁ బెట్టి గొల్ల వెదకురీతి యని చంకలోబిడ్డ నుంచుకొని యూరంతయు వెదకు నిల్లాలనియుఁ గలుగదా అత్యంత ప్రేమచేఁ గలుగు మైమఱుపు దీనికిఁ గారణము, ఇదియే పరమ విరహాసక్తి.

బడిరి. యదుకులంబునఁ బుట్టినవారిసంఖ్యఁ జెప్పఁ దరంబుగాదు. యదుకుమారుల కాచార్యులే మూఁడుకోట్లు ననుబదివేల్వురని విన వారి శిష్యు లెందఱో, దేవాసుర యుద్ధంబులఁ జచ్చిన దానవులు ఘోరకర్ములు భూమియందు జన్మింప వారినెల్ల వధింప భగవంతుఁడు కృష్ణుఁడు దేవతలతోడ ధరణి నవతరించె. వారె [illegible] కులములవారైరి. ఇట్లవతరించి పరస్పర సంఘర్షణంబున వెదురుపొదల దహింపఁజేయు వాయుప్రవర్తి నిరాయుధుండై రాజులనెల్ల భారత రణంబున మరణింపఁజేసి ధర్మనందనుచే ధరారాజ్యంబు ధర్మయుక్తంబుగఁ బాలింపఁజేసె.

అంత మఱికొన్ని దినంబులకు ధర్మజుం డశ్వమేధక్రతువు నుపక్రమించుచున్నాఁడనినవార్త యాలకించి తదధ్వరంబుఁ జూడ బలభద్రాది బంధుసమేతుఁడై కృష్ణుండు సుభద్రం దోడ్కొని మరలి కరినగరంబునకుఁ జనుదెంచె.

ఆ సమయంబునఁ బాండవు లశ్వమేధ ధనసంచయార్థంబు హిమవంతంబున కరిగియుండిరి. ధృతరాష్ట్ర విదురాదులు రామకృష్ణాదుల గౌరవించి తగిన విడుదుల డించిరి.

—♦ శ్రీకృష్ణుం డుత్తరకుమారు బ్రతికించుట. ♦—

ఇట్లు కృష్ణుండు హస్తినాపురంబున నుండుసమయంబున నుత్తర కుమారుఁ బ్రసవించె. ఆశిశువు జన్మించిన తోడనే యశ్వత్థామ ప్రయుక్త బ్రహ్మశిరోనామకాస్త్ర జ్వాలల మడిసె. అతని జననంబు విని హర్షాంబుధి నోలలాడు జనంబులు మఱునిమిషంబున శోకసాగరంబున మునింగిరి. శిశుమృతి విని కృష్ణుఁడు యుయుధానుతోడ నంతఃపురంబునకుఁ బోయి తన్నుఁ జేరఁ గనుచు విలపించు కుంతిం గనియె. ఆమెను జుట్టి ద్రౌపదీ సుభద్రలు దక్కిన బంధువుల భార్యలును గన్నీరు మున్నీరుగ హాహాకారంబులు గావించుచుండిరి. అప్పుడు కుంతి కృష్ణుం గని యయ్యా కృష్ణా ! నీ మేనల్లుని పుత్రుండు పుట్టిపుట్టకముం దశ్వత్థామాస్త్రజ్వాలల హతుండయ్యె. ఈ శిశువు

నంద మాదుల్లిన ప్రాణంబులు పాండవుల ప్రాణంబు లున్నయవి. ఇతండు మృతిపొందెనేని మీ వెల్ల రుసేలును. నా యందఱకుఁ బిండప్రదాన కార్యంబు భారంగ తీసివేయుచున్నది. ద్రోణి నైషికంబున బ్రహ్మాస్త్రంబు ప్రయోగించినప్పుడీ మృతశిశువు బ్రతికించెదనని పలికితివి. నీమాటలు యిప్పుడు సార్థకము చేయుము. అభిమన్యుం డుత్తరతోడఁ దొయ్యలి! నీ తనయుండు నా పేరు మామలతోడ నస్త్రశస్త్రాది విద్యలను రాజనీతి శాస్త్రంబులను గఱచునని చెప్పుచుండె. అతని వాక్యంబులు బొల్లుపోనీకుము. నీవే మాకు దిక్కు. నీవే గతియని హా యని యేడ్చుచు నేలఁబడిరి.

సుభద్రయు శోకము చేసి యన్నా! యర్జును మనుమం డీగతి పాలాయెఁ గంటివె. భీమసేనుపై ద్రోణి ప్రయోగించిన బాణ ముత్తరా విజయుల మీఁదను నా మీఁదను బడియె. నా కనుఁ ప్రాల నా మృతశిశు వుండుటచే నాయస్త్రంబు నా హృదయంబున నాటి వదలిపోకున్నది. ఈ వార్తవిని ధర్మజభీమార్జున నకులసహదేవు లేగతిఁ బోదురు? కృష్ణా! పాండవులకెల్ల నభిమన్యుండు ప్రీతిపాత్రుండు. వారి ప్రాణంబులెల్ల నీశిశువునందు నిలిపియున్నవారు. అశ్వత్థామ పాండవ స్త్రీగర్భదాహంబు గావించిన సమయంబున నీవు కుపితుండవై యోరీ బ్రాహ్మణాపశదా! నీ వుత్తరాగర్భస్థ శిశువును వధించితి వేని నేను వానికి మరల ప్రాణము లిచ్చెద నంటివి. ఏదీ యిప్పుడీ యభిమన్యు పుత్రుని బ్రతికింపుము. ఈ సిసుంగు పునర్జీవితుండు కాఁడేని నాకును వానితోడిద గతియని నమ్ముమని విలపింప వారినెల్లర నూరార్చి శ్రీకృష్ణుండు శిశువును బ్రతికింతును బోదము రండని పురుటిల్లు డాయనేగె. ద్రౌపదీ సుభద్రలు ముందుగాఁ జని యుత్తరా! శ్రీకృష్ణుఁ డిట కరుదెంచుచున్నవాఁడని చెప్పిన నయ్యువయు వస్త్రంబు సవరించుకొని పాపని నెత్తికొనివచ్చి వెన్నుని పదంబులపై వైచి శోకంబు రూపంబుగొనినరీతినై కంసారాతితో నిట్లనియె.

గోవిందా నమస్కారంబులు. వీఁడె నీ మేనల్లుని పుత్త్రుండు. చూడుము. అశ్వత్థామాస్త్రంబునఁ జూడి ప్రాణము వీడి పడియు

న్నవాఁడు. ఈఘోరకార్యంబాచరించి యాబ్రాహ్మణాధముఁ డేమిలాభంబు పొందఁగలఁడో కదా, వానికసూయ యట్లయిన నగుఁగాక. ఆయన యస్త్రంబున శిశువుమాత్రమే గాక నేనును నభిమన్యుఁడును గూడ హతులమైతిమి. కృష్ణా! యీశిశువును బ్రతికించెదనని మున్నువాగ్దాన మొనర్చితివి. ఈ శిశువు మాచేత లబ్ధప్రాణుఁడు గానిచో నేను భూమిపై జీవింపఁజాలఁగాను. వీనితండ్రి యెంత కృపాళుఁడో యంత సిద్ధయుఁడో వీఁడు నట్టివాఁడగుచు పైతృక రాజ్యలక్ష్మి నెల్ల నుదితస్వేచ్ఛమైఁ జనియె. అభిమన్యుండు రణరంగమునకుఁ బోవునపుడు నీవు రణమున మరణముఁగాంచితివేని నేను సహగమనంబు గావింతునని బాస చేసితిఁగాని నీ పాపిష్ఠ ప్రాణంబులు కారణంబులను నీ శిశువు హేతువునను నట్లుగావింపనైతి. ఇప్పుడు నే నందులకుఁ బోయెదను. ప్రాణేశ్వరుఁడు నన్నేమనునని [illegible] పోవుటయు నెఱుంగక మూర్ఛిల్లె నుత్తర. సుభద్రా ద్రౌపదీ కుంతులు నట్టివార మైరి. అప్పుడు వారినెల్లను నూరార్చి కృష్ణుం డాచమించి సుదర్శన ప్రయోగంబున బ్రహ్మాస్త్రంబు బూదిగాఁజేసి యాయర్భకుంగని నిర్మలచిత్తుండై యెల్లరు వినఁ బల్కెను.

ఉత్తరా! నే నింతకు మున్ను కల్లలాడినవాఁడనుగాను. నావాక్యంబులు సత్యంబులగుఁ జూడుమని "నేను నవ్వులకైన నసత్యమాడ నేని, యుద్ధమునుండి మరలనేని యీశిశువు ప్రాణయుక్తుఁ డగుఁగాక. నాకు ధర్మంబు ప్రియంబేని నంతకంటె బ్రాహ్మణులును ప్రియులగుట సత్యమేని యభిమన్యుసుతుండు లబ్ధజీవుం డగుఁగాక. అర్జునునట్ల నే నెన్నఁడు విరోధభావంబు వహించినవాఁడఁ గానేని యీశిశువు బ్రతుకుఁగాక. సత్యము ధర్మము నాయందు నిత్యంబుగఁ బ్రతిష్ఠితంబులై యుండునేని యీ బాలుఁడు ప్రాణయుక్తుం డగుఁగాక. కంసకేశులను ధర్మమార్గమున నేను వధించియుండుట సత్యమేని యీ కుమారుఁడు పునర్జీవితుఁ డగునుగాక" యని వచించి శ్రీకృష్ణుండు దేవతార్చితమైన పాదతలంబున నాపట్టిని నాపాదమస్తకంబు స్పృశించె. తత్క్షణంబున నాశిశువు లబ్ధప్రాణుండై కదల నారంభించె. ఎల్లవా

రును దాము [illegible] లమని సంతసించిరి. హిమవంతంబునుండి
మరలి వచ్చిన పాండుపుత్రులును దద్వార్త విని సంతసంబున నంకురించె
నని ప్రమోదాయత్త చిత్తులైరి. అనల సర్వమేధం బుపక్రమింపఁ
బడియె. అశ్వపాలకులైన యజ్ఞమును జరిగి హింసాభిరతులందుగాక
యజ్ఞమూర్తియగు బట్టిన రాజుల నోడించె.

చిత్ర లీల.

—♦ హంసధ్వజుండు యజ్ఞాశ్వంబును బట్టుట. ♦—

ఆ యశ్వంబు సకలదేశ సంచారము చేయుచుంబోయి చంపకా పుర ప్రాంతంబున నిర్భయముగ్రాంతంబున విహరింపఁ దద్వృత్తాంతంబు భటులు తెలిపిరవల్లభుండైన హంసధ్వజున కెఱింగించిన నతం డిట్లు తలపోసె. శ్రీహరి యనుగ్రహంబున భగవద్దర్శనంబునకు నాకు మంచి సమయం బొదవె. ఈ మఖవాజిని నేఁ బట్టిన విడిపింప నర్జునుండు చాలఁడు. కావునఁ దద్రక్షణార్థంబు కృష్ణుఁ డవశ్యంబు వచ్చు. నాకు దర్శన మిచ్చునని తలఁచి యత్తురగంబును బట్టి కట్టివైన యోధుల నియమించి యుద్ధసన్నద్ధుండై సమస్త సేనలతో బురంబు నిర్గమించి చనుచు శంఖ లిఖితులను పురోహితులతో నిల్లనియె. బ్రాహ్మణోత్తములారా! యశ్వనిరోధంబున బలవద్విరోధంబు ఘటిల్లె. రణకరణ చాతుర్యుడైన పురుషుఁ డొక్కండేని నగరంబున నిలువరాదు. సేనను వెంబడింపక వెనుఁబడిన వానిఁ దప్తతైల కటాహంబునఁ ద్రోయుఁ డని యాజ్ఞాపించె. ఆ హంసధ్వజునకు సురథుఁడు, సుధన్వుఁడు, సుబలుఁడు, ధర్మబాహుఁడనను కుమారులు నలుగురు గలరు. అందు సుధన్వుఁడు తల్లికి సోదరికి వందనమాచరించి యాశీర్వచనంబు గైకొని తన మందిరంబున కరిగి నిజసతియగు ప్రభావతికిఁ దన సమర గమనంబు వచించిన నయ్యంచుఁబోఁడి యా వల్లభున కిట్లనియె.

—♦ ప్రభావతి సుధన్వుని యుద్ధమునకుఁ బోనీక యాఁగుట. ♦—

ప్రాణేశ్వరా! సంగరరంగంబునకు నీవు పోవలదని వారింపను, నీవు నేటిదాఁక ఋతుధర్మము తప్పని ధర్మశీలివిగాన నా కోర్కె దీర్చి పదపడి పోవుమనిన నాతం డిట్లనియె. కామినీ! యుద్దేశింపఁగా నిది కిదా సమయము? రాజు కర్ణసేనతోఁ బురంబు నిర్గమించె. వెనుకఁబడిన వారిని క్రాఁగెడునూనె కాగులోన వైతురని యాజ్ఞాపించె. నేఁబోక యింతకుఁ దడవాయె. ఇంకను దడసినఁ గార్యంబు తప్పు. ధర్మశీలివని నన్నుఁ బ్రశంసించితివి. అట్టివాఁ డెట్లు నీతోడి రతిసంగమంబుఁ గావించుఁ జెప్పుము. నీవు యువతివి. ఋతుకాలంబునకుఁ గొదువ లేదు. కావున సంకిలిపెట్టక పోనిమ్మనినఁ గామశరపీడితయగు నప్పడఁతి యిట్లనియె.

నాథా! ప్రీతియుఁ బరలోకభీతియుఁ దప్ప యిట్లు భాషించెద వేల? నేటితోఁ బదునాలుగుదినంబులు నిండె. రాజాజ్ఞోల్లంఘనంబున గ్రాఁగెడునూనెలో భటులు వైతురని జడిసెదవుగాని భ్రూణహత్యకు నిన్ను యమకింకరు లేమిచేసెదరో యెఱుంగవైతివి. అని పలికినం బోనీయక యురంబున నిజగురుపయోధరంబులు బిగ్గఁ గ్రుమ్మి సమ్మత్తకాశిని శ్రీగంధవృక్షంబును నాఁచుపాము పెనఁగొన్నట్లు తత్తల్పంబున నతనిఁ గౌఁగిలించి పాన్పుపైకిం గొనిపోయి తన కార్యంబు ముగించుకొని విడిచె.

—♦ సుధన్వుఁడు తప్తతైలంబునఁ ద్రోయఁబడుట. —

ఇట్లు ప్రబుద్ధుండు మదనాజ్ఞాబద్ధుండై ప్రియాంగనాకరవల్లీనిబద్ధుండై యుండ సుధన్వుండు సమరాంగణంబునకు రాక యింట నిలిచె నని హంసధ్వజుండు విని కనలి యతనిఁ బట్టి కట్టి తప్తతైలంబునఁ ద్రోయ శృంఖలితుల కప్పగింపుఁడని భటుల కాజ్ఞాపించె. వారును జని తమ కెదురై సంగ్రామోత్సాహంబున నేతెంచు రాజకుమారుఁ గని రాజాజ్ఞ నెఱిఁగించిన నతండు పతియాజ్ఞయు, జనకాజ్ఞయు,

రాజాజ్ఞయు నసుల్లంఘనీయంబులు. మఱియు జనకుండు రాజునగు నా తండ్రి యాజ్ఞ యట్లు లుల్లంఘించెనని వారికిం బట్టుపడి శంఖలిఖితుల యొద్దకుం బోవ వారిరువురు నల్లగు చూచుచుండం దప్తతైల కటాహం బునం ద్రోచిరి. సుధన్వుండును హరిహరీయని సలసలఁ గ్రాఁగు కాఁగు నందు నుండెను. శ్రీకృష్ణుని నామమున నా తైలంబు చిటపటలు లేక పొంగక పొరలక నురుగులేక నెప్పటియట్ల యుండె. కంఠదఘ్నం బగు నా నూనెయందును నాతఁడు వదనకమలము కొలంకుజలంబు లోని యరవిందంబుఁ బోలుచుండెఁగాని వాడదు, కాంతి వీడదు. అదిగని శంఖలిఖితులు నూనె కాఁగదో యింద్రజాలమో యని సంశ యించి వారి కోపంబున కాస్పదమైన నది పటాలుమని పగిలి పించి కలై మాట్లయున్న ప్రజల నొప్పించె. అప్పుడా శంఖలిఖితు లా స్పృహ నందను నెప్పరి వెడలించి యితండు ప్రశస్తమంబో కాని సత్యవతి హరి భక్తుండు. నిష్కారణ మితని నొప్పించితిమి. దీనికిం బ్రాయశ్చిత్తము వేఁడఁగఁ బనిలేదని తా మా తైలంబున మునిఁగిరి. వారి కృత్యంబునకు దేవతలు సంతసించి వారి నిరువుర నిరపాయులఁ జేసిరి. ఆ జీవార్త సమగ్రంబుగ నాలకించి యుండలు కుమించె.

—♦ అర్జున సుధన్వుల యుద్ధము. ♦—

సుధన్వుండును సర్వసేనాధిపత్యంబు గైకొని రణంబునకుఁజని యనికిం గడంగి కిరీటిం దాఁకి నీకమాయి యనీకంబో నరించి మించి యర్జునా! మున్ను వెన్నుండు సారథియైయుండ నీ బంటుతనంబు చెల్లె. నేఁడ దగ్గాటలు పాటికి రావని పరాక్రమించి యతని సారథిం గ్రమ్మంచి శరపరంపర నొప్పించిన విజయుండును జేయునది లేక కృష్ణు స్మరించె. కరుణాలోకుండును గర్జాంతకుం దేరిపై సన్నిహితుండై పగ్గం బులు గేలంగొనియె. అదిగని ఫల్గునా! నీకు వాసుదేవుండు తోడయ్యె. కానిమ్ము. వితగా నలుగులు సెలవగు నాలంబేటికి? ధీరుండ వేని ప్రతిన పట్టుమన నతండు శరత్రయంబున నీ శిరంబు ధరఁ ద్రెళ్లఁ జేసెద. వేయ నైతినేని సగాండీవంబుగ నగ్నిం జొచ్చెదనని వెను. సుధన్వుండును నీవడ

రించు బాణముల మూఁటిని గ్రుచ్చుకొన్న బ్రహ్మహత్యాపాతకము సర్వ పుణ్యంబులు నశింప నరకంబున కేగదనని శపథంబులు ప్రయోగింప నవ్వేగంబునకు నర్జును తేరు కుమ్మరిసారెపోలె గిఱ్ఱున దిరుగ. కృష్ణుం డెట్టకేలకు దాని నదిమిపట్టి యుపాఖండుఁడు పట్టితో నిట్లనియె.

సాహసప్రియా! నాతో నాలోచింపక నీవు దుష్కరంబైన ప్రతిన పట్టితివి. నీ వేకపత్నీవ్రతుఁడగుట నీ కసాధ్యంబు సుమా యనిన నర్జునుం డిట్లనియె.

నీతోడ నాలోచించియా భక్తులు కోరికలఁ గోరెదరు. వారు కోరు కోరికల నీడేర్చుభారము నీది. నా భక్తుల యోగక్షేమము నేన వహింతునని నీవు పలుకలేదా? ఇంతకుఁ బ్రేరకుఁడవు నీవుగాక మఱియెవరని యొక శరము వింట సంధించి సుధన్వుపై నేసె. కృష్ణుండును దాను గోవర్ధనమెత్తిన తేజంబు దానియందుంచె. సుధన్వుండును నబ్బాణంబును దుత్తునుకలుచేసి పార్థునొప్పించిన నతండు రెండవ నారాచంబు సంధించె. శ్రీకృష్ణుండు విశ్వభూదానఫలం బద్దానియందుంచె. సుధన్వుండు దానిని ఖండించె. ఇట్లు రెండమ్ములు వమ్మలై దుమ్ములోఁగలసిన రోషంబు భీషణంబుగ నర్జునుఁడు మూఁడవ నారసంబు తెగనిండఁదీసి నైచిన నందు శ్రీకృష్ణుండు నిజతేజో విశేషంబును రామావతార సంచితంబగు సమంచిత పుణ్యఫలంబును బాణఫలంబునఁ బ్రతిష్ఠించె. ఇట్లు తీవ్రంబై వచ్చు నా శిలీముఖంబును సుధన్వుం డొక్కబాణంబున రెండుగ ఖండించె. ఖండించినను నది వ్యర్థంబుగాక యందు ముంగలితునుక తటాలున నెగసివచ్చి సుధన్వుశిరంబు నఱకిన నది హరినామస్మరణంబు గావించుచు వియచ్చరణు చరణంబుల ప్రోలఁబడియె. అతని తేజంబు కృష్ణునందుఁ గలసె.

ఆతనిపాటు గని సురథుండు క్రోధానల దందహ్యమానుం డగుచు శ్వేతవాహనుఁదాఁకి పుంఖానుపుంఖంబులుగ శరవారంబవారిగఁ గురిసిన నరుండును నీడఁబోక యతనితో మహాహవం బొనరించి యతనివధించె. పుత్రశోక సంతప్తుఁడయ్యు వీరవ్రతనిష్ఠుఁడై

హంసధ్వజుని సుసుధన్వునితోఁ గయ్యంబుసేయుచోఁ గృష్ణుండు తేరుడిగ్గి యుతని యురమునఁ గదాఘాతంబున సుధన్వుని గథావశేషుం గావించి కృష్ణుఁ జేరఁజరిగె. కృష్ణుండంతట నర్జునుఁ జేరి మాతోడ నీకేల యీలంబు. నీ యట్టివాని యజ్ఞవిఘ్నం బొనరించునట్టి వాని నత్తికొనఁదగ వేయని సమాదానపఱచి సుధన్వుని వాలింపఁజేసె.

ఆవల నొక యుద్ధంబు జరుగుచోఁ గ్రోధమున మయూరధ్వజుం డను రత్నపురాధిపతి యశ్వమేధంబు సేయ సమకట్టి తనపట్టి తామ్రధ్వజుండు రక్షకుండుగా విడిచిన యశ్వం బెదురయ్యె. అంతఁ దామ్రధ్వజు నశ్వరక్షకసేనలకు ఘోరాఘోరి పోరు ఘోరంబయ్యె. తామ్రధ్వజుండు కిరీటిం దాఁకి నిశితవిశిఖ జాలంబుల డీలుపడఁ జేసినఁ గని కృష్ణుండు వీఁడు క్రీడికి నసాధ్యుఁడని యతనిపై నైవఁ జక్రంబుఁ గొనుటయుఁ దామ్రధ్వజుండు దిగ్గన నాయన మీఁదికి లంఘించి చక్రంబుతోఁ జే కేలుపట్టి సులిమి తనపై నరుండేయు శరంబుల నరకుసేయుచు నుదురుపురి మూర్ఛగూలఁ జేసి యర్జును సవనాశ్వంబుఁ గొని నిజపురంబునకుం జని కుంతీదేవకీసుతుల నిర్జించి హయంబుఁ గొని తెచ్చుట విన్నవింప ఖిన్నుఁడై మన్నీఁ డిట్లనియె.

కుమారా! బాల్యంబున నెంతటి యకార్యంబొనర్చితివి. యజ్ఞరూపియు యజ్ఞఫలప్రదాతయు కృష్ణుండే కదా. అట్టి యప్పురుషోత్తము నొప్పించిన మన జన్మం బెవ్వనికి నక్కు? ఆయన చరణంబు శరణంబని మెప్పింపవలయును గాని రణంబు కారణంబుగ నొప్పింపఁదగునా? ఆయన మనకొసంగిన బలపరాక్రమంబు లాయనపై విక్రమించుటకా? కార్యంబు దప్పె. ఇప్పుడు వా రెందున్నవారో రేయి యయ్యె. వేకువఁ దరలి మరల వారి వారువంబు వారి కర్పింపవలయునని భార్యాయుక్తుఁడై యోచించుచుండె.

సవనహయంబు గానరామికిఁ బాండవసైన్యంబు దైన్యంబు నొందె. కర్తవ్యతామూఢమైయుండ నర్జునుండు కృష్ణుంగని వాసుదేవా! మనతోఁ దురంబొనర్చిన వీరుం డశ్వంబుగొని వెంచేఁగ.

వచింపుము. కయ్యంబున వాని మట్టుపెట్టి మన తురంగంబుఁ జయ్యనఁ దెచ్చెద ననినఁ గృష్ణుం డిట్లనియె.

కృష్ణార్జునులు మయూరధ్వజు పురంబునకు బ్రాహ్మణవేషంబులఁ బోవుట.

మనతోడ రణంబొనర్చిన వాఁడు రత్నపురినాయకుండైన మయూరధ్వజపుత్రుండు గుఱ్ఱంబునుగొని పురంబునకరిగె. వాని తెంపుపెంపు చూడ నభిలషింతువేని నావెంటరమ్మని సేనలనెల్లఁ దత్పురంబు వెలుపల నిలిపి తాను ముసలిబ్రాహ్మణవేషంబు ధరించి బ్రహ్మచారియై యర్జునుండు తోడరాఁగ బయలుదేఱి గృహకుడ్య రత్నకాంతుల కతంబునఁ జీకటియనునది యెఱుంగని రత్నపురంబుఁ బ్రవేశించి వీథులవెంటఁ జనుచు నప్పౌరులు సరససల్లాపములఁ జేయను హరినామకీర్తనంబు గావించు వర్తనంబునకు సబ్బురపడు బలసూదననందనుతోడ వేగుఁబోకదాఁక నొక్కెడనిలిచి వేకువ స్నానసంధ్యాది క్రియాకలాపంబులు నిర్వర్తించి యజ్ఞవాటంబునకుఁజని దీక్షితుండై పుత్ర మిత్ర కళత్రామాత్యపురోహిత సహితుండై యున్న యన్నరేంద్రుఁగని యాశీర్వదింప నమ్మహీరమణుం డిట్లనియె.

బ్రాహ్మణోత్తమా! నేను నమస్కరించుటకుమున్న నీ వాశీర్వదించుట శపించుటగదా యనిన మాయావిప్రుఁ డిట్లనియె. రాజేంద్రా! మే మర్థులమై నిన్నర్థింప వచ్చినవారమగుట మున్నుగ నాశీర్వదించితిమి. దాన నీకు లగ్గుగాని రుగ్గులేదు. నీ వర్థిజనకల్పభూజమని విశ్వసించి వచ్చితిమి. ఇచ్చెదవేని చెప్పెద ననిన నతం డిట్లనియె.

ధరామరా! నాయొద్దకు వచ్చిన యర్థులు వ్యర్థులై పోయినవారు లేరు. ఏదికోరిన నిచ్చెద ననినఁ గృష్ణుం డిట్లనియె.

నృపాలా! నేను ధర్మపురవాసిని. పేరఁ గృష్ణశర్ముఁడ. ఇతండు నా శిష్యుఁడు. నీ పురోహితుండగు సుశీలునింటఁ గన్నియ యుంట

విని నా పుత్రుగొనకడుగువాఁడన్న యతనితోడ నీపురప్రాంత కాంతారంబునకు వచ్చుచో నొకసింగము గొఁకటి పల్లున నా సుతుంబట్టికొనియె. నేనును మృగరాజా ! నాకొక్కఁడే కుమారుండు. వీనిని నీవు వధించిన నాకూర్ధ్వక్రియాహీనుఁడనై నా పాపంబులకుఁ గాలంగి నరకంబు పాలఁబడుదును. నా శరీరంబు భక్షించి యతని విడువుమని వేఁడిన నా హర్యక్షం బిట్లనియె.

తపంబులఁ గృశించి యెముకలగూడై యున్న నీమేన నెత్తురా మాంసమా యేమున్నదని నిన్నుఁ దిందును. ఈ యూరిరాజు లెస్నదిని పోతరించి యున్నవాఁడు. వాని శరీరంబున వలపటిసగంబుఁ గొనివచ్చి యిచ్చి నీ యిచ్చవచ్చినచో నీ కుమారుఁ గొడ్కొనిపొమ్ము. నీ వచ్చునంతకు నంతకుపాలి కనుపక నీ సుతుఁ గాచెద ననియె. రాజా ! బ్రాహ్మణుఁడను. వృద్ధుఁడను. ఏకపుత్రకుఁడను. నా యూర్ధ్వలోకంబులు నీ హస్తగతంబులై యున్నవి. సత్యనిష్ఠుఁడవై సింహంబు కోర్కి దీర్చెదవేని వత్తయనుము. మరణభీతుఁడవేని పొమ్మనినఁ బోయెదమనిన నప్పుడమి తేఁ డిట్లనియె.

ఆఁడి తప్పుటయుఁ బరస్త్రీఁ గామించుటయు, నాకుఁ గాని వావి. నీపుత్రు రక్షించెద. భయపడకుమని జ్యేష్ఠనందనుండైన సుచిత్రుని రాజ్యాభిషిక్తుం గావించి యజ్ఞవాటంబునందు వేదిపై హరినామస్మరణంబు గావించుచుఁ గూర్చుండె. అప్పు డాయన ధర్మపత్ని కుముద్వతి యరుదెంచి ప్రాణేశ్వరా ! నీలో సగభాగంబ కదా బ్రాహ్మణుఁడు కోరె. భర్తలో సగము దేహము భార్యకదా. నే నా సింగంబునకు నాహారంబుగఁ బోయెద. నీవు లెమ్మనిన నందనుం డరుదెంచి జనకా ! పితా వై పుత్ర యనుశ్రుతి కలదుగదా. తండ్రియే సుతుఁడై జనించును గావున నీ మాఱు నేఁ బోయెద ననినఁ గపటబ్రాహ్మణుం డిట్లనియె.

స్త్రీభాగంబు త్యాజ్యంబనికదా సింగంబు కుడివైపు మాత్రము కోరె. అదియునుగాక నప్పుడు మృగము దయాహీనమై సతియొక వంకను సుతుఁ డొకవంకను అంపమును బట్టుకొని కోయవలయు

ననియు నిర్దేశించె. అనిన నట్లు కానిమ్మని రాజు దారసుతుల సమాధానపఱచిన వారిరువురు అంపమునఁగొని రాజుశిరంబుఁ గోయఁ దొడంగిరి. ఆ సమయంబున నా నృపాలు నెడమకంట నీరు స్రవించె. అదిగని విప్రుండీ యేడుపుఁగొట్టు దానంబు నాకేల? దుఃఖించుచు నిచ్చు దానఁబు పాపనిదానంబు గావున గ్రాహ్యంబు కాదని పోవం దొడంగిన సతీసుత బోధితుండై ధరాకాంతుండు భూమీసురుతో నిట్లనియె.

ఆర్యోత్తమా! నీవు దక్షిణార్థంబు యాచించితివి. ఆ వైపు కన్నీరు రాదయ్యె. దక్షిణార్థంబు మాత్రము దానపాత్రంబయ్యె నేఁ గాన్నైతిఁగాయని వామార్థంబు శోకించెగాని బాధచే నేడ్చి యుండిన నిరువైపు నీరుగాఱియుండదా? కావున నీ భాగంబుఁ గొమ్మ నిన నమ్మన్నిని వాక్యంబులకుఁ గృష్ణుండు హర్షించి యిట్లనియె. వదాన్యోత్తమా! నీ ధైర్యంబు దానగీతిచె స్థైర్యంబు శ్లాఘ్యంబు సంతసించితి. ఇఁక నీవు యజ్ఞకర్మ మారంభింపుమని హస్తమస్తక సంయోగంబున నిర్వ్రీడుం గావించిన నతం డిట్లనియె.

దేవాదిదేవా! దేవతాసార్వభౌమా! యజ్ఞ దాన తపంబులు నీవు ప్రసన్నుఁడవగుటకే కదా కర్తవ్యంబులు. నీవు ప్రత్యక్షమై సంతోషించితివనుచుండ నాకిఁకఁ గర్మంబులఁ జేయనేల? నా తనూజాతుం డవినీతుండై ధనంబుఁ బాటించి మునుఁ దెచ్చినట్లు నిన్ను విడనాడి తురంగంబుఁ గొనివచ్చె. అయిన నదియు ఫలకారి యయ్యె. నా సుతు నేరంబు క్షమింపుమనినఁ గృష్ణుండును నతని సంతుష్టికై పురందర నందనుతోడ మూఁ డహోరాత్రంబులందుండి యావల హస్తినాపురంబునకు ముందుగ నొంటిమైఁజని యర్జునురాక ధర్మనందనున కెఱింగించె. ధర్మనందనుండును దమ్ముని సుఖాగమనంబు విని హర్షించి శ్రీకృష్ణుం గని యిట్లనియె.

కృష్ణా! చిరకాలముగ నన్నొక సందేహము బాధించుచున్న యది. అర్జునుండు నాతో మిగుల బద్ధమంతుండు, సుగుణనిధి. ఇ

ట్టుండియుఁ జక్కని వస్త్రములు గట్టుచుఁ జెలఁగుచున్నాఁడు. దీర్ఘకాలము ప్రవాసియై పాటుపాటుల నే ప్రవసనడచుటయుండదే యాయన కాలము వ్యయమగుటచే సతతము సుఖభాగి యగుచున్నాఁడు. ఇంత కాయన దేహలక్షణంబులందు దోషమేదియుఁ గానరాదు. నీ వెఱుఁగుదు వేని కారణము వచింపు మనినఁ గృష్ణుం డిట్లనియె.

ధర్మనందనా! నీవు వచించినది సత్యము. ఆయనయందు దోష మేదియుఁ గానరాదుగాని పిక్కలు వాని క్రిందిభాగ మెక్కుటిగ బలిసి యుండుటయే దోషము దానిచే దుఃఖభోజియయ్యె. అనినఁ దన ప్రియునందు దోషము వచించెనని యనుభావంబుఁ జూపుచున్ దన ద్రౌపది యోరగంటఁ జూచె. ఇట్లు తన సఖుండగు నర్జును నెడఁ దన సఖియగు పాంచాలి కనఁబఱచిన ప్రియంబునఁ గృష్ణుండును సంతసిల్లె. అనల నర్జునుండు సహశ్వ్యుండై పురంబు బ్రవేశించె. యథావిధి యజ్ఞంబు సాంతంబుగఁ బ్రవర్తిల్లె. యజ్ఞాంతంబునఁ గృష్ణాదులు మరల ద్వారక కరిగిరి.

గర్వభంజన లీల.

—♦ శ్రీకృష్ణుండు రుక్మిణీదేవితో నర్మోక్తులాడుట. ♦—

సంసారసాగరంబున మునిఁగి తేలు జీవకోటి స్వకైంకర్యంబునఁ దరింపఁ గరుణాపరుండై కరణకళేబరంబుల నొసఁగియు దరిగానక దుఃఖించు నెడఁ బ్రళయకాలంబున విశ్రాంతిరూపంబైన హితమాచరించియు రక్షించు లీలాకల్పిత విశ్వుండు విశ్వేశ్వరుండు జగద్గురుండు స్వకృతధర్మ మర్యాదలఁ బాలించుకొఱకు యదుకులంబునఁ బుట్టిన సనాతనుం డజుం డొక్క రాకానిశాకాలంబునఁ బూర్ణచంద్రోదయ సమయంబున రుక్మిణీ గృహంబున సద్యఃఫుల్లమల్లికామతల్లికాదామంబులచేతను, వాని సువాసనల కాసపడి వడివడిఁ బఱతెంచు తుమ్మెదలచేతను, వాతాయన రంధ్రమార్గంబుల లోనికరుదెంచు లోఁగలచెలికాని తోఁగరు వెలుంగులచేతను, బరిసర పారిజాతనవవనామోదవాత

పోతంబులచేతను జాలరంధ్రములనుండి వెలువడు నగరు సుహితాక్షి ధూపధూమంబులచేతను విరాజిల్లు చంద్రశాలాంతరంబునఁ బండు వెన్నెలలతోఁ నెకసక్కెంబులాడు మేలిముత్తెంబుల సరంబులు వ్రేలు మేలుకట్టుల దీపించు మంచంబునఁ బాలనురుగువలె మృదువై ధవళంబైన యుత్తమాస్తరణంబున యథాసుఖంబుగఁ గూర్చుండి యుండె.

ఇట్లు సుఖోపవిష్టుండైన వల్లభుంగని పయోధర కుంకుమరాగ శోభితంబులగు హారంబుల కాంతులు వెలుగు నవ్వులువలెనుండి వెలికి దుముకుచుండ, నితంబబింబకరంబిత నవరత్నచయ సముదంచిత కాంచీకలాపం బచంచల చంచలాలతికల నేనుచుండఁ, జరణ కంజంబుల శింజినీరవంబు పంచబాణ శింజారావంబున కామ్రేడితంబుగఁ జేరనరిగి రుక్మిణీదేవి చెలికత్తెచేతి రత్నపుఁబిడివింజామరంబు దాను గైకొని యంగుళీయ రత్నకాంతి మేఘంబునడుమ మెఱయు మెఱుపుఁదీఁగనాఁ గృష్ణు వదనసదనంబున వీఁచుచుండఁ గర కంకణ ఝణఝణత్కారంబు మనోహరంబుగ నిజలోచన చకోరంబులు వల్లభు ముఖచంద్రునందు నిలిపి సేవించుచుండె.

అంతఁ గృష్ణుండు మానవరూపధారిణియు, మహాలక్ష్మియు, ననన్యగతికయు, ననన్యపతికయు*, ననురూపరూపయు, నలకకుండల పతక కంఠవదనోల్లసత్స్మితయునగు నిజవల్లభ శుకవల్లభ జనని రుక్మిణింగని ప్రీతుండై దరహాస భాసుర వదనారవిందుండై ♦ యరవింద లోచనుం డిట్లనియె.

రాజకుమారీ! లోకపాలకైశ్వర్యులును, మహానుభావులును, శ్రీమంతులును, రూపౌదార్య బలపరాక్రమసంపన్నులునగు భూపాలురు నిన్నుఁ గామించిరి. స్మరదుర్మదులైన చైద్యాదులు వారై నిన్నుఁ గోరివచ్చిరి. నీ యన్నయుఁ దండ్రియు నిన్ను వారికీయ నిశ్చయించి

---

* అనన్యపతిక = ప్రత్యవతారమందును బతిరూపమున కనురూపమైన రూపమును ధరించి యాయన నంటియుండునది.

♦ దరహాస......డై = ముందు చెప్పెడిమాటలు నవ్వులాటలకై చెప్పఁబడెను గాని కోపముచే విరసబుద్ధిచేఁ జెప్పఁబడలేదని భావము.

యుండిరి. అట్టి నీకీడైన * వారి నేల వరింపవైతివి? సుభ్రూ! § రాజుల భయంబున సముద్రము నిల్లుచేసికొని యుండువారము. శ్రీబలయుక్తులు మమ్ము ద్వేషించుచుందురు. ¶ రాజుల సింహాసనములకు మేము తలఁచు $ వచ్చువారము గాము, అస్పష్టమార్గులము † లోకుల నడవడికి లోబడి యుండువారము కాము ‡ మే మిట్టివారమని యెఱుంగక మమ్ము వరించు స్త్రీసమూహంబులు ప్రాయికముగ దుఃఖపడుదురు.

---

* నీకీడైనవారిని = 1. నీకు + ఈడైనవారిని, 2. నీకు సమానులు గానుండుటచే నీ కీడునకుఁ గారణభూతులగువారినని యర్థాంతరము.

§ సుభ్రూ = శిశుపాలాదుల నేల వరింపవైతివి యనినంతమాత్రముననే రుక్మిణి ప్రణయకోపముచే గనుబొమలల్లార్చి ముడివెట్టుటకై యావిలాసమునకు మనస్సులో సంతోషించియు నింకను గోపము కలిగించి యా శృంగార మనుభవింప నింకను బలుకుచున్నాఁడు. బాలురులకు నాఁటి గతియని ప్రసిద్ధి గలదుకదా.

¶ ఐశ్వర్య బలమత్తులు భగవంతుని స్మరింపరు. మీఁదు మిక్కిలి దేవుఁడా గీవుఁడా యనుచుందురు.

$ తలఁచు = 1. యాదవులు యయాతి శాపంబున సింహాసన మెక్క నర్హులు గారు. 2. శ్రీరామావతారమందువలె నెప్పుడైన నొకసారి సింహాసన మెక్కుట గలదుగాని ప్రత్యవతారమందును లేదు. ఉభయవిభూతి నాయకుండును పరమేష్ఠి నగు నాకుఁ బ్రాకృతజనులెక్కు సింహాసన మేల యని యుపచారార్థము.

† అస్పష్టమార్గులము = 1. యాదవకులమునఁ బుట్టిన క్షత్రియులమో నందాదులు పెంచుటచే గోపకులమో కొంద ఱటు కొంద ఱిటు పలుకుదురు. మా నడక కొందఱు తప్పందురు. కొంద ఱొప్పందురు. 2. భగవంతుని మార్గము తెవ్వాఁ డెఱుంగును. దుర్జ్ఞేయస్వరూప స్వభావుఁడని యుపచారార్థము.

‡ లోకుల . . = 1. ఊరంతయు నొక త్రోవ యులిపిగొట్టున కొక త్రోవ యన్నట్టు నలువురుపోవు త్రోవనఁ బోవువారము గాము. లోకవిరుద్ధమార్గ మనుసరించువారము. 2. లోకగుణాతీతులమగు లోకమర్యాదలెట్లనుసరణీయములగును. భగవంతుం డకర్మవశ్యుఁడు.

మేము నిష్కించనులము. నిష్కించన జనప్రియులము * కావుననో తనుమధ్యా! కులైశ్వర్యమున శ్రేష్ఠులు మమ్ము నిచ్చగింపరు ‡ ధన జన్మైశ్వర్య రూపములయందు సమానముగ నుండువారికే వివాహము మైత్రి కుదురును గాని యుత్తమాధములయం దెన్నటికిఁ గుదురదు §. చెలియా! దూరాలోచనము లేక సుఖాసీనులు వృథాభిక్షు శ్లాఘ్యులు ¶ నగు మమ్ము వరించితివి. నీకు ననురూపుఁడగు క్షత్రియోత్తము సేవింపుము. అట్లైన నీ కిహపరలోకసుఖంబులు లభించు $ చైద్య సాల్వ జరాసంధ దంతవక్త్రాది నృపులును నీయన్నయగు రుక్మియు నన్ను ద్వేషించుటచే వీర్యమదాంధులు గర్వితులు నగు వారి గర్వమునణంప వారినెల్లర జయించి నిన్ను దోడి తెచ్చితిమి గాని వాస్తవమున మే ముదాసీనులము. భార్యాపుత్రార్థకామ

* నిష్కించనులము = 1. రాజ్యాధికారము లేనందుచే రాజులందఱు దిని జీవించు దరిద్రులము. కావున దరిద్రులే మాయందుఁ బ్రీతిగలిగి యుందురు. 2. కొంచె మేదియుఁ బొందవలసినది లేనివారు నిష్కించనులు. పరిపూర్ణుఁడైన భగవంతునకు నేది లోపముగలదు. నిష్కించన జనులు = ఏమియుఁ గోరిక లేకుండుటచే దేనిని సంపాదించి యుంచుకొనని యేకాంతభక్తులు నాయందుఁ బ్రీతి సేయుదురు.

‡ నీవు కులైశ్వర్యము గలదానవయ్యు ననన్యార్హ శేషత్వము అనన్యశరణ్యత్వము అనన్యభోగ్యత్వము అను నాకారత్రయము గలదానవగుట నన్ను వరించుట యుచితమే యని యుపచారార్థము. లక్ష్మీదేవి భగవంతునకు మాత్రమే దాసి. ఆయన మాత్రమే రక్షకుఁడుగాఁ గలది. ఆయనతో మాత్రమే భోగించునది. అట్టి దాయనను విడిచి యెందుబోవును.

§ నీవు నన్ను వలచుటకు ధనాదులు కారణములు కావు. వాస్తవభక్తియు దాస్యవాంఛ, కావున మన యిరువురకుఁ దగును. చైద్యాదుల విషయమున నీకు దాస్యవాంఛ భక్తి లేవు కావున నీవు వారి నొల్లకుండుట తగుననియుపచారార్థము.

¶ వృథా = 1. ఇతరప్రయోజనము లేక. 2. నాసేవయే ప్రయోజనముగాఁ గల భిక్షులు = నారదాదులు.

$ ఆమెచేసిన దీకార్యమేకదా.

కులముగాము. * ఆత్మానుభవ లాభములచేఁ బూర్ణులమై సంగ రహితులమై చేష్టారహితులమై స్వప్రకాశముచే వెలుఁగుచు గృహమందు వర్తింతుము. అని భక్తరక్షాదీక్షుండైన పుండరీకాక్షుండు “నా వల్లభుండు నన్నెప్పుడును బాయఁడు, తక్కిన సవతులందుఁ బోలె నుదాసీనుండును కాఁడు, నాకు వశవర్తియై సర్వదా యుండు”నని గర్వించిన నిజవల్లభ వాల్లభ్యగర్వం బడఁప నిట్లు పలికి యూరకుండె. ‡ త్రిలోకాధిపతియు భగవంతుఁడునగు నిజప్రియువలన మున్నెన్నఁడు వినని యప్రియంబులు విని భీతయై మేనువణఁక దురంత చింతాక్రాంత స్వాంతయై యా కాంత చెమ్మటచే మేనెల్లఁదడియ కన్నీరు జాలువాఱ శోకంబు మేరమీఱ గరఁగి కాలు కాటుకనీటఁ జందనచర్చాభ్యర్చిత స్తనంబులమీఁది దుకూలంబు మఱకపడ నరుణశ్రీ నఖంబైన వామచరణాంగుష్ఠ నఖంబున నేలవ్రాయుచు నధోముఖియై యయ్యయ్యో! పాపము! వెక్కి వెక్కి యేడ్చుచు నిలఁబడియుండె. ఇట్లత్యంత దుఃఖభయశోకాకుల చిత్తయగు నత్తన్వికి దుఃఖాతిశయంబున డగ్గుత్తికపడియె. మనంబు పరవశంబయ్యె. చేతి వింజామర నేల జాఱె. పెనుగాలికి వణఁకు కదళివలె వణఁకుచు మూర్ఛమునుప నత్తపస్విని నేలఁగూలె.

నాస్వప్రబోధ మెఱుంగని నాప్రియురాలి ప్రేమబంధంబు కృష్ణుండుగని నకరుణుండై ఆమెను భీమునివలెఁ గంపించి వెంటనే

---

* లోకసంగ్రహార్థము సంసారివలె నటించుచున్నాఁడుగాని రక్తిగలిగి కాదని భావము.

‡ గోపికాగీతలలో గోపికలు చెప్పిన “నిజజనస్మయ ధ్వంసనస్మిత” నవ్వులతో చేసినవారి గర్వమును ధ్వంసముచేయువాఁడా యనుట నిచట స్మరించునది. ఎట్టివారికిని నే విధమైనదిగాని గర్వము వినాశసూచకము. తన భక్తులు నశింపగూడదని భగవంతుని వ్రతము. కావునఁ దనవారియందుగల యట్టి లోపము నవ్వులతోనే హరింపజేయును. అత్యంత శాంతచిత్తులైన సనకసనందనాదులను జయవిజయులపై నల్పహేతువున నలుగఁజేసి తమయందుఁ గ్రోధగుణలేశమున్నదని వారి మనస్సునకు వచ్చునట్లు చేసెఁగదా. ధర్మరాజుచే నబద్ధమాడించి యాయన లోభగుణమును వెలికిఁ దీసెను. ఇట్లే తక్కినవి యూహించునది.

పానుపు డిగి నాలుగుచేతుల నామె నెత్తికొని తనయంకంబునం బరుండం బెట్టి కురులుముడిచి పాణికమలంబున ముఖంబునిమిరి కనుదమ్ముల వెడలు జలబిందువులం దుడిచి బాష్పవారిధారలం దడిసిన స్తనంబులం దుడిచి యనన్యవిషయయగు నప్పరమ పతివ్రతను బాహువులం బరిరంభించి కృపణప్రభుండు కృపచే హాస్యప్రౌఢి భ్రమచిత్త యగు చిత్తజాతుజనని సప్రియాలాపానర్హను సాంత్వవాక్యంబుల నూరార్చుచు నిట్లనియె.

వలదు వలదు రుక్మిణీ! వలదు వలదు. దుఃఖింపకుము. ప్రేయసీ! నాపైం గినియకుము. నీవు నన్నే బరమప్రాప్యునిఁగ నమ్మియుండుట నెఱుంగుదుం గోపావేశంబునం బ్రేమసంరంభమున వణంకు మోవి గల నెమ్మోమును, నదరెడు గండస్థలంబును, జలించు సుందర భ్రుకుటీతటంబును గల మోముందమ్మి వీక్షింప నాసపడి నిన్నుం బరిహాసమాడితి. ప్రణయకలహంబునం బోవు గడియగా గదా గృహములందు వర్తించు గృహస్థులకుం బరమసుఖావహంబు. అని యిట్లు భగవంతుం డూరార్చిన నదిపరిహాసోక్తియని యెఱింగి రుక్మిణీదేవి పతి తన్ను విడుచునను భయంబు దక్కి * లజ్జాహాసంబుల రుచిరంబులైన నునుం జూపులు పురుషోత్తము ముఖపంకజంబున నిలిపి యిట్లనియె.

---

* రుక్మిణీదేవి లక్ష్మీదేవియే యైనను మగని యభిప్రాయ మెఱింగియున్నను మగఁడు చనవిచ్చెనుగదా యింక నేమిభయమని నిశ్చయురాలై యుండునది కాదు. ఉత్తమస్త్రీ మగండెంత యెక్కువగఁ దనకుం జనువిచ్చునో యంత యెక్కువ యణఁకువ భయము గలిగి తానేమి తెలివితక్కువపని చేసినను జనవిచ్చుటచే గర్వించితినని మగఁడు తలఁచునేమో యని భయముకలిగియే వర్తించును. భగవంతునకుం దానే యుపచారము చేయుచున్నను వియోగకారణము లేకున్నను రామావతారమునందువలె, నీయవతారంబున గోపికలనువలె నే హేతుకారణంబునం దన్ను నెడఁబాయునో యని యంతగ భయపడెను. పతివ్రతలు పతివియోగవాక్యము గూడ సహింపఁజాలరు. అది యుత్తమ భక్తి లక్షణము.

అరవిందలోచనా! నీవు పలికినది సత్యము * స్వరూప స్వభావ వైభవంబుల నీకు నేను సమానురాలను గాను. స్వమహిమాభిరతుండవైన త్రిలోకనాయకుండవు నీ వెక్కడ? గుణప్రకృతియు నజ్ఞగృహీతపాదయు నగు నే నెక్కడ? †

ఉరుక్రమా! నీ బలభయంబునఁ బోలె సముద్రము నిల్లుచేసి కొని యుండువార మన్నమాటయు సత్యము. అయినను నది యాత్మ

---

* నీకు సములను వారిని వరింపుము అని పలికితినని యనువాదమందైనను నా వాక్యములు చెప్ప నోపుగాక నీవు [illegible] యని సూచించెను.

† నిన్ను విడనాడఁదగలయునను తలంపుచే గాదు నీమాటలు వినఁదగలయునని పరిహాసమునకై యట్లు పలికితినని కృష్ణుండు చెప్పుటచే రుక్మిణియుఁ బదనుగుణముగాఁ బ్రత్యుత్తర మిచ్చుచున్నది. నీవు నేను సమానురాలను గానంటివి సత్యము. నీకంటె నేనే యుత్తమురాలను. త్రిలోక విభాగము నా సహాయమునఁ గదా యేర్పడెను. నా సహాయము లేకుండిన నీ లోకవ్యవహార మెట్లు జరుపఁగలవు? నీ మహిమ లోకము వారి కెట్లు తెలియును? నేను లేకున్న నీకు [illegible] లేవుగదా. నిన్నర్చించు బ్రహ్మాదులు నన్ను నర్చించుచున్నారు. వారి యభిమతముల నేను నొసఁగుచున్నాను గదా. అంతియకాదు. లోకులందఱు ముందు నాపేరు (లక్ష్మీనారాయణులని) చెప్పుచున్నారు. విష్ణుభక్తులు (అ+జ్ఞ) ముందు నన్నర్చించి యావల నిన్నర్చించుచున్నారు, అని [illegible] చెప్పుచున్నది.

గుణప్రకృతి=నీ గుణముల ననువర్తించు స్వభావము గలదాన నగుటచే నీ యిష్టము చొప్పున నడచుకొనుదాననే గాని స్వతంత్రించి పోవుదానను గాను. అజ్ఞగృహీతపాద=నీ విచ్చు మోక్షసుఖ మట్టిదో యెఱుఁగని మూఢులు ధనములని సుఖముఁ గోరి నన్నుఁ బ్రార్థించుచున్నారు. తెలిసినవారును నేను స్వతంత్రనని యుపాసింపరు. నీకుఁ బరతంత్రనని యెఱిఁగి పురుషకారమునకై యుపాసింతురు. అరవిందలోచన=నీ నేత్రసౌందర్య మనుభవించుటయందే నా మనస్సు కాలమంతయు వినియోగింపఁబడుచున్నది. కావునఁ దక్కిన దేహసౌందర్య మన్నఁ డనుభవింతును అట్టి సుందరుఁడవు నీ వెక్కడ? నే నెక్కడ? కావున గుణములందు రూపమునందు నీకు నేను సమానురాలను గాననుట సత్యము.

స్వామీ! నిమిత్తమాత్రము. కుత్సితేంద్రియ గుణయుక్తులైన జీవులు నిత్యము నీయందుఁ బ్రీతివహింప రనుటయు సత్యము.*

రాజ సింహాసనములకుఁ దూరముగా నుంటివి. అదియు సత్యమే. నరకహేతువని నీ పాదసేవకులే త్యజించినదానిని నీ వేల కోరెదవు?

అస్పష్టమార్గుఁడవని యంటివి. సత్యము. భవచ్చరణారవింద మకరందబిందు పానలోలుపులైన మునిసంఘములకే నీమార్గం బిట్టి దని తెలియరాకుండఁగా విషయాసక్తులైన నరపశువు లెట్లు నీ మార్గ మూహింప సాధ్యపడు. నిన్ననుసరించి చరించువారి చేష్టితమే లోకచేష్టితమున కతీతమైయుండ సర్వేశ్వరుండవైన నీచేష్టిత మలౌకిక మగుట యేమి చిత్రము?

నీవు పొందఁదగిన దేదియు లేకుండుటచే నిష్కించనుఁడవగుట సత్యమే కాని దరిద్రుఁడవు కావు. బ్రహ్మాది సమభ్యర్చిత పాదపద్ముఁడవు శ్రీపద్మేశుఁడు దరిద్రుఁ డెట్లగు? పూజార్హులైన నారదాది లకించనులు, వారికి నీవు ప్రియతముఁడనగుట సత్యము. ఇంద్రియ తర్పణపరాయణు లైనవా రభిమానముచే వివేకశూన్యులై కాలరూపంబున వారి యాయువును నీవు హరించుచుండుట కలుఁగదా. సమస్తపురుషార్థ స్వరూ

* ఉరుక్రమా = పాదవిన్యాసముచేతనే మూఁడులోకములను నాక్రమించికొను వాఁడా! నీవా యీ క్షత్రియాధములకు భయపడుదువు? వారు రాజులు (సేనాగుణ ములచే రాజిల్లువారు) గావున దుష్టునిఁ జూచినదూరముగ నుండుమన్నట్లు నీవు వారితోఁ గలియక దూరముగ దుర్గమంబైన జలదుర్గంబున నుందువు. అంతియ కాదు. నీవు సముద్రమునం దుండుట నిలువ నీడలేక కాదు. నానిమిత్తముగ నాయందలి ప్రేమచే నా తండ్రియగు క్షీరసముద్రమునందు వసింతువు. ఇంతయు నీవు నారాయణుఁడవు గదా (జలములం దుండువాఁడు). ఆత్మస్వరూపా = ఇంతయు నీ వగాధసముద్రమున గూఢముగ నున్నాఁడ వన నేమి? అంతర్యామివై యన్నిభూతములందును గూఢముగఁ దెలియరాక యున్నాఁడవనికదా. జీవుఁడు నిద్రాస్వప్నాదిగుణాభయము చేతనో యన నిద్రాప్రలయములయందు నానందమయ కోశమున నుండునట్లు నీవును స్వరూపానం దార్థముందువు. క్షీరాబ్ధి శ్వేతద్వీప ద్వారకాదులందుండు భక్తులు ముక్తులు నిన్ను సేవింప ననుకూలపడుటకై కదా యందుండు వసింతువు. సజ్జనులనిర్మలహృదయమే క్షీరాబ్ధి.

పుండవు. ఫలసుకాముండవు. ఆత్మారాముండవు. అట్టి నీ దాస్యంబుగోరి తక్కిన వన్నియు వదలునట్టి మునులకును నీకును దారతమ్యముండుట యుచితమే. అట్లుగాకున్న నీవ్యసనక భావంబెట్లు కలుగు? రతివలన సుఖదుఃఖములు లాలించువారియందుం దారతమ్య ముచితముకాదు. అట్టివారునీకుం దగరుగాని నీ పాదసేవ చేయంగోరు దాసికనగు నాకును స్వామివగు నీకును తారతమ్యముండుట సముచితమే. భిక్షుశ్లాఘ్యుండ నంటిని. ప్రపంచసంబంధ మంతయు వదలి సర్వభూత సుహృత్తులయిన సన్న్యాసులు నిన్ను శ్లాఘించుట చేత నీ మాన్యుండవు నాత్మప్రదుండనగు నిన్ను వరించితి. నీవు కనుబొమలార్చినంతన కాలవేగంబున బ్రహ్మేంద్రులును శుభరహితులగుదు రనం దక్కినవారిం గుఱించి చెప్పనేల? శార్ఙ్గధనుష్టంకార మాత్రమున రాజులనెల్లం బాఱంగోలి పసువులం బాఱంగోలి తన భాగము హరించు సింహము వలె నన్ను హరించితివి అట్టి నీవు వారికి భయపడి సముద్రమున దాంగితి వనుట సరిగాదు. నీ దాస్యలాభంబుం గోరి రాజ్యంబు వదలి వనములం బ్రవేశించిన యంగుండు పృథువు భరతుండు యయాతిలోనగు రాజశేఖరులు నిన్నుపాసించి యుపాసన దశయందును ద్వదనుభవాత్మకసుఖ మనుభవించిరి. కాని యేమి చెడిరి? సజ్జన వినుతంబును మోక్షప్రదంబును శ్రీ సమాశ్రయంబును నగు నీ పాదారవిందంబులనడు పద్మంబుల పరిమళంబు మూర్కొనిన యేస్త్రీ వివేకముకలదేని కల్యాణగుణ నిలయంబగు నిన్ను విడిచి జనన మరణ బాధితుండును బహుభయ పీడితుండును నగు వేఱొకని వరింపందలంచు. కావున జగన్నాయకా! నైహికాముష్మిక పూర్ణ కామంబులొసగూర్చునిన్ను నాకు వరణీయుండవని వరించితి. సంసార మార్గంబున భవదనురూప రూపంబు లెత్తుచుండు నాకు సంసారావసానంబగు భవదీయ చరణంబులె సర్వదా శరణమగునట్లొనర్పుము. అని విన్నవించి క్షత్రియోత్తము వరింపుమనిన మాటం దలంచి కోపరక్త లోచనయై యేనంట యాక్షత్రియాధముల వరింప వలయునంట యని వారిని దూషించుచు మెటికలువిఱిచి యిట్లనియె.

అచ్యుతా! భవదీయ చరిత్రంబు లోకంబునను పారమేష్ఠి సభల యందు కర్ణగోచరంబుగాని స్త్రీకి నాఁపుపెత్తనము ముఖ్యముగాఁగల యింట్లయందు * గాడిదలవలె నెద్దులవలెఁ గుక్కలవలెఁ బిల్లులవలె భృత్యులవలెఁ జరించు పురుషులు నీ చెప్పిన తీరున పతు లగుదురు గాక. చర్మము మీసము వెండ్రుకలు గోళ్లు పీనిచేతఁ గప్పఁబడి లోపల నెముకలు మాంసము నెత్తురు పురుగులు మలము కఫవాత పిత్తములు గల నడముగపీనుఁగును నీ పాదారవింద మకరందమునెఱుంగని మూర్ఖ నని మూఢురాలు తన కాంతుఁడని సేవించునుగాక * అంబుజాక్షా!

* గాడిదలు = కేవలము బరువును మోయునవి. ఎగసి కాలం దన్నినను నాఁడు దాని వెంటఁబోవునవి. ఎద్దులు = ఎప్పుడు పాటుపడి యితరులకు మంచి యాహారము కల్పించియిచ్చి తాము వారికిఁ బనికిరాని పదార్థములు (గడ్డి) మేయఁ దిని యుండునవి. కుక్కలు = అవమానించి వేయఁగాఁ దినునవి. వాకిటఁ గావలిపడి యుండునవి. పిల్లులు = అతివినయముతోఁ భయముతోఁ దొంగలించుచుతిని దిరుగునవి. కాలిదెబ్బలు తినియు సిగ్గులేక మఱిమఱి లోపలికి వచ్చునవి. భృత్యులు = ఎప్పుడేమి యాజ్ఞాపింతురో యని చేతులు కట్టుకొని నిలఁబడియుండువారు. ఇట్టిగుణములుగల మగవారు భగవచ్చింతనములేని నిర్భాగ్యురాండ్రకుఁ బతులగుదురుగాక. పారమేష్ఠి సభలందు = బ్రహ్మకు శివునకుఁగూడ వినయోగ్యమైన నీచరిత్రము.

* నీకు సమానుఁడైనవాని వరింపుమనిన కృష్ణవాక్యమునకిది ప్రత్యుత్తరము. నేను సచ్చిదానంద స్వరూపను గావున సచ్చిదానంద స్వరూపుఁడవగు నిన్ను నాకుఁ దగినవాఁడవని వరించితిని. తక్కినవా రెట్లు నాకు సమానులగుదురు? ఎవరికి నీ పాదారవింద భజనాదులను ద్వయనుభవము లేక చర్మములోనైన వానిచేఁ గప్పఁబడిన యెముకలు మాంసము లోనైనవిగలదేహము గలవగునో యట్టిదానికి నట్టిపురుషులే మగలగుదురుగాక. నీ యనుభవ మతిశయించిన పిమ్మటఁ దమ దేహములందే జుగుప్స జనించుచుండఁగా నితరములందు జనించు టేమివింత. ఒకసారి నిన్నుఁ దలఁచువారు దాని యనుభవసుఖ మెఱిఁగి పలుమారు నిన్నే సేవింతురు. అట్టివారుకూడ నీ కనుకూలురుగానుండు ప్రాకృత జనులతోనే కలసిమెలసి యుండరన నిఁక నాయట్టి వారునీకు విరోధులుగా నుండువారిని గోరుటన నెట్టిదని భావము.

రుక్మిణీదేవికివలె స్త్రీలకందఱకు భగవంతుఁడే మగఁడగునా? ఆయన తప్ప దక్కిన పురుషులెల్ల నడపీనుఁగులే కదా యని స్త్రీలు వివాహములు మానుకొనవలయునా యని సందేహము కలుఁగవచ్చును. స్త్రీ నాలి పురుషుఁడు గాని భగవత్సేవ

నీ వుదాసీనుఁడ[illegible] చెప్పు[illegible]ంటివి. ఆత్మా [illegible] నాయందు నతి
శయితదృష్టి లేని[illegible] నీ [illegible]ములగునా నాకు నను
రాగము నిలుపనున్న * [illegible] నీవు రజోగుణమును విశే
షముగఁ [illegible] చెదవుగదా. అదిగో నాయందలి
పరమకృప[illegible]. † స్త్రీ[illegible] కనురూపపతుల నరింతు రనుట

చేసినఁగాని ముక్తిలేదు. [illegible] స్త్రీలకుఁగల సౌభాగ్యము పురుషులకు లేదు
నిశ్చయము. భగవత్ప్రీతి[illegible] భగవంతుఁడే తనకుఁ బతిగా లభించెనని
విశ్వసించి [illegible] భగవంతునకుఁ జేయు సకలవిధోపచారములు పతికి
చేయుచుండినందున గాని పతియను [illegible]త్రుఁడని తలంపరాదు. నీళ్లుపోసినను
భోజనము పెట్టినను [illegible] సాక్షాద్భగవంతునకే యిచ్చుచున్నట్లు
జేయుచున్నాననని స్త్రీ [illegible] సాధ్యమగును. సమస్తోత్కృష్టమైన
భక్తిమార్గములలో [illegible]. ఏపదార్థమును, నేదేవతను
బూజించినను [illegible] ఫలమిచ్చువాఁడను నేనే యని భగవంతుఁడు
చెప్పెను. కావున [illegible] ప్రధానముగాని గురుకటుంబము పదార్థము గాదు.
“యాదృశీ భావనా [illegible]” యని కలదుగదా. శిలలను భగ
వంతుఁడని పూజించినవారికి భగవంతుఁడు వారి కోర్కెల నిచ్చుచుండఁ జేతనత్వము
లను భగవంతుఁడని [illegible] సేవించు వారికేల భగవంతుఁడు ప్రసన్నుఁడు గాఁడు?
స్త్రీ తాను స్త్రీనని తలంచి భగవంతునకు స్నానపాన సేవా [illegible]ముల సంతోష
పఱుచుచున్నానని విశ్వసించుట సుకరము. పురుషుఁడు తాను స్త్రీనని తలంచుట
దుష్కరము. [illegible] తమ పతులను వదిలి కృష్ణునివెంటఁ
బోయిరను [illegible]. [illegible] వర్ణింపఁబడును.

* ఆత్మారాముఁడవగుటను నాయం దతిశయించిన దృష్టి లేనివాఁడ వగుదువు
గాక. నీయందు నాకుఁగల యనురాగము దొలఁగనీయను. ఉన్నదున్నట్లుగ లుంచుము.
అదియే నాకు లాభము. [illegible] నిన్నేదియుఁ గోరుదానఁ గాను.

† రజోగుణము ప్రకృతిసంబంధము. 1. లక్ష్మి ప్రేమస్వరూప శక్తియనను దన
పరికరములలోఁ జేరని (మాయని [illegible] మాయా జగన్మోహిని) ప్రకృతికిఁ దనకు నభేదము
చెప్పుచున్నది. జగత్సృష్టియందైనను నన్ను నీవు గ్రహింతువుకదా. ఆమాత్రము
చాలునని భావము. 2. అతిశయితదృష్టి లేనివాఁడవు = నేను నీ స్వరూపశక్తిని గావున
నీ వభిన్నదృష్టిచే యగుదువు. రజోగుణము = రాగగుణము. జగత్సృష్టి [illegible] నా
యనుమానసార్థము నావంకఁ జూచెదవుగదా. అదియే యత్యంత ప్రేమగా నెంచెదను.

యసత్యముకాదు. కాశీరాజపుత్రి యంబ సాల్వుని వరించెఁగదా. అట్టులే కొందఱు కన్యలకుఁ గొందఱియందు ననురాగము కలుగును. వివాహితయు మనస్సునం దైనఁ గ్రొత్తక్రొత్త పురుషులఁ గామించుచుండు. బుద్ధిమంతుఁ డిట్టి యంకుటాలిని భరింపరాదు. భరించెనేని యుభయలోక భ్రష్టుఁడగును. అని దీనస్వరయై సవినయంబుగ విన్నవించిన యాయన్నుల మిన్ననుగని వెన్నుండు మన్ననమెయి నిట్లనియె.

సాధ్వీ! నీ పలుకులువినఁగోరి నగవులకై ముఱువులవంటి పలుకులు పలికితి. కలికీ! యలుగకుము. నా వాక్యంబులకుఁ దాత్పర్యంబుగ నీవు ప్రతిభాషించినదంతయు సత్యంబు. మదభిప్రాయానుసారంబు. కామినీ తిలకమా! కామరహితవై నీవు కామించిన మత్పదానురాగంబు కల్యాణీ! యేకాంతభక్తివగు నీయందు సర్వదా యున్నదియే. అనఘా! నా బోటుమాటల నీవు వలించినను నీబుద్ధి నాయందుండి తొలఁగినది కాదు. దీనివలన నీ పాతివ్రత్యంబు స్పష్టంబయ్యె. కొందఱు నా భక్తులమని పేరుపెట్టుకొని మోక్ష ప్రదాతనగు నన్ను మోక్షంబుఁగోరక నామాయచే మోహితులై తపోవ్రత చర్యల దాంపత్యసుఖంబుఁ గోరుదురు. ముక్తిప్రదాతనగు నన్నుఁ తపోవ్రత చర్యల భజించి నా యనుగ్రహంబు వడసియు మందభాగ్యులు కొందఱు నన్నుఁ గోరిక సంపదలకుఁ బతినైన నన్ను నరకమునందును లభించు క్షణభంగురంబులైన తదితర కామంబుల విషయ సుఖంబుల సంపదలఁ గోరుదురుగాని దంపతి సంగమంబు నరకప్రాయం బని యెఱుంగరు. గృహేశ్వరీ! నీవు నా యందు మిక్కిలి నిక్కపుఁ జొక్కపు మక్కువ యుంచితివి. సంసారబంధంబూడఁ దన్నుఁ జాలునిట్టిభక్తి దుర్జనులకు నెంతయు దుస్సాధంబు. ఇఁక దురభిప్రాయంబు గలిగి యింద్రియ తర్పణ పరాయణులై వంచనపరలైన స్త్రీలకు నిది యంతకంటె సుదుష్కరంబని చెప్పవలయునా! నీ యట్టి ప్రేమవతియగు నిల్లాలు గృహంబులఁ గానరాదు. వివాహకాలంబున రాజలోకంబు నెల్లఁ దృణీకరించి బ్రాహ్మణుచే నాకు రహస్య

వార్తం బంపితివి. సుకేశియు వివాహసమయంబున నీ యన్నకు విహార కరణంబు గావించిన నాఁడును దుర్యోధన సభయందు నీ యన్నను వధించిన నాఁడును మద్వియోగఖిన్నుఁడు దుఃఖమెల్ల నణఁచుకొని యొక్క మాటయైన ననిన దానను కాను. ఈ కారణంబుననే మేము నీచే జితులమైతిమి. రాజకుమారీ! నీవు నన్నుఁ బ్రసాదింపవేని నూఱు జన్మంబులం దైనను దర్పముచేఁ గృశించి ప్రాణంబులు విడుతునని నీవు చెప్పి పంపిన సందేశవాక్యంబునకు నేను రాక తడయునెడ నింక నీ జీవమేటికి? వినుమనని సిద్ధపడి యుండుటయుఁ దలఁచి దానికి సమమైన ప్రతికార్యముఁ జేయలేమిని నీయెడల మిగుల ప్రార్థించుచున్నారము. అని యిట్లు నరలోకంబు విడంబించి సురతసల్లాపంబు గావించి యామిని యంతయు భోగలీలల రమించె.

—♦ కృష్ణుండు ధర్మరాజును బలియొద్దకుఁ గొనిపోవుట. ♦—

ధర్మరాజు రాజ్యమేలు సమయంబునఁ బ్రతిదినము పదివేవురు బ్రాహ్మణులకు వెండి పళ్ళెరములలో భోజనము పెట్టుచుండెను. ఇట్లు కొంతకాలము చేయఁగా నాయన మనస్సులో మనమింత యన్నదానము చేయుచున్నారముగదా యను గర్వము కొంచెము పొడమెను. ఆయన మేలుకోరు కృష్ణుఁడు శ్రేయోవినాశకరంబగు గర్వం బాయన మనస్సున నావేశించుట యెఱిఁగి దానిని రూపుమాప సమయము వేచియుండెను. ఒకనాఁడు భ్రాతలు మంత్రులు సమాత్యులు మహర్షులు లోనగు వారిచే నిండిన సభయందుఁ బూర్వరాజుల వృత్తాంతము లుపన్యసింపఁబడునెడఁ గొందఱు మహర్షులు బలిచక్రవర్తిని బహువిధములఁ బ్రశంసించుచు

శా. అర్థుల్ నేఁడరు, దాతలుం జెడరు, సర్వారంభముల్ పండు, బ్ర
త్యర్థుల్ లేరు, మహోత్సవంబులను దేవాగారముల్ పొల్చుఁ, బూ
ర్ణార్థుల్ విప్రులు, వర్షముల్ గురియుఁ గాలార్హంబులై, ధాత్రికిన్
సార్థంబయ్యె వసుంధరాత్వ మసురేంద్రాధీశు రాజ్యంబునన్.

భాగవతము.

అని వచించి యిట్టి మహానుభావుఁడు భగవత్కృపాకటాక్ష విశేషంబున నిప్పటికి జీవించి యున్నవాఁడుకదా యనిరి. ఆ పలుకు విని ధర్మరాజట్టి మహాత్ము భక్తాగ్రేసరు నెట్లు దర్శింప నగునోయని యాలోచింపఁ గృష్ణుఁ డిట్లనియె.

ధర్మనందనా! నీ వాపరమపుణ్యాత్ము దర్శింప నభిలషించెద వేని నేను దోడుకొనిపోయెద రమ్మనిన నాయుధిష్ఠిరుఁడు సంతోషించి యంగీకరించె. అనఁ గృష్ణుం డొకనాఁడు తన యోగబలంబున ధర్మరాజుం దోడుకొని రసాతలంబున కేగి తమరాక విష్ణునిం ద్వారపాలకులకుఁ దెలుప వారేగి కృష్ణ యుధిష్ఠిరులు వచ్చి వాకిట నున్నవారని బలికి నెఱింగించిరి. ఏల లోపలికి వెంటనే రాఁగఁజేసితిరని వారల గదిమి బలిచక్రవర్తి వేగమరుదెంచి యర్ఘ్యపాద్యాదులొసంగి యుచితరీతి నతిథి వరుల సకల విధముల సత్కరించి లోనికిఁ దెచ్చి యుచితాసనాసీనులఁ గావించె. వారును సుఖోపవిష్టులైరి. అంతఁ గృష్ణుండు బలిరాజేంద్రుం జూచి యిట్లనియె.

మహాభాగా! యీ ధర్మనందనుఁడు నా మేనత్తకుమారుండు. పాండవాగ్రేసరుండు. మహాధర్మాత్ముఁడు. దానకళానిధానంబు. ఈయనకు సముఁడు భూతలంబున లేఁడు. మహాదాతవగు నీ ప్రఖ్యాతి విని నీదర్శనంబు సేయఁగోరి యరుదెంచె. ఈ పవిత్రచరిత్రుండు ప్రతిదినము పదివేల బ్రాహ్మణులకు వెండిపళ్ళెరంబుల నన్నదాన మొనర్చుననిన బలి యిట్లనియె. అహా! భగవంతుఁడా! యీయన ప్రతిదినము క్రొత్తగఁ బదివేల వెండిపళ్లెరములఁ జేయించుచున్నాఁడుగా! యనిన శ్రీకృష్ణుం డిట్లనియె,

దానవేంద్రా! క్రొత్తగ దినదినము పళ్ళెరములఁ జేయించుట లేదు. అవి ప్రాతవే. ఒకసారిగఁ జేయించి యుంచుకొని వానినే ప్రతిదిన ముపయోగించుచుండును. అనిన బలిచక్రవర్తి హారిహారి యన్ని చెవులుమూసికొని జొటజొట కన్నీరుగార్చెను. సకలభూత

భావజ్ఞుండవు నీవని యడుగకపోయెనుగాని ధర్మరాజు నిర్విణ్ణుండయ్యెను. అంత రుక్మిణీకాంతుండు నిజసఖ్యుండగు కౌంతేయుంగని యిట్లనియెను.

దానకళాకోవిద! నేఁ డేమిటి కన్నీరు గార్చెదవు. ఈయన దాన వైభవము నీకును సహస్రాంశమనంగలై యానందబాష్పము లురలం జేసెనా యనినఁ బలికిన కౌంతేయుం డిట్లనియె.

ఈకాలమున భూలోకమున నిక్కష్టస్థితియు రాజుల లోభగుణము దలచి కన్నీరు గార్చితిని. నేఁడున దాతయందు ప్రతిదినము బ్రాహ్మణులకు నెంగిలి బోనులతో భోజనము పెట్టుచున్నాఁడుగా! వస్త్రము పాన పాత్రము భోజనపాత్రమె యొకఁ డుపయోగించిన దానిని వేరొకఁడుప యోగింపరాదను నియమము భూలోకమునుండి తొలఁగిపోయినదా? అది యెట్లయిన నగుఁగాక నిత్యము పదివేవురు బ్రాహ్మణులు రాజపిండము నకై కాచుకొని పడియుండవలసినంత దుర్దశకు వచ్చినారా? తమకు నింటఁ దినుటకుఁ జాలినంతయుండినచో నొకఁడేల రాచకూటికై కాచుకొని పడియుండును? యిందఱు బ్రాహ్మణులు దారిద్ర్యదశ ననుభవించుచున్నారుగదా యని వగచెదను. కూటికిఁ బరాధీనుఁడగు బ్రాహ్మణుఁడు తన వర్ణాశ్రమధర్మము లెట్లు సకాలమున సవిధిగ నిర్వహించుకొనఁగలఁడు? తనకుఁ దినఁ బిండము లేనివాఁ డతిథుల నభ్యాగతుల నేమి యాదరించు? నీ బావధర్మరాజు పాండురాజుకొడుకే యిట్లయినచో నిఁక నితర రాజులు రాజులే కదా. నేను భూలోకమున నున్నకాలమునఁ బ్రతిదినము పదుగురు బ్రాహ్మణులయిన దొరకుట దుర్లభము. వారును మార్గమునడచువారై యాసమయమునకు మా యింటివాకిటిమీఁదుగఁ బోవువారు నాచేఁ బ్రార్థితులై యతి కష్టముమీఁద నా యింటికి వచ్చుచుండిరి. దానము లిచ్చిన రాజ ద్రవ్యము మాకేటికని నిరాకరించుచుండిరి. అందఱు ధనధాన్యములు గొడ్డుగోదలు కలవారై యుండిరి. కావున వారందఱొకరికి నిచ్చు చుండిరిగాని పుచ్చుకొనకుండిరి. నిర్విచారముగ స్వధర్మమున వర్తించు చుండిరి. ఇప్పు డాకాలమంతయు మారిపోయెఁగదా. బ్రాహ్మణులు దరిద్రులై రాచపిండము నాశించి బ్రదుకువారైరిగదా యని శోకిం

చిరి. అనిన నవ్వదాన్యసత్తము వాక్యంబులు విని కౌంతేయాగ్రజుండు సిగ్గునఁ దలవంచుకొనియె. శ్రీకృష్ణుండు నేవో కొంత ముచ్చటలాడి సెలవుతీసికొనెదమని చెప్పి ధర్మనందనుతోడ మరల స్వస్థానంబున కరుదెంచె.

—♦ అనిరుద్ధవివాహము. రుక్మివధ. ♦—

రుక్మిణీసోదరుండైన రుక్మికి రుక్మవతియను కన్యాలలామంబు గలదు. రుక్మి కృష్ణునెడ బద్ధవైరుండయ్యుఁ జెలియలియందలి ప్రీతిచేఁ దనకూఁతు నామె కుమారుఁడును మూర్తిగొన్నమారుఁడైన ప్రద్యుమ్నున కీయ నిశ్చయించి స్వయంవరంబుఁ బ్రకటించె. ఆ స్వయంవరంబున రుక్మవతి ప్రద్యుమ్ను వరించె. అది చూపోపక యసూయాపరులైన రాజవరులు దన్నుఁ దాఁకుటయుఁ బ్రద్యుమ్నుండు వారి నెల్లరఁ బరాజితులఁగావించి నూతన వధువుతోడ ద్వారక కరుదెంచె. రుక్మవతీప్రద్యుమ్నుల సుతుం డనిరుద్ధుండు.

తన యన్నకు భర్తకుఁగల తీరని వైరమునకుఁ దెగుదలగావింపఁ గోరి రుక్మిణీదేవి తనమనుమఁడగు ననిరుద్ధునకు రుక్మి మనుమరాలగు రోచన యను కన్నియనిచ్చి వివాహంబుగావింపఁ గోరెను. విరోధులతోడి బాంధవం బశాస్త్రీయం బధర్మంబని యెఱింగియు సోదరప్రీతికై రుక్మి రోచనను ననిరుద్ధునకు వివాహంబుగావింప నిశ్చయించె. బలరాముఁడును రుక్మిణీకృష్ణప్రద్యుమ్నాదులును భోజకటకంబునకుఁ బోయిరి. యథావిధి వివాహంబు ప్రవర్తిల్లుచుండె. ఆసమయంబునఁ గళింగరాజు రుక్మితో నిట్లనియె. భోజరాజేంద్రా! యాదవులు నీకుఁ బగవారుగదా. బలరాముండు ద్యూతక్రీడయందు నభిలాష గలఁడుగాని నేర్పరిగాఁడు. నీవో యక్షక్రీడయందు మహాసమర్థుఁడవు. విన్నాణంబున నిన్ను మించినవారు లేరు. కావున జూదంబున బలరాము నోడించి యవమానింపుమని దుర్యోధనునకు శకునిఁబోలె నుపదేశించుటయు నసమర్థుండు పరబుద్ధి వినాశకరమగుట యాలోచింపక జూదము కారణంబుగనైన కౌరవమారణంబు మఱచి గర్వాతి

శేకంబున సంఘటిల్లె. బలరాముఁడు జూదంబునకుఁ బిలిచె. ఇట్లు రుక్మి బల
రాములు నక్షత్రమాడఁ దొడఁగిరి. మొదటి నూఱు బలరాముఁడు దానొడ్డిన
యొడ్డులన్నియు నోడె. అది విని కళింగుఁడు దంతములు వెడలఁబెట్టి
పకపక నవ్వె. తరువాత రుక్మి లక్షనిష్కంబులు పందెముఁ జూటయు
దానిని బలరాముఁడు గెలిచె. ధర్మవిధంబున బలరాముండు గెలిచి
నను రుక్మి తానే గెలిచినట్లు వంచకుఁడై వాదించె. సహజారుణ
లోచనుఁడగు బలరాముండు కోపంబున ద్విగుణీకృతరక్తాక్షుండై
పదివేలొడ్డి గెలిచె. వంచకుండైన రుక్మి యా పందెమును దానే గెలి
చితిననియు వలఁదునేఁ సభికుల నడుగుమనియు వాదించె. కళిం
గాదులు రుక్మిపక్షము వచించిరి. అప్పు డాకాశవాణి ధర్మమార్గంబున
బలరాముండే గెలిచెనని యెల్లరు విన ఘోషించె. దానిని నద్దసేయఁక
యా జూదరి రుక్మి బలరామునితో నిట్లనియె.

ఓరి గోపాలకా! యడవులలోఁ బసుల మేపుటయందు
విఖ్యాతులగు మీకు నక్షక్రీడయందు దక్షత యెట్లుగలుగు? చెట్లకు
తాలఁబువ్వ వలఁతులగు మీరు శరసంధానకళాకోవిదు లెట్లగుదురు?
జూదంబున నన్ను గెలుచునంతటి మానిసివా నీవు? అని విడ్డూరించి
పూర్వవైరస్మృతిఁ బలికిన హలధరుండును క్రోధంబున విజృంభించి
యందున్న పరిఘంబుగొని రుక్మితల పగుల మొత్తి వెలిచి పరువిడు
కళింగుని మున్ను పండ్లిగిలించి నవ్విన కారణంబున దంతంబులూరాల
మొత్తె. తక్కినవారు భీతిల్లి పరువిడిరి. ఇది విని కృష్ణుండేమి
చెప్పిన రుక్మిణీబలరాముల కెవ్వరి కేమి మనస్సునొచ్చునోయని యూర
కుండెను. అవల నందఱుఁ బెండ్లికూతుం దోడుకొని ద్వారక కరు
దెంచిరి. ఉభయపక్ష స్నేహము బలపఱుప నెంచిన రుక్మిణీదేవి తలంపు
దైవవైపరీత్యంబున రుక్మిగర్వకారణంబున విపరీతంబుగఁ బరిణమించె.

శిష్టజనానుగ్రహ దుష్టజననిగ్రహ భూభారావతరణార్థంబు
భూమిపై లీలామానుషవేషంబున నవతరించిన విరించిజనకుండు
కృత్యంబును గృతంబును గర్తవ్యశేషంబును నాలోచించి యిట్లు తల
పోసె. మద్దర్శనస్పర్శన సంభాషణాదులఁ గోరిన మద్భక్తులకు భక్త

రాంద్రకు వారివారి యిష్టంబుచొప్పునఁ గామంబు నిచ్చితి, ధర్మదూషకులై భూమికిభారంబుగనున్న ప్రతికూలుర నెల్ల రామసమేతుండనై పొలియించితి. దుర్యోధన ప్రముఖ కౌరవాగ్రణి రాజుల నిశ్శేషంబుచేసి శీఘ్రఫలకారియగు కలహంబు రాజులందు జనింపఁజేసి యన్యోన్యహతులఁ గావించితి. కార్యశేషం బించుకగలదు. ఈ యాదవులు మదాశ్రితులై వదాన్యులై బ్రహ్మణ్యులై సత్యవ్రతోపసేవ్యులై యైశ్వర్య బలపరాక్రమంబుల నసాధ్యులగుట మీఁదెట్టివారికి నజయ్యులు. వీరు ప్రమత్తులు, నాకుఁగోపంబున వీరు చిత్తవృత్తు లెట్లుండునో యసంఖ్యాకులైన వీరి పుత్రపౌత్రప్రపౌత్రు లెట్టివారగుదురో వీరధర్మనిరతులై వర్తించెదరేని పొంగిన సముద్రముంబోలె వీరి నెవ్వ రాఁపఁగలరు ? కావున వెదురునఁబుట్టిన యగ్నివలె వీరలో వీరికి నంతఃకలహంబు కల్పించి పూనినకార్యంబు నిశ్శేషంబు గావించి నిజధామంబున కేగెదనని యాలోచించె. *

—♦ మునులు యాదవుల శపించుట ♦—

పుణ్యదినంబులు మంగళోత్సవంబులు యజ్ఞసకలిమలాపహంబులు నగు కార్యంబులొనర్చి యదుసదనవాసుండైన శ్రీనివాసుండు కాలాత్మకుండు సత్యసంకల్పుండు నీశ్వరుండునగు హరిసంకల్ప ప్రేరితులై విశ్వామిత్రాసితకణ్వ దుర్వాసోభృగ్వంగిరసులును, కశ్యప వామదేవాత్రివసిష్ఠ నారదాదులును, ద్వారవతీసమీపమున నుండు పిండారకంబను తీర్థంబున కరుదెంచిరి.

ఆసమయంబునం దందుఁ గ్రీడాపరాయణులైన యదునందనులు జాంబవతీసుతుండైన సాంబునకు స్త్రీవేషంబు వేసి వారికడకుఁ దోడ్కొనిచని యవినీతులై వినీతులంబోలె నిట్లనిరి.

బ్రాహ్మణులారా ! నమస్కారంబులు చూలాలగునీసిగ్గరికత్తె తానై మిమ్మడుగ లగ్గించుచున్నది. సత్యదర్శనులారా ! పుత్రకామ

* చూ. నూతలీల ద్వితీయముళుకము - 472 పేజి. దీనివలన భారతయుద్ధానంతరమే మునులు యాదవుల శపించిరని తెలియనగు.

మైన యీ కామిని కే పుత్రుని జనియించెడినో యెఱింగింపుఁ డనినఁ దమ్ము వంచింపఁబూనిన యీ క్రియలఁగని కోపించి మూఢులారా! కులనాశనంబు గావించు ముసలంబు జనించునని శపించిరి. ఆ వాక్యంబులు విని వారెల్లను భయభ్రాంతులై చని సాంబు నుదరంబు పరికింప నంతలోనే యినుపరోఁకలి యొండు వెలువడియె. అది గని బ్రాహ్మణశాపంబు సరిదాఁకె. కులక్షయంబును దప్పదు. ఇదివిన్న లోకు లేమందురు? చేట్లు గొట్టి మీఁదఁ బోసికొన్నట్లయ్యెఁ గుడిచి కూర్చుండలేక బ్రాహ్మణుల నవమానించితిమని బ్రహ్మణ్యదేవుండైన శ్రీకృష్ణుఁ డేమనునో, మన గర్వంబు మనల నింతసేసె. వినాశకాలము గదా గర్వంబు. పాప మొక్కఁడుచేసిన ఫలము పెక్కు గనుభవింతురనుట సత్యంబయ్యె. మన కారణంబున యాదవ వంశమే నిర్మూలము కానున్నది. ఏమిచేయుదము? ఎవరితోఁ జెప్పుదము? ఏమని చెప్పుదము? దీనిని జెప్పక దాఁచుటెట్లు? అని మొగములు వెలవెలఁబోవ నా యినుపరోఁకలినిగొని సభకరిగి సకల యాదవ సన్నిధిని రాజగు నుగ్రసేనునకు సర్వము నెఱింగించిరి. అమోఘులైన విప్రశాపంబు విని ముసలంబుఁగని పురజనులెల్ల విస్మితులు భీతులునై తల్లడిల్లిరి. ఆహుకుండును దానిని జూర్ణంబుచేసి సముద్రంబున వైవుఁడని యాజ్ఞాపించె. వారును నట్లగావించిరి. ఆ చూర్ణంబెల్ల ముదుర్యంబు తుంగయై సముద్రతీరంబున మొలచి యుండె. బ్రాహ్మణవాక్య మహిమము బట్టిది. అందొక యినుపతునక నొక మత్స్యంబు మ్రింగ. జలధి వలలువైచిన జాలరుల కామత్స్యంబు చిక్కె. వారిలో నొక లుబ్ధకుండు దానిని దన బాణంబునకు ములికీఁగా సమర్చుకొనియుండె. భగవంతుఁ డీశ్వరుండు కృష్ణుం డిది యంతయు నెఱిఁగియుఁ గాలరూపియగుట బ్రాహ్మణ శాపంబు మరలింప శక్తుఁడయ్యు నట్లు గావింప నొల్లఁడయ్యె.

యోగాచార్య లీల.

—♦ బ్రహ్మాదులు శ్రీకృష్ణుని వైకుంఠమునకు విచ్చేయఁ బ్రార్థించుట ♦—

అంత నొక్కనాఁడు సనకాది పరివృతుండై బ్రహ్మయు, భూతగణ సమేతుండై శివుండును, బృందారక బృంద సంయుతుండై యింద్రుండును ద్వారకకు నరుదెంచి యేకాంతంబున నున్న శ్రీకృష్ణుం దర్శించి నానావిధముల నాయనను స్తుతించి రంత నంబురుహగర్భుండైన విధాత పక్షివాహనుం డిట్లనియె.

లోకాధ్యక్షా! పూర్వము భూభారనివృత్త్యర్థము భూమిపై నవతరింపుమని మేము ప్రార్థింప నాఁడు వేఁడికోలాదరించి యిట్లు మా విజ్ఞాపితంబు సాధించితివి. సత్యసంధులైన సజ్జనులందు ధర్మంబు నీచే స్థాపితంబయ్యె. సర్వలోక పావనంబైన నీ యశము దశదిశల వ్యాపించె. అనుత్తమంబైన రూపంబు ధరించి యదువంశంబున నవతరించి లోకశ్రేయస్సునకై నీ వొనర్చిన మహాకార్యము లెఱిఁగఁ గలియుగంబున సాధుజనులు వినియుఁ గీర్తించియు సంసారమునుండి తరింతురు. యదువంశంబున నీ వవతరించి నూటయిరువదియైదు సంవత్సరములు గడచె. ఇఁక నీ విందుండి నిర్వహింపఁదగు దేవకార్యము లేదు. యదుకులంబు విప్రశాపంబున నష్టప్రాయంబయ్యె. ఇఁక నీ చిత్తము వచ్చునేని నీ పరమధామంబు నాశ్రయించి వైకుంఠ కింకరులమైన మమ్మును లోకంబులను బాలింపుము. అని యిట్లు బ్రహ్మాదులు విన్నవింప మాయామనుజుండైన రామానుజుం డిట్లనియె.

పరమేష్ఠీ! మీరు విన్నవించినవిషయ మింతకు మున్నె నే నాలోచించితి. నే నవతరించిన భూభారహరణ కార్యంబు చక్కనయ్యె. ఈ యాదవకులంబు వీర్యశౌర్య శ్రీసముద్ధతంబు. దీని నిట్లు విడిచితినేని నవలీల వేలఁ గోల్గొనిన యకూపారంబు భూవలయంబుం బోలె నిది లోకం బాకులంబుగ మ్రింగఁగడంగును. శాపాయుధ * శాపంబు

* శాపాయుధులు = బ్రాహ్మణులు.

మూలంబున దీని నిర్మూలించి సముద్రము ముంచివేసెను. అది సాంతం బగుడు మీ లోకంబున నిలుచుచున్నది. ఇది వెన్నుని నాపతివ్వుటయుఁ జతు రాననాదులు సత్యలోకాదిలోకంబులకుఁ జనిరి.

అంత బగిస్మాత్రుని సుక్షత్రధారియగు హాటకాంబరుండు ద్వారవతియందు మహోత్పాతములుపుట్టి సముద్రమించుట విలకించి ప్రబుద్ధులయిన యాదవవృద్ధుల నెల్లఁ గలిగిన యుత్సాహించి మీ రెల్లరుఁ బ్రభాస తీర్థంబున కరుగుట లెస్స. అందుఁ గ్రుంకి కదా మృగాంకుండు దక్షశాపంబువలన విముక్తుండై కలాసంకలితుం డయ్యె. మనమందరము మునుఁగి దేవపితృ తర్పణంబులు గావించి షడ్రసోపేతంబులైన భోజనంబుల సద్భోజనంబుల భూసుర జనంబుల మనంబుల నలరింప నేర్తుదము. పుణ్యలోకనిదానంబు లయిన దానంబులఁ గావించి కిల్బిష నిర్ముక్తుల మగుదము. అని యాదేశించిన నందఱుఁ దత్ప్రయత్నంబుల నుండిరి.

ఉద్ధవుండు తన్ను వైకుంఠమునకుఁ గొనిపొమ్మని శ్రీకృష్ణుఁ బ్రార్థించుట.

భగవద్వాక్యంబులు విని విపరీత చిహ్నంబులఁ గని కృష్ణానువ్రతుండు భక్తశిరోమణియు నగు నుద్ధవుండు వివిక్త ప్రదేశంబున వాసుదేవుం జూసి చరణసరసిజంబుల వ్రాలి నమస్కరించి యిట్లనియె.

దేవా! నీ విధంబుఁజూడ నీ యాదవ కులంబును వ్యాపాదించి యీ లోకంబు నిరాలోకంబుఁ ద్యజించురీతిఁ దోఁచుచున్నది. సమర్థుండవయ్యు భూసుర శాపంబును మరలింపకున్న వాఁడవు. నాథా! క్షణార్థమైన నాకృష్ణలోకంబున * నుండఁజాల. మన్ననమెయి నన్ను నీతోడఁ గొనిపొమ్ము. శ్రవణామృతంబును బరమ మంగళంబు నగు నీ భూలోక లీలల నాలకించి నరులు విషయాసక్తి విడిచి నిన్నాశ్రయింతురు. శయ్యాసనాటన స్థానస్నానక్రియా భోజనాదులందు నాత్మ

* నాకృష్ణలోకము = కృష్ణుండు లేనిలోకము.

ప్రియుండవైన నిన్ను భక్తులమైన మేమెట్లు విడిచియుండఁగలవారము? నీవు భోగించి విడిచిన మాల్యాలంకార భోజనాదుల దాసులమైన మే మనుభవించి నీ మాయను నిజంబుగా దరింతుము. దానికై ప్రత్యేక ప్రయత్నం బనావశ్యకంబు. దిగంబరులు, కౌపీన మాత్ర ధారులు, నుపవాసవ్రత కర్శితులు, నూర్ధ్వరేతస్కులు, రాగద్వేష వియుక్తులు, పాపరహితులు, సన్న్యాసులు బ్రహ్మలోకంబునకుఁ జను దురుగాక. మేమో కర్మమార్గప్రమత్తులమై నరలోక విడంబనార్థంబు నీవు గావించిన కార్యములు, పలికిన పలుకులు, నడకలు, నవ్వులు, చూపులు స్మరించుచు స్మరింపఁజేయుచు ననాయాసంబుగా దమం బతిక్రమింతుము. అని విజ్ఞాపించిన నేకాంతికుడును ప్రియుడును భృత్యుడును నగు నుద్ధవుఁగని దేవకీనందనుం డిట్లనియె.

శ్రీకృష్ణుఁ డుద్ధవునకు జ్ఞానోపదేశంబు సేయుట

మహాభాగా! నీవు చెప్పినట్లు నేను జేయఁదలంచి యున్నాఁడను. బ్రహ్మరుద్రాదు లందఱు నన్ను వైకుంఠమునకుఁ బిలువవచ్చిరి. బ్రహ్మప్రార్థితుండనై స్వాంశమున నేల యవతరించితి నట్టి దేవకార్యములెల్లఁ దీరె. శాపనిర్దగ్ధంబైన యాదవకులంబు పరస్పర కలహంబుచే రూపుమాయఁగలదు. ఏడవ దినంబున సముద్రం బీ నగరంబును ముంచు. ఈ లోకమును నేను విడిచిన వెంటనే నష్టమంగళమయి కలిచే నిరాకృత మగు. నేను భూలోకమును విడిచిన పిమ్మట నీ విందుండఁ దగదు. కలియుగంబున జను లధర్మ రుచు లగుదురు. కావున నీవును సర్వవిషయ రాగత్యాగంబు గావించి స్వజనులని బంధువులని స్నేహంబు మాని నాయందుఁ జక్కఁగ మనస్సు నిలిపి సమదర్శనుండవై భూసంచారంబుఁ గావింపుము. మనస్సు వాక్కు నేత్రములు శ్రవణములు వీనిచే గ్రహింపఁబడునది యంతయు మాయామయంబనియు నశ్వరంబనియు గ్రహింపుము. సర్వాంతరాత్మయు సర్వశరీరకుండు నగు నాయందు మనస్సు నిలుపని పురుషునకు నానార్థభ్రమంబు సుఖదుఃఖ పుణ్యాపుణ్య కారణంబగు. అట్టి

వానికి నిది యుపాస్యకృత్యంబగు కర్మమనియు నిది నిషిద్ధకర్మమనియు నిట్టికర్మ మొనర్చిన సత్ఫలము గలుగుననియు భేదబుద్ధి జనించు. వివేకియగు బ్రహ్మవిదుండు సర్వంబు బ్రహ్మమయంబని పరికించు. అట్టి వానికి శాస్త్రోక్తములను నిషేధములేదు కావున వశ్యేంద్రియ సమూహుండవై నాయందు మనస్సు నావేశింపఁ జేసి యచిత్పరిణామాత్మకమైన దేవ మనుష్య శరీరజాతంబంతయు జీవునిచే ధార్యంబనియు నధీశ్వరుండనైన నేను జీవున కాధారంబనియు గ్రహింపుము. ఇట్లు సర్వదా భావించుచుండితేని భ్రమయుఁ దన్మూలంబైన సంసారంబు నశించు. పృథివి మొదలాత్మపర్యంతంబైన తత్త్వంబుల సాధర్మ్యవైధర్మ్యంబులను దెలిసిన దేహి యనయంబు వదలె సర్వభూతంబులందును సుహృద్భావము గలవాఁడై యుండు. ఆత్మానుభవ సంతుష్టుఁ డగు వానికి విఘ్నభయము లేదు. గుణదోషాతీతుఁ డర్భకుని వలె దోషబుద్ధిచే నిషేధంబులనుండి నివర్తింపఁడు. గుణబుద్ధిచే విహితకర్మ మాచరింపఁడు. ఇట్లు సర్వభూత సుహృదుఁడును శాంతుఁడును జ్ఞానవిజ్ఞాన నిశ్చయుండునునై ప్రపంచమంతయు మదాత్మకంబని చూచువాఁడు మరల సంసారదుఃఖముం గానఁడు. అని భగవంతుఁ డాదేశించినఁ దత్త్వజిజ్ఞాసువై యుద్ధవుండు నమస్కరించి యిట్లనియె.

యోగీశ్వరా! యోగవిన్యాసా! యోగాత్మా! యోగసంభవా! మాకుఁ బ్రాప్తికై నన్ను సర్వము త్యజింపుమని యుపదేశించితివిగాని విషయాసక్తులగు కామముపాలఁ బడినవారి కట్టిత్యాగము దుష్కరము. అందు భక్తిలేనివారికిఁ గేవలము దుస్సాధమని నా యభిప్రాయము. దేవా! నీచేఁ ద్యాగ ముపదేశింపఁబడిన నేను నీ మాయచే విరచితంబైన పుత్రకళత్ర సహితంబైన దేహంబునందు మూఢుఁడనై నేను నాది యను తలంపుంచినవాఁడను. ఇట్టి నీభృత్యునకు నీ యుపదేశము ప్రకారము నడచుకొనునట్లు సుఖముగ సాధ్యపడునోయది నీవే బోధింపుము. సత్యుండవును స్వదృక్కువైన నిన్ను తప్ప నాకీవిషయంబు బోధింపఁగలవాఁడు దేవతలయందైనఁ గానరాఁడు. బ్రహ్మాదులు నీ మాయచే మోహితులై శరీరధారులై

యనాత్మఁ బ్రతిపత్తిగలవారై యున్నవారు. భవదీయ పదాంబుజ గుణానుభవ రసికులగు భాగవతులతోడి సాంగత్యము లేనివారికి నుపదేశము వేళఁ గేవల యుక్తులచే నెంత వివరించినను మాయ నివర్తింపదు. కావున దంపతులై గృహములయందు వర్తించు గృహస్థులకుఁ దాపత్రయతప్తులకు మహావిషయవేగులకు సత్సాంగత్యము లభించునుగాని విషయలోలసులకు లభింపదు. కావున ననవద్యుండవు ననంతపారుండవు సర్వజ్ఞుండవు నీశ్వరుండవు నకుంఠవైకుంఠవాసుండవు నారాయణుండవు పరసఖుండవు నగు నిన్ను సంసార దుఃఖతప్తుండనై నిర్విణ్ణబుద్ధినగు నేను శరణు చొచ్చితిని. అనిన భగవంతుఁ డిట్లనియె.

ఉద్ధవా! త్యాగంబు పుష్కరంబంటివి. లోకమునందలి యా యా వస్తువుల నియతగుణముల వివరింపఁబాలిన నేర్పరులగు మనుష్యులు విషయవాసనములనుండి తమ్ముఁ దామే తరింపఁ జేసికొందురు. పురుషునకుఁ జక్కఁగా శిక్షింపఁబడిన యతని యాత్మయే ముఖ్య గురువు. మనుష్యజన్మమందుఁ బ్రత్యక్షానుమానములను ప్రమాణముల చేతను * శ్రుతిస్మృతులచేతను మోక్షంబు సాధింపనగు. మనుష్య జన్మమందే చిదచిదీశ్వర వివేకముగలిగి పరమాత్మోపాసనాత్మక యోగంబు సాధించు నిపుణులు జితేంద్రియులై సర్వజ్ఞత్వ సత్యసంకల్పత్వాది సర్వశక్తిపుష్కలితుండనైన నన్ను మిక్కిలి స్పష్టముగఁ దెలిసికొందురు. ఈ కారణముచే లోకమున నొకటి రెండు మూఁడు పాదములు, ననేక పాదములు, పాదహీనములు లోనగునవి పెక్కులున్నను నందు మనుష్యశరీరమే నాకుఁ బ్రియమైనది. అప్రమత్తులగు వారహంకారాదులఁ దెలియరాని నన్ను బుద్ధిచే హేతువులచే నూహించి యీ పురుషదేహమునందుఁ బ్రత్యక్ష దర్శనమునకై వెదకుదురు. ఈ విషయమున యదువునకు నవధూతకు జరిగిన సంవాదమను పురాణేతిహాసము గలదు. వినిపెద వినుము.

---

*ప్రత్యక్షము=ఇంద్రియములకు గోచరించునది. అనుమానము = ఊహించి తెలిసికొనునది. పొగయున్న చోట నిప్పుండునుగదా యని యూహించినట్లు.

శ్రీకృష్ణుఁ డుద్ధవునకు
నవధూత యదుసంవాదముఁ జెప్పుట.

భయరహితుండును విద్వాంసుండును తిరుగుచుండిన యొక యవధూతం గాంచి ధర్మవిదుండగు యదు విట్లనియె. బ్రాహ్మణోత్తమా! నీ వొకకార్యమును జేయవు. పండితుండవయ్యు బాలునివలెఁ దిరుగుచుందువు. ఇట్టి యతినిపుణమగు బుద్ధి నీ కెట్లు జనించెను? లోకమునఁ బ్రాయికముగ మనుష్యు లాయుస్సంపదలకొఱకు యశస్సుకొఱకునై ధర్మార్థకామముల సాధింపఁ దత్తత్సాధనములఁ దెలియఁగోరి చరించుచుందురు. నీవో నేదియుఁ జేయవు. చేయఁగోరను గోరవు. జడునివలెఁ బిచ్చివానివలెఁ బిశాచము సోఁకినవానివలెఁ దిరుగుచుందువు. తెలియక శక్తిచాలక యుక్తిగానవా యనినఁ బండితుఁడవు, సమర్థుఁడవు, మితభాషణుఁడవు, సుభగుఁడవు. జనులు కామలోభములను కాఱుచిచ్చుచే దహింపఁబడుచుండ గంగాజలమందలి యేనుఁగువలె నీ వాయగ్నికిఁ బాల్పడక యున్నాఁడవు. బ్రాహ్మణోత్తమా! లోకమున నానందకారణములైన విషయభోగంబులు నీ కేవియు లేవు. అట్లుండియు నీ వానందపూర్ణుండవై యుండుట కారణం బెయ్యది! అనుగ్రహించి ప్రత్యుత్తరమిమ్మని సవినయముగ గౌరవించి యడుగు బ్రహ్మణ్యుఁడు మేధావియగు యదువునకు నవధూత యిట్లనియె.

రాజా! నే నేబుద్ధి నాశ్రయించి ముక్తుఁడనై చరించుచున్నాఁడనో యట్టిబుద్ధి నాకుఁ గలిగించిన గురువులు పెక్కురుగలరు. భూమి, వాయు వాకాశము, జల మగ్ని, చంద్రుఁడు, సూర్యుఁడు, కపోత మజగరము, సముద్రము, పతంగము, తేనెటీఁగ, గజము, వ్యాధుఁడు, హరిణము, మీనము, పింగళ, కురరమనుపక్షి, యర్భకుఁడు, కుమారి, శరకారుఁడు, సర్పము, సాలెపురుగు, పేశకారియగు భ్రమరమను నీ యిరువదినలుగురు నా గురువులు. వీరిచే శిక్షింపఁబడితిని. ఈ యిరువదినలుగురివలన నేను నేర్చిన విషయములు చెప్పెద.

భూమి పర్వతవృక్షరూపయుతనియు సమరూపయుతనియు రెండు విధములు. అందు సమరూపయగు పృథివి ప్రదేశంబునఁ జనులు తన్నాక్రమించి త్రవ్వుట మొదలుగాఁగల కార్యము లాచరించి దుఃఖపెట్టినను జలింపకుండుట చూచి నేనును ప్రదేశంబున జీవులకు దుఃఖములు కలుగుచుండినను గావునఁ జలింపరాదని యిది నేర్చితి. పర్వత వృక్షరూప యగు భూమియందలి వృక్షములు, వాని పట్టలు, గడ్డి, సెలయేళ్లు మొదలైనవి పరోపకారార్థము సర్వదా వినియోగపడుటయు వృక్షములను బరులు నఱికిన నవి వలదనుటగాని ద్వేషించుటగాని లేకుండుటయుఁగని నేనును జీవి పరులకొఱకై జీవింపవలయునని నేర్చితి.

వాయువు ప్రాణవాయువని బాహ్యవాయువని ద్వివిధము. అందుఁ బ్రాణవాయు వాహారమాత్రము గోరును గాని శబ్దాది విషయముల నపేక్షింపదు. అట్లే మునియుఁ బ్రాణధారణమునకు మాత్రము వలయు నాహారమును సంపాదించు వృత్తిచే సంతుష్టుఁడై యుండవలయునుగాని యింద్రియప్రయత్నంబులచే శబ్దాదివిషయంబులఁ గోర రాదని తెలిసికొంటి. ప్రాణరక్షణార్థమాత్ర మేల యందు వేని యాహారము గొనకున్న మనస్సు దుర్బలమగు. దానివలన జ్ఞాననాశమగు. కావున జ్ఞానము మనస్సు నశింపకుండ నాహారముఁగొని ప్రాణరక్షణము గావింపవలయును. ఇఁక బాహ్యవాయువు సంచరించుచోట నొక్కొక్కయెడఁ జలివేడిమిలను బొందుచుండునుగాని దానియందది సక్తముగాదు అట్లే యోగియు దేహయాత్ర సలుపుచోట నప్రియము ప్రియము ప్రియాప్రియము లోనగు నానాధర్మంబులఁ బ్రవేశింపవలసియుండును. కావున విషయంబులఁ బ్రవేశించియు వానియందు మనస్సు సంగమింపఁ జేయరాదని నేర్చితి. మఱియు దేవత్వము మనుష్యత్వము స్థూలత్వము కృశత్వము లోనగు గుణములుగలిగి పృథివ్యాది పరిణామరూపంబులైన దేహంబులందు వర్తించియు నా యాగుణముల నంటఁబడకయు సువాసన దుర్వాసనలుగల ప్రదేశంబులందుఁ జొచ్చియు నవి తనగుణములని యెంచుకొనకుండునట్టు లాత్మదర్శనము గావించు యోగియు వర్తింపవలయునని నేర్చితి.

ఆకాశము సర్వపదార్థములందును సూక్ష్మముగను లోపల వెలుపలఁ జరములందును నచరములందును నిండి వ్యాపించి యుండియు విభజింపఁబడకుండునట్లు మఱియుఁ బరమాత్మయుఁ జరాచరాది భూతంబులం దన్నిట లోపల వెలుపలనిండి యవిభక్తుఁడై యున్నాఁడనియు సంగరహితుండనియు నెఱుఁగుము. మఱియు వాయువశంబున మేఘంబులు మింటఁగూడినను నాకాశంబు వానినంటకుండునట్లు పరమపురుషుండు కాలస్పృష్టంబులై గుణవికారాత్మకంబులై తేజోజలానిలాకాశ పృథివీ వికారంబులైన స్థావరజంగమపదార్థంబుల వ్యాపించియు నంటఁడని యెఱింగిరి.

సర్వస్థములు నిసర్గస్నిగ్ధములు మధురములు తీర్థభూతములైన సజలములు తెలియక త్రావిన పానము చేసినవారిని బవిత్రులఁ జేయునట్లు మఱియు నిర్మలమగు నవ్యాజానురాగము గలవాఁడు మధురాలాపియై వీక్షణ పాదస్పర్శాదుల లోకులఁ బవిత్రులఁ జేయవలయునని నేర్చితి.

తేజస్వియు, గృహస్థుఁడును, దుర్ధర్షుఁడును, నైన యగ్ని సర్వభక్షకుఁడయ్యు దర్శమునకుఁ బాత్రుఁడు గానట్లు యోగయుక్తుఁడును జ్ఞానాతిశయ వంతుఁడును దపోదీప్తుఁడును నక్షోభ్యుఁడును, నుదరమే భోజనపాత్రముగాఁ గలవాఁడునై యుది మృష్టాన్న మిది పాసిన కూడని భేదము లేక సర్వభక్షకుండయ్యు నిర్మలుండే యగుచున్నాఁడు. మఱియు నిప్పురుగప్పిన నిప్పువలెఁ గొన్ని వేళలఁ దెలియరాకయు, నాజ్యాహుతులఁ బ్రవేశించు నగ్నివలె నొకవేళ యోగాభ్యాసంబునఁ బ్రకాశించుచు నైహికాముష్మిక ఫలములఁగోరు దాతల పూర్వోత్తరాఘముల దహించుటకై పరేచ్ఛవలన హవిస్సును గ్రహించు నగ్నివలెనే యోగియుఁ బరులు బలవంతముగ నిచ్చిన దానిని భుజించుచున్నాఁడు. తన మాయచే సృష్టింపఁబడి సదసల్లక్షణంబైన యీ ప్రపంచమునందుఁ బ్రవేశించి యాత్మ దేవమనుష్యాది రూపప్రతీతిఁ గాంచియు దారువునందలి వహ్నివలె నుండును. కట్టెవంకరైన నందలి యగ్ని వంకర కాదు కదా. కొంత

వడి ప్రకాశించి యణఁగిపోవు నగ్నిజ్వాలలవలెఁ బ్రవాహమువంటి కాలము వేగముచే భూతములు పుట్టుచు గిట్టుచు నిత్యములై యుండు ననియు నాత్మ కట్టివి కలుగవనియు నగ్నివలన నేర్చితి.

హానివృద్ధులు చంద్రునికళలకే కాని చంద్రునకు లేనట్టు లాస్మశానాంతములైన జన్మనాశనములు దేహమునకే గాని యాత్మకుఁ గాదని చంద్రునివలన నేర్చితి.

సూర్యుఁడా యాకాలముల జలములను గిరణములచే గ్రహించి మరల వానిని బర్జన్యుండై లోకోపకారముగ వర్షరూపమున విడుచు నట్లు యోగియు నింద్రియములచే విషయములను గ్రహించినను వానియందు సక్తుఁడుగాక తా నార్జించినవి పరోపకారముగ వినియోగించునని సూర్యునివలన నేర్చితి.

మఱియు నద్దము జలము లోనగు వానియందుఁ బ్రతిఫలించిన సూర్యుఁ డద్దము జలములోనగు వానికంటె భిన్నుఁడై వానిగుణములచే సక్తుఁడుగానట్లు ప్రత్యగాత్మయు దేవమనుష్యాది దేహములందుఁ జొచ్చియు వానికంటె భిన్నుఁడుగానే యుండుననియు స్థూలబుద్ధులు దేహమే యాత్మయని భ్రాంతి వహింతురనియు సూర్యునివలన నేర్చితి.

ఎట్టి వారియందును నతిప్రీతియు నాసక్తియు వహింపరాదు. అట్లు వహించెనేని కపోతమువలె దుఃఖితుఁడగును. ఒకానొక యడవిలో నొక పోతుపావుర మొక పెంటిపావురముతో జతగూడి గూడు కట్టుకొని కొన్ని సంవత్సరములు కాఁపురము చేసెను. గృహస్థ ధర్మమందుఁ జరించు నా రెండుపక్షులు స్నేహబద్ధ హృదయములై యేకదృష్టి నేకాంగ మేకబుద్ధి గలవై యుండె. ఇట్లుండఁ బెంటిపావురమునకు గర్భమునిలిచె. అజితేంద్రియమైన పోతుపక్షి యది కోరినవెల్ల నెంత కష్టపడియైనఁ బ్రాణగండమైన సాధించి తెచ్చి యిచ్చుచు దాని కోర్కె తీర్చుచుండె. అది కూడఁ బరుండి, కూడఁ గూర్చుండి, యొక్కటిగ నాడుచుఁ బాడుచుఁ దినుచుఁ దిరుగుచు వనముల విహరించుచుండె. ప్రసవకాలము డాసినఁ గపోతి

భర్త సన్నిధానమందు గూటియందు గ్రుడ్లుంచెను. భగవంతుండు వానియందుంచిన శక్తివలన నవిక్రమముగఁ బిల్లలయ్యెను. పుత్రప్రీతి గల యామిథునము బిడ్డలను మిగుల వాత్సల్యముతోఁ సాఁకుచుండెను. ఆకిశోరకూజితములు నవ్యక్త మధురాలాపములు వినుచు నవి యుంచించుక ఱెఱిగిన సంతోషించుచు వాని మృదుదేహములు తాఁకుచుఁ దన ముక్కున నెరగొని వాని ముక్కులతో నించుచు సంతోషించుచుండెను. విష్ణుమాయచే మోహితములై స్నేహానుబద్ధహృదయములై యవి బిడ్డలఁ బోషించుచు నొకనాఁడు పిల్లలకెర తేఁబోయి యా రెండుపక్షులు మిగుల జాగొనర్చెను. ఆ సమయమున నొక బోయవాఁడా ప్రాంతముల సంచరించుచుండి యా పిల్లలను గని వలపన్నిన నవి యందుఁ దగులుకొనియె. ఆఁడుపక్షి యచ్చటికి వచ్చి తనగూటి సమీపంబున వలపన్ని యుండుటయు నందుఁ దనపిల్లలు చిక్కువడియుండుటయుఁ గని దుఃఖ మాఁపలేక తానును బిల్లలతోడ నా జాలంబుగని కుఱికెను. మగకపోతంబు వాగురాబద్ధంబులైన శిశువులను దన ప్రాణము కన్నమిన్నయగు భార్యనుజూచి దుఃఖాతిశయంబున విలపించుచు నిట్లనియె. నిర్భాగ్యుఁడను దుర్మతినైన నాకెట్టి శోకము ప్రాప్తించెను. ఇల్లు వాకిలి యని యేర్పఱచుకొంటిని గాని వీనివలన నే నేమితృప్తిఁ గాంచితిని? ఏమి కృతార్థతఁ గంటిని? దారపుత్రాదుల వియోగంబు కతన ధర్మార్థ కామములకు త్రివర్గసాధన భూతమైన గృహస్థాశ్రమము నాశమయ్యె. అనురూపయు ననుకూలయుఁ బతిదేవతయునగు నా భార్య యీ పాడింటిలో నన్నొంటిగ విడిచి తాను బిడ్డలతోడ స్వర్గమునకుఁ బోవుచున్నది. ఇఁక దీనుఁడనై యాలిని దనయాలిని గోలుపోయినవాఁడనై దుఃఖజీవితుఁడనై విధురుఁడనై యేమని [illegible] నిమిత్తమై యీపాడు దేహమనుపచ్చికట్టెను భరింతును? అని వలలోఁ దగుల్కొని చేష్టలుడిగి ప్రాణము పోవు స్థితియందుండు బిడ్డలఁ గని యా మతిమాలినపావురము తానును వలలోని కుఱికెను. క్రూరుండైన యా బోయయుఁ బోతు పెంటిపావురములను బిడ్డలను

గ్రహింపుకొని సిద్ధార్థుఁడై యింటికేగెను. ఈ విధముగఁ గుటుంబి యజితేంద్రియుండై ద్వంద్వారామములకు చిక్కి కుటుంబపోషణ రతుండై కపోతంబు మాడ్కిఁ గళత్రముఁ బుత్ర సంగమున గష్టదశం జెందును. తెఱచిన తలుపులుగల ముక్తిద్వారమగు మనుష్యదేహము ధరించియుఁ బక్షివలె గృహాసక్తిగలవాఁడు నిశ్చయముగ మెట్టు వఱ కెక్కియు నచ్చటినుండి జాఱు భ్రష్టుఁడని పెద్దలు చెప్పినారు.

దుఃఖమువలె నింద్రియసుఖము స్వర్గమునందును నరకమునందును దేహధారులకుఁ గలుగుచుండును. గావున దానిని తెలివిగలవాఁడు కోరరాదు. అల్పమో అధికమో సరసమో నీరసమో యగు నాహారమును దానికై యత్నింపక దైవికముగ లభించిన దానిని గ్రహింపవలయు. ఆహారప్రాప్తికి బ్రతిబంధకమైన ప్రారబ్ధమువలన దైవికముగ నాహారము లభింపదేని దానికై ప్రయత్నింపక యూరకే పడుకొనవలయును. ఇంద్రియబలము దేహబలము గలవాఁడైనను, దేహధారి యేకార్యము నొనర్పక శయనించి నిద్రబోవక దేహసుఖముఁ గోరక యుండవలయు ననునీవిషయ మజగరమువలన నేర్చితి.

వెలుపలఁ బ్రసన్నుఁడును, లోపల గంభీరుఁడును, నింతటివాఁడని భావింపరానివాఁడును, దాఁటరానివాఁడును, పారము లేనివాఁడును, కదలని నీటివలె నక్షోభ్యుఁడును నై యుండవలయునని సముద్రమువలన నేర్చితి. మఱియు నట్టులే నారాయణపరుఁడై విషయపరుఁడు గాక మునియు వానలయందు నన్నియేఱులు జలము సమృద్ధిగఁ గొని వచ్చినను నుబ్బక యెండలయందు శుష్కింపకయుండు సముద్రము వలెఁ గోరికలు నెఱవేఱినఁ బొంగక నెఱవేఱకున్నఁ గ్రుంగక యుండవలయునని నేర్చితి.

మాయా రచిత పదార్థంబులైన బంగారు సొమ్ములు వస్త్రంబులు ధరించు దేవమాయ యగు స్త్రీని జూచి మూఢుఁ డజితేంద్రియుండై దానియందే మనస్సునిలిపి తదాసక్తుఁడై మండెడు మంటలో దుముకు మిడుతవలె నశించునని పతంగమును జూచి నేర్చితి.

ఆ పుష్పసంఘముఁ గాంచిన మీఁద పుష్పవంతముఁ గొంచెము తేనియను బుష్పమునకు బాధలేకుండునట్లు గ్రహించుచు నే పుష్పమందును దగులము లేక తిరుగు తేనెతుమ్మెదను జూచి యతియు నే గృహస్థునకును నొప్పి గలుగకుండునట్లు కొంచెము కొంచె మాహారము మాధుకరవృత్తి గ్రహింపవలయునని నేర్చితి. మఱియు నిది చిన్నదని యిది పెద్దదని భేదమెంచక యన్ని పుష్పములనుండి మధుపంబు సారము గ్రహించునట్లు నేర్పరియగు మనుష్యుఁడు కొలఁది గొప్పలు పాటింపక యన్ని శాస్త్రములనుండి సారము గ్రహింపవలయు ననియు నేర్చితి. జుంటీఁగ తేనెఁగూర్చునటులు సంతతియు గ్రహింప మనుష్యులు దానిఁ జంపుటయుఁ గని యతియు మాపటికని రేపటికని యెత్తి యుంచరాదనియుఁ గడుపే యన్నపాత్రమనియుఁ జేతులే భోజనపాత్రమనియు నెంచవలయునని నేర్చితి.

వడమీఁద నిలుపఁబడిన యాఁడేనుఁగుబొమ్మను జూచి దానిని సమీపించి గుంతలోఁ దిగఁబడి పట్టుపడు మగయేనుఁగును జూచి యతి కొయ్యయాఁడేనుఁగుబొమ్మ నైనను గాలనైనను దాఁకరాదనియు దాఁకిన సంగసాంగత్యమువలన నింద్రియములకు బద్ధుఁ డగుననియు నేర్చితి. మఱియుఁ బ్రాజ్ఞుఁ డగువాఁడు తనకు మృత్యుస్వరూపమగు స్త్రీని సమీపించి పోరాదు. పోయెనేని బలవంతులు మర్దింతురని యాఁడేనుఁగునకై పోయి బద్ధమైన యేనుఁగును మగయేనుఁగులు మర్దించుటఁజూచి నేర్చితి.

తేనెటీఁగలు తేనెనుగూర్చి తాము త్రాగకయుఁ బరుల కీయకయు నుంచుటయు దాని నితరులు బలాత్కారంబున గ్రహించికొని పోవుటయుఁ జూచి దానము భోగములేక కష్టపడి సంపాదించిన లుబ్ధుని ధనము నిట్లే పరులపా లగుఁ గదాయని నేర్చితి. తేనెటీఁగలు గూర్చిన తేనెను వేఁటకాఁడు మధుహారి గ్రహించినవిధమున గృహస్థు లార్జించిన పదార్థములను వారియింట యతి భుజింపవలయునుగాని తాను సంపాదించి యుంచుకొనరాదని తేనెటీఁగవలన నేర్చితి.

వేఁటగాని పాటకు మోహముగొని చిక్కిన లేళ్ళఁ గని యతియు గ్రామ్య గీతములు విన రాదనియు భగవద్విషయకములైన పాటల విన నగుననియు నేర్చితి. గ్రామ్యస్త్రీల యాటలఁ బాటల వాద్యములఁ గనుట వినుటచేఁగదా ఋశ్యశృంగుఁడు స్త్రీలచేతి క్రీడనకం* బయ్యె.

అతి దుర్జయంబైన జిహ్వచే జనులు రసవిమోహితులై మృత్యువు వాతఁబడుచున్నారని బుద్ధిహీనమైన మీను గాలమువాతఁ బడుట కని యెఱింగితి. బుద్ధిమంతులు నిరాహారులై శీఘ్రకాలమున నింద్రియములఁ దక్కిన వన్నిటిని జయింతురుగాని నాలుకను మాత్రము జయింపలేరు. నిరాహారులకు జిహ్వాచాపల్యము మెండు. జిహ్వను జయింపక తక్కిన యింద్రియముల నెల్ల జయించినంత మాత్రమున జితేంద్రియుఁడు కాఁడు. ఒక్క నాలుకను జయించినా యన్ని యింద్రియములను జయించినవాఁడే యగును.

పింగళాగీతలు.

పూర్వకాలమున విదేహరాజ నగరంబునఁ బింగళ యను వేశ్య యొక్కర్తుండెను. దానివలన నేను నేర్చుకొన్నది చెప్పెద వినుము. ఆ † పురమండన యొకనాఁడు దండిభూషణంబుల మేనుగైసేసికొని ధనమిచ్చినవానితోఁ గలయుదునని నియమమేర్పఱచుకొని గృహద్వారంబునఁ గన్నులు వాఁచిపోవ దీర్ఘకాలము కాచి కాచి యుండెను. దానితో రమింపఁగోరి కొందఱు విటులు ధనవంతులు వచ్చిరిగాని ధనకాముకయగు నమ్మగువ యంతకంటె నెక్కువ రొక్క మిచ్చు మఱియొకఁడు దక్కకుండునా యని వచ్చినవారిని నూరక యంపుచుండెను. ధనముకొఱఁది పెక్కువ మక్కువ వశతంబున వచ్చినవారెల్ల వారిచ్చెదమనిన తన సంకేతధనముకన్న హెచ్చు తెమ్మనుచు నూరక పంపుచు మఱియొకఁడు రాఁడా యని ద్వారము కఱచుకొని నిలుచుచు లోపలికి వెలుపలికి వచ్చుచుఁబోవుచునుండ

* క్రీడనకము = ఆడుకొనువస్తువు. † పురమండనము = వేశ్య.

సద్గురు రేడు చెప్పె. ఆపుడు ముఖమువాడుపాఱ దీనచిత్తయైన యా పింగళకుఁ బరమనిర్వేదము జనించిన పరితాపము నుదయించె. ఆ నిర్వేద దశయందది పాడినట్టి కొన్నివాక్యములు గలవు. ఆ పింగళాగీతములు చెప్పెద నాలకింపుము. ఆ గేయపుమాటల నేమి వినవలయు ననకుము. పురుషుని యాశాపాశములకు నిర్వేదము ఖడ్గమని తలంపుము. నిర్వేద ముదయించనివాఁడు దేహ తత్సంబంధ బంధముల నాశమెట్లు విడువఁగలఁడు? విరక్తమతియగు నా సతి యిట్లు పలికెను. అయ్యో! మనస్సు జయింపని నా మోహాతిశయము నేమనుకొందును. మోహాతిరేకంబునఁ గదా వివేకశూన్యనై తుచ్ఛుఁడగు ప్రియునివలనఁ గోరిక నెఱవేర్చుకొనఁ గోరితి. సర్వదా మిక్కిలి చేరువయగు స్వహృదయనికేతనమం దుండువాఁడును, మనోహరుండును, రతిప్రదుండును, ధనప్రదుండును, శాశ్వతుండును నగు భగవంతుని విడనాడి యకామదుండును, దుఃఖ భయ శోక మోహ దాతయుఁ దుచ్ఛుఁడు నగు మనుష్యుని సజ్జారాలనై సేవింపఁగోరితి. కష్టా! నీచాతినీచమైన సంకేతవృత్తి మరగి వ్యర్థముగ నాత్మను మిగులఁ బరితాప పఱిచితిఁగదా. స్త్రీలంపటులై ధనాశాపిశాచి గ్రస్తులగుటచే శోచనీయులైన నరులవలన ధనము రతిఁ గోరిన నాకంటె మతిహీన యెవ్వతె? ఎముకలచే నిర్మితములైన స్తంభములు దూలములు వాసములు గలదై చర్మరోమ నఖము లనుకప్పుచేఁ గప్పఁబడి మలమూత్ర పూరితమై తేలుచున్న తొమ్మిదితొట్టల కొంపను నేనుగాక మఱి యెవతె యాశ్రయించును? ఆత్మదాతయగు నచ్యుతుని విడిచి మఱియొక కాంతునిఁ గోరుటచే నీ మిథిలాపురంబున నేనొకతనే సత్యముగ దుష్టబుద్ధియగు స్త్రీని. హితకరుండును ప్రియతముండును నాథుండును శరీరులకెల్ల నాత్మయు నగు నారాయణునకు నా యాత్మను విక్రయించుటచే నాయనను వశపఱచికొని లక్ష్మీదేవివలె నేనాయనతో నే రమించెదను. కామములు లాద్యంతవంతములు. నరులాకాముకులు. దేవతలా కాలముచే నుపద్రవపడువారు. ఇట్టి వీరు తమరు కట్టుకొన్న పెండ్లాల కేమిసుఖము గలిగించిరని నేను వీరి నాశ్రయింతును? నేను బూర్వ

జన్మమునఁ దెలిసియో తెలియకయో చేసిన యేయోగ్యమగు కర్మముచే విష్ణువు నాయెడఁ బ్రీతుఁడయ్యెఁ గనుక నేనిపుడు వసంస్థమైన యీ విచార మత్యంత దురాశాపీడితురాలనగు నాకిడఁ గలిగెను. భగవంతునకు నాయందుఁ బ్రీతియు లేకుండిన దేహగేహాదులందు నేను నాది యను నభిమానపాశబద్ధమైన మోహపాశమును బరిహరించి మనశ్శాంతినిబొందు నీ నిర్వేదంబు నాకెట్లు పొడమును? కావున భగవంతుఁడు నాకొసరించిన యీ యుపకారమును శిరసావహించి యిఁక దురాశలను వదలి యాయననే యాశ్రయించెదను. ఇఁక శ్రద్ధావతినై దైవవశమున లభించినదానితో జీవించుచు లభింపనిచో దుఃఖింపక నిరతిశయ ప్రియుండైన భగవంతునితోఁ గ్రీడించుచుండెదను. అన్యచింతమాని తుచ్ఛసరులపై నేకాగ్రముగ నొసరించి సంతకాలమీమనస్సును భగవంతునిపై నగలించి యింటినేని నేనేల ముక్తను గాకుందును. సంసారకూపమునఁ బడి కన్నులుగానక కాలసర్పముచేఁ బ్రింగబడుచుండు నన్ను భగవంతుండగు విష్ణువు తప్ప మఱెవ్వరు రక్షింప సమర్థులు? ఈ ప్రపంచమును సర్వమును గాలసర్పము మ్రింగుచున్నదని విచారించి హెచ్చరికకలిగి యన్నిటియందు విరక్తి వహించువానికి రక్షకుఁడు భగవంతుఁ డొక్కఁడే. అని నిశ్చితమతియై దురాశ వదలి చిత్తశాంతి నహించి శయ్యపైఁ గూర్చుండి యాపింగళ యాశను మాని సుఖముగ నిద్రించెను. కావున నాశయే పరమదుఃఖమని నైరాశ్యమే పరమ సుఖమని తెలియంగిటి.

ప్రియతమంబైన పదార్థంబు మిక్కిలి కష్టింపక లభింపదు గావునఁ బరిగ్రహంబు మానిన నత్యంతసుఖము గలుగు. ముక్కున మాంసము గఱచుకొనిపోవు లకుముకిపిట్టను బలవంతములైన గ్రద్దలు డేగలు కొట్టును గావున మాంసమును వదలి యది సుఖించె. నాకు మానావమానములు లేవు. ఇల్లు బిడ్డలను చింతలును లేవు. ఆత్మక్రీడం దవిలి యాత్మరతినై బాలునివలెఁ జరించుచుందును. చింతలుమాని పరమానందమున మునిఁగియుండు వారిరువురే. అందొకఁడు ముగ్ధుఁడగు జడుఁడునైన బాలుఁడు. రెండవవాఁడు

బ్రక్కనపోయిన రాజు నెఱుంగవలె నిది బాహ్య మిది యభ్యంతర మని తెలియఁగఁజాలఁడు. యోగికి జనసమ్మర్దమునందే గుహాంతరి గురువని చెప్పితిని గదా. జనసమ్మర్ద మ్మగునట్టి సంసారము గురువుగాఁ గాని దానివలె నొంటిగఁ దిరుగుచు సంయమియై కేవలపరిపూర్ణుఁడై యప్రమత్తుఁడై యేకాంతవాసుఁడు నగు యనేకవానరములచే సతిగుల కలత్రమాణుండై మితభాషణుఁడు నగు చుండవలయును. యాహార్వాత శరీరమునకు గృహారంభంబు వ్యర్థంబు. మోహదంబు నగు. పాములు పెట్టిన పుట్టయందుఁ గదా పాము సుఖముగ వసించు. ఏకుఁడైన నారాయణదేవుండు పూర్వము తనసంకల్పముచే స్వశరీరభూతంబైన ప్రకృతిచే సృజించిన యీ లోకములను గల్పాంతమందు స్వస్వపృథక్స్థితి విశేషణభూతమైన కాలముచే నుపసంహరించి యవిభక్త నామరూప చిదచిద్విశిష్టుఁ డగుటచేఁ గారణావస్థయందుండు పరబ్రహ్మ మొక్కండే యై నిమిత్తకారణాంతరములు లేకుండుటచే నద్వితీయుఁడై తానే యంతకు నాధారమై యఖిల చిదచిత్తులకు సర్వజ్ఞత్వశక్తిత్వాది గుణముల కాశ్రయుఁడై స్వశక్తిభూతంబైన కాలముచే సత్త్వాది శక్తులు సమత్వమునొందిన పదపడి యాదిపురుషుండు ప్రధానపురుషులకు నియామకుండై కార్యకారణావస్థలయందుండు చిదచిద్ద్రవ్యముల కవధిభూతుండై కేవలసంజ్ఞ వహించి యుండును. అనవధిక జ్ఞానానంద స్వరూపుఁడై నిరుపాధికుఁడై కేవలాత్మ సంకల్పముచే శరీరభూతమై నిరతిశయ సూక్ష్మదశాపన్నమై త్రిగుణాత్మకమైన మాయను నిమస్థూల దశాపత్తి మూలమునఁ బరిణామోన్ముఖంబు గావించి యాలుత మహత్తత్త్వము గుణత్రయ కార్యమైన యహంకారాది పృథివ్యంత తత్త్వ పరంపరను సృజించును. అందే యీ ప్రపంచము గూర్పఁబడియున్నది. అదియే జీవునకు సంసారకారణ మని పెద్దలు చెప్పుదురు. సాలెపురుగు తన హృదయమునుండి వెలువడు దారములను నోటిచేఁ బ్రసరింపఁజేసి యందు విహరించి మరలఁ దానే వానినెల్ల మ్రింగునట్లు భగవంతుఁడు తానే కార్యము కారణమునై ప్రపంచమును సృజించి మరలఁ దనలోనికిఁ దీసికొనుచున్నాఁడు.

భ్రమర మను కీటకమును దెచ్చి గూంట నునిచిన నక్కీటంబు భయముచే భ్రమరమునే ధ్యానింపుచుండుటచేఁ దన దేహమును మాని యాభ్రమరదేహమును బొందుట చూచి స్నేహముచేఁ గాని భయముచేఁ గాని ద్వేషముచేఁ గాని నిశ్చయాత్మకబుద్ధిచే నెవ్వఁడు దేనిని మనసారఁ ధ్యానించుచుండునో వాఁడా స్వరూపమునే పొందుననుచు నేర్చితిని. *

ఇఁక నా దేహమువలన నేను నేర్చినది చెప్పెద వినుము. ఈ దేహము వివేకమునకును వైరాగ్యమునకును హేతువగుటచే నుపకారకమయ్యు జననమరణములు గలుగుటయు, నిత్యము దుఃఖమే యుత్తరోత్తర ఫలముగాఁ గలదియును, కుక్కలకు నక్కలకు భోజ్యమగునదియు నగుట యాలోచించి నిత్య మిది నాది యనుచు నభిమానము లేక సంచరింతును. ఈ దేహమువలనఁ గలుగు నుత్తరోత్తర దుఃఖఫలము చెప్పెద వినుము. దేహము ననుభవమునకై పెండ్లాము బిడ్డలు ధనము పశువులు భృత్యులు గృహములును నాప్తవర్గము లోనైనవి కల్పించి యార్జించియుఁ దుదినిఁ గాలముచేత నన్నిటిని విడిచి వృక్షము మఱి కొన్ని వృక్షములకుఁ గారణభూతములైన విత్తనములను సృజించి నశించునట్లు దేహమును పెక్కు జన్మములకుఁ గారణమైన కర్మములను సృజించి పోవుచున్నది. ఒకప్రక్క జిహ్వయు, నొకవంక శిశ్నము, మఱియొకప్రక్క త్వక్కు ఉదరములు, శ్రవణము, నాసిక, దృష్టి, మఱి యెందఱొట్లు పురుషుని గృహస్థుని సవతులవలె నాకర్షించుచుండును. భగవంతుఁడు తనయందు ఘనుఁడుగలిగిన మాయాశక్తియగు ప్రకృతిచేఁ దొలుత వృక్షములను సరీసృప పశువులను ఖగములను మత్స్యములను సృజించియుఁ దనివిఁ బొందక తుదకు బ్రహ్మోపాసనామతిగల మనుష్య దేహమును సృజించి సంతోషించెను.

అనేక జన్మములెత్తినపిమ్మట మిక్కిలి దుర్లభమై యనిత్యమైనను సమీహితపురుషార్థప్రాపకమైన యీ మనుష్యశరీరము లభింపఁగా మృత్యువు వెన్నంటియే తిరుగుచుండును నీశరీరము పతనము కాకముందే

* ఈ వాక్యములవలన గోపికలు ముక్తలగు టెఱిఁగింత.

సర్వవిధములఁ బురుషుఁడు తుల్యసుఖదుఃఖుఁడై మోక్షమునకై శీఘ్రముగ యత్నింపవలయునుగాని కామార్థము యత్నింపరాదు. విషయసుఖమునకై దేహ జననము సేయఁగాఁదగునేని యది పంది కుక్క లోనగు సమస్తజన్మంబులందును సులభముగాఁపును. బ్రహ్మజ్ఞాన ప్రాప్తికిఁగానే యుద్దేశింపఁబడిన నరజన్మము నిషిద్ధవిధముల దుర్వినియోగ పఱుపరాదు. ఇట్లు వ్యర్థకాలము చేసినచో పశుజన్మములకు మనుష్య జన్మమునకు భేద మేదికలదు? అని యిట్టి విధముగ నాలోచించి వైరాగ్య ముదయింపఁగా నాత్మానుభవ మిడుచుండ్నై దేహమున నాత్మాభిమానము వదలి దేహానుబంధములందు నస్పృహుఁడనుగాక యీ భూమియం దిట్లు సంచరించుచుందును. ఒక గురువువలననే సుస్థిరమై పుష్కలమైన జ్ఞానము లభింపదు కావునఁ బెక్కు రవలన శిక్షితుండు కావలయు. ఈ జ్ఞానమునకంటె నధికమైనదిగాని దీనితో సమానమైనదిగాని వేఱొండు లేదని ఋషు లనేకవిధములఁ గీర్తించుచుందురు. అని బోధించి యవధూత యదువుచే ననుజ్ఞాతుండై చనియెనని యవధూత యదుసంవాద మూలమునఁ దన బుద్ధిని తానే శిక్షింపవలయుననియు మతిమంతునకుఁ దన్నుమించిన గురువు తనకు లభింపఁడనియు బోధించి కృష్ణుం డుద్ధవునకు వెండియు నిట్లనియె.

—♦కృష్ణుం డుద్ధవునకు నాత్మతత్త్వప్రాప్తి సాధనముం దెలుపుట.♦—

నేను జెప్పిన స్వధర్మములందు హెచ్చరిక కలిగి వాని ననుష్ఠించుచు నేనే సర్వాంతరాత్మయని నన్నాశ్రయించి ప్రతిఫలకాంక్ష లేక వర్ణాశ్రమ కులాచారంబులు దేహాంతమువఱకు నాచరించుచుండవలయు. విశుద్ధమనస్కుఁడై స్వాత్మ పరమాత్మల యాథాత్మ్యమును జింతించుచు విషయాసక్తచిత్తులైన శరీరధారులు విషయాసక్తులై సుఖకాంక్షఁ జేయు సమస్తకార్యములకు ఫలము దుఃఖమగుట చక్కఁగ నాలోచించినయెడఁ గామములయందు మనస్సుపోకుండును. నిదురించు పురుషుని కలలోఁ దోఁచు ప్రియాప్రియ విషయాభాస మెట్లు విఫలమో యట్లే నానాత్మక మగుటచే ధ్యానింపఁబడు కోరిక

యును విఫలము. ప్రకృతి సంబంధాత్మక మగుటచే నాత్మయందు దేవ మనుష్యాది భేదబుద్ధి సహితమగుటయు విఫలము. నన్నే పరమ పురుషార్థముగా నెంచువారలు ప్రవృత్తిమార్గమున * వర్తింపరాదు. నివృత్తిమార్గమునే సేవింపవలయును. బ్రహ్మవిచారమందు వర్తించు వారలై కామ్యకర్మముల నాదరింపరాదు. శాస్త్రయుక్తమై యహింసాది యమములను మరల మరల దప్పక సర్వకాలముల ననుష్ఠింప వలయును. శౌచము లోనగు నియమములను యథాశక్తి జరుప వలయు. బ్రహ్మనిష్ఠుడైనను నాత్మజ్ఞుడైనను శాంతుడును నగు గురువు నుపాసింపవలయును. నిష్కపటుడు, మత్సరము లేనివాడు, సేవయం దుత్సాహముగలవాడు, తొందరపడనివాడు, చేయు పనియందు మనస్సును జక్కగా నిలుపువాడు, శ్రేయములు ననుష్ఠేయములు నగు విషయముల నెఱుగ గోరువాడు, నితరుల దోషముల నెన్ననివాడు, వ్యర్థప్రలాపము లాడనివాడు, పెండ్లాము బిడ్డలు గృహములు భూములు పశువులు స్వజనులు ధనము లోనగువానియం దుదాసీనుడునై వానినెల్ల సాధారణదృష్టి జూడవలయు. వారి వారి సొత్తు వారువారు ఋణానుబద్ధులై తినిపోవుచున్నారని యెంచవలయును గాని నా సొత్తు నావా రనుభవించుచున్నారని తలపరాదు. దారువు ప్రకాశింపబడునది, దహింపబడునది. అందలి యగ్ని ప్రకాశించునది దహించునది యనుటచే దారువుకంటె నగ్ని భిన్నమని యెఱుగునట్లు స్థూలసూక్ష్మ దేహములకంటె జీవుడు విలక్షణుడని యెఱుగునది. దారువునందలి యగ్నికి దారువునకు గలుగు నానాదశ లుత్పత్తి వినాశములు సూక్ష్మత్వబృహత్త్వములు నగ్నికిని గలుగునట్లు దేహమున కంటె భిన్నుడైన జీవుడును దేహమున దనుప్రవేశ మొనర్చి యనాదియగు నజ్ఞానమువలన గలిగిన దేహతాదాత్మ్యాభిమాన చే దత్సమాన దేహధర్మములు సూక్ష్మత్వబృహత్త్వ జన్మ నాశాదులు గలవా డగుచున్నాడు. జీవునకు నీ దేవ మనుష్యాది రూపములు పృథివి మొదలగు ప్రకృతి పరిణామాత్మక గుణములచేగదా కలుగు

* ప్రవృత్తిమార్గము=సంసారమార్గము. నివృత్తిమార్గము=మోక్షమార్గము.

చున్నవి. జ్ఞానస్వరూపుఁడైన జీవున కీసంసారము లేని ప్రయుక్తమే. కావున వేదాంతార్థ విచారముచేత నాత్మయందున్న పరమాత్మను కేవలుని బరమపురుషుని దెలిసికొని దేహము మొదలు బంధములైన దారపుత్రాదు లుపాదేయములు గావని క్రమముగ విసర్జింపవలయు. ఆచార్యుండు క్రింది యరణిగా శిష్యుండు మీఁది యరణిగా నుపదేశము కవ్వముగా మథింపఁ బుట్టినవలె సుఖావహమైన తెలివి జనించును. నిపుణమైనట్టి విశుద్ధమైన యీ బుద్ధి ప్రగుణములవలన జనించిన యీ మాయాసంసారమును నాశనము జేయుచున్నది. ఆ ప్రకారమా గుణమూలకములైన పుణ్యాపుణ్య కర్మముల నెల్ల దహించి ధ్యానాత్మకమైన యీ బుద్ధి కట్టెలులేని యగ్నివలె దనంతటఁ దానే శమించుచున్నది. కావున ముక్తిపర్యంతము టసదిన యిది యావర్తనీయము.

ఇట్లయ్యు సమస్త దేహులకు దేహ సంబంధమువలనఁ గలాకాష్ఠా ముహూర్తాది కాలావయవములవలనఁ బాల్యాయుర్జన్మాదులు గలుగుచున్నవి. అందును గర్మములు గావించువారికి, సుఖదుఃఖము లనుభవించువారికి, నస్వాతంత్ర్యమే కానవచ్చుచున్నది. కావున నెవఁడు వివశుఁడై శబ్దాది విషయముల భుజించు? కర్మములు చక్కఁగాఁ దెలిసినవారికిఁగూడ సాధనముల ననుష్ఠించు దశయందుఁ గష్టము గలుగుటను, ఫలానుభవ దశయందును బతనభయ శంకచేతను, సుఖము లేమి యటుండ దుఃఖము లేకుండఁబోదు. కావున మేము కర్మకుశలులము మాకుఁ గుశలమే కలుగునను మూఢులకు వృథాహంకారము. సుఖప్రాప్తికి దుఃఖ విఘాతమునకు నుపాయము తెలిసిన వారుకూడ మృత్యువునుండి తప్పించుకొను నుపాయ మెఱుంగరు. మృత్యువు దేహముతోడనే పుట్టి కూడ వెంటనంటి తిరుగుచుండఁగా నిట్టివారికి నేయర్థ మేకామము సుఖముగలిగించును? వధ్యుఁడై వధ్యస్థానమునకుఁ దీసికొని పోఁబడు నరుని దేహమును జందన భూషావస్త్రాదుల నలంకరించినను నవి వానికేమి సంతోష సుఖములఁ గలిగింపఁజాలు? కర్మములవలనఁ గలిగెడు నీ లోకసుఖము

లును స్వర్గసాధనములగు యజ్ఞములచేతను అనేక విఘ్నములచేతను నాక్రాంతమగుటచే గ్రహించ నశక్యంబు. ఒకవేళ నిర్విఘ్నముగఁ గర్మముల సాధించినను నట్టివారికిఁ గలుగు ఫలములను జెప్పెద వినుము. స్వర్గలోకమునకేగి యందు దేవతలవలెనే నిజార్జితంబులైన దేవభోగముల ననుభవించుచుందురు. స్వపుణ్యార్జితంబులైన శుభ్ర విమానంబులపై మనోహర వేషంబుల ధరించిన దేవసుందరుల నడుమఁ గూర్చుండి గంధర్వుల గానంబున కానందించుచుందురు గాని తమకుఁ బతన కాలము గానున్నదని యెఱుఁగరు. ఇందుఁ జేసిన పుణ్యము నశియించువఱకు స్వర్గమున నిట్లు సుఖించుచుఁ బుణ్యము తీఱిపోయినంత గాలచాలితుఁడై యతని కిష్టము లేకున్నను నేలక్రిందికిఁ ద్రోయఁబడుచున్నాఁడు. ఇక ననిష్టకారుల గతి వినుము

అధర్మరతుఁడై యసత్పురుష సాంగత్యముఁ జేసి యజితేంద్రియుండై కామసక్తుఁడై కృపణుఁడు లుబ్ధుఁడు స్త్రీలంపటుఁడునై భూతహింస గావించుచు నవిధిగ బశువుల వధించి ప్రేతభూతగణముల యజించి నిజకర్మ వివశుఁడై జీవుఁడు క్రమముగ నరకమునకుఁబోయి తమః ప్రచురమైన స్థావరజన్మము లెత్తుచున్నాఁడు. దేహముచే దుఃఖోదర్కములైన కర్మముల నాచరించి యా దేహావసానంబున మరలి నిజకర్మ ఫలానుగుణమైన దేహమును మరల నెత్తుచున్నాఁడు. అయ్యో మరణశీలుర కెక్కడి సుఖము? కల్పాంతమువఱకు జీవించు లోకులకు, లోకపాలురకు, ద్విపరార్ధ పరమాయువగు బ్రహ్మకును నావలన భయముగలదు. వారికి నిర్దుఃఖ సుఖము లేదు. ప్రకృతిగుణములు కర్మముల సృజించు గుణపరిణామాత్మక దేహమింద్రియములఁగూడి గుణముల ననుసరించి కర్మముల సృజించు. అట్లు ప్రాకృతగుణయుక్తుఁడై తద్వశ్యుండైన జీవుఁ డహంకారముతోఁగూడి దేహము చేయు కార్యములు తాను జేయుచున్నట్లెంచుకొనుటచే దేహము చేసిన పుణ్యపాప కర్మముల సుఖదుఃఖఫలముల ననుభవించుచున్నాఁడు. ప్రకృతిగుణవైషమ్య మెంతవఱకుండు నంతవఱకు జీవాత్మనకు దేవ మను

ష్యాది రూపదేహ ప్రయుక్తమైన నానాత్వము తప్పదు. నానాత్వ ముండువఱకు గుణకర్మములకుఁ బరతంత్రుఁడగుటయు, పారతంత్ర్య ముండునవఱకు నావల భయముగలుగుట. గావున దేహమునే యాత్మ యని తలఁచి దాని సుఖముకొఱకుఁ బ్రయత్నములు చేయువారు శోక యుక్తులై మోహము పాలగుచున్నారు. ప్రాణుల దేశకాల స్వభావాదులవలన భయము కలుగుగాని నావలన నే భయము కల దందువేని సన్న్యాసులు కాలమని యజ్ఞమని యోగమని లోకమని స్వభా వమని ధర్మమని పెక్కు తెఱంగుల నన్నే వర్ణించుచుఁ బలుకుదురు. ఇవి యన్నియు నా స్వాధీనము లగుటచే నేనే భయబాధ కారకుఁడను. అనిన నుద్ధవుం డిట్లనియె.

దేహజములైన గుణములందు వర్తించుచున్నను జీవుండా గుణములచే నెట్లు బద్ధుఁడగును? ఎట్లు బద్ధుఁడు గాకుండును? ఎఱుకగలవాఁ డెట్లు విహరించు వర్తించు? ఎట్టి లక్షణములవాని నెఱుఁగనగు? ఏమి భుజించు? ఏమి విసర్జించు? ఎట్లు పరుండును? ఎట్లు కూర్చుండును? నిత్యముక్తుఁడగు నీశ్వరుఁడే నిత్యబద్ధుఁడని నా భ్రమ కావున నా ప్రశ్నలకుఁ బ్రత్యుత్తర మిమ్ము. అని యడిగిన నుద్ధ వునకు భగవంతుం డిట్లనియె.

—♦ శ్రీకృష్ణుఁ డుద్ధవునకు బద్ధముక్తలక్షణములఁ దెలుపుట. ♦—

సాత్త్వికాది గుణకర్మములచే బద్ధుఁడు ముక్తుఁడు ననుపేర్లు నాకు వాస్తవంబులుగావు. గుణమునకు మాయ మూలము. కావున నాకు బంధములేదు. మోక్షమును లేదు. జీవునకు స్వప్నమునఁ గలుగు శరీర సంబంధ సుఖదుఃఖాదు లెట్టులు మిథ్యగాక సత్యములో సంసారమువలనఁ గలుగు శోక మోహములు సుఖదుఃఖములు దేహ సంయోగ వియోగములు నట్టులే సత్యములుగాని మిథ్యలుగావు. ఉద్ధవా! నాకు శరీరమైన విద్య యవిద్య యనునవి రెండును శరీర ధారులకు బంధమును మోక్షమును గలిగించును. ఆ రెండును మదీయ సంకల్పాయత్తంబులు, అం దొకటియైన యవిద్యవలన నా

యంశమైన జీవునకు (బ్రహ్మకు) నవిద్యారూపమైన యనాదిబంధము గలుగును. విద్యవలన మోక్షము గలుగును. విద్యయనఁగా నన్ను నుపాసించుట. ఇంక బద్ధుఁడును ముక్తుఁడునుగల వైలక్షణ్యముఁ జెప్పెద వినుము. వారిరువురు ఒక్క శరీరమునందున్నను విరుద్ధధర్మములు గలవారు. నాయనా! ఒకానొక వృక్షమును నాశ్రయించి రెక్కలు గలపక్షులు రెండు గలవు. రెండును సమానములే. రెండును మిత్రములే. యాదృచ్ఛికముగ నా వృక్షమునందుఁ గూడు గట్టుకొన్నవి. అందొకటి పిప్పలాన్నము భుజించుచున్నది. రెండవది యన్నము తినకున్నను మిగుల బలము గలది. దేహమే వృక్షము. జీవేశ్వరులే రెండు పక్షులు. అందు జీవునకు ధర్మాధర్మములు రెక్కలు. ఈశ్వరునకు నిరస్త సమస్త దోషత్వము సమస్త కల్యాణ గుణాత్మకత్వము రెక్కలు. ఈ యిరువురు సమానశోభన ప్రమాణమున్నది గుణములు గలవారె. ఈ యిరువురిలో నొకఁ డీశ్వరుఁ డుపకారము చేయువాఁడు. మఱియొకఁడు జీవుఁ డుపకారముఁ బొందువాఁడు గావున మిత్రులు. సహృదయకములమే గూఁడు. లోకమునకుఁ గన్నులఁ గానఁగు కారణాంతరములు లేమిని యాదృచ్ఛికము. ఇరువురు గూటియందుండువారే. ఒకపక్షి పిప్పలాన్నమును భుజించుచున్నదనఁగా జీవుఁడు ప్రకృతియనెడి యాహారమును శబ్దాదివిషయముల ననుభవించుచున్నాఁడని యర్థము. ఈశ్వర పక్షి పుణ్యాపుణ్యఫల సుఖదుఃఖ భోగరహితుఁడై సర్వజ్ఞత్వము సర్వశక్తిత్వము లోనగువానిచే స్వరూప స్వభావ సంకోచరహితముగా బ్రకాశించుచుండును. విషయభోగములను గర్మఫలములను ననుభవింపని యీశ్వర రూప పక్షియే తన్నును నితరమును దెలియునుగాని వాని ననుభవించుజీవరూప పక్షి దెలియఁజాలదు. అవిద్యయనఁగా స్వపర యథాత్మ్య జ్ఞానము లేకుండుట. ఇట్టి యవిద్యచేఁ గూడి యుండువాఁడు నిత్యబద్ధుఁడు. స్వాభావిక జ్ఞానమయుఁడు నిత్యముక్తుఁడు. నిద్రనుండి లేచినవాఁడు కలలోఁ దోచిన తన శరీరమందు నాత్మాభిమానముంచనట్లు విద్యామయుఁడు దేహస్థుఁడయ్యు దేహాభిమానముంచమిచేత దేహస్థునివలె నుండును. కుమతి గర్భప్రపలమునది, దశ,

లందు ననిష్పన్న దేహుండయ్యు దేహస్థునివలె బద్ధుఁ డగఁడు. వివేకి ప్రకృతి పరిణామాత్మకములయిన యింద్రియములచే ననుకూల ప్రతికూల శబ్దాదీంద్రియార్థంబుల గ్రహించునెడ హర్షవిషాదాది రహితుండై కర్తృత్వభోక్తృత్వములకుఁ దన్నుఁ గర్తగా నెంచఁడు. ఇంకఁ గుమతియో ప్రాచీనకర్మము నిమిత్తముగ లభించిన దేహమునందుండి యింద్రియ సంభావ్యకర్మముల వర్తించు నా దేహమునకంటె విలక్షణుండైన తన్నెఱుంగక దేహమే తానని యెంచి దేహము చేయు కార్యములు తాను జేయునట్లు భావించి యా యభిమానముచే బద్ధుఁ డగుచున్నాఁడు. శయనము భోజనము విహారము స్నానము దర్శనము స్పర్శనము ఘ్రాణము శ్రవణము లోనగువానియందు విరక్తుండగు విద్యావంతుఁడు బద్ధుఁడుగాఁడు. కర్తృత్వ భోక్తృత్వము లింద్రియములందో యీశ్వరునందో యారోపించి దేహమునందుండియు దానియందభినివేశము లేక సుఖదుఃఖములందునువికారము లేక యాకాశ సూర్య వాయువులవలె వ్యాప్యగతదోషరహితుండై యుండు. దేహమునందభినివేశము లేమి నిపుణమైన బుద్ధిచే దేహమునకంటె నేను విలక్షణుండ నగుదునో కానో నేను స్వతంత్రుఁడనా యీశ్వరునకుఁ బరతంత్రుఁడనా యని యీ మొదలగు సందేహముల నెల్ల ఛేదించి నిద్రనుండి లేచినవానివలె దేవత్వము మనుష్యత్వము లోనగు నానాత్వమునుండి నివర్తించుచున్నాఁడు. ఎవని ప్రాణేంద్రియ మనోబుద్ధి వ్యాపారములు విగతసంకల్పములై యిది వినవలె నిది చూడవలె నిది సంపాదింపవలయు నిది పరిహరింపవలయునను కోరికలు లేక యుండునో వాఁడు దేహస్థుండయ్యుఁ దద్గుణములచే వినిర్ముక్తుఁడనియె యెఱుంగుము. తన్ను దుర్జనులు బాధించినను సజ్జనులు పూజించినను నెవనికి మనస్సున వికారము లేకయుండునో వాఁడు తెలిసిన పండితుఁడని యెఱుంగుము. మానావమానములయందు సమదృష్టియై పరులను స్తుతింపక నిందింపక మేలుగాని కీడుగాని చెప్పక చేయక గుణదోష వర్జితుఁడై కొంచెమైనను బలుకక తన మేలుగీ ర్యాలోచింపక యాత్మారాముఁడై జడునివలె ముని సంచరించుచుండును. వేద

శాస్త్రపారగుఁడయ్యుఁ బరబ్రహ్మవిషయమున సమాధిపర్యంతమగు జ్ఞానమున నిష్ఠగలవాఁడు గాఁడయ్యెనేని వాని యధ్యయనాధ్యాపనాది శ్రమమునకుఁ గొడ్డుటావును బెంచువాని శ్రమమునకువలె ఫలము శ్రమము మాత్రమే. పాఁడి యుడిగిన గోవును, దనయందుఁ బ్రీతిలేని చెడినడతగల భార్యను, బరాధీనమైన దేహమును, దుర్మార్గులైన బిడ్డలను, సత్పాత్రముల కీయఁబడని ధనమును, నన్నుఁ బ్రతిపాదింపని వాక్కును నెవ్వఁడు రక్షించునో వాఁడు సుఖముల వెంట దుఃఖములనే పొందుచుండును. ఉద్ధవా! ప్రపంచ సృష్టి స్థితి లయాత్మకంబై పావనకరమైన నా చరిత్రమును బ్రపంచ ప్రేమాస్పదంబులైన లీలావతారంబులను నెవఁడు వర్ణింపఁడో యట్టి మూఢునకు వాక్కుండియు నిష్ఫలంబు. వివేకముగ నాలోచించి దేహమనుష్యాది నానాత్వభ్రమ విసర్జించి దేహమునకంటె నాత్మ భిన్నమని వివేకించి నాయందు రజోగుణ రహితమును సాత్త్వికాహారాదులచే సత్త్వైక ప్రవణము నగు మనస్సును నాయందర్పించి నా భక్తుఁడు లౌకికకర్మములయందును రతి నొందఁడు. ఇట్లు నాయందు మనస్సు నిశ్చలముగ నిలుపఁజాలవేని వర్ణాశ్రమాదిక కర్మములనన్నిఁటి "నివి చేయువాఁడను నేనుగాను. సర్వాంతరాత్మయు బ్రయోజకకర్తయైన పరమాత్మచేఁ బ్రవర్తింపఁబడినవై దేహేంద్రియములు చేయుచున్న" వని నిరపేక్షుండవై వానివలని ఫలంబుఁ గోరకచేయుము. శ్రద్ధావంతుఁడవై లోకమంగళావహములును లోకపావనకరంబులైన నా కథలను వినుచుఁ గీర్తించుచు స్మరించుచు, నా యవతారకర్మముల నభినయించుచు, ధర్మకామార్థములు నాకై చేయుచు నీశ్వరుఁడే ప్రాప్యము ప్రాపకమునని నిశ్చయించి యుండువానికి నుద్ధవా! సర్వకారణుండనగు నా యందు నిశ్చలభక్తి స్థిరపడుచున్నది. సాధుసాంగత్యముచే లభించిన నాయందలి భక్తిచే నెవ్వఁడు నన్ను సేవించునో వానికి నాస్థానము సుఖముగా లభించును.

అనిన నుద్ధవుం డిట్లనియె. సాధుసాంగత్యమున లభించిన భక్తియని చెప్పితివి. ఎట్టివారు సాధువులు? సాధువులచే నాదరింపఁ

బడిన యట్టిభక్తి నీకు సమ్మతము? పురుషాధ్యక్షా! జగదీశ్వరా! ప్రణతుఁడను ప్రపన్నుఁడను నగు నాకు నది నాకు నెఱింగింపుము. నిర్మలస్వరూపా! పరమాత్మా! ప్రకృతికిఁ బరమైనవాఁడా! స్వేచ్ఛచే గ్రహింపఁబడిన నానావతారములు గలవాఁడవై యవతరించితివి.

—♦శ్రీకృష్ణుం డుద్ధవునకు సాధులక్షణ, భక్తిలక్షణములు దెలుపుట♦—

అనినఁ గృష్ణుం డిట్లనియె. కృపాసముద్రుఁడు, ద్రోహము చేయనివాఁడు, ద్వంద్వముల సహించువాఁడు, సత్యస్థిరుఁడు, ద్వేషాసూయాది రహితుఁడు, సర్వత్ర సమదృష్టియు, లోకోపకారకుఁడును గామక్షోభితముగాని బుద్ధిగలవాఁడు, నిగ్రహీతేంద్రియుఁడు, మృదుచిత్తుఁడు, బాహ్యాభ్యంతర శుచియు, నస్వప్రయోజనుఁడు, లౌకిక వ్యాపార రహితుఁడు, మితభోజి, నిర్వికారాంతఃకరణుఁడు, స్థిరచిత్తుఁడు, నాశరణము నొందినవాఁడు, మునియు, నప్రమత్తుఁడు, లోఁతు మనస్సుగలవాఁడు, నాపదలందు ధైర్యముగలవాఁడు, నాఁకలి దప్పి శోకము మోహము జరా మృత్యువులను నాఱింటిని జయించినవాఁడు, స్వదేహసౌఖ్య రహితుఁడు నభిమానము లేనివాఁడు, నితరుల సత్కరించువాఁడు, హితోపదేశదక్షుఁడు, మంచిసఖుఁడైనవాఁడు, కరుణగలవాఁడు, యథార్థజ్ఞానము గలవాఁడు, వేదముఖమునఁ జెప్పఁబడిన గుణదోషముల నెఱిఁగి సర్వశాస్త్రవిహితధర్మముల వదలి నన్ను భజించుచున్నాఁడో యట్టివాఁడు సాధువులందు శ్రేష్ఠుఁడు. నా స్వరూప మెట్టిదో నా స్వభావ మెట్టిదో నే నెంతటివాఁడనో పలుమాఱు స్మరించి స్మరించి తెలిసికొని ప్రయోజనాంతర ముపాయాంతరము దేవతాంతరము లోనైనవి విడిచి నన్నొకనినే ప్రాపించుకొఱకే భజించువాఁడు భక్తతముఁడు. ఇవి సాధులక్షణములు.

ఇఁక భక్తియోగానుగ్రాహకలక్షణముల వినుము. నా విగ్రహములను నాభక్తజనులను దర్శించుట, స్పృశించుట, యర్చించుట, స్తుతించుట, పరిచర్య సేయుట, నమస్కరించుట, వారి గుణకర్మములఁ

కీర్తించుటయు, నా పవిత్రచరితములను వినుటయందు శ్రద్ధ, మద్విషయ కానుధ్యానంబును, అభివందనంబును, స్తోత్ర సమర్పించుటయు, దాసభావంబున నాకాత్మనివేదనము చేయుటయు, నా జన్మకర్మ కథలు చెప్పుటయు, పర్వదినములందును గీతతాండవ వాదిత్ర గోష్ఠులచే గృహోత్సవములు గావించుటయు, నా కొఱకై యాత్ర చేయుటయు, వైదిక తాంత్రిక దీక్షలను విశేషపూజ సలుపుటయు, నా వ్రతాదికము, నా ప్రతిమల నేకాదశ్యుపవాసముల నాచరించుటయు, నా పూజామందిరము స్థాపించుటయందు నాదరము వహించుటయు, భక్తిగలవాండలఁ గానే కాని యితరులతోఁ గలసికొని యుద్యానవనములను తోటలఁ వేయుటయు, ఫలపుష్పతరుముల తోఁపులు వేయుటయు, క్రీడాస్థానములను మందిరములను నిర్మించుటయు, మదీయ గృహంబుల నూడ్చుట, నీళ్ళు చల్లుట, యలుకుట, ముగ్గులు పెట్టుట, దాసునివలె గృహములందు సేవ గావించుట, మఱియు దురహంకారము వదలి తాను చేసినసత్కర్మము చెప్పుకొనుట లోనైన దుర్గుణములు లేకుండుట, నాకొఱకు యితరులుగాని యుంచిన దేవుని దీపముతో స్వకార్యములు చేయకుండుటయు, లోకములోని రమ్య వస్తువులను తనకు మిక్కిలి ప్రీతికరమైన వస్తువులను నాకు సమర్పించుటయు నను నివి భక్తియోగమును ననుగ్రహించు కార్యములు. వీనివలన నమృతత్వఫలము గలుగును. సూర్యుఁడగ్ని బ్రాహ్మణుఁడు గోవు వైష్ణవుఁడు గగనము గాలి జలము భూమి యాత్మ సర్వభూతములు మత్పూజాస్థానములు. ఇన్నిటియందు నన్నుఁ బూజింపవలయు. అనత్యేనేత్యాది త్రయీ విద్యచే సూర్యునందును, హవిశ్చరుపురోడాశాజ్యరూపముల నగ్నియందును, బ్రాహ్మణోత్తముని యందు నాతిథ్యమునను, గోవులయందుఁ గసవు పిండి మొదలగు వానిచేతను, వైష్ణవునియందు బంధుసత్కారముచేతను, హృదయాకాశమందు ధ్యాననిష్ఠచేతను, వాయువునందు ముఖ్యప్రాణబుద్ధిచేతను, జలమునందుజలయుక్త గంధపుష్ప ధూపాద్యక్షతాదుల చేతను,

చక్రపద్మాది మండలములచే సంస్కరింపఁబడిన భూమియందు రహస్య మంత్రన్యాసములచేతను, నాత్మయందును నన్ను ధర్మావిరుద్ధ కామ భోగంబులచేతను, దేవమనుష్యాది సర్వదేహములందు క్షేత్రజ్ఞుఁడగు నన్ను సమబుద్ధిచేతను, నీ మార్గములం దన్నిట శంఖచక్ర గదా పద్మయుక్తములైన చతుర్భుజములుగల శాంతాకారముగలదై యుండు నారూపమునే యనవరతచిత్తైకాగ్ర్యమునఁ బూజింపవలయును. సమాహితుఁడై వైదికస్మార్త కర్మముల నన్నుద్దేశించి పూజించునో వానికి సాధుసేవచే నాయందు భక్తి యుదయించును. సత్సంగముచే లభించిన భక్తియోగముఁదప్ప సంసారముఁ దరింపఁ బ్రాయికముగ వేఱొక యుపాయంబు గానంబడదు. ఇంకఁ బరమరహస్యమొకటి చెప్పెద వినుము. అది మిక్కిలి గోప్యమైనను నీవు భృత్యుఁడవు సుహృదుఁడవు సఖుఁడవు నని నీకుఁ జెప్పుచున్నాఁడను.

శ్రీకృష్ణుఁ డుద్ధవునకు సత్సంగ మహిమంబును గర్మానుష్ఠానత్యాగవ్యవస్థను నిరూపించుట.

యోగము సాంఖ్యము ధర్మము స్వాధ్యాయము తపము త్యాగము నిష్టాపూర్తములు దక్షిణలు వ్రతములు యజ్ఞములు మంత్రములు తీర్థములు యమనియమములు ననునివి నన్ను సత్సాంగత్యమువలె వశపఱచుకొనఁజాలవు. సత్సంగ మొక్కటే మద్వ్యతిరిక్త సర్వసంగములఁ దొలఁగించి నాసంగతిమాత్రమే కలిగించును. యోగాదు లట్టివి కావు. యోగసాంఖ్యాదులు చిత్తమును నిర్మలము చేయుటచే నేకాగ్రత కలిగించును గావున వాని మూలమున భక్తి కుదురును. అట్లే సత్సంగతి గురూపదేశ సత్త్వోపాదనాది ప్రణాళికవలనఁగదా భగవంతుని వశపఱచుకొనును. సాక్షాత్తుగఁ గాదుకదా. ఇఁక యోగమునకంటె సత్సాంగత్యమున నేమివిశేష మందువేని వినుము.

సత్సాంగత్యముచేతనే దైత్యులు రాక్షసులు ఖగమృగములు గంధర్వులు నప్సరసలు నాగులు సిద్ధచారణ గుహ్యకులు విద్యాధరులు మనుష్యులందు వైశ్య స్త్రీ శూద్ర చండాలురు రజస్తమః ప్రకృతులు

నాయందు యుగయుగములందు సత్సంగము చేత నా పదమును బ్రాపించిరి. వృత్రుండు ప్రహ్లాదుండు వృషపర్వుండు బలి బాణుండు మయుండు విభీషణుండు లోనగు దైత్యరాక్షసులును, సుగ్రీవ హనుమజ్జాంబవ ద్గజాది మృగములును, వానరులును గజేంద్రుండు, పక్షియగు జటాయువు, వైశ్యులలో తులాధారుండను వణిజుఁడు, ధర్మవ్యాధుఁడు కుబ్జయు, మందయుండు గోపికలు బ్రాహ్మణస్త్రీలు లోనగువారు వేదములఁ బఠింపకయు మహాత్ముల సేవింపకయు, వ్రతములఁ గాకయుఁ దపములు సలుపకయు నున్నను సత్సంగత్వముచేతనే నన్నుఁ బొందిరి. కేవల కామభయద్వేషాది భావముచేతనే యమళ దర్శన స్పర్శనాదులచే నన్నుఁ బొందినారు. ఎట్లనఁ గోపికలు తీవ్ర కామాత్మకమైన భావముచేతను, నగపన్నగములు నాదరముతోఁ నన్నుఁ జూచుట స్పృశించుట లోనగువానిచేతను, మఱియు మూఢబుద్ధులగు యమళార్జున కాళీయాదులు నాదివ్య స్పర్శనాదులను నిరస్త సమస్త ప్రతిబంధకులై యనాయాసముగ యోగ సాంఖ్య దాన, వ్రత తపో యజ్ఞ శాస్త్ర స్వాధ్యాయ సన్న్యాసంబుల నంత యత్నించియుఁ బొందరాని నన్నుఁ బొందిరి. అక్రూరుండు నన్ను రాముని బృందావనంబు నుండి మధురకుఁ దీసుకొనిపోవ నాయం దనురక్తచిత్తలగు గోపికలు తీవ్రవియోగ వేదనచే నెట్టి యితరసుఖమును గోరరైరి. బృందావనమందుఁ బ్రియతముఁడనైన నాతోఁ గూడి క్షణార్ధములవలె రాత్రులను గడపిన యా గోపికలే మద్వియోగమందా రాత్రులనే కల్పసమములుగఁ గడపిరి. నాయందలి యాసక్తిచే బద్ధలగు గోపికలు సముద్రమునఁ బ్రవేశించిన నదులవలె, సమాధియందుండు మునులవలెఁ, దమ దేహములను నామరూపములను దప్పదాపులను దెలియక యుండిరి. మత్స్వరూపము దెలియని యబలలయ్యు నాకు జారుఁడనియే యెంచి నాయందుఁ బ్రీతియుంచి నా సాంగత్యముచేతనే వేలకొలఁదిఁ బరబ్రహ్మమగు నన్నుఁ బొందిరి. కావున నుద్ధవా! విధినిషేధములఁ బాటింపక ప్రవృత్తి నివృత్తుల వదలి శ్రుతశ్రోతవ్యములకై శ్రమింపక సర్వదేహుల కాత్మయైన నన్నొక

నినే సర్వాత్మభావమున [illegible] యుక్త్యాకారణ కృత్యాకరణాది ప్రతిబంధక భయరహితుండవై [illegible] నన్నుఁ బొందుదువు. భయపడకుము, [illegible] సుస్థిరుఁగా నిల్పుము.

యోగేశ్వరేశ్వర! భవదీయ వాక్యప్రసంగములు మోక్షోపాయ విషయమైన సందేహములు నివర్తించునుగాని నా మనంబు భ్రమింపఁజేయు నొక్కసంశయంబు తొలఁగకున్నది. సర్వేంద్రియ ప్రాణ నియామకులకుఁ గర్త నీవా జీవుఁడా? దేవమనుష్యాది భావాత్మక సంసారమెవనికి? ఇంద్రియములకాధారము జీవుండా శరీరమా? నీవా? సుఖదుఃఖ హేతువులగు పుణ్యాపుణ్య కర్మములకారంభకుఁ డెవఁడు? సుఖదుఃఖభోక్త యెవఁడు? సంసార నివృత్త్యుపాయం బెద్ది? ఇట్టి సంశయంబులు నన్నుఁ బీడించుచున్నవనిన శ్రీకృష్ణుండు సర్వేంద్రియ వ్యాపారంబు లాత్మాయత్తమని చెప్పఁదలంచి తొలుత వాగింద్రియ వ్యాపారోత్పత్తిక్రమము నది యాత్మాయత్తమగుట నిట్లు చెప్పఁగాఁడంగె.

హృదయగుహాయందుఁ బ్రకాశించు జీవుఁడు శరీరస్థితి కాలంబునఁ బ్రాణముచేతను ద్ఘోషముచేతను గూడినవాఁడై మనోగ్రాహ్యమై సూక్ష్మమైన నాదము గలవాఁడగుచు నుచ్చారణవేళ హ్రస్వాది మాత్రలుగను గకారాదివర్ణములుగను, నుదాత్తాది స్వరములుగను, స్థూలతముఁడగుచున్నాఁడు. ఎట్టులనఁ గాష్ఠోదరమందలి యగ్ని తొలుత సూక్ష్ముఁడయ్యు బలముగ మథించినప్పుడు నాకాశంబున ననిలసహాయుఁడై మిణుఁగురులవలెనై క్రమముగ వృద్ధిఁబొంది హవిస్సుచేఁ బ్రజ్వలించునుగదా. అట్టులే వాగింద్రియ వ్యాపారరూప యగు వాణియు నా యధీనంబై యున్నయది. జీవప్రాణంబులు పరస్పరాయత్తంబులనియు శరీరావస్థితిదశయందు జీవుండు సంకుచిత ప్రకాశుండు కావున నజ్ఞుండగుట వాగింద్రియ వ్యాపారానుగుణమైన తచ్ఛేదనమందు నసమర్థుఁడనియు నెఱింగితివి కదా. అట్టులే పాదపాణీంద్రియములయు, నుపస్థమునయు, మూత్రపురీషోత్సర్గములయు, ఘ్రాణరసనాచక్షుస్త్వక్ఛ్రోత్రేంద్రియములయు, మనోభిమాన

మహత్తత్త్వములయు, రజస్సత్త్వతమోగుణ వికారములయు వ్యాపారములన్నియు నా వ్యక్తియని యెఱింగికొనుము. ఏకజాతిబీజంబులుత్పత్తియోగ్యంబైన క్షేత్రంబునుబొంది క్షేత్రానుగుణముగ వృద్ధి హ్రాసాదిరూపముల ననేకములుగ నగుచున్నవిగదా. అట్లైతే జీవుండు త్రిగుణపారవశ్యంబున బ్రహ్మాండంబున నుత్పత్తి నిధనములుగలవాఁడై వృద్ధి పరిణామాది రహితుఁడై యనేకరూపమున నుండియు నిత్యుఁడయ్యుఁ గాలక్రమమున దేహ తదనుబంధములందు నహంకార మమకార రూపమునఁ బ్రకీర్ణచైతన్యశక్తి గలవాఁడై దేవ మనుష్యాది నానారూపంబుల నొప్పుచుండు. వస్త్రమునందుఁ బేక పడుగునూలు పోగులవలె దేనియందు దేహేంద్రియప్రాణజాలముండునో యదియే సంసారవృక్షము. సంసారమన దేహంబు. ఈ వృక్షమనాదియుఁ గర్మాత్మకమునై కర్మములను పుష్పలను సుఖదుఃఖములను ఫలములను బుట్టించుచున్నది. ఈ సంసార తరువునకుఁ బుణ్యపాపములను రెండు బీజములు, రాగద్వేష భయాదులు వేళ్లు, మూఁడుగుణములు ప్రకాండంబులు. పంచభూతంబులు స్కంధంబులు శబ్దాది విషయంబులైదు రసంబులు, పదునొకొండింద్రియంబులు శాఖలు. జీవాత్మ పరమాత్మలను రెండు పక్షులతోఁగూడిన హృత్పద్మము గూఁడు. వాతపిత్తశ్లేష్మంబను మూఁడును వల్కలంబులు. భోగమోక్షంబులు రెండు ఫలంబులు. ఆధ్యాత్మికాది తాపత్రయాలవాలమునందుఁ బ్రతిష్ఠితము. భోగమోక్షములను రెండు ఫలములందు విషయాభిలాషగల జీవులనెడి గ్రద్దలు భోగఫలము భుజించును. అరణ్యవాసి హంసలు మోక్షఫలము ననుభవించు. ఏపురుషుండు ప్రకృతి పరిణామాత్మకమగుట మాయామయమై దేవత్వమనుష్యత్వాది బహు రూపములు గల సంసారతరువును గురువులచేఁ దెలిసికొనుచున్నాఁడో వాఁడే వేదవిదుఁడు. ఈ విధముగ గురూపాసనచేలభించిన యేకభక్తిచే విద్యయనెడి వాఁడిగల గండ్రగొడ్డలిచే ధీరుఁడప్రమత్తుఁడై జీవాశయ వృక్షమును నిశ్శేషముగ ఛేదించి నన్నుఁ బొంది యావల నాశస్త్రమును వదలవలయును.

సత్త్వము రజస్సు తమస్సు ననుమూఁడును ప్రకృతి పరిణామాత్మక మనోగుణములుగాని జీవుని గుణములుగావు. ప్రవృద్ధసత్త్వముచే రజస్తమస్సుల జయింపవలెను. ఆవల సత్త్వముచేతనే సత్త్వమును జయింపవలెను. వృద్ధియగు సత్త్వమువలన మద్భక్తిలక్షణంబగు ధర్మంబొదవు. శాస్త్రశ్రేయోనిమిత్తములచే నుత్తమములగు సాత్త్వికాహారముల సేవచే సత్త్వము వృద్ధియగు. దానివలన భక్తి యతిశయించు. సత్త్వవృద్ధివలనఁ గలిగిన భక్తి రజస్తమస్సులను నశింపఁజేయును. కావున మోక్షమునకు సత్త్వమునకంటె నుత్తమమైన యుపాయము లేదు. రజస్తమస్సులు నాశముకాఁగా నారెంటివలననైన మోక్షప్రతిబంధక పుణ్యపాపములు రెండును శీఘ్రమునందె నశించు. సాత్త్వికాహారము మాత్రమే సత్త్వవృద్ధికిఁ గారణము గాదు. ఆగమము, పుణ్యజలము, సాధుజనము, వివిక్తదేశము, బ్రహ్మముహూర్తాది రూప కాలము, ఫలాభిసంధిరహితకర్మము, జన్మము, ధ్యానము, మంత్రము, సంస్కారములను నీపదియును సత్త్వవృద్ధికి హేతువులేయగు. భగవద్భక్తులగువా రాహారాగమాదులలోఁ దేనిని ప్రశస్తముగాఁ జెప్పుదురో యది సాత్త్వికము. వారు దేనిని నిందింతురో యది తామసము. స్తుతినిందలు రెండును లేక యుపేక్షింతురో యది రాజసము. సత్త్వవివృద్ధికొఱకు సాత్త్వికాహారాదులనే పురుషుఁడు సేవింపవలయు, దానివలన మద్భక్తిలక్షణంబొదవు. దానివలన మత్స్వరూప స్వభావ యాథాత్మ్య గోచరంబైన జ్ఞానంబు తద్విషయకస్మృతి సంతతియు శబ్దాది విషయాదులందు మఱపుకలుగును. గుణత్రయపరిణామాత్మక దేహసాధ్యమైన సాత్త్వికాహారాది సేవల మూలముననైన సత్త్వశుద్ధి నిమిత్తముగాఁ గలిగిన భక్తియోగాత్మక విద్యచే రజస్తమస్సులు పూర్ణముగా నశింపఁగా దేహసంబంధ నిమిత్త పుణ్యపాపాత్మకా ధర్మములు నశించునని చెప్పితి వయినను గుణత్రయోత్పాద్యము దేహముగదా. అది యెట్లు స్వోత్పాద్యమైన సత్త్వవృద్ధ్యుపచితభక్తి మూలమునఁ దనకు మూలభూతమైన గుణత్రయముల నివర్తింపించి తానును నివర్తించు నంటివేని వినుము. అడవియందు వెదుళ్లు

రాపిడిచేఁ బుట్టిన యగ్నిచేత జ్వాలచే వనమెల్ల దహించి తానును శాంతిపొందునుగదా. అట్టులే గుణాసక్తి వశ్యమున జనించిన దేహాత్మాస్పదక క్రియలను నివర్తింపించును. అనిన నుద్ధవుం డిట్లనియె.

దేవా! యజ్ఞానాస్ప్రకాశనాది సేవచే రజస్తమోవృద్ధి, వాని వలనఁ బుద్ధ్యహంమ్మాత్మకాధర్మము, దేహాత్మాభిమానాద్యజ్ఞానము, శబ్దాదివిషయ స్పృహలును గలుగుచున్నవి. ఇట్లుండఁగాఁ గొందఱు దుఃఖస్థాన మిదియని యెఱిఁగి యెఱిఁగి యాపదలకు మూలమైన విషయ సేవనే చేయుచుందురుగాని వదలరు. అవియు కుక్కలు నొండు గాడిదలుఁ దమ్ముఁ బ్రేమించు మన్నను గాళ్ళచేఁ దన్నుచున్నను మగ కుక్కలు మగగాడిదలు వానివెంటఁ బోవుచున్నట్లును, గటికవాఁడు దన్నుఁ జంపఁ దెచ్చియున్నను నా మేఁకను గలయుఁగోరు నజము వలెను బురుషులును దమకు హానికరములైన విషయముల నేల సేవించెదరు? అనిన భగవంతుఁ డిట్లనియె.

దేహమునకంటె నాత్మ భిన్నమను వివేకంబునఁ బ్రమత్తుఁడై వేఁడి నీళ్ళున్నట్లు * దేహాత్మల సంసర్గములచే దేహమే యాత్మగా నెంచు వానికి నేను స్థూలుఁడను, నేను కృశుఁడను, నను నిటువంటి యహంకారము కలుగుచున్నది. ఇట్టి యన్యథాబుద్ధిచే రాజసాహంకార సాత్త్వికాహంకారములతో మనంబున జనించు. రజోగుణయుక్తమైన మనస్సున వికల్పసహితంబైన సంకల్పంబు గలుగు. దానివలన భోగేచ్ఛయగు కామంబు జనించు. ఇది దేహాభిమానముగల జీవునకు భోగ్యపదార్థ గుణధ్యానంబున వానిని బొందకుండినఁ దాళుటే యసాధ్యమై యుండు. మనస్సు కామమునకు వశుఁడైనఁ వాఁడవిజితేంద్రియుఁడై రజోవేగ మోహితుఁడై యా కర్మముల ఫలము దుఃఖ మని తెలిసి తెలిసి యా కర్మములనే చేయుచుండును. ఇట్లు రజస్తమస్సులచే విక్షిప్తబుద్ధియు మూఢబుద్ధియు నయ్యు వివేకి మనస్సును

* వేఁడినీళ్ళు=వేడిమి యగ్ని గుణముకాని నీటి గుణముగాదు. అట్లున్నను నీళ్ళు వేఁడియని లోకులందురు. అట్టులే దేహిదేహముల విషయమై.

నిరోధించి నేర్పరికి కలవాఁడై వానిని దోషదృష్టిఁ జూచుచు వాని
యందు నసక్తుఁడుగాఁడు. దోషగుణ ధ్యానంబునఁ గామంబు నివర్తించు.
పాలెంతమధురము లయ్యు నందు విషము కలసినదని యెఱిఁగిన
వాఁడు వానిని గ్రావఁడుగదా. ఇట్లు దోషదృష్టిచే విషయ భోగము
లందు నాసక్తుఁడుగాని వాఁడు నేర్పరికగలిగి సరియైన కాలంబున
జితాసనుఁడు జితశ్వాసుఁడై సోమరిగాక విఘ్నములకు భయపడక
మెల్ల మెల్లన శుభ శ్రేయ భూతుఁడైన నాయందు మనస్సు నిలుప
వలయు. అన్నిటినుండి మనస్సు నాకర్షించి నాయందు నిలువవలయు
నను నీ యోగంబును నా శిష్యులగు సనకాదుల కుపదేశించితి ననిన
నుద్ధవుండు కేశవా! యెప్పు డేరూపంబున సనకాదులను నీ
వీ యోగం బుపదేశించితి వనిన భగవంతుఁ డిట్లనియె.

విష్ణువు హంస స్వరూపమున సనకాదులకుఁ దత్త్వ ముపదేశించుట.

బ్రహ్మదేవుని మానసపుత్రులగు సనకాదులు తండ్రిఁగని దుర్జ్ఞే
యము నసాధారణమునగు యోగవిధంబు నిట్లు ప్రశ్నించిరి. తండ్రీ!
శబ్దాది విషయంబులందు మనస్సు ప్రవేశించుచున్నది. మనస్సును
విడిచి విషయంబులు వర్తింపవు. ఇట్టులుండఁ బ్రకృతిసంబంధం బనర్థక
హేతువని విషయముల నతిక్రమింపఁగోరు ముముక్షువునకు మనస్సు
గుణముల విడుచుటగాని గుణములు మనస్సును విడుచుటగాని యెట్లు
లభించు? అని యడిగిన కొడుకులకుఁ గర్మసంకుచిత జ్ఞానముగల బ్రహ్మ
తడ వాలోచించియుఁ బ్రత్యుత్తరం బీయనేరక నన్ను స్మరించె.
అప్పుడు నేను హంసరూపంబున వారల డాసితి. అప్పుడా సనకాదులు
బ్రహ్మను మున్నిడుకొని నాకు నమస్కారాదులు గావించి తమ సందేహ
మును బ్రశ్నింపక నీ వెవ్వఁడవని యడిగిరి. నా ప్రత్యుత్తరంబు వినుము.

మీరు జ్ఞానులై ననునజ్ఞానులై నను నిట్లడిగియుండరు. ఏలంటిరా?
మీ ప్రశ్నం బాత్మవిషయంబా? దేహవిషయంబా? ఆత్మవిషయ

మంటిరా సర్వమేతాత్మకమగుటను నీ వెవ్వరవు మిమ్ము మీరును నన్ను నేనును నడిగికొంటిని గాన [illegible]. దేహబుద్ధిచే నడిగితిమంటిరా హంస స్వరూపము ప్రత్యక్షముగా గోచరించుచుండ నీ వెవ్వఁడవని యడుగుట యుపపన్నముగాదు. ఏలయనఁగా దేహములన్నియుఁ బంచభూతాత్మకములగుటచే సమానములు కావునఁ గారణ మడుగఁదగినది గాదు. కావున దానిఁ [illegible] యోగపరిశుద్ధమైన మనస్సుచే గ్రాహ్యమగు నాత్మస్వరూపము. పరిశుద్ధ వాగ్ద్రష్టలు లోనగు నింద్రియములచే గ్రాహ్యమగు నితరమగు నచేతనమును సర్వము నేనని నాకంటె వేరు లేదని యెఱుంగుఁడు. పుత్రులారా! నేనాత్మగాఁగల జీవునకు దేహసంబంధము కలుగుచుండఁగా మనస్సునందు గుణములు గుణములందు మన స్సావేశించును. పరస్పరము విడిచియుండదు. మరల మరల గుణములను ధ్యానించుట వలన మనస్సు గుణములం దావేశించును. గుణములు చిత్తప్రభవములు. నా స్వరూపము ధ్యానించునెడల గుణచిత్తములు రెండును బరస్పరము విడిచిపోవును. శబ్దాదిగుణపరిత్యాగోపాయ మాత్మరూప ధ్యాన మొక్కటియె. జీవుఁడు దేహమునకంటె విలక్షణుఁడను ననుసంధానముకుండ నట్టి ఫలములనే కలిగించును. జాగర స్వప్న సుషుప్తులు సత్త్వాదిగుణహేతువులవలన బుద్ధివృత్తులగు జీవుఁడు వీని కంటె విలక్షణుఁడును సాక్షియైయుండు. దేహసంబంధ రూపమగు సంసారబంధము జీవునకు గుణవృత్తుల నొసఁగును. మనస్సునకు శబ్దాదులందు భోగ్యతాది బుద్ధి నొసఁగును. కావున నవస్థాత్రయాతీత జీవశరీరకుఁడై తుర్యావస్థయందుండు నాయందు నిలిచిన మనస్సు గుణవృత్తులను ద్యజించు. ప్రకృతి విలక్షణుండై మదాత్మకుండైన జీవుని స్వరూపయాథాత్మ్యము ననుసంధించుటచేఁ జేతోవృత్తి త్యాగము ఘటిల్లు. దాన గుణచేతస్సులకుఁ ద్యాగము, దానివలన దేహసంబంధత్యాగము గలుగు. దానివలన నిశ్శేషముగ విషయ సంబంధములగు సుఖదుఃఖములకు నివృత్తియగు. దాన నిరతిశయానంద ప్రాప్తియునగు. అవస్థాత్రయ రహిత జీవస్వరూపము నను

సంధించునప్పుడును, బరమాత్మను విశేషముగ ననుసంధింపవలయును. జీవుండు తాను స్వతంత్రుండని దేవమనుష్యాది శరీరములు గలవాండని యభిమానయుక్తుండగుటే యహంకారము. అది యనాది. దాని వలన గలుగుబంధమే పరమపురుషార్థమునకు విఘాతము గలిగించునని బుద్ధిమంతుండెఱింగి మీందఁజెప్పిన తురీయావస్థయందు నిలిచి సంసారచింతను వదలవలయును.

దేవ మనుష్యత్వాద్యభిమానబుద్ధి దేహాత్మభేద ప్రతిపాదక యుక్తులచే నెంతవఱకు నివర్తింపకుండు నంతవఱకు నా పురుషుండెంత నిపుణుండైయున్న గన్నులు మూసి మేలుకొనియుండువాండయ్యు నీ విషయంబున నిద్రించువాండే. స్వప్నమును స్వప్నమని తలంపక జాగ్రద్దశనుగూడ నిద్రయని యెఱుంగనివాని వలె నశ్వరంబగు దేహంబును నాత్మయని నమ్ముచుండుఁగాని యది భ్రమయని తెలియఁడు. జ్ఞానైకరూపుడగు నాత్మకు దేవ మనుష్యాద్యాకారములు తచ్ఛరీరకృత బాలత్వ యువత్వ బ్రాహ్మణత్వాది భేదములు తద్బద్ధులు తత్కారణములు నితర విషయములు స్వప్నదృష్ట పదార్థములవలె మృషలు. ఎవండు జాగ్రద్దశయందు సమస్తేంద్రియములచేఁ బ్రతిక్షణ పరిణామాత్మక స్వభావముగల శబ్దాది విషయములను ననుభవించునో యెవండు తత్ప్రమాణములైనవానినే స్వప్నదశయందు స్వప్నావస్థయందు ననుభవించునో యెవండు సుషుప్తియందు విషయభోగముల నుపసంహరించునో యతం డొక్కండేగాని పెక్కురుగారు. అతనికిఁ బ్రత్యవస్థయందు భిన్నత్వమును లేదు. ఎట్లనగా వేని యింతసేపు నిద్రించి యిప్పుడే మేలుకొంటి ననుటచే నిరువు రొక్కండేకదా యగు. నిద్రపోవుటకు ముందుచేసిన పాపములను నిద్రలేచిన తరువాత నతండేకదా యనుభవించు. సర్వముకూడ నిద్రించినవాండును మేలుకొనిన వాండును నొక్కండేయని తెలుపును. కర్మనిమిత్త ప్రాకృతేంద్రియ ప్రవర్తనవంతుండగుట నతండే జాగరాద్యవస్థల మూంటను సాక్షియై యుండును. మనస్సు నవస్థలు మూండును వారివారి కర్మానుగుణముగ మదీయ సంకల్పరూపము లనుజ్ఞానముచేతను సత్త్వాది

మనోనిష్ఠ [illegible] గ్రంథములని [illegible]
వించి ప్ర[illegible]లను [illegible]
పదుక్తులను [illegible] స్త్రోత్ర
భోగ్యత్వాది [illegible] సంకల్పవికల్ప [illegible]
విలాసముగల [illegible] సర్వము [illegible] గాని
చక్రమువలె [illegible] జ్ఞానికి స్వరూప
స్వభావముగు [illegible] బహువిధములఁ
బ్రకాశించునుగాని యతనికి స్వరూపము దేవత్వ మనుష్యత్వరూప
లేవు. ఆ దేవమనుష్యాది భేదములు సత్యాదిగుణ పరిణామములు
మాయాస్వప్నములు కావున శబ్దాదులందుండి దృష్టిమరల్చి తృష్ణ
దొలించి నిరాకార [illegible] స్వరూపానుభవము కలిగి
దేహానుచింతనము మాని యుండవలయు. కట్టి పురుషునకు బూర్వ
మనాత్మబుద్ధిచే దృక్తముతొ నసమాధిన్యతిరిక్తకయునోసన భోజనాదు
లను మరలఁ గావించుచుండినను దానివలన మరల భ్రమ జనింపదు.
కావున సమాధి వలనఖీనిలేదు. దేహాంతర సంబంధమునకు నిమిత్త
మైన దేహాత్మాభిమానము మరలఁ గలుగదు. భగవద్ధ్యానము శరీర
పాతమునఁటకుఁ గావించుచుండవలయు. లేకుండిన మనఃకాలుష్య
ముచే సమాధియే గళితమగును. వలన నిష్కృష్టాత్మస్వరూపమునే
సాక్షాత్కరించుకొని దేహము హేయమను తలంపున దానియందు
మనస్సు కొంచెమైనను నిలుపఁడు. మదిరాపానముచే మత్తెక్కి
యొడలుమఱచి యుండువానికి దైవవశమునఁ గట్టుకొన్న వస్త్రము
దేహమునందుంచుట పీడిపోవుట తెలియదుగదా. సమాధి సిద్ధింపఁ
గనే యోగికి దేహము నశింపదు. అది యంతరాత్మయైన నాకు వశ
పడి యుండును. దేహారంభకమైన ప్రారబ్ధకర్మము నశించువఱకు
సప్రాణమై యుండును. అట్టైన జ్ఞానికి నజ్ఞానికి భేదమేమనిన యో
గికి సాక్షాత్కృతాత్మ వస్తువగుట మరల వానికి స్వప్నమందుఁ గనిన
పదార్థమువలె దేహాంతరము కలుగదు. అజ్ఞానికి దేహాంతర ప్రాప్తి
కలదు. విప్రులారా! మీకు రహస్యమైనను బ్రహ్మాత్మక స్వాత్మోప

సనము భగవదుపాసనము నుపదేశించితిని. మీరు గోరిన ధర్మము చెప్పుటకు హంసస్వరూపముతో వచ్చిన విష్ణుఁడనుగా నన్నెఱుంగుఁడు. బ్రాహ్మణోత్తములారా! సాంఖ్యయోగములకు ఋతాహింసాచరణమునకు సత్యమునకు, బాహ్యకర్మమును బుద్ధిమునకు, తేజమునకు, వైరాగ్యాది సంపత్తికిఁ, గీర్తికి, దమమునకు, నేనే యాశ్రయుఁడను. నిర్గుణుఁడను నిరపేక్షుఁడను సుహృత్తుఁడను నాత్మప్రియుఁడను వైషమ్యరహితుఁడను నగు నన్నే గుణసంధానాది సకల సద్గుణములాశ్రయించి యుండును. అని చెప్పి నావలన భిన్నసందేహులై సనకాదులు నన్ను భక్తిచే సంస్తవముల నారాధించి సంతోషపెట్టిరి. ఇట్లు వారిచేఁ బూజింపఁబడి బ్రహ్మ చూచుచుండ స్వస్థానముఁ జేరితిని.

శ్రీకృష్ణుఁ డుద్ధవునకు భక్తియోగము ముఖ్యమని బోధించుట.

అనిన నుద్ధవుం డిట్లనియె. కృష్ణా! బ్రహ్మవాదులు ధర్మాది శ్రేయస్సాధనములు పెక్కులు వచించెదరు. అందొక్కటి మాత్రమే ముఖ్యమా? లేక వికల్పముగ నన్నియు ముఖ్యములా? సర్వసంగములు మాని మనస్సు నీయందు నిలిపి యపేక్ష లేక కావింపఁబడు భక్తియోగము శ్రేయస్సాధనంబని నీవు చెప్పితివి. ఇది యితర శ్రేయస్సాధనములం దంతర్భూతమా? తద్వ్యతిరిక్తమా? వ్యతిరిక్తమగు నెడల రెంటికి సామ్యము గలదా లేదా? తారతమ్యము గలదేని యంగాంగీభావము గలదా లేదా? యని నా సంశయము. అనిన భగవంతుఁ డిట్లనియె.

ప్రాకృత ప్రళయకాలమున వేదసంజ్ఞితమైన నా వాక్కధ్యాతలు నధ్యాపయితలు లేక నష్టమయ్యెను. ఆవల నేను మదాత్మకమైన ధర్మమును గల్పాదియందు బ్రహ్మ కుపదేశించితి. ఆయన తన జ్యేష్ఠపుత్రుఁడగు మనువున కుపదేశించెను. ఆవల దానినే భృగు మరీచ్యత్ర్యంగిరః పులస్త్యపులహక్రతువులను సప్తర్షులు బ్రహ్మ వలన నేర్చిరి. ఆవల వారి పుత్రులు దేవదానవ గుహ్యకులు మను

ష్యులు సిద్ధ గంధర్వులు విద్యాధర చారణులు కిందేవులు కిన్నర కింపురుషాదులు నేర్చిరి. వారి ప్రకృతులు రజస్సత్త్వ తమస్సులచే భిన్నము లయ్యెను. కావున వారువారు భిన్నమతము లవలంబించి వారివారి ప్రకృతి కనుగుణముగా వేదములకుఁ జిత్రవిచిత్రార్థములు చెప్పఁగడఁగిరి. ఈ విధముగఁ బ్రకృతివైచిత్రిచే మానవులమతములు భేదించు. పారంపర్యమున నితర పాషండమతము లుద్భవించు. మదీయ మాయామోహితబుద్ధులగు పురుషులు వారివారి కర్మములను వారివారి రుచులకుఁ దగినట్లు శ్రేయో మార్గము లని యనేక విధములఁ బలుకుచుందురు. ఒకఁడు ధర్మమును, వేఱొకఁడు యశస్సును, కామము నొకఁడు, సత్యమును శమదమములు వేఱొకఁడు, శ్రేయస్కరమని పలుకును. ఒకఁడైశ్వర్యమే పురుషార్థ మనును. కొందఱు నాస్తికులు సంపదయుఁ గడుపారఁ దినుటయు శ్రేయస్కర మందురు. కొందఱు ధర్మకర్మములు నిష్టాపూర్తములు నేకాదశ్యాది వ్రతములు, కొందఱు యజ్ఞ దాన తపో యమ నియమములు శ్రేయస్కరమందురు. వీని యన్నిటివలనను వీరికిఁ బ్రాప్తించు కర్మనిర్మిత లోకము లాద్యంతములు గలవి. ముందు దుఃఖమును గలిగించునవి మోహావసానములు. క్షుద్రానందములు. దుఃఖ గర్భితములు. నా యందు మనస్సు నిలిపి యన్నిట నిరపేక్షులయిన వారికి నావలనఁ గలుగు సుఖము విషయాత్ముల కెట్లు గలుగు. నాయందు మనస్సు నిలిపి సంతుష్టుఁడై సమచిత్తుఁడై యే హేతువున నభిలషింపఁదగిన యితరపదార్థము లేనివాఁడై దాంతుఁడై శాంతుఁడై యుండువానికి సర్వకాల సర్వావస్థలు సర్వదిక్కులు సుఖమయములే. నాయం దర్పితమైన చిత్తము గలవాఁడు నన్నుఁదప్ప నితరమైన బ్రహ్మపదము మహేంద్రపదము సార్వభౌమత్వము పాతాళైశ్వర్యము యోగసిద్ధులు నింతయేల మోక్షమైనను గోరఁడు. నీవలె బ్రహ్మయు శంకరుఁడు సంకర్షణుఁడు శ్రీదేవియుఁ దుదకు నా మూర్తియుఁ నాకుఁ బ్రియతమములు గావు. నిరపేక్షుఁడు శుచి శాంతుఁడు నిర్వైరుఁడు సమదర్శనుఁడు నగువాఁ డెందెందుబోవు నందందు నేనును దత్పాదరేణు

పులఁ బవిత్రుఁడను గాఁ గోరి యతని ననుసరించి పోవుచుందును. నాకంటెఁ గోరఁదగిన వేఱొకవిషయము లేదని యుండువారును, నాయందనురక్తి గలవారును, శాంతులును, మహాత్ములును, సకలజీవవత్సలులును, నిష్కాములబ్ధబుద్ధులును, నాదనుభవ సంభోగానందసుఖము ననుభవింతురు. వారు మోక్షసుఖమునుగూడఁ గోరరు. నాభక్తుఁ డప్రారబ్ధ దశయందు నజితేంద్రియుఁడయ్యు నిరంతరము పెరుఁగు భక్తిచే విషయములచేఁ బరాభవము నొందఁడు. అగ్ని యెట్లు తాఁ గొంచెముగ నుండి నను గొంచెము కొంచెముగ సమిధలు చేర్చుచున్నచో రేఁగి సర్వము భస్మముచేయునట్లు మద్విషయభక్తియుఁ బాపముల నెల్ల నిర్మూలించును. ధర్మముగాని సాంఖ్యయోగములుగాని స్వాధ్యాయ తపస్త్యాగములు గాని యూర్జితమైన నా భక్తివలె నన్ను సాధింపలేవు. సాధువులకుఁ బ్రియుఁడను నాత్మయు నగు నేను శుద్ధమైన యొక్క భక్తిచేతనే గ్రాహ్యుఁడనగుదును. మద్విషయభక్తి చండాలునైనను జాతిదోషము నుండి పవిత్రునిఁ జేయఁగలదు. ధర్మసత్యదయోపేతుఁడును, విద్యాతపోయుక్తుఁడును నైనను భక్తిరహితుఁడు పవిత్రుఁడు గానేరఁడు. గగ్గురుపాటు, కరఁగుచున్న మనస్సు, నానందబాష్పములు లేక శుద్ధభక్తి యెట్లగును? భక్తి లేకున్నఁ జిత్తశుద్ధి యెట్లగు? డగ్గుత్తికతోఁ గరఁగుచున్న మనస్సుతో, నొకచో నేడ్చుచు, నొకచో నవ్వుచు, నొక్కచో సిగ్గువిడిచి పాడుచు, నాడుచు, నాభక్తియోగముఁ గూడినవాఁడు లోకంబును బావనంబు జేయును. కొలిమియందగ్నిలో నుంచఁబడి తిత్తులచే నూఁదఁబడిన బంగారు మలమును విడిచి నిజస్వచ్ఛస్వరూపమును బొందినట్లు భక్తియోగమున భుక్తావశిష్ట కర్మమును బోనాడుకొని యావల నన్నుఁ బొంది స్వస్వరూపమున వెలుఁగుచుండును. మదీయ పుణ్యకథాశ్రవణముచేఁ గర్మధ్వంసమైన జీవుఁడు పునర్బద్ధుఁడగుకొలఁది నంజన యోగమువలన నేత్రరోగము పోయినవాఁడు వస్తువులను యథాస్థితిఁ జూచునట్లు సూక్ష్మతత్త్వమును జూడఁగలగును. విషయముల ధ్యానించు చిత్తము విషయములందే యాసక్తమగును. నన్ను స్మరించు చిత్తము నాయందే లీనమగును. కావున

శ్రవణధ్యానాదులు నా భక్తి యుదయింపఁజాలదు స్వప్నమనోరథతుల్యమైన శబ్దాదివిషయధ్యానమును విడిచి మద్భావభావితంబైన చిత్తమును నాయందే నిలుపుము. స్త్రీలను తత్సంబంధులను దూరమునంద వదలి సావధానచిత్తుఁడై నిర్భయుఁడై యేకాంతస్థలమునఁ గూర్చుండి యేమఱక నన్ను ధ్యానింపవలయు. స్త్రీసంగమువలనను స్త్రీసంగుల సంగమువలనను గలుగునట్టి క్లేశము మఱి యేసంగముచేతను గలుగదు. అనిన నుద్ధవుఁ డిట్లనియె.

—♦శ్రీకృష్ణుఁ డుద్ధవునకు ధ్యానయోగప్రకారము చెప్పుట♦—

కృష్ణా! ఏకాంతస్థలమునను నన్ను ధ్యానింపుమని యంటివి. ఏ ప్రకారమున నిన్నెట్టివానిఁగా ముముక్షువులగువారు ధ్యానింపవలయు నెఱింగింపుమనిన భగవంతుఁ డిట్లనియె.

మిట్టపల్లములు లేక సమముగానుండు ప్రదేశమున దేహము మెడ శిరస్సు సమముగ నుండునట్లు సుఖాసనమునఁ గూర్చుండి చేతులు తొడలమీఁదనిడి నాసాగ్రమునఁ జూపునిలిపి పూరకకుంభకరేచకములచేఁగాని రేచకపూరకకుంభకములచేఁగాని మెల్ల మెల్లగఁ బ్రాణాయామంబు సలిపి నియతేంద్రియుఁడై మెల్లగ నభ్యసింపవలయు. హృదయస్థితంబైన యోంకారమును ఘంటానాదమువలె నవిచ్ఛిన్నముగఁ దామరతూఁడులోనుండి తంతువునుదీసినట్లు సూక్ష్మనాదయుక్తముగఁ బ్రాణవాయువుచే లేపి దానిని ధ్యానించుచు మరల నోంకారమును హృదయమందు నిలుపవలయును. ఇట్లు ప్రణవముతోడఁ బ్రాణాయామమును మూఁడు సంధ్యలందును నొక్కొక్కసారి పదిపదిమార్లభ్యసించిన నెలలోపల నతఁడు వాయువును గెలుచు. ఇట్లు వాయువును గెలిచినపిమ్మట శరీరమునందు నూర్ధ్వనాళ మధోముఖముగ నరఁటిపూవువలె ముకుళించియుండు హృదయకమలమును నూర్ధ్వముఖమధోనాళముగ వికసించిన యష్టపత్రములు దుద్దుగలదానిగ ధ్యానింపవలయు. ఆవల దానియందలి కర్ణికయందు సూర్యచంద్రాగ్నిమండలము లొకదానిపై నొకటి వరుసగనున్నట్లు

ధ్యానింపవలయును. ఇది ధ్యేయమైన యాత్మస్వరూపము. ఈ వహ్ని మధ్యమున వక్ష్యమాణవిధముగ శుభాశ్రయమైన నా రూపమును ధ్యానింపవలయును. మేఘశ్యామంబును, ప్రశాంతంబును, ప్రసన్నముఖమును, దీర్ఘములై సుందరములైన నాలుగు చేతులును, మిక్కిలి సుందరమైన గ్రీవము, శోభనములైన కపోలములు, శుభ్రమైన చిఱునవ్వును, సమానకర్ణంబులఁ బ్రకాశించు మకరకుండలములు, కనకాంబరము, శ్రీవత్సలక్ష్మి నికేతంబును, శంఖచక్రగదాపద్మ వనమాలా విభూషితంబును, నూపురములచే విలసిల్లు పాదంబులను, కౌస్తుభ ప్రభాంచితంబును, ప్రకాశించు కిరీటకటకకటి సూత్రాంగదములచే నొప్పిదంబును, సర్వాంగ సుందరంబును, హృద్యంబును. ప్రసాద సుముఖేక్షణంబును, సుకుమారంబునగు నా రూపమున సర్వాంగములందు మనస్సు నిలిపి ధ్యానింపవలయు. ఆవల సర్వాంగములందు వ్యాపించిన మనస్సు నాకర్షించి యొక్క సుస్మిత ముఖమునందే నిలిపి దానిని దప్ప నితరంబేదియు నేని భావింపరాదు. ఇట్లు ముఖరూపము చక్కఁగ ననుభవమునకు వచ్చిన పదపడి మనస్సును దానియందుండి యాకర్షించి యపరిచ్ఛిన్నంబైన యాకాశంబున నిలుపవలయు. తరువాత దానిని వదలి మత్స్వరూప రూపాను సంధాన నిష్ఠుఁడై ధ్యాతృ ధ్యాన క్రియాదులనైనఁ గొంచెమేనిని జింతింపక యుండవలయు. ఇట్లు సమాధిదశయందుఁ బరిశుద్ధ జీవాత్మయందు నంతరాత్ముఁడుగా నుండు భగవంతుఁడు మాత్రమే ధ్యేయుఁడు. ఇట్లు సమాహిత మతి యగువాఁడు సర్వాత్మలయందుఁ బ్రవేశించి ధారకుండనై యుండు ప్రత్యగాత్మయందును బ్రత్యగాత్మను నాయందును దీపాలందు సూర్యప్రభవలెఁ జూచును. ఇట్టివిఘ్నహతముగాని తీవ్ర ధ్యానముచేఁగూడిన మనస్సుగల యోగి శీఘ్రకాలమునఁ గర్మేంద్రియ జ్ఞానేంద్రియములవలనగు దేహాత్మభ్రమ స్వతంత్రాత్మభ్రమ వదలి నిర్వాణపదమునొందును.

శ్రీకృష్ణుఁ డుద్ధవునకు యోగసిద్ధులఁ దెలుపుట.

జితేంద్రియుఁడై స్థిరచిత్తుఁడై జితప్రాణుఁడై నాయందు మనస్సుంచు యోగికి సిద్ధులును లభించునుగాని యవి పరమపదప్రాప్తికి

విఘ్నకారణములగుట వాని యందాసక్తి గలవాఁడవు గాకుమనిన నుద్ధవుం డిట్లనియె.

ఎట్టిధారణవలన నెట్టి సిద్ధిగలుగు ? సిద్ధులెన్ని ? సిద్ధులకు నీవే కదా సిద్ధిప్రదుండవు ? అనిన భగవంతుఁ డిట్లనియె. యోగపారగులు సిద్ధులు పదునెనిమిది యందురు. అందు మత్ప్రాప్తి ప్రయోజనము లెనిమిది. తక్కిన పది సంస్కార హేతువులు. దేహసిద్ధులణిమ మహిమ లఘిమ ప్రాప్తి యనునవి. సర్వ ప్రాణేంద్రియములతోఁ దత్త్వధిష్ఠాత్రు దేవతాస్వరూపమున సంబంధము. ప్రాకామ్యంబు దృష్టాదృష్ట పదార్థం బులందు భోగదర్శన సిద్ధి. శక్తి ప్రేరణంబగు నీశత్వము విషయ భోగాసంగంబు. వశిత్వంబు కోరిన సుఖము గలిగించుకొని యనుభ వించుట యనునది. ఇది యెనిమిదవ సిద్ధి. ఈ యెనిమిది సమాధి యోగమువలన స్వభావముగఁ గలుగు సిద్ధులు. దేహము ముదియ కుండుట, యాఁకలి దప్పులు లేకుండుట; దూరదర్శనము, మనో జవము, దూరశ్రవణము, కామరూపము, పరకాయ ప్రవేశము, స్వచ్ఛందమృతి, దేవతాస్త్రీలతోఁ గ్రీడించుట, సంకల్పసిద్ధి, యాజ్ఞా ఽప్రతిహతత్వము, త్రికాలజ్ఞత్వము, ద్వంద్వజయము, పరచిత్తాభి జ్ఞత, జలవాయ్వగ్ని విష స్తంభనము, నపరాజయ మివి యన్నియు యోగసిద్ధులు.

ఏయే ధారణవలన నేయే సిద్ధులు గలుగునో చెప్పెదవినుము. మచ్ఛరీరభూత సూక్ష్మమాత్రోపాసకుం డణిమ యనుసిద్ధిని బడయు. మహత్తత్త్వ శరీరకుండనైన నాయందు విషయాంతర నివృత్తంబైన మనస్సును జక్కనిలుపునేని మహిమ సిద్ధించు. పరమాణు మయుండ నైన నాయందుఁ జిత్తంబు రంజింపఁజేసి సూక్ష్మకాలావస్థితత్వము ధ్యానించువాఁడు లఘిమ సిద్ధిఁ బొందును. వైకారికాహంకార శరీర కుండనైన నాయందు నేకాగ్రంబుగ మనస్సు నిలుపునతఁడు సర్వేం ద్రియముల కధిష్ఠాతయై ప్రాప్తియను సిద్ధి పొందును. పూసలలోని దారమువలె స్వకార్యముల కన్నిటికి నాధారభూతమైన మహత్తత్త్వ శరీరంబు గల నాయందు మనస్సు నిలుపునతఁడు దృష్టాదృష్టార్థ

వ్యాపారోపయుక్త జ్ఞానాదియుతంబును బరమేష్ఠిభావంబును బొంది ప్రాకామ్యం బను సిద్ధిని బొందును. సర్వవ్యాపకుండును సృష్ట్యాది వ్యాపారక్రమ నిర్వాహకుండును గాలవిగ్రహుండును నగు నాయందు మనస్సునిలుపు నతండు క్షేత్రక్షేత్రజ్ఞులఁ బ్రేరించు శక్తిగలవాఁడై యీశత్వమును బొందును. జాగరస్వప్న సుషుప్తులను నవస్థాత్రయములు లేనివాఁడై తురీయుఁడు వాచ్యాగ్రుఁడై పరిశుద్ధ జీవాత్మస్వరూప శరీరకుండై జీవులకుఁ బ్రాప్యప్రాపకుండును నగుచు నారాయణాఖ్యుండనై జ్ఞానశక్తి బలైశ్వర్య తేజోవీర్యాది షాడ్గుణ్యసంపూర్ణుండగుట భగవచ్ఛబ్దవాచ్యుండనగు నాయందు మనస్సు నిలుపువాఁడు నా ధర్మమందు నిలిచినవాఁడై నా స్వభావము గలవాఁడై నిరాసంగరూపంబైన వశిత్వముం బొందును. నిర్గుణుండనైన బ్రహ్మంబనైన నాయందు యోగపరిశుద్ధ మనస్సు నుంచువాఁడు పరమానందమును బొందును. సర్వకామములు నాయానందమున నవసానము నొందుచున్నవి. శ్వేతద్వీపపతియు సర్వాత్మకుండును ధర్మనిర్వాహకుండును నగు నాయందు మనస్సు నుంచువాఁడు పవిత్రాత్ముండై షడూర్మిరహితుండై శ్వేతరూపమును బొందును. ఆకాశాత్మకుండును బ్రాణశరీరకుండును నగు నాయందు మనస్సుచేఁ బ్రాణఘోషమును ధ్యానించి దూరశ్రవణ సిద్ధిని బొందును. సూర్యునిఁ గంటియందును, సూర్యునియందుఁ గన్ను యోజించి యాసంయోగమున నన్ను ధ్యానించునతఁడు సూక్ష్మదృష్టి కలిగి దూరదర్శన సిద్ధిని బొందును. నాయందును మనస్సు నిలిపి ప్రాణవాయువుతోడ దేహమును సంయుక్తపఱచి ధ్యానించునతఁడు మద్విషయక ధారణాప్రభావంబున మనోవేగంబు గలవాఁడగు. ఏరూపమెత్తఁగోరునో యారూపమున మనస్సు నిలిపి ధారణచేయువాఁడు మద్యోగబలంబున నారూపంబు ధరింపఁ గలవాఁడగు. పరకాయంబు దాను బ్రవేశించి యందుండునట్లుగ భావించువాఁడు తుమ్మెద యొకపువ్వును విడిచి వేఱొక పువ్వునకుఁ బోవునట్లు ప్రాణేంద్రియ యుక్తుఁడై యాదేహమున వాయువువలెఁ బ్రవేశించు. మడిమచే గుదమును బీడించి ప్రాణమును గ్రమముగ హృదయోరఃకంఠ

మూర్ధములందు నిలిపి బ్రహ్మరంధ్రమునఁ బ్రాణము విడుచునతఁడు బ్రహ్మలోకమును బొందు స్వచ్ఛంద మరణుండగు. దేవోద్యానాది కంబులఁ గ్రీడింపఁగోరునతఁడు నాయందుద్రిక్తరూపంబైన శుద్ధసత్త్వంబును జింతించెనేని యట్టి సత్త్వమయుని సురస్త్రీలు విమానములతోడ సమీపింతురు. ఎవ్వఁడెన్నఁడెట్టి యది సంకల్పించునట్టివాఁడు సత్యసంకల్పుఁడ నగునన్ను సదాసక్తచిత్తుఁడై ధ్యానించెనేని స్వసంకల్పసిద్ధిం గాంచు. ఈశిత్వవశిత్వగుణయుక్తుఁడనగు నన్ను ధ్యానించునతని యాజ్ఞ నాజ్ఞవలె నప్రతిహతంబగు. నాభక్తిచే శుద్ధమైన యంతఃకరణంబు గల యోగి నాభక్తిప్రభావంబున జననమరణాది గోచరజ్ఞానయుక్తమైన త్రికాలజ్ఞత్వంబును బొందు. యోగయుక్తుఁడై నామీఁద మనస్సు నిలిపిన మునిని జలజంతువులు నీటిని బాధింపలేనట్టు లగ్నిజలాదు లతనిని బాధింపఁజాలవు. శ్రీవత్సలాంఛనుండు నస్త్రయుక్తుండును ధ్వజాతపత్రవ్యజన సమేతుండును నగు నాయవతారమూర్తుల ధ్యానించు నతఁ డపరాజితుండగు. ఉపాసనుఁడై యోగధారణచే నన్ను ధ్యానించు నతని కీసిద్ధు లన్నియు లభించు. జితేంద్రియుండును దాంతుఁడును జితశ్వాసుఁడునై నాయందు ధారణ చేయు మునికి దుర్లభమగు సిద్ధి యొదియు లేదు ఉత్తమయోగంబుతోఁగూడి నన్నుఁ బొందఁగోరువాని కివియన్నియుఁ గాలక్షేపణ హేతువులైన విఘ్నములగు జన్మౌషధ తపోమంత్రములచేఁ గలుగు సిద్ధు లెల్ల యోగముననే లభించును గావున వీనికై శ్రమించుచు మత్సాలోక్యాది సిద్ధి నపేక్షించి యోగంబున వీనికై వ్యర్థపుచ్చరాదు. సర్వసిద్ధులకు సాంఖ్యయోగంబులకు ధర్మమునకు బ్రహ్మవాదులకు నేను హేతువను, పతిని, ప్రభువను. జీవమనుష్యాది భూతములందు నాకాశాది భూతములవలె నేను సర్వదేహుల లోపల వెలుపల నావరణ రహితుండనై యుండు ననిన నుద్ధవుఁ డిట్లనియె.

—♦ శ్రీకృష్ణుఁ డుద్ధవున కాత్మవిభూతులు చెప్పుట. ♦—

దేవా! నీవు సాక్షాత్పరమబ్రహ్మవు. ఆద్యంత రహితుఁడవు. ఆవరణరహితుండవు. సర్వప్రాణుల యుత్పత్తిస్థితిలయ కారణుండవు.

అజితాత్ములకు దుర్జ్ఞేయుండవు. ఐనను నిన్ను వేదాంతవిదులు నానా భూతముల యథావస్థితాకారములచేఁ బూజింతురు. పరమర్షులు నిన్నే యే భావంబులం దుపాసించి సిద్ధి నొందుదురు? అవి నాకు వచింపుము. భూతములందు నీవు గూఢుండవై చరింతువు. కావున భూతాత్మ! నీవా భూతముల నెల్లఁ జూచుచున్నను మోహితములైన యవి నిన్నుఁ జూడఁ జాలవు. ఓ మహావిభూతీ! స్వర్గ మర్త్య పాతాళంబులందుఁ గానవచ్చు నీ విభూతుల నెల్ల నాకు వివరింపుము. తీర్థస్థానంబైన నీ పాదపద్మములకు నమస్కరించెదను. అనిన భగవంతుఁ డిట్లనియె.

ఉద్ధవా! కురుక్షేత్ర సంగర కాలంబున స్వజనవధమునందు నిరుత్సాహితుఁడైన యర్జునుఁ బ్రబోధించు సమయంబున నతం డడిగిన నా విభూతుల వచించితి. ఇప్పుడు నీకును జెప్పెదవినుము. ఈభూతములకెల్ల నాత్మను నేనే. సుహృదుండను నేనే. ఈశ్వరుండను నేనే. సమస్తభూతముల జన్మస్థితిలయములకు హేతువు నేను. సర్వభూతములు నేన, ప్రశస్తగతిమంతుల గతి నేన. అనర్థప్రాపకతచే గణనీయములలో గాలంబు నేను. సత్త్వాదిగుణముల సామ్యము నేను. గుణవంతుల స్వభావగుణంబు నేను. గుణత్రయవంతులయందుఁ బ్రథమకార్యంబు నేను. మహత్తుల మహత్తత్త్వంబు నేను. సూక్ష్మములలో జీవుఁడు నేను. దుర్జయములలో మనస్సు నేను. దేవతలలో హిరణ్యగర్భుఁడ నేను. మంత్రంబులందు నక్షరత్రయాత్మకంబైన ప్రణవంబు నేను. అక్షరములం దకారంబు నేను. వేదములలో గాయత్రి నేను. సర్వదేవతలలో నింద్రుఁడ నేను, వసువులయందుఁ బావకుఁడ నేను. ఆదిత్యులయందు విష్ణువ నేను. రుద్రులందు నీలలోహితుఁడ నేను. బ్రహ్మర్షులందు భృగువు నేను. రాజర్షులందు మనువు నేను. దేవర్షులందు నారదుఁడు నేను. ధేనువులందుఁ గామధేనువు నేను, సిద్ధేశ్వరులందుఁ గపిలుఁడు నేను. పక్షులందు సుపర్ణుఁడు నేను. ప్రజాపతులందు దక్షుఁడు నేను. పితృలలో నర్యముఁడు నేను. దైత్యులందుఁ బ్రహ్లాదుఁడు నేను. నక్షత్రౌషధులలో సోముఁడు నేను. యక్షరాక్షసులలోఁ గుబేరుఁడు

నేను. ఏనుఁగులలోన నైరావతము నేను. జలజంతువులందు వరుణుఁడు నేను. తపింపఁజేయువారిలోన గ్రహతారకములలోన సూర్యుఁడు నేను. మనుష్యులందు రాజను నేను. గుఱ్ఱములందు నుచ్చైశ్శ్రవము నేను. ధాతువులందు బంగారు నేను. దండించువారిలోపల యముఁడు నేను. సర్పములందు వాసుకి నేను. నాగములందు ననంతుఁడు నేను. కొమ్ములు కోఱలుగల మృగంబులందు సింహంబు నేను. ఆశ్రమములందు సన్న్యాసాశ్రమము నేను. వర్ణములందు మొదటిది నేను. ప్రవాహ సుతీర్థములందు గంగ నేను. సరస్సులందు సముద్రము నేను. ఆయుధములందు ధనుస్సు నేను. ధనుష్మంతులందుఁ ద్రిపురాంతకుఁడు నేను. నివాసస్థానంబులలోన హిమాలయము నేను. వనస్పతులందు నశ్వత్థము నేను. ఓషధులయందు యవలు నేను. పురోహితులందు బృహస్పతి నేను. బ్రహ్మిష్ఠులయందు వసిష్ఠుఁడు నేను. సేనానులయందు స్కందుఁడు నేను. సన్మార్గ ప్రవర్తకులయందు బ్రహ్మ నేను. యజ్ఞములందు బ్రహ్మయజ్ఞము నేను. వ్రతములం దహింస నేను. శుచి పదార్థములందు వాయ్వగ్ని జలసూర్యరూపముగ నుండువాఁడను నేను. యోగములందు సమాధి నేను. జయశీలురయందు జయోపాయము నేను. కౌశలములయందు నాత్మానాత్మ వివేకవిద్య నేను. తార్కికులందు వికల్పము నేను. స్త్రీలయందు శతరూప నేను. పురుషులయందు స్వాయంభువ మనువు నేను. మునులయందు నారాయణుఁడు నేను. బ్రహ్మచారులందు సనత్కుమారుఁడు నేను. అనేకక శ్రేయస్సాధనములందు సన్న్యాసము నేను. క్షేమమునయందుఁ బ్రత్యగాత్మ స్వరూపానుసంధానము నేను. రహస్యములందు సూనృతమును మౌనము నేను. మిథునములందు నెవని దేహార్థములవలన మిథున ముద్భవించెనో యట్టి యజుఁడు నేను. అనిమిషములందు సంవత్సరము నేను. ఋతువులందు వసంతము నేను. మాసములందు మార్గశీర్షము నేను. నక్షత్రములం దుత్తరాషాఢ చతుర్థపాదంబైన యభిజిత్తు నేను. ద్వంద్వసహులయందు దేవలాసితులు నేను. వేదవిభాగకర్తలయందు ద్వైపాయనుఁడు నేను. దీర్ఘదర్శులయందు సూక్ష్మబుద్ధిగల శుక్రాచార్యుఁడు నేను. భగవంతు

లందు వాసుదేవుఁడు నేను. భాగవతులయందు నీవు నేను. కింపురుషుల యందు హనుమంతుఁడు నేను. విద్యాధరులందు సుదర్శనుఁడు నేను. రత్నములందుఁ బద్మరాగము నేను. సుందరపదార్థములందు బద్మకోశము నేను. తృణజాతులందు దర్భ నేను. హవిస్సులందు నావు నేయి నేను. వ్యవసాయంబులందు లక్ష్మి నేను. కితవులయందు నాగ్రహము* నేను. క్షమావంతులయందు క్షమ నేను. సాత్త్వికులందు సత్త్వము నేను. ఓజస్సులయందలి యింద్రియపటుత్వము నేను. సహస్సులయందలి ధారణ సామర్థ్యంబు నేను. బలవంతులయందలి శరీరబలంబు నేను. భాగవతుల భక్తియుక్తపూజాకర్మంబు నేను. మత్స్యాది నవమూర్తులలో సర్వకారణభూతమైన యాదిమూర్తి నేను. గంధర్వులయందు విశ్వావసు నేను. అప్సరసలయందుఁ బూర్వచిత్తి నేను. పర్వతంబులందలి స్థైర్యంబు నేను. భూమియందలి గంధంబు నేను. జలంబులందలి రసంబు నేను. తేజోవంతులలో విభావసుఁడ నేను. సూర్యేందు తారలలోఁ బ్రభ నేను. ఆకాశంబునందలి శబ్దంబు నేను. బ్రహ్మణ్యులందుఁ బలి నేను. వీరులయం దర్జునుఁడు నేను. భూతములందలి యుత్పత్తిస్థితిలయములు నేను. కర్మేంద్రియ జ్ఞానేంద్రియములందు వాని వ్యాపారంబు తదర్థ గ్రహణశక్తి నేను. పృథివ్యప్తేజో వాయ్వాకాశములు నేను. అహంకార మహత్తత్త్వములు నేను. ఏకాదశేంద్రియములు పురుషుఁ డవ్యక్తము రజస్సత్త్వ తమస్సులు ముక్తాత్మస్వరూపము నేను. వీని గణనంబును లక్షణయుక్తజ్ఞానంబును నే నీశ్వరుఁడుగాఁ గల జీవుఁడు సత్త్వాదిగుణములు తదాశ్రయభూతములైన యచిద్ద్రవ్యములు సర్వము నేను. నేనుగానిది యేదియు లేదు. కాలమున భూరేణువులనైన లెక్కింతుఁ గాని నేను సృజించిన కోటానకోట్లండములను లెక్కింప నేరన నందలి వస్తువులమాట చెప్పనేల ? తేజస్సు శ్రీధృతి యైశ్వర్యము హ్రీత్యాగము సౌభాగ్యము యశస్సు వీర్యము తితిక్ష విజ్ఞానము మంత్రము నివి యెందుఁ గానవచ్చునో యవియెల్ల నా యంశములు. నా విభూతులను సంక్షేపముగఁ జెప్పితిని. వేదములు చెప్పిన ట్లవియెల్ల నా

*ఆగ్రహము=పట్టుదల-చలము.

సంకల్పప్రభవంబులు. వాక్కును నియమింపుము. ప్రాణేంద్రియముల నియమింపుము. ఆత్మను నాత్మచే నియమింపుము. ఇట్లు చేసితివేని మరల సంసారమార్గంబునఁ బడవు. ఎవ్వఁడిట్లు వాఙ్మనసముల నియమింపఁడో వాని వ్రతతపోదానములు పచ్చికుండలలోని నీళ్ళవంటి వగును. కావున మనోవాక్ప్రాణేంద్రియముల మత్పరాయణుఁడై నాయందలి భక్తిచే నియమించెనేని మోక్షోపాయంబు సంపూర్ణమగు.

—♦ శ్రీకృష్ణుఁ డుద్ధవునకు భక్తిలక్షణధర్మము చెప్పుట. ♦—

అనిన నుద్ధవుం డిట్లనియె. దేవా! తొల్లి నీవు వర్ణాశ్రమాచారవంతులకుఁ దక్కినవారికైన నెల్ల నరులకు ననుష్ఠేయంబైన భక్తిలక్షణధర్మం బుపన్యసించితివి. ఎట్టులు స్వస్వవర్ణాశ్రమానుగుణంబైన ధర్మముచే ననుష్ఠించిన నీయందు భక్తికలుగు నట్టి యనుష్ఠాన ప్రకారంబు వచింపుము. పరమసుఖరూపంబైన ధర్మంబును దొల్లి బ్రహ్మాదులకు హంసరూపంబున నుపదేశించితివి. విశేషకాలము గడచుటచే నది యిప్పుడీలోకమున విస్మృతిం బొంది నష్టంబయ్యె. బ్రహ్మసభయందు విద్యలు మూర్తులు ధరించియుండు. అట్లుండినను నాలోకంబునను ధర్మంబును జెప్పువాఁడు చేయువాఁడు రక్షించువాఁడు నీవుతప్ప వేఱొకఁడు లేఁడన భూలోకమునమాట చెప్పనేల? ఇందును గర్తయు వక్తయు రక్షకుండును నీవ. నీ వీలోకము వదలిపోయిన మరల వక్త యెవ్వఁడుండు? సర్వధర్మజ్ఞా! యిట్టి నీవు త్వద్భక్తిలక్షణంబైనధర్మంబు నేయే యాశ్రమములవా రెట్లట్లు వర్తింపవలయు నాకు దేవా వర్ణింపుము. అనిన మానవక్షేమంబు కొఱకు భగవంతుండు సనాతన ధర్మముల నిట్లనియె.

నీప్రశ్నంబు ధర్మయుక్తంబు నరులకు ముక్తిసాధనంబు. కావున వర్ణాశ్రమానుగుణమైన ధర్మము వచింతు వినుము. తొలుతఁ గృతయుగమున నరులందఱు హంసంబను పేరుగల బ్రాహ్మణవర్ణము గలవారు. వారు పుట్టుటచేతనే కృతకృత్యులు. కావున నాయుగము కృతయుగ మనఁబడియె. అప్పుడు ప్రణవం బొక్కండె వేదంబు.

నేను వృషభరూపంబున ధర్మంబున్న నాలుగుపాదంబులఁ జరించితి. అప్పుడు మానవవర్గములు తపోనిష్ఠులై ధ్యానపరులై హంసంబైన నన్ను నుపాసించిరి. త్రేతాయుగంబున నా హృదయంబునుండి వేద విద్య యుద్భవించె. అప్పుడు నేను హోతా యధ్వర్యుఁడు నుద్గాత యను మూఁడు రూపంబులుగల యజ్ఞంబనైతి. అప్పుడు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు వైరాజపురుషుని ముఖబాహూరు పాదం బులు నాత్మాధార లక్షణంబులుగాఁ బుట్టిరి. ఆ నా జఘనంబు నుండి గృహస్థాశ్రమము. హృదయంబునుండి బ్రహ్మచర్యము, వక్ష స్థలమునుండి వానప్రస్థము, శిరంబునుండి సన్న్యాసము జనించె. వర్ణము లాశ్రమములు వారివారి జన్మభూమి ననుసరించి యుత్తమము లవలన నుత్తమములు. హీనములవలన హీనములు నయ్యె. శమ దమ తపః శౌచములు సంతోష క్షాంత్యార్జవములు మద్భక్తి దయాసత్య ములు బ్రాహ్మణస్వభావగుణములు. తేజోబలధైర్య శౌర్యతితిక్షౌదా ర్యోద్యమములు స్థైర్యము బ్రహ్మణ్యత్వ మైశ్వర్యము నను నవి క్షత్రియస్వభావగుణములు. ఆస్తిక్యము దాననిష్ఠ యదంభము విప్రసేవ యర్థార్జనమున నసంతుష్టి యనునవి వైశ్యస్వభావగుణములు. దేవ ద్విజ గోవులకు నిర్వ్యాజముగ శుశ్రూష సేయుట దానివలన లభించినదానితో సంతోషముండుట యనునవి శూద్ర స్వభావములు. అశౌచమనృతము చౌర్యము నాస్తిక్యము శుష్కకలహము కామము క్రోధ మర్థకామతృష్ణ లివి యంత్రసురపీడితులైన చండాలాదుల స్వభావగుణములు. అహింస సత్య మస్తేయము కామక్రోధలోభత్వ ములు భూతప్రియహితాభిలాష యనునవి సర్వవర్ణధర్మములు. స్వభావ మనిన బ్రాహ్మణాదిజన్మములకు హేతుభూతమైన ప్రాచీనకర్మవిశేషము తదనుసారి బుద్ధివిశేషములనియు నెఱుంగుము. బ్రాహ్మణునందు రజస్తమస్సుల నతిక్రమించి సత్త్వం బెక్కుడై యుండు. క్షత్రియునందు సత్త్వతమస్సుల నణఁచి రజోగుణంబు హెచ్చియుండు. వైశ్యులందు సత్త్వరజస్సుల నణఁచి యల్పంబుగఁ దమం బతిశయించు. శూద్రు లందు రజస్సత్త్వములకన్నఁ దమం బతిశయించు. తొలి మూఁడు

—♦ శ్రీకృష్ణుం డుద్ధవునకు వర్ణాశ్రమధర్మంబుల వివరించుట ♦—

వర్ణములవారు గురువు ద్విజత్వనామములుగ జన్మ ముపనయనంబునొంది బ్రహ్మచారులై గురుకులవాసంబు గావించి దాంతులై మౌంజీ కృష్ణాజినము బ్రహ్మసూత్రము కమండలువు ధరించి యభ్యంగనము వర్జించి జడలు దాల్చి యుండవలయును. తెలుపవస్త్రములు ధరింపరాదు. దంతధావనంబు గావింపరాదు. రంగువస్త్రములు గట్టరాదు. దర్భలు ధరింపవలయును. స్నాన భోజన హోమ జప మూత్రపురీష విసర్జన సమయంబులయందు మౌనము ధరింపవలయును. గోళ్లు తీయరాదు. కక్షోపస్థ రోమంబులనైన ఖండింపరాదు. ఒకప్పుడైన రేతస్సును బుద్ధిపూర్వకంబుగ విడువరాదు. బ్రహ్మచర్యవ్రతధరుండై జలంబుల మునింగి ప్రాణాయామము గావించి ప్రతిదినసావిత్రి వేయియు ననిమిది మార్లు జపించి సుస్నాతుండు గావలయును. ఉభయసంధ్యలయందు నగ్ని సూర్యుల నాచార్య గోవిప్ర గురువృద్ధ దేవతలను నియమితవాక్కై యుపాసింపవలయును. ఆచార్యుని నన్నుగా భావింపవలయును. ఆయన నెప్పుడైనను నవమానింపరాదు. గురువు సర్వదేవమయుండు గాన నాయనయందు మనుష్యబుద్ధియుంచి దోషము లెంచరాదు. సాయంప్రాతఃకాలంబుల భిక్షించి తెచ్చిన యన్నము నాయనకు నివేదింపవలయును. అంత స్వోపభోగ్యమై యనిషిద్ధమగు దానిని నాయన యనుమతిఁగొని భుజింపవలయును. గురుశుశ్రూష గావించి యాయన పండుకొనినప్పుడు కూర్చుండినపుడు పయనించునపుడు భృత్యునివలెఁ గృతాంజలియై కొంచెము దవ్వున నిలువవలయును. ఈవిధముగ భోగములు వర్జించి విద్యాభ్యాసము ముగియువఱకు నఖండవ్రతము సలుపుచు గురుకులవాసంబుఁ గావింపవలయును. ఇట్టి బ్రహ్మచారి వేదాధ్యయన కర్మఫల హేతుభూతంబైన బ్రహ్మలోకంబును బ్రాపింపఁగోరెనేని యావజ్జీవము దేహము గురువునకు స్వాధీనపఱచి బ్రహ్మచారియై యుండవలయును. ఇట్టివాఁడు నైష్ఠికుఁ డనఁబడు. గృహస్థాశ్రమంబు నవలంబింపఁ గోరువాఁ

యుపకుర్వాణుం డనంబడు. నైష్ఠికుండు గురువునందును నగ్ని యందును నాత్మయందును సర్వభూతంబులందును వేఱుబుద్ధిలేక పరముండనైన నన్ను బ్రహ్మచర్యవ్రతవిహిత సేవనసంపన్నుండై యకల్మషుండై యుపాసింపవలయు. స్త్రీదర్శన స్పర్శన సల్లాప పరిహాసములను మిథునకర్మంబును వర్జించు పశుపక్ష్యాదులం జూచుటయైనను నితం డగృహస్థుండగుట వర్జింపవలయు.

శౌచ మాచమనము స్నానము సంధ్యోపాసన మార్జనము తీర్థసేవ జపము సర్వాశ్రమస్థులకుం గర్తవ్యంబు. ఎల్లను నస్పృశ్యంబుల స్పృశింపరాదు. అభక్ష్యంబుల భక్షింపరాదు. అసంభాష్యంబుల భాషింపరాదు. ఇవి నియమంబులు. అసద్విషయంబుల ధ్యానింపకుండుట మనోనియమంబగు. అనృతాలాప మహితాలాపము వృథాలాపము వీనిని వర్జించుట వాఙ్నియమంబగు. నిషిద్ధభోగరాహిత్యంబు కాయనియమంబగు. ఇట్లు మనోవాక్కాయంబుల నియమించి సర్వభూతంబులందు మద్భావమునుంచుట యెల్లవారికి నియతము. ఇట్లు నైష్ఠికవ్రతధరుండగు బ్రాహ్మణుం డగ్నివలె వెలుంగుచు మద్భక్తుండై తీవ్రతపంబున దగ్ధకర్మాశయుండై ముక్తుండగు.

నైష్ఠికాశ్రమమున కశక్తుండై సమాప్తవిద్యుండగువానికిం గర్తవ్యంబులు వాకొనియెద వినుము. విదితవేదార్థుడగువాడు విద్యాసమాప్తి యనంతరము గురువునకు దక్షిణనొసంగి గుర్వనుజ్ఞ గొని యభిసమావర్తనాఖ్యంబైన స్నానంబుగావించి తక్కిన మూడాశ్రమంబులం దేదేని యొకటి ప్రవేశింప నిచ్ఛగొని గృహస్థుండో వానప్రస్థుండో కావలయు. బ్రాహ్మణుండగునేని సన్న్యాసంబునైన స్వీకరింపనగు. ద్విజుం డొకయాశ్రమమునుండి వేఱొకయాశ్రమమునం బ్రవేశింపవలయుంగాని యాశ్రమరహితుండై యుండందగదు. గృహస్థాశ్రమం బాకాంక్షించునతం డనిందితయు నదుష్టయు వయస్సునం జిన్నదియు సమవర్ణయు నగు భార్యను సారిది వివాహమాడవలయు. యజ్ఞాధ్యయన దానంబులకు ద్విజన్మలందఱు నర్హులు. అందుం బ్రతి

గ్రహాధ్యాపన యాజనంబులకు బ్రాహ్మణుం డొక్కడే యర్హుండు. ప్రతిగ్రహంబు * తపస్తేజో యశోనాశకంబు లని యెంచువాఁడు తక్కిన రెంట జీవింపనగు. ఆ రెంటియందును దోషదృష్టి గల వాఁడు శిలవృత్తిగాని కళ్ళంబులఁ బడిన గింజ లేఱి తిని జీవింపనగు. బ్రాహ్మణున కీ దేహంబు క్షుద్రకామోపభోగంబుల కుద్దేశింపఁ బడ లేదు. జీవద్దశయందుఁ గష్టించి తపంబు చేయువాఁడు పరలోకంబున ననంతసుఖంబు లనుభవించు. శిలోంఛవృత్తులఁ బరితుష్ట చిత్తుండగువాఁడు వైరాగ్యసహితుండైన నిజవర్ణాశ్రమోచిత ధర్మంబు ననుష్ఠించుచు మనస్సు నాయందు నిలిపి గృహంబుననుండియు మిగుల భోగాసక్తుఁడు గానివాఁడు ముక్తినొందును. మద్భక్తుండై శిలాదివృత్తులచే నుదరపోషణంబు జరగక కష్టించు నతనికి జీవనంబు గల్పించు నతనిని విపత్సముద్రమున నావపోలె నేను సకలాపదల నుండి తరింపఁజేయుదును.

రాజగువాఁడు ప్రజలనుదండ్రివలె సకల వ్యసనంబుల రక్షింప వలయు. ఊబిలోఁ జిక్కిన గజమును గజపతి లేవఁదీయునట్లు ధీరుఁ డగు రాజు తన్నుఁ దానే యుద్ధరించుకొనవలయు. ఇట్టి ప్రభువు సూర్య సన్నిభంబగు విమానంబున సర్వపాపవిముక్తుండై యింద్రు తోడ స్వర్గంబున మోదించు. అట్లు రాజు రక్షింపఁజేని కష్టదశయం దుండు బ్రాహ్మణుఁడు వాణిజ్యంబున నందు నిషిద్ధలవణ మాంసాది విక్రయంబునఁగాక స్వవ్యవసాయార్జ్జంబులైన తృణకాష్ఠాదుల విక్ర యించి యొండె, క్షత్రియవృత్తి నవధరించి శస్త్రజీవిక నొండె జీవింప నగుఁగాని నీచవర్ణ సేవ నిష్కృష్టమైన నాపదలందును జేయ నర్హంబుగాదు. క్షత్రియుం డాపదలందు వైశ్యవృత్తి నొండె వేట నొండెఁ గాదేని విప్రరూపంబున నొండె జీవింపనగుఁ గాని శ్వవృత్తి నెన్నఁడు నవలం బింపరాదు. ఆపదలందు వైశ్యుండు శూద్రవృత్తి జీవింపనగు. శూద్రుండు సాతెవృత్తి చాఁపలు నేఁతలోనగు వానిచే జీవింపనగు. ఆపద దొలఁగినంత వారు వారు మరలఁ దమ తమ కులవృత్తుల

* ప్రతిగ్రహంబు = దానము పట్టుట.

నవలంబింప వలయుఁగాని గార్హస్థ్యమ్ము నవలంబింపఁదగదు. వేదాధ్యయన బ్రహ్మయజ్ఞాదుల ఋషుల, సత్కారాది ప్రదానంబులఁ బితృదేవతల, బల్యన్నాదుల భూతంబుల, నతిథిపూజనంబులచే మనుజుల ప్రతిదినము యజింపవలయు. స్వవృత్తి వలనఁ బ్రాప్తంబైన యదృచ్ఛాలాభంబున సంగ్రహించిన ధనంబున భృత్యులఁ బోషించి మిగిలిన సొమ్మున యజ్ఞంబు లాచరింపవలయు. భార్యాపుత్రాదులందు మమకారము విడిచి కుటుంబి యయ్యు దేహంబున నభిమానము విడిచి జ్ఞానవంతుండై కానవచ్చు పదార్థములవలెఁ గానరాని స్వర్గాదిలోకంబులు నశ్వరంబులని యెంచ వలయు. దారపుత్రాద్యష్ట బంధుసంగమము ప్రపంచమందలి పాంథ సంగమంబట్టిది. నిద్రపోవు రాత్రి స్వప్నంబులఁ గలలవలె వీరు ప్రతిదేహ మారుచుండ వచ్చుచుఁ బోవుచుందురు. ఇట్లు ఆలోచించి సమాహిత చిత్తుండై యింటియందు నతిథివలె వసించుచు దానియందాసక్తిమాని నిర్మముఁడు నిరహంకారుఁడు గావలయు. స్మృతివిహిత కర్మంబుల నన్ని భజించుచు నుండవచ్చు. పుత్రసంతానముగలవాఁడు వనంబునకైనను వసింప నగు. కాదేని సన్న్యసింపవచ్చు. అట్లుగాక పుత్రమిత్రదారాధనాదుల నాతురుండై స్త్రీలకు వశుండై కృపణబుద్ధియై యుండు మూఢుఁడు మమకారాహంకారములు బద్ధుఁడగు. నా వృద్ధులైన నాతల్లిదండ్రులా వృద్ధులే. నా పిల్లలు చిన్నపిల్లలు గలదే. ఇల్లాలు లేత కూన లే. నేను లేకున్న వీరిగతి యెట్లో వారందరు దుఃఖితులై యెట్లు జీవింతురో యని గృహాదులయందుఁ దలఁపుచు దానివిడువలేనివాఁ డతృప్తుండై యిట్టి విచారముతోనే మృతుండై యంధతామసయో నులఁ బ్రాపించుచుండును.

వానప్రస్థాశ్రమంబు స్వీకరింపఁ గోరువాఁడు భార్యారక్షణ భారంబు పుత్రులందుంచి గాని భార్యతోఁ గూడి గాని వనమందే శాంతుఁడై డెబ్బదియేను వర్షంబుల ప్రాయంబువఱకు నుండవలయు. మరల నింటికి రాఁగూడదు. అప్పుడు కొంచెము వైరాగ్యము కలిగినను సన్న్యాసమున కధికారియగు. వనమునందుఁ బుట్టి పవిత్రంబులైన కందమూల ఫలంబులచే జీవించుచు నారచీరలు గట్టుకొని తృణపర్ణా

జినంబులోఁ గట్టి వసింపవలయును. కేశరోమ నఖశ్మశ్రురూపమలం
బుల ఛేదింపరాదు, దంతధావనంబు విడువ. ముమ్మాఱు స్నానము
గావింపవలయును. [illegible] నేలఁ బవళింపవలయును.
వేసంగియందు [illegible] నలుప్రక్కల మంటలు మండుచుండ
నడుమనుండి తపము గావింపవలయును. వానకాలమందు వర్షధార
లలోఁ, జలికాలమందు కుత్తుకబంటి నీళ్లలోఁ, నిలిచి స్వవర్ణాశ్ర
మోచిత తపస్సు గావింపవలయును. అగ్నిపక్వంబులైన కంద మూలం
బులను గాలపక్వంబులైన ఫలములను రోటియందుఁగాని రాతిమీఁదఁ
గాని దంచిన నివారధాన్యములను భుజింపవలయును. కాదేని దంతములనే
రోలుగాఁ జేసి నమిలి తినవలయును. జీవికకు వలయు కందమూలాదులు
సర్వము తానే యెప్పటికప్పుడు సంపాదించి తెచ్చుకొనవలయుఁ
గాని యితరులు తెచ్చినవిగాని మును ముందుగా దెచ్చి సేకరించి యుంచి
నవిగాని భుజింపరాదు. చరుపురోడాశంబులు వనభవంబుల చేతనే
తీర్పవలయునుగాని [illegible] పశుహింసచే యజింపరాదు. అగ్ని
హోత్రదర్శ పౌర్ణమాసములు చాతుర్మాస్యములు మొదలగు వైదిక
వాక్యముల నన్ను యజింపవలయును. ఇట్లు తపస్సుచే నరములు
బయటఁబడి శుష్కించువాఁడు నన్నుఁ దపోమయు నారాధించి ఋషి
లోకంబైన మహర్లోకంబున కరిగి యుండుఁడి యేని దేహాంతరమంద
యేని నన్నుఁ బొందును. ఇట్లతికష్టపడి సంపాదించిన మోక్షసాధన
మును గామము నిమిత్తము యుపయోగించు వానికంటె మూర్ఖుఁ
డెవ్వఁడు? ముసలితనమున దేహమున వణఁకు జనింప నిట్లు నియమము
జరప నశక్తుఁడగువాఁ డాత్మయందు నగ్నుల నారోపించి నాయందుఁ
జిత్తంబు నిలిపి యగ్నిని బ్రవేశింపవచ్చు.

—♦ సన్న్యాసి ధర్మములు * ♦—

కర్మఫల ప్రాప్తంబులైన స్వర్గాద్యూర్ధ్వలోకంబులు నరక
సమంబులని విరాగము జనించి నతఁ డావల సన్న్యసింపవలయును.

---

* వానప్రస్థ సన్న్యాసము లీకాలంబున నిషిద్ధములు.

యథావిధి శ్రాద్ధాష్టకాపూర్వకంబుగఁ బ్రాజాపత్యేష్టిచే నన్నర్చించి సర్వస్వము ఋత్విజున కొసంగి యాత్మయందు నగ్నుల నారోపించి నిరపేక్షుండై సన్న్యసింపవలయు. నాకల నుల్లంఘించి యితఁడు పరమపదంబుఁ బ్రాపించునుగదా యను నసూయచే దేవతలు సన్న్యసింపఁగోరు నతనికి దారపుత్త్ర బంధ్వాదిరూపంబులఁ బెక్కులు, విఘ్నంబులు కల్పింతురు. యతి వేసిన గతి వేదనుతు లెఱిఁగి సన్న్యాసి సర్వదా యప్రమత్తుండై చరింపవలయును. వలయునేని సన్న్యాసి కౌపీనము మాత్రము ధరింపనచ్చును. దండ కమండలువులు దక్కఁ దక్కిన వన్నియు ననాపత్కాలంబునఁ ద్యాజ్యంబులు. పరిశుద్ధ స్థలముగఁ జూచి యడుగిడవలయు. గుడ్డచే వడియఁగట్టిన నిర్మల జలంబులనే త్రావవలయును. సత్యముచేఁ బవిత్రమైన వాక్యమునే పలుకవలయు. కార్యాకార్యములు చక్కఁగా మనస్సున నాలోచించి కార్యమును మాత్రమే చేయవలయు. వాగ్దండమగు మౌనము, దేహ దండమగు కామ్యకర్మత్యాగము, మనోదండమగు ప్రాణాయామము నను నీ మూఁడు దండములు లేనివాఁడు వేణుదండములు ధరించినంత మాత్రమున యతి గాఁజాలఁడు. అభిశస్త పతితాదుల గృహంబుల విడిచి నాలుగు వర్ణంబుల నైనఁ బూర్వ ముద్దేశింపఁబడని యేడిండ్లలో భిక్ష గ్రహించి లభించినదానితో సంతుష్టుండై యుండవలయు. ప్రాణాత్యయ దశయందు మాత్రము వర్ణాంతర భిక్ష గ్రాహ్యంబు. ఇట్లు భిక్షించి తెచ్చిన యన్నంబును నూరి వెలుపలి జలాశయమునకుం గొనిపోయి యచ్చట యాచమించి మౌనియై యుపవర్తిన నన్నంబు యాచించిరేని వారికిఁ గొంతఁ పంచియిచ్చి తక్కిన యన్నమంతయు భుజింపవలయుఁ గాని కొంచమైనఁ బరిహరింపరాదు. ఒంటరియై నిస్సంగుఁడై బాహ్యాంత రింద్రియముల నియమించి యాత్మరతుఁడు నాత్మక్రీడుఁడునై ధీరుండై సర్వము బ్రహ్మాత్మకంబను దృష్టి గలిగి భూసంచారము సేయవలయు. నిర్జనమై నిర్భయమైన ప్రదేశంబున నిలిచి నాయందలి భక్తిచే నిర్మలాశయుఁడై నాతో నభేదంబై జ్ఞానైకరూపంబైన యాత్మను జింతించుచుండ వలయు. ఆత్మకు బంధ మేల

కలిగెను? మోక్షము యెట్లు కలుగు ననిన జ్ఞాననిష్ఠచే నాలోచింపవలయు. ఇంద్రియ విక్షేపమే బంధ మనబడు. దాని నివృత్తియే మోక్షము. కావున మనస్సుతోఁ గూడిన జ్ఞానేంద్రియముల నాఱింటిని నియమించి నాయందు భక్తియుంచి క్షుద్రకామంబుల విరక్తుఁడై యపారాత్మ సుఖము ననుభవించుచుఁ జరింపవలయు. పుణ్యదేశ నదీశైల వనాశ్రమ వతియగు భూస్థలిం జరింపను గ్రామ వ్రజంబులందును భిక్షార్థంబు ప్రవేశింపవచ్చును. వానప్రస్థాశ్రమంబులందు మరల మరలఁ బ్రవేశింపనగు. శిలోంఛవృత్తి ప్రాప్తములైనవారి యన్నంబుచే మోహనివృత్తియు శుద్ధసత్త్వము ప్రాప్తము.

కామంబులందు విరక్తి యెట్లుగలుగునందు వేని వినుము. పరిదృశ్యమానంబగు భౌతికవిషయజాలముల నెల్ల వాస్తవబుద్ధి గ్రహింపరాదు. అవి వినశ్వరంబని యెఱుంగవలయు. అట్లులే పరలోకవిషయములందును నాసక్తుఁడు కారాదు. కావున నిహపరలోక కామసాధకములైన కార్యములెల్ల బొత్తుగ మానవలయు. ఇట్లు విరక్తుఁడగును. బుద్ధీంద్రియ మనః ప్రాణభూత సంఘాత్మకంబైన యీజగంబు జంగమంబైన శరీరంబు ప్రకృతి పరిణామాత్మకంబగుట మాయయని తర్కించి బ్రహ్మాత్మక స్వాత్మరూప సంశీలనపరుండై పూర్వోక్తపద్ధతి దేహంబునం దాత్మాభిమానంబుమాని మరల దేహం బాత్మయని తలంపక యుండవలయు. విరక్తుఁడైన జ్ఞాననిష్ఠుఁడై యొండె నన పేక్షుండైన మద్భక్తుఁడై యొండె మేఖలాజిన దండ వేదాదుల నఖ లోమ త్రిదండాద్యాశ్రమ చిహ్నంబుల నెల్ల వదలి విధినిషేధాదులఁ బాటింపక యథాశక్తి వర్ణాశ్రమధర్మములను భగవత్కైంకర్యబుద్ధి నాచరింపవలయు. బుధుఁడయ్యు మానావమానము లెఱుఁగని బాలునివలెఁ గ్రీడించును. కుశలుఁడయ్యు జడునివలె విద్యావంతుఁడయ్యు నున్మత్తునివలె వేదార్థనిష్ఠుఁడయ్యు నజ్ఞునివలెను జరించును.

దేహవాదరతియుఁ బాషండ చర్యయుఁ గేవల తర్కనిష్ఠయుఁ గారాదు. శుష్కవాదము వివాదములం దేకపక్షావలంబము గూడదు. ఒకరిని భయపెట్టరాదు. తానొకనికి భయపడరాదు. అన్యుల దురు

ష్టంబుల సహింపవలయు. ఎవ్వనినేని నవమానింపరాదు. భూత
ములయందుఁ దనయందునుండు నాత్మ భిన్న జలపాత్రముల ప్రతిబిం
బించు చంద్రునివలె నొక్కఁడేయనియు సర్వభూతములు భగవచ్ఛరీర
మగుట నెఱుంగవలెనని నిరోధించుట భగవంతునితో విరోధిం
చుటయని యెఱిఁగి దేహార్థమై పశువువలె నట్టివానితోను విరోధిం
పరాదు. ఒకానొకవేళ కన్నము లభింపకుండిన విషాదపడరాదు. లభిం
చిన సంతోషింపరాదు. లాభాలాభములు దైవాధీనములు పరతంత్రము
లని గ్రహించి సహింపవలయు. తత్త్వవిచారార్థము ప్రాణధారణంబు
సేయవలయుఁ గాని ప్రాణధారణమాత్రమునకై వలయు నాహా
రముఁ గోరవచ్చును. తత్త్వజ్ఞానము వలననే నరుఁడు ముముక్షుఁడగును.
ఇట్టి యోగికిఁ గాంతి కలయుటకుఁ యదృచ్ఛాలబ్ధంబైన యన్నంబు
శ్రేష్ఠమైనను నీచమైనను భుజింపవలయు. అట్లే ప్రాప్తంబైన
శయ్యయు వస్త్రము నుపయోగింపఁజేసికొనవలయు. శౌచ మాచమనము
స్నానము విధియనియుఁ, జేయకుండినఁ బ్రత్యవాయమనియుఁ
దలఁచి చేయరాదు. ఈశ్వరుఁడనగు నేనెట్లు లీలగాఁ గార్యములు
చేయుచున్నాఁడనో యట్లే జ్ఞానియుఁ దక్కిన నియమములను జేయ
వలయును. ఇట్టియాచారముగలవానికి భేదప్రతీతి సర్వము మదాత్మ
కంబను బుద్ధిచే హతమగు. ఒకవేళ దేహాంతమువఱకు నట్టిభ్రాంతి
యుండినను దేహముతో నంతమొందు. మద్ధర్మజిజ్ఞాసువుగాక
కామంబులెల్ల దుఃఖఫలదాయకంబులని వానియందు విరక్తిజనించి
యాత్మవంతుఁడగువాఁడు సన్న్యసించకేని మునియగు. గురువుం జేరి
భక్తిశ్రద్ధలు గలిగి యనసూయకుఁడై బ్రహ్మజ్ఞానము గలుగువఱకు
నన్నుఁబోలె గురువు నారాధించుచుఁ బరిచర్య సేయుచుండవలయు.
షడింద్రియవర్గంబు జయింపక విషయములం దత్యాసక్తుఁడై యిం
ద్రియ సారథియగు బుద్ధిగలవాఁడై జ్ఞానవైరాగ్య రహితుఁడగు
వానికిఁ ద్రిదండము జీవనార్జనమాత్ర ప్రయోజనంబగు. ఇట్లు కడుపు
కూటికై సన్న్యాసియగువాఁడు తన్నును దనలోనుండు నన్నును
వంచించి ధర్మఘాతకుఁ డగుఁ గావున నతఁ డవిపక్వపాపుఁడై రెండు

లోకంబుల భ్రష్టుండగు. అహింసా[illegible] సన్న్యాసి ధర్మంబులు. స్వాత్మ పరమాత్మ [illegible] వానప్రస్థ ధర్మంబు. భూత రక్షయుం [illegible] గృహస్థ ధర్మంబులు. ఆచార్యసేవ బ్రహ్మచారిధర్మంబు. బ్రాహ్మణధర్మము [illegible] శౌచము సంతోషము భూత దయ [illegible] సంగ్రహంబు గావించుట యివి గృహస్థుని ధర్మంబులు. [illegible] సర్వాశ్రమములవారికి ధర్మంబు. దేవతాంతర భక్తి[illegible] స్వధర్మంబున నిత్యము [illegible] తలంచువానికి శీఘ్రముగా[illegible] మద్భక్తి లభించును. అట్టి[illegible] భక్తిచే సర్వలోక మహేశ్వరుండను సర్వోత్పత్తి స్థితిలయకారణుండను బ్రహ్మంబు నగు నన్ను బ్రాపించును. స్వవర్ణాశ్రమ ధర్మానుష్ఠానముచే నిర్మలచిత్తుండగువాండు [illegible] శాస్త్రజన్య జ్ఞానంబునను నుపాసనాత్మకంబైన విజ్ఞానంబునను విరక్తుండై నన్నుం బొందంగలుగు. ఇది వర్ణాశ్రమాచార ధర్మలక్షణము. ఇది మద్భక్తితోం గూడి ముక్తి సాధనభూతంబగు. [illegible] మోక్షోపాయంబు లేదు. సజ్జనవర్య! నీవు నన్నడిగిన ప్రశ్నమునకు స్వధర్మయుక్తుండు భక్తుండగువాండు నన్నుం బ్రాపించు మార్గంబు తెలిపితిని. ఇంక భక్తియోగమున కశక్తుండైనవానికి ముక్తిసాధనభూతంబైన యుపాయాంతరముం దెలిపెద వినుము. శాస్త్రజన్య జ్ఞానముచేనైనను, శాస్త్రాధికారము లేని పక్షమున సదుపదేశముచే లభ్యమైన జ్ఞానముచేనైనను సంపన్నుండగువాండు సమాహితచిత్తుండై కృష్యాదిఫలములవలెనే యజ్ఞాది కర్మఫలము లనిత్యములని యూహించి శరీరము ప్రకృతిపరిణామ మగుట దెలిసి జ్ఞానాత్మకమైన యాత్మస్వరూపంబును సత్యసంకల్పుండను నుపాయోపేయభూతుండను సర్వలోకశరణ్యుండను నగునాకు నధీనంబుగ ననుసంధించి యాత్మరక్షాభారంబు నాకప్పగింపవలయు. ఇట్లు భగవంతుండే పరమప్రాప్యంబని తలంచు జ్ఞానికి నేనే ప్రాప్యుండను, నిష్టుండను, ప్రాప్త్యుపాయమను, సమ్మతుండను. నన్ను విడిచి స్వర్గముగాని మోక్షముగాని మఱియేదిగాని ప్రియంబు గానేరదు.

శరీరము నశ్వరము మాయామాత్రమను జ్ఞానమును, భగవంతుండే యుపాయ ముపేయము నను విజ్ఞానమును, గలవాఁడు పరమశ్రేష్ఠుండగు నన్ను నెఱుఁగుచుండు. జ్ఞాని నాకుఁ బ్రియతముఁడు కావున నిట్టి నాజ్ఞానము వలన నన్నతఁడు ధరింపఁగలుగుచున్నాఁడు. తపము తీర్థము జపము దానము నితర పవిత్రపదార్థములు జ్ఞాన లేశము గలిగించు శుద్ధిని గలిగింపఁజాలవు. కావున జ్ఞానసమేతుండవై స్వాంతరాత్మ నగునన్ను నుద్ధవా! యింతకుఁ జ్ఞానవిజ్ఞాన సంపన్నుండవై భక్తిభావయుతుండవై నన్ను నారాధింపుము. జ్ఞానవిజ్ఞాన యజ్ఞముచే నాత్మయందుండు నన్ను సర్వ యజ్ఞపతిని మునులు లక్షించి సిద్ధిఁ బొందిరి. ఉద్ధవా! ప్రకృతి పరిణా మాత్మక శరీరము నిన్నాశ్రయించి యున్నది. దాని త్రివిధవికార ములు నుత్పత్తి స్థితి ప్రళయములు శరీరసంబంధములుగాని ముందుగాని వెనుకఁగాని లేవు. ఏల యనఁగా నేని జన్మ జరా నాశములు దేహ మునకేగాని యాత్మకు లేవు. అనిత్యశరీరమునకు నిత్యుఁడగు నాత్మస్వరూప మాద్యంతములు గలదాని యట్లులే నిత్యమై యుండును గలదు. కావున దానికి వృద్ధిక్షయములు లేవు. అనిన నుద్ధవుం డిట్లనియె.

ఓ విశ్వేశ్వర! విశ్వమూర్తీ! విశుద్ధజ్ఞానంబును విపులంబును వైరాగ్య విజ్ఞానయుతంబును పురాతనంబును మహాజ్ఞాన విమృగ్యంబును నగు భక్తియోగ మింకను వివరింపుము. తాపత్రయాభిహతుండై ఘోరసంతాప సంయుక్తుండై సంసారమార్గంబున సంచరించువానికి నమృత వర్షంబైన భవదీయ చరణారవిందాతపత్రంబు తప్ప వేఱొండు శరణంబు లేదు. సంసార బిలంబునఁ బడి కాలసర్ప దష్టుండయ్యు క్షుద్రతృష్ణా పీడితుండైన వానిని మహానుభావా! భవద్వైరాగ్య వాక్యామృత ధారాభిషేకంబున దయచేసి సముద్ధరింపుము. అనినఁ గృష్ణుం డిట్లనియె.

భారతయుద్ధానంతరము బంధునిధన విహ్వలుండైన ధర్మజుండు బహుధర్మశ్రవణానంతరము మోక్షధర్మం బడుగ నాయనకు భీష్ముండు వచించినదానిని సంగ్రహముగఁ దెలిపెద వినుము. అది జ్ఞానవిజ్ఞాన వైరాగ్య శ్రద్ధాభక్త్యుపబృంహితంబు. శబ్ద స్పర్శ రూప రస గంధ

విసర్గ శిల్ప గత్యుక్తి కర్మంబు లను వాగ్మ్యాది భావంబులును, నేకాదశేం ద్రియములు, పంచమహాభూతంబులు, గుణత్రయంబులు, భావం బులు, దేవమనుష్యాది శరీరంబులును జ్ఞానైకాకారంబైన యాత్మ వస్తువును పదార్థంబులని తెలియుగుట జ్ఞానంబు. అటుగాక త్రిగు ణాత్మకములగు స్థూలసూక్ష్మ నామంబులుగల దేహములకు నుపాయభూ తంబైన మత్స్వరూపము వేఱని ప్రాప్యంబని తెలియుగుట విజ్ఞానంబు. శరీరంబునుండి శరీరమునకు నేటి యనాదిమార్గాగతంబులఁ బోవు చుండు, దేహాశ్రితులగువారిని నీవు శోధించుము సత్యాది సత్త్వ మట్టి యవి కారాత్మస్వరూపము విమర్శనంబును జ్ఞానంబగు శ్రుతి ప్రత్యక్షేతిహాసాను మానము లను ప్రమాణపంచకోత్పత్తియమానంబును దత్తత్కర్మఫలంబు లందును నేతిహాసమస్థితశక్తి పరిణామముగా నుండుటయుఁ దార తమ్య మునుండుటయు వినాశములగుటయు నెఱింగి విరక్తుఁడు గావ లయు. మనకుఁ గానవచ్చు వానివలెనే కానరానివి బ్రహ్మాది స్తంబపర్యంతములగు సమస్తము శ్రవణాది ప్రతిపన్నంబైన కర్మము నశ్వరమనియుఁ గాపున నే యమంగళమనియు జ్ఞాని తెలియును. భక్తి యోగంబు మున్నే వివరించితిని. అయినను మరల భక్తికిఁ బరమ కారణంబు వచింతు. మదీయామృతకథాశ్రవణాదరణము, మద్గుణ కీర్తనంబు సదా చేయుట, మత్పూజయందు నిష్ఠ, స్తోత్రంబుల నన్ను స్తుతించుట, మన్మందిర సమ్మార్జనసంగంధనోపలేప క్రియారూపంబైన పరిచర్య, సాష్టాంగంబుల వందనంబు * మద్భక్తపూజ, సర్వభూతంబు లందు మదాత్మక బుద్ధి, మదారాధనోపకరణంబులైన తులసీపుష్పా దుల నార్జించు కార్యము. వాక్కున మద్గుణ వర్ణనము మనస్సు నాయం దర్పించుట, కామవివర్జనము, నానిమిత్తముగ ధనవ్యయము,

*శ్లో. పాదాంగుళీభ్యాం జానుభ్యాం, శిరసా చావనిం స్పృశేత్
బద్ధాంజలి ర్నమస్కారో త్ర్యంగాంగ స్స ఉదీర్యతే.
నిధాయ దండవ ద్దేహం ప్రసార్య చరణౌ కరౌ
బద్ధ్వా ముకుళితత్వాశీ ప్రణామో దండసంజ్ఞితః.
పాదౌ శిరస్తథా హస్తౌ నికుంచ్య ముకుళాకృతీ
మనోబుద్ధ్యభిమానైశ్చ, ప్రణామోఽష్టాంగసంజ్ఞితః.

చందనాది భోగత్యాగము, సుఖత్యాగము, నానా వైదికకర్మం బులును, దానము, హోమము, సంకీర్తనము, ఏకాదశ్యుపవాస వ్రతము, తపస్సు లోనగు ప్రయాసములన్నియు మదర్థముగ నాచరింప వలయు. ఆత్మనివేదనము లోనగు నిట్టిధర్మములచే నాయందు భక్తి యుదయించును. అట్టివానికి నేప్రయోజనము దుర్లభము కాఁగలదు? సత్త్వసహితంబును, శాంతంబును, నగు చిత్తము నాయం దర్పించు వానికి వైరాగ్యయుక్తంబగు ధర్మజ్ఞానములు నైశ్వర్యంబు లభించు. అటుగాక రజస్తమోయుక్తంబగు మనస్సును నింద్రియముల వెంటఁ బోనిచ్చిన విపరీతఫలంబు లొదవు. ధర్మంబు మద్భక్తి కారణంబు, సర్వాత్మలు పరమాత్మతత్త్వంబని తెలియుట జ్ఞానంబు. శబ్దాది విషయంబుల నాసక్తమౌనుట వైరాగ్యంబు. అణిమాదు లైశ్వర్య ములు, అనిన నుద్ధవుం డిట్లనియె.

—♦ శ్రీకృష్ణుం డుద్ధవునకు యమనియమలక్షణముఁ దెలుపుట. ♦—

మధుసూదనా! యమనియమము లెన్నివిధములు? శమ దమంబు లెట్టివి? తితిక్షాధృతు లెట్టివి? దానము తపము శౌచము సత్యము ఋతము నన నేమి? త్యాగ మెట్టిది? ఇష్టధన మెద్ది? యజ్ఞ మెద్ది? దక్షిణయేది? పురుషులకు బల మెద్ది? దయాలాభము లెవ్వి? పండితుఁ డెవఁడు? మూర్ఖుఁ డెవ్వఁడు? మార్గ మెద్ది? ఉత్పథం బెయ్యది? స్వర్గ మెద్ది? నరక మెద్ది? బంధు వెవ్వఁడు? గృహ మన నేది? ధనవంతుఁ డెవ్వఁడు? దరిద్రుఁ డెవ్వఁడు? కృపణుఁ డెవ్వఁడు? ఈశ్వరుఁ డెవ్వఁడు? ఈ ప్రశ్నల కుత్తరమిమ్ము. వీనికి విరుద్ధము లెవ్వి చెప్పుము? అనిన భగవంతుఁ డిట్లనియె.

అహింస, సత్య, మస్తేయ, మసంగము, హ్రీ, యసంచయ, మాస్తిక్యము, బ్రహ్మచర్యము, మౌనము, స్థైర్యము, క్షమ, యభయము, నను నీ పండ్రెండును యమములు. శౌచము, జపము, తపము, హోమము, శ్రద్ధ, యాతిథ్యము, మదర్చనము, తీర్థాటనము,

పరోపకారము, తుష్టి, యాచార్యసేవ. యివి పండ్రెండును నియమములు. ఈ యమనియమము లాచరించువానికి గామ్యంబులు ఫలించు. నాయందలి నిష్ఠాబుద్ధి శమంబు. ఇంద్రియజయంబు దమంబు. దుఃఖసహనంబు తితిక్ష. జిహ్వోపస్థజయము ధృతి. భూతద్రోహత్యాగము శ్రేష్ఠదానము. కామత్యాగము తపస్సు. స్వభావంబులగు క్షుత్పిపాసల జయించుట శౌర్యంబు. తారతమ్య జ్ఞానరాహిత్యము సత్యము. సూనృతభాషణము ఋతము. కర్మములందుఁ గర్తృత్వాభిమానము మానుట శౌచము. ఫలత్యాగంబు త్యాగంబు. ఇష్టధనంబు మద్భక్తికారణ ధర్మంబు. భగవత్తముఁడనైన నేనె యజ్ఞంబు. జ్ఞానోపదేశంబు దక్షిణ. ప్రాణాయామం బుత్తమ బలంబు. మదీయైశ్వర భావంబు భగంబు. మద్భక్తి యుత్తమ లాభంబు. ఆత్మభేదాభావ భావంబు విద్య. నిషిద్ధకర్మంబులందు హేయబుద్ధి హ్రీ. నైరపేక్ష్యాది గుణములే యలంకారము. సుఖదుఃఖములు మనస్సునకుఁ దగులనీయకుండుట సుఖము. కామసుఖాపేక్ష దుఃఖము. బంధమోక్షవిదుఁడు పండితుఁడు. దేహాదులం దహంబుద్ధిగలవాఁడు మూర్ఖుఁడు. మద్విషయజ్ఞానంబు మార్గంబు. శబ్దాది విషయప్రావీణ్యంబు కుమార్గంబు. సత్త్వగుణాభివృద్ధియే స్వర్గము. తమోగుణాభివృద్ధి నరకము. నేనగు గురువు బంధువు. మానుష్యశరీరంబు గృహంబు. సద్గుణాధికుఁడు ధనికుఁడు. అసంతుష్టుఁడు దరిద్రుఁడు. అజితేంద్రియుఁడే కృపణుఁడు. గుణములం దనాసక్తుఁడగువాఁ డీశ్వరుఁడు. గుణసంగుఁ డనీశ్వరుఁడు. ఉద్ధవా! నీ ప్రశ్నల కన్నిటికి నిట్లు చక్కఁగఁ బ్రత్యుత్తరమిచ్చితి. గుణదోషవిషయమునఁ బెక్కులు మాటలేల? గుణదోషదృష్టిదోషములను రెంటిని వదలుట గుణము, అనిననుద్ధవుం డిట్లనియె.

అరవిందాక్షా! గుణదోష దృష్టిదోషములనియు, నా రెంటిని వదలుట గుణమనియు నుపదేశించితివి. భవదీయ శాసనరూపములైన వేదము లీకార్యము చేయవలయునని యీకార్యము చేయరాదని విధినిషేధములు పాటించుచున్నవి కదా? అంతియకాక యనులోమ ప్రతిలోమ జాతులను గల వర్ణాశ్రమముల భేదములు ద్రవ్య దేశ

వయః కాలభేదములు స్వర్గనరకములు భాసగువానియందును గుణదోషములు కలవుకదా. ఇట్టి నీనియందెల్ల గుణదోషదృష్టి లేకుండినచో విధినిషేధలక్షణంబైన భవదీయ వాక్యరూపంబైన వేదంబులు జనులకు నెట్లు ప్రయోజనసాధకంబులగు. లౌకికాలౌకికములందును, సాధ్యసాధనములందును, పిత్రుదేవ మనుష్యులకు నిగమములగు నేత్రములు నీవేకదా? గుణదోషదృష్టి భగవదాజ్ఞారూపంబైన వేదమువలనఁ గలిగెఁగాని స్వతంత్రముగఁ గాదుకదా? అట్లుండ నీవిప్పుడు తద్విరుద్ధముగ గుణదోషదృష్టి మానుమనుట యెట్లో యని నా మనస్సు భ్రమచెందుచున్నది. అనిన భగవంతుఁ డిట్లనియె.

నరుల శ్రేయస్సు గూర్పఁగోరి నేను జ్ఞానకర్మభక్తి యోగంబులను నుపాయంబుల వచించితి. ఇవి తప్ప వేఱొండుపాయంబు లేదు. కర్మఫలంబులు దుఃఖాత్మకంబులని వానియందు విరక్తి జనించి యాకర్మముల వదలినవారికి జ్ఞానయోగము. ఆకర్మములందుత్సాహము గలవారికిఁ గర్మయోగము. ఏదియో యదృష్టవశమున మత్కథాశ్రవణాదులందు శ్రద్ధగలవాఁడై విరక్తుఁడునుగాక యత్యాసక్తుఁడునుగాక యుండు వానికి భక్తియోగంబు మోక్షఫలదంబు. ఎంతదాఁక మిక్కిలి విరక్తి పుట్టకుండు, నెంతవఱకు మత్కథాశ్రవణాదులందు శ్రద్ధ పొడమకుండు నంతవఱకు వర్ణాశ్రమోచిత కర్మము లాచరించుచుండవలయు. మోక్షమువఱకు వాసనామాత్రమను వృత్తియుండుట వలన జన్మాంతమువఱకు ఫలాపేక్ష లేక కర్మము లాచరించుచునే యుండవలయు. కావున మోక్షప్రాప్తివఱకు స్వధర్మనిష్ఠుఁడై పంచమహాయజ్ఞంబు లాచరించుచుఁ గోరికలు వదలి నన్నుఁ బూజించుచు, ఫలకాంక్షతోడఁ గర్మము లాచరింపక యుండునేని యతనికి నరకము లేదు. స్వర్గమును లేదు. అట్టివాఁడు దేహవంతుఁడై యుండియు స్వధర్మస్థుఁడు పాపరహితుఁడు శుచియు నగుటచే నతనికి విశుద్ధజ్ఞానంబొండె, వాని యదృష్టవశమున నాయందలి భక్తిగొండె జనించు. స్వర్గనరకములు జ్ఞానభక్తిసాధనములు గావు. కావున స్వర్గవాసులును నరకవాసులును నీలోకంబున జనింపఁ గోరుదురు. జ్ఞానభక్తు

ఈలోకంబునందే సాధ్యంబులు. కావున బుద్ధిమంతులకు వారలు నరకము గాని స్వర్గము గాని కోరరాదు. దేహావేశంబున మోహంబు ప్రాప్తించును, గావున నీలోకంబును గోరరాదు. ఎఱుకగలవాఁడు మరణంబు ప్రాపించుటకు మున్న యర్థసిద్ధికరం బీదేహంబని తెలిసి యప్రమత్తుండై మోక్షమునకై యత్నింపవలయు. తాము గూండ్లు కట్టుకొనిన వృక్షంబులు ఛేదింపఁ బడుటగని యా చెట్లను వదలి పక్షులాశమాని సుఖముగ నెగిరిపోవుటగని జీవుఁడును దానుండు శరీరమును యముఁడు ఛేదింప నిస్పృహుఁడై నశ్వర దేహసంబంధంబు వదలి సుఖముగఁ బోవు ప్రయత్నంబు గావింపవలయు. అహోరాత్రములచేత నాయుస్సు క్షీణమగుట తెలిసి భయమున వణఁకుచు నిహపరలోక సంగరహితుండై వైషయిక సుఖ వ్యాపార రహితుండై పరమపురుషుండనైన నన్ను దెలిసి ప్రకృతి సంబంధంబు వలన విముక్తుఁ డగును. సర్వ ఫలప్రాప్తికి మూలంబును మిగుల దుర్లభంబయ్యు సులభముగా లభించినదియు, సర్వ సాధనక్షమంబు, గురువను కర్ణధారుఁడు కలిగినదియు నగు నీ దేహమను నావను ననుకూల వాయువు నేనై నడుపుచుండఁగా భవాబ్ధిఁ దరింపఁడేని వాఁడాత్మహంత యగు. కామ్యకర్మంబులందు నిర్విణ్ణుఁడును, తత్ఫలముల యందువిరక్తుఁడును, నియమితేంద్రియుఁడునునై యోగి యభ్యాసముచే మనస్సును నిశ్చల పఱుపవలయును. పరిభ్రమించు మనస్సు శీఘ్రమున నిలుకడ నొందదేని యప్రమత్తుండై యది పోవు మార్గముననే తాను బోయి దానిని వశపఱుచుకొనవలయునుగాని దాని యిష్టము వచ్చినట్లు విడిచి వశపఱుచుకొనక యుండరాదు. జితప్రాణుండు జితేంద్రియుండునై సత్త్వ సంపన్నంబైన బుద్ధిచే మనస్సును మెల్ల మెల్లగ దనవశము చేసికొన వలయును, అశ్వధారకుఁడు దుష్టాశ్వమును దోలుచు దాని యిష్టప్రకారము పోనిచ్చి మెల్లమెల్లగఁ త్రోవకుఁ దెచ్చుకొనునట్లు పురుషుఁడును మనస్సు ననుసరించి పోయి క్రమ క్రమముగఁ దనకు వశపఱఁ చేసికొన వలయును. ఇదియే పరమయోగము. మహదాది పృథివ్యంతములైన సర్వభావములు

ప్రకృతిచేఁ గ్రమముగ నుత్పన్నములైనవనియు, మరలఁ బృథివి మొదలు క్రమక్రమముగఁ బూర్వమువానియందు లీనమై పోవుననియు నిట్లు సృష్టిలయములు పలుమాఱు మాటికి మాటికి చింతించుటచేత సంసారమున విరక్తి జనించిన యనుగ్రహ మార్గవేదికిఁ గాని తత్త్వ వేదికిఁ గాని మనోవిషయ ప్రావణ్యంబు వదలిపోవును. యమాది యోగమార్గమునఁ గాని తత్త్వ విమర్శనాత్మకమైన యన్వీక్షకీ విద్యచేఁ గాని మదీయార్చనా ధ్యానాదులచేఁ గాని * పరమాత్మనగు నన్ను స్మరించిన యెడఁ దౌరాత్మ్యంబులు నశించునుగాని దానికిఁగా గృచ్ఛ్రాది ప్రాయశ్చిత్తముల శ్రమపడవలసినది లేదు. పురుషునకు స్వస్వవర్ణాశ్రమానుసారం ధర్మమే గుణము. తద్విరుద్ధవర్తనమే దోషము. కావున శూద్రునకు బ్రాహ్మణధర్మంబు, అవిరక్తునకు సన్న్యాసిధర్మంబు, దోషకారణంబు. విరక్త బ్రాహ్మణునకే సన్న్యాసంబు గుణంబగు. గుణదోష నిశ్చయమిట్టిది. స్వభావముచే నశుద్ధములైన కామ్యకర్మములను నశుద్ధ్యావహంబులైన సంసర్గములను త్యజింపఁ జేయుచు నిచ్ఛతో గుణదోష విధానముచే నియమనము కల్పింపఁ బడియె. అటుగాక వేదములందు సర్వకర్మములు త్యాజ్యములని చెప్పిన యెడఁ బామరుల కది యసాధ్యంబగుఁ గదా. అనధికారులు కర్మములు వదలి భ్రష్టులగుదురు. గుణదోష దృష్టి దోషములనియు నుభయ వర్జనంబు గుణమనియుఁ జెప్పుట మోక్షాపేక్ష గలవారి విషయమునయే కాని భోగాపేక్ష కలవారి విషయమునఁ గాదు. మత్కథలయందు శ్రద్ధగలవాఁడు సర్వ కామ్యకర్మములందువిరక్తుఁడై కామ్యకర్మంబులు దుఃఖాత్మకంబులని యెఱింగియు వానిని విడువ సమర్థుఁడు గాకుండునేని వానిని నిందించుచున్నను నాచరించుచు నన్ను శ్రద్ధాళువు దృఢనిశ్చయుఁడునై ప్రీతితో భజింపవలయు. ఇట్లు భక్తియోగంబుచేనన్ను నిత్యంబు సేవించు మునిహృదయంబున నే నుండుటచేత నతని హృదయస్థ విషయాభిలాషలన్నియు నశించుఁ అఖిలాంత రాత్ముఁడనై హృదయమందుండు నన్ను దర్శించువానికి హృదయగ్రంథి భిన్నంబగుఁ

* అన్నిటికంటె నిదియే సులభోపాయము, నిరపాయము.

సర్వసంశయంబులు నష్టంబగు. వాని కర్మములెల్ల క్షయించు. గావున మద్భక్తి యుక్తుండై నాయందు నిరతిశయ ప్రీతియుంచు యోగికిఁ బ్రకృతి వివిక్తాత్మ ప్రసన్నాత్మకంబైన జ్ఞానంబుగాని వైరాగ్యంబుగాని యింతకంటె శ్రేయస్కరంబు గాదన నిఁకఁ గర్మయోగము మాట యేల? యజ్ఞాదికర్మములచేతను శాస్త్రీయ కాయక్లేశాది తపములచేతను జ్ఞానవైరాగ్యములచేతను యోగములచేతను నితర పుణ్యకర్మములచేతను నేదేది లభించు నవి యన్నియును స్వర్గకైవల్యములును, సాధనంబును సర్వంబును మద్భక్తియోగంబుననే నా భక్తునికి లభించు. సాధువులు ధీరులు మదేకాంత భక్తులు నగు వారు నేనైన నిచ్చెదనన్నను గైవల్యముగాని మోక్షముగాని కోరరు. దేనియందును నపేక్ష లేకుండుటే గొప్ప శ్రేయస్సందురు, కావున నిరపేక్షుండును నాశారహితుండును నగు వానికి నా భక్తి లభించు, నాయందేకాంతభక్తి గలిగిన సాధువులకును సమచిత్తులకును గుణదోషములకతీతంబైన ధర్మంబుననుండు వారికి గుణదోషజ్ఞాన మాత్రోద్భవంబులైన రాగద్వేషగుణంబులు కలుగవు. ఈ విధముగ నేనుపదేశించిన మార్గంబుననుండు వానికి సుఖావహంబై మదీయంబైన పరబ్రహ్మస్థానంబు లభించు నని భగవంతుండు మఱియు నిట్లనియె.

—♦ శ్రీకృష్ణుఁ డుద్ధవునకు ద్రవ్యాది గుణదోషములఁ జెప్పుట ♦—

మత్ప్రాప్తికినుపాయంబై భక్తిజ్ఞానకర్మాత్మకంబైన మదీయ ప్రాప్త్యుపాయంబు వదలి క్షుద్రంబులైన కామంబులఁ జలంబులైన యింద్రియంబులచే సేవించుచుండునట్టివాఁడు సంసారంబునఁ బడియుండును. తమ తమ యధికారంబులందలి నిష్ఠయే గుణము. విపర్యయమే దోషము. గుణదోష వివేచనంబున నిది నిశ్చయము. దేశ కాల ద్రవ్య కర్తృ మంత్ర కర్మరూప పదార్థములు పంచభూతాద్యాత్మకంబు లగుటచే సమానాకారంబులు వహించియుండువాని యందును, నిది యోగ్యము యయోగ్యము యను సందేహమూలమున స్వాభావిక ప్రవృత్తినిఁ బ్రతిబంధించుటకై యిది శుద్ధ మిది యశుద్ధమని గుణదోషంబులు విధింపఁబడియె.

ధర్మార్థము లోకవ్యవహారార్థము, శరీరసంరక్షణార్థము, స్వాధికారాత్మక ధర్మభారమును వహించువారికై శుద్ధ్యశుద్ధి విభాగపూర్వకమైన యుపాయము నాచే చెప్పఁబడియె. బ్రహ్మ మొదలు స్థావరములవఱకుఁ గల సర్వప్రాణులు భూతములన్ని వాయ్వాకాశములను బంచభూతములతోడను పంచతన్మాత్రలతోడను గూడి యున్నవి. ఇట్లు బ్రహ్మాది స్థావరపర్యంతమగు భావములన్నియు సమానాధికారములై యున్నను దచ్ఛరీరారంభకంబులైన భూమ్యాది భూతంబులందు వేఱు వేఱు నామరూపములను దేవతలని మనుష్యులని యిట్లు స్వార్థసిద్ధి కుపయోగించు నధికారనిష్ఠకై విధాత కల్పించెను. దేశ కాల ద్రవ్య కర్తృ మంత్ర ప్రభావములకు విపరీతాధికార వర్జముచే స్వాధికారముల ననుష్ఠించుటకై గుణదోషంబులు విధింపఁబడియె. జింకలు లేని దేశములును, బ్రాహ్మణభక్తులు లేని దేశములును నశుద్ధములు. జింకలుండినను సౌవీరకీకట మ్లేచ్ఛ భూయిష్ఠ దేశములు మాఫర దేశములు నశుద్ధములు. ద్రవ్య సంపత్తిచేఁ గాని స్వతస్సిద్ధిఁ గాని గుణవంతంబైన కాలము శుద్ధము. ద్రవ్యాలాభంబుచేఁగాని రాష్ట్ర విప్లవాదులఁ గాని యనుష్ఠానకర్మంబు నశుద్ధంబు. మృజ్జలాతపాగ్న్యాది ద్రవ్యంబులచేతను, శాస్త్రవచనంబులచేతను, బ్రాహ్మణవాక్యంబులచేతను, సంస్కారములచేతను, కాలముచేతను, గొప్పకొలఁదులచేతను, ద్రవ్యములకు శుద్ధ్యశుద్ధులు కలుగుచుఁ దొలఁగుచుండును. ఎట్లంటిరేని వస్త్రాదులు మూత్రస్పర్శముచే నశుద్ధములగు. పుష్పాదులు జలప్రోక్షణమున శుద్ధములగుఁగాని చలిఁడియన్నము కానేరదు. మూచూచిన పుష్పము లశుద్ధములు. చండాలాదులు స్పృశించినను నదుల మాహాత్మ్యమువలన నానీరు శుద్ధమే. అల్పమగుటచే వీథిజల మశుద్ధము. అటులే శక్త్యశక్తులను బుద్ధిని సమృద్ధిని శుద్ధియు నశుద్ధియుఁ గలుగు. గ్రహణసమయంబుల శక్తిగలవాఁడు స్నానముచే శుద్ధుఁడగు. అశక్తుఁ డశక్తిచేతనే శుద్ధుఁడు. కనినమట్టు వినినంతనట్టు. పుత్రజన్మాదులందుఁ బదిదినములకావల వినినను శుద్ధుఁడే. కాల మతిక్రమింపలేదని యెఱిఁగినా యశుద్ధుఁడే. భగవం

తుని యుత్సవములందు స్పృశింపరానివారిని స్పృశించినను నశుద్ధుఁడు కాఁడు. ఇట్లశుద్ధాత్మక ద్రవ్యములు దేశకాల వయశ్శక్తి ద్రవ్య ద్రవ్యప్రయోజనావస్థలఁబట్టి శుద్ధములగుచుండు. మఱియు ధాన్యములు దారువులు వస్త్రములు తంతువులు క్షీరాది రసములు కంచు లోనగు తైజసములు చర్మములు కాలవాయ్వగ్ని మృజ్జలంబుల శుద్ధాశుద్ధంబు లగుచుండు. ఎట్లనః ధాన్యము లెండగాలులచే శుద్ధములగు. దారుపాత్రంబులు మృత్తోయంబుల శుద్ధములగు. గజదంతములు లోనైనవి యెండగాలుల నెండించిన శుద్ధములగు. నూలుప్రోగులు జలములచే శుద్ధములు.* క్షీరాదులు కేశాది సంస్పర్శముచే దుష్టములైనచోఁ గ్వాథంబుఁ గాఁచిన శుద్ధములగు. కంచు లోనగు వానికి నగ్నివలన శుద్ధి. చర్మములకుఁ దైలమువలన శుద్ధి. పృథివీసంబంధ వస్తువులు సంయోగాసంయోగంబుల శుద్ధములు. ఎట్లనః అన్నంబున వెండ్రుకలు తీసివైచి నేయివైచిన శుద్ధమగు. అమేధ్యలిప్తంబైన తామ్రవస్త్రాదికంబు లాగంధముపోవు యథాప్రకారమగు వఱకుఁ జింతపండునీళ్లు లోనగువానిచేఁ గడిగిన శుద్ధములగు. స్నాన దాన తపోవయో వీర్యసంస్కారకర్మములచేతను మదీయ స్మరణంబునను నాత్మశుద్ధియగు. ఇట్లు శుద్ధుఁడయియే ద్విజుఁడు కర్మమాచరింపవలయు. ప్రయోగజ్ఞాన మాచార్యునివలనఁ దెలిసికొనుటయే మంత్రమునకు శుద్ధి. నాకు సమర్పించుటే కర్మమునకు శుద్ధి. ఇట్లు దేశ కాల ద్రవ్యకర్తృ మంత్రకర్మములచే శుద్ధమైననే ధర్మము. అటుగాకుండిన నధర్మము. కొన్నిట విశేషవిధిబలమున గుణము దోషమగు. దోషము గుణమగు. విశేషశాస్త్రగుణదోషనియమము సామాన్యశాస్త్రప్రాప్తగుణదోషవిభాగమును బాధించు. స్నానముచేయక భుజించుట దోషమైనను రోగిపట్ల గుణమేయగు: హింస దోషమైనను యజ్ఞంబుల గుణమగు. పతితు లొకరితో నొకరు సంభాషిం

---

*ప్రత్తితోనైన వస్త్రములు తడిపి యారవేసిన వ్రతకాలమువఱకే శుద్ధము. పట్టువస్త్రములు పదిదినములవఱకు శుద్ధము. వెండ్రుకలతోనైన కంబళ్లు మొదలైనవి యెండకువైచి బాదించిన శుద్ధము.

మాట పాతకంబుగాను, [illegible] సంభాషించుట దోషము. అట్టి సురాపానము [illegible] గర్హ్యము చేసెను బలితులైన వారలయెడ దోషావహము గాదు. శబ్దాది విషయసంగము సర్వప్రాణులకు జన్మసిద్ధమైనను దాని పోషము చేయరాదనెను. నరుని మనస్సు దేని దేనినుండి నివర్తించు [illegible] విడువవలయును గాని మరల స్మరింపరాదు. ఈ నివృత్తిధర్మము నరులకు శోకమోహభయములఁబాపి క్షేమముఁ బొసఁగును. శబ్దాది విషయగుణముల ధ్యానించుటచేఁ బురుషులకు వానియందు సంగము కలుగును. సంగమువలనఁ గామము జనించును. కామములవలనఁ గలహము గలుగును. దానివలన దుస్సహ క్రోధము కలుగును. క్రోధమువలనఁ గార్యాకార్య వివేకాభావము కలుగును. దానివలనఁ జేతనాహీనుఁడగు. చేతనాహీనుఁడు [illegible] శూన్యుఁడగు. విషయసంగులు విషయాభినివేశముచే వృక్షములవలెఁ దమ్ము నదిరి నెఱుఁగక కొలిమితిత్తివలె శ్వాసముపుచ్చుచు స్వార్థభ్రంశులై వ్యర్థులగుదురు. కావున విషయసంగ మింతటి యనర్థకంబని తెలియుము. అట్లైనచో వేదమేల విషయసంబంధ సుఖసాధనములగు యజ్ఞాదుల బోధించునందువేని యజ్ఞమువలన స్వర్గము కలుగునని పుత్రాది ఫలములు కలుగునని చెప్పునే కాని వేదము ఆ కర్మములే పరమపురుషార్థములని చెప్పుటలేదు. మోక్షసాధనములను గురికల్పింపనవి చెప్పఁబడెను. ఈలోకమునఁ గానవచ్చు సుఖములకంటె స్వర్గసుఖము శ్రేష్ఠము. దానికంటె మోక్షసుఖము త్తమ మనుటఁ జక్కెరలోఁ బొదిగి మందుతినిపించునట్లని యెఱుఁగుము. జన్మప్రభృతి స్వబంధహేతువులగు కామ్యంబులందును నాయురింద్రియ బలాదులందును పుత్రమిత్ర కళత్రాదులందును నాసక్తమనస్కులై [illegible] స్వశ్రేయంబున నజ్ఞులై పాపమార్గంబుల సంచరించుచుఁ దమంబున మునింగియుండువారలను, వేదము మరల వానియందే ప్రవేశింపుఁడని బోధించునే? అటుచేసిన వేదంబెట్లు ఆప్తంబగు? కావున వేదజ్ఞులాపాతరమణీయంబై కుసుమము వంటిదగు ఫలశ్రుతిని బోధిం

పరు. కామాసక్తులు కృపణులు లుబ్ధులు నగువారు ఫలకాముకులై పుష్పములయందు మనస్సునిల్పి యగ్నిసాధ్య కర్మాభినివేశముచే లుప్తవివేకులై పోగలయందు గాసిపడుచుఁ బ్రత్యగాత్మ స్వరూపంబు నెఱుఁగరు. మంచులోఁ జిక్కినవాఁడు సమీపమందుండువానిని గాననట్లు కర్మవిధిప్రేరితులు నింద్రియతర్పణపరులు నగువారు నేను దమ హృదయమందుండినను నన్నుఁ దెలియలేరు. దురవగాహం బగు నామతం బెఱుంగక విషయాత్మకులు వృథా పశువులహింసించి పరలోకంబున మరల వానిచే హింసింపఁబడుచున్నారు. మాంసభక్షణమం దిచ్ఛగలవారిచే యజ్ఞములు విధింపఁబడెనని నాస్తికు లందురు. హింసావిహారులు మాంసభక్షణసుఖమునకై పశువుల హింసించి పిత్రాది దేవతలను భూతపతులను యజింతురు. ఇట్టి ఖలులు యాగములను నెపమున జీవహింస గావింతురు. ఆస్తికులును బ్రకృతి పరిణామాత్మకమగుటచేఁ గలవలె ననిత్యమై శ్రోత్రమాత్రప్రియంబైన యిహపరలోకంబులను, నితర కామంబులను గోరి కామసాధక కర్మంబుల ధనంబు వెచ్చింతురు. ఇట్టివారు ధనార్జనాసక్తి నున్నధన మింట వదలి సముద్రయాత్ర సలిపి యందు మరణించియో నష్టపడియో యుభయభ్రష్టులగు వర్తకుల యట్టివారు. రజస్సత్త్వతమోనిష్ఠులును రజస్సత్త్వతమ ఆహారాదుల సేవించువారును దత్ప్రీతియుక్తులును నింద్రాది దేవతల నుపాసింతురుగాని వారినైన యథావిధి భగవదాత్మకబుద్ధి సేవింపరు. నన్నును యథావిధి సేవింపరు. యజ్ఞములచే దేవతల నారాధించి స్వర్గమున సుఖించి యాపుణ్యావసానంబున మరల భూమియందు మహాగృహపతులుగను మహాకులులుగాను జన్మింతురు. ఇట్లు పుష్పితవాగ్వ్యాక్షిప్త మనస్కులు నగు నరులు దురభిమానులు నతిస్తబ్ధులునై యుండువారికి నావార్తయు రుచింపదు. వారు సంసారమందే మునుఁగుచుఁ దేలుచుందురు. కర్మకాండ దేవతాకాండ జ్ఞానకాండములని ముత్రివిధములుగాఁగల వేదములు పరబ్రహ్మమును బోధించునవి. వేదములుఁబోలె ఋషులు పరోక్షవాదులు కావున నస్ఫుటంబైన తదభిప్రాయం బందఱకు సులభంబుగ గ్రహింప

సాధ్యపడదు. ఇట్టి పరోక్షభాషణమే నాకుఁ బ్రియము. శుద్ధాంతః కరణులుమాత్రమే వేదతాత్పర్యంబులు చక్కఁగ గ్రహింపఁగలుగుదురు. అనధికారులు తగరు. స్వధర్మ కర్మత్యాగమున ననధికారులు భ్రష్టులగుదురు. కావున ఋషుల వాక్యములు వారివారి యోగ్యతకుఁ దగినట్లు వారివారికి బోధపడుచున్నవి. ప్రాణేంద్రియ మనోమయంబైన శబ్దబ్రహ్మంబు మిగుల దుర్జ్ఞేయంబు. అనంతంబు. అపారంబు. సముద్రమువలె నగాధంబు. జ్ఞానవీర్యతేజః ప్రభృతులగు ననేకశక్తులుఁగలిగి తామరతూఁడులయందలి తంతువులవలెఁ జెవులు మూసికొనిన లోపల సూక్ష్మముగ వినవచ్చు నాదముస్వరూపమున భూతములందు గోచరించుచున్నది. సాలెపురుగు హృదయంబునుండి ముఖద్వారమునఁ దంతువులను వెలికిఁ బ్రసరింపఁజేయునట్లు నాభి నురమునకు ననమునుండు వివరద్వారమున స్పర్శరూపముగు మనస్సుతోఁగూడి వేదమయుఁడు నమృతమయుఁడునగు దేహేంద్రియాది ధారణ సమర్థుఁడగు భగవంతుఁడు వాగింద్రియమును బొంది బ్రహ్మాత్మక వాక్కును సృజించుచున్నాఁడు. ఈవాక్కు బహుమార్గముల నోంకారమువలన నచ్చులు హల్లులుగ్నునై విచిత్రభాషలరూపమున విస్తారమైన నొకదానికన్న వేఱొకటి నాలుగేసి యక్షరములెక్కువకలదియునైన ఛందస్సులచే నపారమై స్వవ్యాపారోపరతివలన నుపశమించు గాయత్రి యుష్ణిక్కనుష్టుప్పుజగతి యత్యష్టియతిజగతి విరాటులోనైనవి ఛందస్సులు. ఇట్టి వేదము దేనిని విధించు. నేమి తత్త్వము బోధించు, దేనిని వికల్పముగ విధించు, దేనిని సామాన్యముగ విధించు, నీతాత్పర్యము నేనుదప్ప వేఱొకఁ డెఱుఁగఁడు. ఈ వేదములు నన్నే మదీయారాధనరూపధర్మమునే విధించు. నన్నే యభిధావృత్తిచేఁ బ్రతిపాదించుచు వికల్పమున నన్నే ప్రతిపాదించు. సర్వవేదార్థము నన్నే బోధించు. వేదము నన్నాశ్రయించి దేవమనుష్యభేదము ప్రకృతిమాత్రగతమని బోధించి దానిని జీవస్వరూపమునఁ బ్రతిషేధించి కడపట నాయందుఁ బ్రశమించుచున్నది.

శ్రీకృష్ణుఁ డుద్ధవునకుఁ దత్త్వసంఖ్య తెలుపుట.

అనిన నుద్ధవుం డిట్లనియె. విశ్వేశ్వర! తత్త్వములెన్ని? కొందఱు ఋషులు తొమ్మిదియని పదునొకండని యైదని యనిరి. నీవు మూఁడని చెప్పితివి. ఆయుష్మంతుఁడా! కొంద ఱిరువదియాఱందురు. కొంద ఱిరువదియేనందురు. కొంద ఱాఱని కొంద ఱేడని కొందఱు తొమ్మిదని కొందఱు నాలుగని కొందఱు పదునొకొండని చెప్పుదురు. మఱికొందఱు పదునేడని కొందఱు పదునాఱని కొందఱు పదుమూఁడని ఋషులు వేఱువేఱు తత్త్వములను బరిగణించిరి. ఇందేది సత్యమో నిశ్చయించి చెప్ప సర్వజ్ఞుఁడవైన నీవ యర్హుఁడవు. అనిన భగవంతుఁ డిట్లనియె.

బ్రాహ్మణులు వచించు నన్ని సంఖ్యలకు యుక్తులు గలవు. ఒక్కొక్కపక్షము గైకొనిన నొక్కొక్కలెక్క వచ్చుచున్నది గాని తత్త్వములందు హెచ్చుతగ్గులు లేవు. అవి నియతములు. కావున నీవు పరస్పర విరుద్ధమని చెప్పువానియందే విరుద్ధమును లేదు. వివిధ వాదహేతువులు వచింతు వినుము. అనేక వాదములకు హేతువులు దురతిక్రమణీయంబులైన మదీయశక్తులగు ప్రకృతి పురుషమహదహంకారాదులు. ఏశక్తుల వ్యతికరమువలన వాదుల వాదవిషయమునఁ బహుభేదము కలిగెనో యాశక్తుల యంతర్భావంబుల న్యూనాధిక తత్త్వముల గణించుటచే నది కలిగెనని యెఱుంగుము. శమదమసంపన్నుఁడు చిదచిదాత్మక జగంబు సర్వంబు మచ్ఛరీరంబని కనుటచే వికల్పవాదం బస్తమించు. తత్త్వము లొకదానియందు మఱియొకటి యనుప్రవేశము సేయుటచేతను ముందు వెనుకలుగఁ బ్రశంసించుటచేతను వాదుల యాయాలెక్క కలుగుచున్నది. కాష్ఠాదులందు నగ్నిజలాదులవలె నొక తత్త్వమందు నితర తత్త్వములు ప్రవేశించుట యుక్తమే యగు. ఎట్టు లనినఁ గారణంబైన మృత్తునందుఁ గార్యంబులైన ఘటాదులు సూక్ష్మరూపమునఁ బ్రవేశించుటయుఁ గార్యంబులైన ఘటాదులందుఁ గారణంబగుమృత్తనుగతంబై ప్రవేశించుటయుఁ గలదుగదా? ఈ తత్త్వముల పౌర్వాపర్యములను న్యూనాధిక సంఖ్యలను

బట్టి సత్తు శాస్త్రానుసారముగఁ జెప్పుటకు యుక్తికలదుగదా? అట్లతఁడు చెప్పినపుడా యుక్తి గ్రహింపవలయు. అనాదిగ నజ్ఞానముచే దేహాత్మ భ్రమలోఁ గూడిన జీవునకు స్వపరయథార్థజ్ఞానము స్వతస్సిద్ధముగ లభింపఁజాలదు. జీవునకంటె నన్యమగు స్వతస్సర్వజ్ఞుండు జీవునకు జ్ఞాన దానము పరమాత్ముండను నేకఁ డుండవలయును గావున నిరువురు భిన్నులను లెక్కఁ జూచిన దత్త్వము లిరువదియాఱని తేర్పడుచున్నది.* జీవాత్మ పరమాత్మ లిరువురు జ్ఞానస్వరూపులు జ్ఞానగుణకులు నగుట చేతను, ముక్తావస్థయందుఁ బరమసామ్యముండుటచేతను, జీవుఁడు పరమాత్మ గాదనుటచే వేఱుగాఁ జెప్పరాకుండుటను జీవేశ్వరు లొక్కటే తత్త్వమని యెంచుటచే దత్త్వము లిరువదియైదు దగు చున్నవి. జీవాత్మ పరమాత్మలకు సజ్ఞత్వ సర్వజ్ఞత్వ కల్పనము నానాభేద కల్పనము నజ్ఞానకృతములు. ఆ యిరువురకు స్వనిష్ఠాత్మ భేదము లేదు. అజ్ఞానము ప్రకృతి గుణము. ఈ విధముగఁ జూచినఁ దత్త్వము లిరువదినాలుగు. జగదుత్పత్తిస్థితి లయములకు హేతువులైన సత్త్వరజస్తమోగుణములు ప్రకృతిగుణములుగాని యాత్మగుణములు గావు. గుణసామ్యంబె ప్రకృతియగు. జ్ఞానము సత్త్వమయము. కర్తృమయము రజస్సు. అజ్ఞానమయము తమస్సు. ఈ మూఁడును ప్రకృతిలో నంతర్భూతంబు లగు. గుణవ్యత్యయ జనకంబు కాలంబు. అదియే స్వభావమని సూత్రమనియుఁ జెప్పఁబడును. ఇట్లు కాలము తోడఁ దత్త్వము లిరువదియే డగు. ఇట్లు కొన్ని తత్త్వంబులు కొన్నిటిలో నంతర్భూతంబులని యెంచి లెక్కించినఁ దత్త్వసంఖ్య యందు హెచ్చుతగ్గులు కలుగుచున్నవి. పురుషుఁడు ప్రకృతి మహత్తత్త్వ మహంకారము నభము వాయువు జ్యోతి యాపస్సు భూమి యని మున్నే తత్త్వములఁ దొమ్మిదింటిని బేర్కొంటిని. శ్రోత్రము త్వక్కు దర్శనము ఘ్రాణము జిహ్వ యివి జ్ఞానశక్తులు. వాక్పాణి పాద పాయూపస్థములు కర్మశక్తులు. మన స్సుభయము, కావున నింద్రి

* జీవుఁ డిరువదియాఱవవాఁడనువారు కాలము నిరువదియాఱవదిగను నీశ్వరు నిరువదియేడవవానిఁగను గణింతురు.

యములు పదునొకండు. శబ్దస్పర్శ రూప రస గంధములైదు. ఇవి జ్ఞానేంద్రియ విషయములైనట్లు గమనవచనోత్సర్గంబులు కర్మేంద్రియ కార్యంబులు. ఈ వ్యష్టి ప్రపంచ సృష్టికి ముందాకాశము మొదలు మనః పర్యంతములైన కార్యములు పదునాలును ప్రకృతి వ్యక్తాహంకారము లను కారణములు సత్త్వాది గుణ యుక్తములై వ్యష్టి ప్రపంచమును గలిగించుచున్నవి. పరమ పురుషుం డవ్యక్తుండై చూచుచుండును. వ్యక్తంబులగు తత్త్వంబులు తత్పురుషవీక్షణమున లబ్ధసత్తా సామర్థ్యంబులై గుణంబులతోఁ గలసి ప్రకృతిబలంబున బ్రహ్మాండమును సృజించు. ఆకాశాది తత్త్వములైదు. జ్ఞానస్వరూపి జీవుఁ డొకఁడు. ఈ రెంటికి నాధారభూతుఁడైన పరమాత్మ యొకఁడు. ఇట్లు తత్త్వము లేడే యగు. ఈ యేడిటి నుండి దేహేంద్రియ ప్రాణములు ప్రభవించు. ఆకాశాదులైదును బరమపురుషుఁ డొక్కఁడును గలసి తత్త్వము లారందురు. శరీరభూతుఁడైన జీవుఁడు పరమాత్మయందు నంతర్భావమని వీరి మతము. ఆ పరమపురుషుఁ డాత్మసంభూతంబులైన భూతంబులతోఁ గూడి సృష్టిప్రపంచంబు సృజించి దాని స్థితినిమిత్తమై దానియందు సంప్రవేశంబు గావించు. తేజోజలాన్నములును బరమాత్మునితోఁ దత్త్వంబులు నాలు గందురు. ఈ భూతములవలన నవయవి ప్రపంచ ముదయించె. ఏకాదశ తత్త్వపక్షంబునఁ బంచభూతంబులైదింద్రియములు పరమాత్మఁ డొక్కఁడు గణింపఁబడు. పదునేడుగ లెక్కించువారైదుభూతములు శబ్దాదులైదు జ్ఞానేంద్రియములైదు మనస్సుతోఁ బదునారు గాఁగఁ బరమాత్మఁ డొక్కఁడు పదునేడవవాఁ డగుచున్నాఁడు. పదునారుగ లెక్కించునపు డాత్మయే మనస్సని యంతర్భావ కారణంబున నందురు. త్రయోదశ తత్త్వవాదులు భూతములైదు జ్ఞానేంద్రియములైదు ప్రాణము మనస్సు పరమాత్మ యని గణింతురు. ఇట్లు ఋషులు తత్త్వముల నానావిధములు లెక్కింతురు. యుక్తియుక్తము లగుటచే నన్నియు న్యాయ్యమ్ములే. అనిన నుద్ధవుం డిట్లనియె.

ప్రకృతియుఁ బురుషుఁడు పరస్పరవిలక్షణస్వరూపు లయ్యును నన్యోన్యాశ్రయమువలన నీయిరువురయందు భేదము కానరాకున్నది. ప్రకృతియం దాత్మయు నాత్మయందుఁ బ్రకృతియుఁ గానవచ్చును. ఈ మహాసంశయము సర్వజ్ఞుల నీవే సంహరింప సమర్థుఁడవు. జీవులకు జ్ఞానము నీశక్తివలననే కలుగుచున్నది. జ్ఞానసంకోచము నీవలననే కలుగుచున్నది. నీమాయాగతి నీవ యెఱుంగుదువు కాని యితరు లెవ్వ రెఱుంగరు. అనిన భగవంతుఁ డిట్లనియె.

—♦ శ్రీకృష్ణుం డుద్ధవునకుఁ బ్రకృతి పురుష వివేకము తెలుపుట. ♦—

ప్రకృతియుఁ బురుషుఁడు ననుభేదంబు సత్యంబు. ఈ ప్రపంచము ప్రకృతి వికారాత్మకంబును గుణవ్యతికర కృతంబు నగు. గుణమయంబగు నామాయ స్వగుణములచే ననావిధముల వికల్పబుద్ధులఁ గలిగించు. గుణములచేఁ గలుగు వికారము మధ్యాత్మమని, యధిభూతమని, యధిదైవమని మూఁడు విధములు. కన్ను లధ్యాత్మము. రూప మధిభూతము. సూర్యసంబంధి శరీర మధిదైవము. ఈ మూఁడు నొకదానికొకటి యుపకార్యము నుపకారకము లై కార్యకరము లగుచున్నవి. సూర్యరశ్మి నేత్రరంధ్రము మూలమున రూపమును గోచరింపఁ జేయుచున్నది. ఈ మూఁటిలో నేదొకటి లేకుండినను జ్ఞానజనకత్వము సంభవింపదు. స్వప్రకాశవర్తి యాత్మ స్వయముగఁ బ్రకాశించువాఁడు. కావున సర్వంబునకు భిన్నుఁడు. అఖిలప్రకాశ్య ప్రకాశకుఁడు. పరస్పరోపకార్యోపకారక భావము కంటియందువలెఁ ద్వక్కు శ్రవణము జిహ్వ నాస చిత్తములయందును నెఱుఁగనగు. త్వక్కున కధిభూతము స్పర్శము, అధిదైవము వాయువు. శ్రోత్రమున కధిభూతము శబ్దము. అధిదైవము దిశలు. జిహ్వ కధిభూతము రసము, ప్రచేతసుఁ డధిదైవము. నాస కధిభూతము గంధము, అధిదైవత మశ్వులు. మనస్సున కధ్యేయవిషయ మధిభూతము, చంద్రుఁ డధిదైవతము. దేహమే యాత్మయను భ్రమకును నేను దేవతను నేను మనుష్యుఁడ నను వికల్పబుద్ధికిని నహంకారమే కారణము.

ఇదియే మహత్తత్త్వమునఁ బుట్టి సంక్షోభముఁ గావించు. ఈ యహం
కారము వైకారికమని తామసమని రాజసమని మూఁడువిధములు.
జ్ఞానమయుండగు నాత్మ కలఁడా లేఁడా యను వాదమున కజ్ఞానము
కారణము. అది యాత్మ యాథాత్మ్య సాక్షాత్కారమున వర్తించు.
అది వ్యర్థవాదమయ్యు నాకు విముఖులైన వారలకు సాక్షాత్కారము
లభింపమి వారి యజ్ఞాన ముపశమిల్లదు. అనిన నుద్ధవుం డిట్లనియె.

నీకుఁ బరాఙ్ముఖమైన బుద్ధిగలవారు స్వకర్మములచే నుత్తమాధ
మంబులగు నానాజన్మంబుల నెత్తుచుందురు, విడుచుచుందురు. పూర్వ
దేహమువలె నింద్రియములను విడిచి దేహాంతరమువలె మరల నింద్రి
యములను వీరు గ్రహింతురా ? కాక యీయింద్రియములఁగూడియే
దేహాంతరము గ్రహింతురా ? చెప్పుము. ఇది యల్పబుద్ధుల కెఱుఁగ
రాదు. దీని నెఱిఁగిన విద్వాంసు లీ లోకమునం దెఱుచు లేరు. అం
దఱు భవన్మాయామోహితులే యనిన భగవంతుఁ డిట్లనియె.

మనుష్యులకు మనస్సు కర్మమయంబు. జ్ఞానేంద్రియపంచక
యుక్తంబు. అన్యుఁడయ్యు నాత్మ యా మనస్సున వర్తించు. దేహాంత
రము పరిగ్రహించుచుండు. పూర్వదేహసంబంధ జ్ఞానేంద్రియములే
దేహాంతరమందును లభించునేని పూర్వజన్మ విస్మృతికిఁ గారణ మే
మందువేని వినుము.

మనస్సు కర్మవాసనావశము. అది చూచువానిని వినువానిని
ధ్యానించుచుండును. అవి లభించెనా సంతోషించును. లభింపవా
యెనా దుఃఖించును. ఇట్లు క్రొత్తక్రొత్తవి వచ్చుటచేఁ బాతవి
శమించిపోవుచుండును. ఒక జన్మమందే యిట్టివి సంభవించుచుండ
జన్మాంతర విషయముల ననసేల ? ఎవని మనస్సు విషయాభినివేశ
ముచే నాత్మానుసంధానము గావింపదో యట్టివానికి నొకానొక
కారణమున మృతియు మరణకాలమున నత్యంత జ్ఞానలోపము గలు
గుచున్నవి. ఒకానొక కారణ మనునది జీవనావసానకర్మమే. సర్వవిధ
మనోవృత్తులచేతను నాత్మ చేతను దేహస్వీకారంబు గావించుటే జన్మ

నుండదు. జన్మకాల ప్రభృతి దేహాభిమానము వదలదు. ఇది
స్వప్నమనోరథమువంటిది. స్వప్నమనోరథములయందుఁ జూచిన మనోర
థంబులను స్మరింపనట్లు జన్మాంతరంబునఁ బూర్వజన్మమునఁ దానిట్లుం
టినని తలంపక యిప్పుడే నూతనముగ జన్మించినవాఁడవలెఁ దలఁచు
చుండును. ఆత్మస్వరూపమునకు శరీరోత్పత్తితో శరీరమని యింద్రియ
ములని యంతఃకరణమని యీ త్రివిధములగునది బహిరంత
ర్భేదముల కారణముల దేవత్వ మనుష్యత్వ బాలత్వ యువత్వ లోభ
భయాది రూపభేదముల ననేకత్వప్రాప్తిగల సనర్థహేతువగు.
ఉద్ధవా ! శరీరములు నిత్యము పరిణామమునొందుచుఁ బోవుచుండును.
ఇట్లు పూర్వావస్థను వదలుట యుత్తరావస్థను స్వీకరించుట యను
రెంటిని నలక్ష్యవేగంబున కాలము సూక్ష్మత్వమువలనఁ గానరావు.
పూర్వక్షణమునందున్న యగ్నిజ్వాల యుత్తరక్షణమున మారుటయుఁ
బ్రవాహములందు మునుమునున్న నీరుపోవ క్రొత్తక్రొత్తనీరు
వచ్చుటయు ఫలము ప్రతిక్షణము వృద్ధినొందుటయుఁ గాలసూక్ష్మత్వ
ముచే నెట్లు తెలియరావో యట్లే సర్వభూతముల వయోవస్థా
దులు పరిణమించుచున్నవి. ఇంతకుమునుపున్న దీపజ్వాలయే యిది
యనియుఁ, బ్రవాహమున నింతకుమునుపున్న నీరే యిదియనియు, నా
పురుషుఁడే వీఁడనియుఁ దలఁచుట భ్రాంతిమూలకము గావున నట్టి
వాఁడు తెలివిలేనివాఁడు. దేహోత్పత్తినిమిత్తమునకు కర్మమును బీజముచే
జీవునకు దేహమునకువలె నట్టి పరిణామస్వభావము లేదు. జీవుఁ
డజుఁడు గావునఁ బుట్టువు లేదు. అమరుఁడు గావున మృతియు లేదు.
ఉత్పత్తి మరణంబులు భ్రాంతిమూలకంబులు. మహాభూతంబుల
మూఁడవదియగు నగ్నికిఁ గట్టెలతోడ నుత్పత్తినాశములు చెప్పుట
యెట్టిదో జీవునకు జననమరణంబులు చెప్పుటయు నట్టిది. నిషేక,
గర్భ, జన్మములు నైదవయేఁడు వఱకుఁ గల బాల్యము, పదునాఱవ
యేఁడువఱకుఁ గల కౌమారము, నిరువదినాల్గవయేఁటివఱకు నగు
యౌవనము, నలువది యేండ్లవఱకుఁ గల వయోమధ్యము, జర,
మృతి యని దేహమునకు నవస్థలు తొమ్మిది. దేహము నాశ్ర

యించియుండు నిట్టి యవస్థలను మఱియు శయనాసనాద్యవస్థలను
బద్ధుఁడు తత్తత్సంబంధ నిమిత్తకర్మ పరిపాకదశయందు నొందుచుం
డును. విడుచుచుండును. తండ్రి మరణమువలనఁ దన మరణము,
నిజపుత్రోత్పత్తివలనఁ దన జననము వివేకి గ్రహింపవలయుఁ
గాని యవి దేహగతంబులెట్ట సాక్షాత్కారంబులు గావు. నేను
బుట్టితిని నేను జచ్చితి నని యాత్మ యూహింపఁజాలదు. వృక్ష
ములకు బీజమువలన జన్మము కాలపరిణామమున సంయమము గాంచు
వాఁడు తా నావృక్షమునకంటె భిన్నుఁడనని తలంచునట్లే యీ
దేహమునకుఁ బంచభూత సంఘాత్మకమైన బీజమువలన నుత్పత్తియుఁ
గాల పరిణామంబున నాశంబుఁ జూచుచు ద్రష్టయగు నాత్మ తాను
దేహమునకంటె భిన్నుఁడనని యెఱుంగు. ఇట్లు దేహమునకంటెఁ
దాను భిన్నుఁడనని వివరించి తెలిసికోలేనివాఁడు విషయానుభవమున
మూఢుఁడై సంసారమునఁ బొరలుచుండును. ఇట్టివాఁడు సత్త్వగుణ
సంగముచే ఋషులందును దేవతలందును రజోగుణ సంగముచే నా
సురమనుష్యులందును దమోగుణ సంగముచేఁ బిశాచపశుపక్ష్యాదు
లందును స్వకర్మములచేఁ బుట్టుచుఁ జచ్చుచు నుండును. ఆడెడు
వారిని బాడెడివారిని జూచి తానును బుద్ధిచేనైన నాడెడు పాడెడు
భంగి జీవుఁడు నిష్క్రియుండయ్యును బుద్ధిగుణములను జూచి యా
యా చేష్టలు తనయందు నారోపించుకొని యనుకరించు వానివలెను,
జలించు నీళ్ళయందుఁ దోఁచు తీరస్థవృక్షములు కదలు చున్నట్లును,
గన్నులు తిరుగుచుండ భూమి తిరుగువిధంబుగఁ దోఁచునట్లును,
దేహధర్మంబు లాత్మయందుఁ దోఁచుచుండు. స్వప్నదృష్టంబులైన
విషయానుభవంబులు మృషలైనట్లు ఉద్ధవా! యాత్మకు సంసారము
మిథ్యగదే. అధ్యాసహేతువు నివర్తించిన సంసారము నివర్తించు.
స్వప్నమున దేశాంతరగమన శిరచ్ఛేదాద్యనర్థపరంపరలు దొలఁగ
నట్లు శబ్దాదివిషయములు సన్నిహితములు గాకున్నను వానిని ధ్యా
నించు జీవునకు సంసారనివృత్తి గలుగదు. విషయములు సమీపంబున
లేకుండినను వానిని ధ్యానించుటచేతనే యధ్యాసము నివర్తింపక

యెట్లుండిన విషయసాంగత్యము గలవాని కెట్లు నివర్తించు! కావున నుద్ధవా! యసద్విషయప్రవణంబులైన యింద్రియములచే విషయముల ననుభవింపకుము. ఆత్మయందు జననమరణాద్యవస్థలు కల్పించుటకుఁ గారణంబైన భ్రమంబునకు దేహవిలక్షణంబైన యాత్మ యాథాత్మ్యమును గ్రహింపమి కారణంబు. అసజ్జను లవమానించినను నిందించినను, పరిహసించినను అసూయపడినను, కొట్టినను, నిర్బంధించినను, జీవనవిధంబు తొలగించినను, ఉమిసినను, మీఁద మూత్రంబు విడిచినను, నిట్లు బహువిధంబులఁ బాధలఁ జేసినను, శ్రేయస్కాముఁ డగువాఁ డన్ని కష్టములకైన నోర్చి యాత్మావగాహన తత్పరంబైన మనస్సుచేఁ దన్నుఁ దా నుద్ధరించుకొనవలయును. అనిన నుద్ధవుం డిట్లనియె.

భవదీయ చరణంబు లాశ్రయించిన సాధుశేఖరులైన వారికి దక్కఁ దక్కినవారికి దేవా! దుర్జనకృతంబులగు నవమానంబులు దుస్సహంబులు ప్రకృతి బలిష్ఠంబులను గదా. కావున దీనిని నాకు విశదీకరింపు మనినఁ గృష్ణుం డిట్లనియె.

శ్రీకృష్ణుం డుద్ధవునకు భిక్షుగీతంబులు వివరించుట.

బృహస్పతిశిష్యా! చక్కఁగాఁ బ్రశ్నించితివి. దుర్జనభాషితంబులైన దురుక్తుల భిన్నంబైన మనస్సును సమాధానపరచుకొనుటకు విద్వాంసుఁడైనను సమర్థుఁడు కాఁడు. పరుషభాషణంబులు మర్మంబులఁ జీల్చురీతి మర్మచ్ఛేదకంబులైన బాణంబును దాహంబును గలిగింపఁ జాలవు. ఈవిషయంబున నొక్క పుణ్యేతిహాసంబు గలదు వినుము.

ఒక భిక్షువు దుర్జనులచే నవమానింపఁబడి నిజధృతిచేఁ గర్మవిపాకంబును సహించి కొన్ని వాక్యంబులు పలికె. అవియే భిక్షుగీతలనఁబడు. అవంతి దేశంబున ధనికుండైన యొక బ్రాహ్మణుండు కలఁడు. అతఁడు వాణిజ్యాది రూపవృత్తి జీవించువాఁడు. ధనకామి, లుబ్ధుఁడు, అతికోపనుఁడు. స్వోదరమాత్ర పోషణరతుఁడు. బంధువుల నతిథుల మంచిమాటలచేనైన గౌరవించినవాఁడు కాఁడు. అట్టి వాడింట

నుండు నతెంతడైనఁ దాన్నైన నిష్టభోగంబు లనుభవించినవాఁడు కాఁడు. దుశ్శీలుఁడు. అతిలోభియునగు నతని పలుకులు పెండ్లాము కొడుకులు కూఁతులు చుట్టములు భృత్యులు నెవ్వరు లక్ష్యము చేయకుండిరి. ధన పిశాచమున నైన యిహపరలోక చ్యుతుఁడై ధర్మకామ విహీనుఁడైన యతనిఁగూర్చి పంచమహాయజ్ఞ దేవతలు కోపించిరి. ఆ కారణమున వాని పుణ్యవ్యయము కాఁగా మిగులఁ గష్టపడి యతఁడార్జించిన ధనమంతయు నశించె. కొంత జ్ఞాతులు హరించిరి. కొంత దొంగలు ముచ్చిలించిరి. దేవతా కోపంబున నిల్లుకాలి కొంతనశించె. రాజులు రాజసంబంధులు కొంత యపహరించిరి, ఈవిధముగఁ గాలక్రమంబునఁ గొంచెము గొంచెముగ నా బ్రహ్మబంధుని ధనమంతయు మూలముట్టుగ నశించె. ఇట్లు ధనము నష్టముకాఁగా ధర్మకామ వివర్జితుఁడై స్వజను లుపేక్షింప మిగులఁ జింతాపరవశుఁడయ్యె. నష్టధనుండై దీర్ఘ చింతాపరాయణుండై ఖేదమునకు వశపడి బాష్పరుద్ధకంఠుఁడై తపించు నతనికి మహానిర్వేదము జనింప నతఁ డిట్లు తలపోయఁదొడంగెను.

అహహ! నాకెట్టి కష్టము సంభవించెను. ఈ దేహము నెంతటి తాపమునకుఁ బాలుపఱిచితి. ఆయాసపడి ధనము సంపాదించి ధర్మకామంబులకు వినియోగింపనైతి. నా యట్టి పెనులోభుల ధనంబు తఱచు నా సుఖమునకుఁ గాని యితరుల సుఖమునకుఁ గాని వినియోగపడక యిం దాత్మతాపంబునకు మరణించిన పదపడి నరకమునకుఁ గాని పోవుటకుమాత్రమే యుపయోగించు. అత్యంత సుందరమైన రూపమును శ్వేతకుష్ఠరోగపు మచ్చ కొంచెమైనను చెఱుచునట్లు లోభగుణము స్వల్పమైనను యశస్వుల శుభ్రకీర్తిని గుణవంతుల గుణమును నశింపఁ జేయుచున్నది. ధనార్జనమం దెంత యాయాసము! దాని రక్షించుటయం దెంతభయము! దానిని భోగింపవలయు వెచ్చపెట్ట వలయునని యెంత చింత! అది నశించెనా యయ్యో చచ్చితినని స్మృతియు భ్రమయుఁ గలుగు. ఆర్జనదశయందు దొంగతనము హింస, యసత్యము, మోసము, కామక్రోధములు, నర్థము ప్రాప్తించిన

గర్వము, మదము, భేదము, వైరము, అవిశ్వాసము, సంస్పర్ధ, స్త్రీద్యూతమద్యవిషయ వ్యసనత్రయమును గలిగించు. ఈపదునైదనర్థకములు నరులకు నర్థమూలములు. కావున ననర్థనామకంబైన యర్థంబును శ్రేయస్కాముఁడు దూరంబున విడువవలయు. ఎంతవానికి నాపత్సంపదలయందు నొక్కటైయుండు తల్లిదండ్రులు నన్నదమ్ములు భార్య సుహృదాదులు వీరందఱును నీగవ్వల వెలగల కాకిణికా మాత్రమునకై భేదించి విరోధులగుదురు. ఎంతటి యల్పద్రవ్యము వ్యత్యాసమును సహింపక వీరందఱుఁ గ్రుద్ధులై యనుష్టవము పగసాధించుచు స్నేహము విడిచి ప్రాణంబుల్నైనఁ దీయుదురు. దేవతలకును బ్రార్థనీయంబైన మానుష్యజన్మంబును బ్రాహ్మణజన్మంబునొంది దాని వలన సాధింపనగు శ్రేయస్సు ననాదరపఱచికొనువాఁ డశుభగతుల పొందుచున్నాఁడు.

స్వర్గమోక్షంబులకు ద్వారంబైన మనుష్యదేహంబు సంపాదించి మర్త్యుఁ డెవ్వఁ డనర్థనిలయంబైన యర్థంబునం దాసక్తుఁడగు? దేవర్షి, పితృ, భూత, జ్ఞాతి, బాంధవులకుఁగాఁ దన విత్తము వినియోగింపని ధనపిశాచ ముధోలోకంబుల కరుగు. దేనిచే ధర్మ కామ మోక్షంబులు సాధింపనగు నట్టి ధనవయోబలంబులు వ్యర్థములగు నర్థాశచేఁ బ్రమత్తుఁడనైన నాకుఁ గడచిపోయె. ఇప్పుడు ముదుకఁడ నైతి. ఇంక నేనేమి సాధింపఁగలను? విద్వాంసుఁడును వ్యర్థమైన యర్థార్జన కాంక్షచే మఱిమఱి కష్టపడుచున్నాఁడు. దీని నాలోచింప నెవ్వనిదోని మాయచేతనో లోకము సంవిమోహిత మగుచున్నది. మృత్యుప్రవాహంబు బడ నుండువాఁడు ధనమార్జించియు నేమి ఫలము? కామములు గలిగిన లాభమేమి? ఒండెఁ గామదాతయయ్యు నేమి మేలు? అటుగాక జన్మంబులఁ గలిగించు కర్మంబులఁ గావించియు నేల? సత్యముసత్యము. సర్వదేవమయుండైన హరి భగవంతుండు నాయెడఁ బ్రసన్నుఁ డయ్యె. కావున నేకదా సంసారసాగరోత్తరణంబునకుఁ దెప్పయగు నిర్వేదంబు గలుగు దశకు నన్నుఁ గొనివచ్చెను. అట్టి నేను దపస్సుచే జీవితశేషంబు దేహంబుఁ దపింపఁజేసెద.

అప్రమత్తుండనై యుష్మత్ప్రసాదస్థుండ నైతినేని దేవత లందఱు నాయెడ సంతుష్టు లగుదురు. అంత నేను ఖట్వాంగునివలె ముహూర్తమాత్రంబున భగవల్లోకంబు సాధించెద.

అని యిట్లు బ్రాహ్మణుండు నిశ్చయించుకొని హృదయగ్రంథు లగు రాగద్వేషాదుల నున్మూలించి శాంతుండై సన్న్యాసియయ్యె. ఇట్లు ప్రాణేంద్రియ మనంబుల నియమించి వీఁ డితఁడని గుర్తింపరాని యట్లు నగర గ్రామంబులు భిక్షార్థంబు చొచ్చుచు దేనియందు నాసక్తి లేక భూమిఁ గ్రుమ్మరుచుండె. వృద్ధుఁడును, మలినగాత్రుఁడును, నగు సన్న్యాసిం జూచి దుర్జనులు గర్వులై బహువిధంబులఁ బరిభవించిరి. కొందఱు త్రిదండమును, కొందఱు కమండలువును, లాగికొనిరి. పీఠంబును నొకఁడు, జపమాల నొకఁడు, బొంత యొకఁడు, వస్త్రముల నొకఁడు లాగికొనిరి. ఏటియొడ్డున భిక్షాన్నంబు భుజించు నతని తలపైఁ గొందఱు పాపిష్టు లుమిసిరి. కొందఱు మూత్రము విడిచిరి. మౌనంబు వహించిన యతనిఁ గొందఱు పలుకరించిరి. పలుకకున్నఁ గొందఱు కొట్టిరి. కొంద ఱితండు దొంగయని బెదరించిరి. కొందఱు అతనిఁ బట్టుఁడు కట్టుఁడు కొట్టుఁడు చంపుఁడని త్రాళ్ళచే బాధించిరి. కొంద ఱితఁడు వంచకుఁడు శఠుఁడు క్షీణధనుఁడై స్వజనులు నిగ్రహింప నిట్టి వేషము వేసెనని నిందించిరి. ఛీకొట్టిరి. ఓహో వీఁడు రాతిగుండెవాఁడు, కొండవలెఁ జలించువాఁడు కాఁడు, కొంగవలె గూఢనిశ్చయుండై మౌనముచేతనే కార్యములు సాధించుచున్నాఁడు. అని కొందఱు నవ్వఁ గొంద ఱతనిపై నపానవాయువు విడిచిరి. కొంద ఱతనిఁ ద్రాళ్ళచేఁ గట్టి క్రోఁతివలె నాడించిరి. ఇట్లు దుర్జన కృతంబులును, శీతోష్ణాది ప్రభవంబును జరాది నిమిత్తంబులునై ప్రాప్తిఁ గలుగు దుఃఖంబులనెల్ల నిజకర్మ నిమిత్తంబులు భోక్తంబులని నిశ్చయించి మనంబున నేమియు వికారపడక యుండె. ఇట్లు నరాధములు తన్నవమానింప స్వధర్మస్థుండై సాత్త్వికంబైన ధృతి నవలంబించి కొన్ని వాక్యంబులు పలికె. వానిని వినుము.

ఉ. వారు మదీయదుఃఖసుఖ కారణభూతులు గారు దేవతల్,
కారు గ్రహాత్మభూజనులు, కాలము కర్మము గాదు గాదు; సం
సార రథాంగ యంత్రమును మానసశక్తిని ద్రిప్పు మనంబె యంతయుం
గారణ; మింతయుం దెలియఁ గల్గిన దేహికి ఖేదమోదముల్?

బలిష్ఠంబైన మనంబు రాగద్వేషాదుల సృజించును. వానివలన సాత్త్విక రాజస తామసాత్మకంబులు పుణ్యపాపకర్మంబులు కలుగు. సంకల్ప వికల్పంబులు గల మనస్సు తోడనుండియు నన్ను మమాభిమానానురూప చేష్టారహితుండై యంతఃప్రవిష్టుండై ధారకుండై హిరణ్యప్రకాశుండై జీవసఖుండైన పరమాత్మంబును సాక్షియై చూచుచుండును. జీవుండు సంసారకారణంబైన మనస్సుచేసిన చేఁతలనెల్లఁ దనవిగ గ్రహించి శబ్దాదివిషయ సంగత్వంబున నాయంబుల సేవించి బద్ధుఁడగుచున్నాఁడు. దానము స్వధర్మంబు యమనియమములు వేదకర్మములు, వ్రతములు నైన యన్నిటికి మనోనిగ్రహమే ఫలము. మనోనిగ్రహమే యుత్తమంబైన యోగము. ఏవాని మనస్సు రాగాదులఁ గలుషితంబుగాక సమాహితంబై యుండు నాతనికి దానాదుల వలన నేమి కార్యము గాఁగలదు? మనోనిగ్రహంబు లేనివాఁడు దానాదులఁ గావించియు నేమి ప్రయోజనము? దేవతలును మనోవశులైరి. మనస్సెవ్వనికిని లోఁబడునది కాదు. అయినను దానాదులచే నారాధితుండై పరమపురుషుండు మనస్సును దనయందు సమాహితమగునట్లు చేయును. అదెట్టులన నప్పరమపురుషుండు మనఃప్రభృతి కరణములకు నధిష్ఠాతలైన చంద్రాది దేవతలకును దేవత కావున బలియురలోనెల్ల బలిష్ఠుఁడు. దానాదుల నారాధింపఁబడిన పరమపురుషు ప్రసాదంబునఁ దప్ప నితరోపాయంబుల జయింప నశక్యమై శత్రువువలె దుఃఖప్రదమై యసహ్యవేగంబై మర్మదమన్యథాజనకంబైన మనస్సును జయింపక కొందఱు మనుష్యులతో నిష్ఫలవిరోధమును మైత్రిని నుదాసీనత్వమును వహింతురు. ఇట్టివారు మూఢులు. దేహంబు మనోమాత్రకారణంబు. అట్టి యీదేహమునందు నేను నాది యను భ్రాంతినుంచి మూఢులై మనుష్యులిది నేను అది

యితరము" లను భ్రమచే నగాధమగు సంసారమునఁ దిరుగుచుందురు. సుఖదుఃఖ కారణము జన మందనీ యనిన నవి భౌతిక శరీరములకే కాక యాత్మకు వానివలన నేమి కాఁగలదు ? తన నాలుక తాను గొఱికికొనువాఁ డెవ్వనిపైఁ గోపింపవలయు ? అన్యగతంబులైన సుఖ దుఃఖ కర్తృత్వ కర్మత్వాదులచే నాత్మకు స్పర్శము కొంచెమైన లేదు. సుఖదుఃఖ హేతు వీశ్వరుఁ డందమా యనిన నట్టి హేతువు రాగద్వేష సుఖదుఃఖ శీలత్వాది వికారములుగల దానికిఁ జెప్ప వలయునుగాని నిర్వికారమైన యంతరాత్మ కెట్లు చెప్పఁదగు ? ఒక యంతరాత్మ వేఱొక యంతరాత్మకు సుఖదుఃఖ కారణము కాఁజాలదు గాని తానే తానుండు దేహమునకు సుఖదుఃఖములఁ గలిగించి సుఖించు దుఃఖించు నంటివేని యీశ్వరప్రవర్తితమై దేహమున కొక యవయవము వేఱొక యవయవమునకు బాధకలిగింపఁగా నావేద నకై యా యీశ్వరుఁ డెవనిపై నలుగవలయు ? తనచేసిన పనికిఁ దనపైఁ గోపించువాఁ డున్మత్తుఁడు గదా ? ఇంతకు నాత్మ నిత్యము నిర్వికారము కదా ? నిర్వికారుఁడైన యీశ్వరుఁడు కాఁడుకాని దేహి సుఖదుఃఖ హేతువందువేని యనాత్మవలన సుఖదుఃఖములు గలుగ ననుట వ్యర్థాభిమానము. ఏలయందువేని వికారాశ్రయత్వము నిజ స్వభావముగదా ? స్వభావప్రయుక్తమగు దానిపై నెవ్వఁ డలుగు ? అట్లైన నాత్మకంటె నన్యంబు హేతువు కాదందువేని యాత్మ హేతు త్వముకుండ మృషయే. ద్వాదశాష్టమ జన్మస్థానములందుండు సూర్యాది గ్రహములు సుఖదుఃఖ కారణము లందువేని జన్మరహితుఁ డైన యాత్మకు జన్మాష్టమాది స్థానస్థితులచే సుఖదుఃఖములు ప్రాప్తించు ననుట యుక్తంబుగాదు. ఉత్పత్త్యాశ్రయ దేహమునకు జన్మాది స్థాన స్థితిచే నవి హేతువులందురో యా గ్రహములే పాదార్ధాది భేద దృష్టిచే నితరగ్రహములను బీడించునని దైవజ్ఞు లందురు. కావున గ్రహములకంటెను దేహముకంటెను నన్యుఁడైన పురుషుఁ డెవ్వరిపై నలుగవలయు ? గ్రహములకే పరస్పరపీడ యుండుటచే సుఖదుఃఖ ములకు నిజకర్మమే కారణమందువేని నిర్వికారుఁడు స్వయంప్రకా

సుఁడు నగు నాత్మకు సుఖదుఃఖమూలములగు శుభాశుభకర్మములు గలుగవు. అట్లైతే యచేతనమైన ప్రకృతికి భోగ్యత లేని దేహము నకును గలుగవు. జడమైన దేహమునకే యాత్మత్వ మందువేని విరుద్ధస్వభావ స్వరూపములైన జడాజడత్వముల కైక్యము చెప్పుట యుపపన్నముగాదు. దేహము జడము. ఆత్మ పురుషుఁడు సువర్ణుఁడు ప్రకాశస్వరూపుఁడు కావున నతని నెవియు నంటవు. కావున గర్మము హేతువు కాఁజాలదు. కాని నవగ్రహంబులఁ గోపింపవలయు? సుఖదుఃఖములకు వశీకృత సర్వప్రపంచమైన కాలము కారణమందువేని దానివలన నాత్మున కేమగు? స్వభావముచే సుఖదుఃఖాన్వయ రహితుండైన యాత్మ కాలవశ్యుఁ డగుటచే సుఖదుఃఖముల భజించు నందువేని యగ్నికిఁ దాపబాధయు హిమమునకు శీతబాధయుఁ గలుగునా? కావునఁ గాలము హేతువు కాదు. కావున మీఁదఁ జెప్పిన జననాదులకంటె నన్యంబగు దానికి సుఖదుఃఖంబులు గలుగవు. అహంకారంబు సంసారరూపంబు. ఎట్లన : అహమభిమానంబున ననాత్మయం దాత్మాభిమానంబు గలుగు. దానివలన సుఖదుఃఖాది ద్వంద్వము లగు. అహంమమాద్యభిమానంబున ద్వేషాదు లగు. వానివలనఁ గర్మంబు లగు. వాన జన్మంబు లగు. వాన సుఖదుఃఖంబు లగు. పరంబునకంటెఁ బరంబగు నగు నాత్మకు నెప్పుడేని నెవ్వనిచే నేని నెట్టులేని ద్వంద్వబాధ లేదు. కావున భూతంబులచే నుపద్రవంబు గలిగినను బండితుఁడు భయపడఁడు. పూర్వాచార్యులైన పండితులచేఁ బరిగృహీతంబై సుఖదుఃఖనిదాన పరిహారయుక్తంబయిన పరమాత్మనిష్ఠయందు మనస్సునిలిపి ముకుంద చరణారవింద సేవ చేతనే దురంత పారంబయిన సంసారంబుఁ దరించెద. అట్లు నష్టధనుఁ డయిన యా బ్రాహ్మణుఁడు నిర్వేదపడి విగతశ్రముఁడయి సన్న్యసించి భూసంచారముఁ గావించుచు దుష్టులు నిరాకరించినను స్వధర్మము నుండి చలింపక యీగాథ వచించెను. కావున,

చ. ధరణిని నాత్మ విభ్రమము చక్కఁగ నేదియు సౌఖ్య దుఃఖముల్
పురుషునకున్ ఘటింపఁగను బూనఁగలేవు ధ్రువంబు; పొందెడాఁ

బర హింత మధ్యమాఖ్యల విభాగముసంస్మృతి దానసే యగుచుఁ
బురుషవరేణ్య! యింత తలపోయుచు నిశ్చితబుద్ధి కమ్మగిన్.

క. మనమును విను మొంపనములఁ
జననుంపఁగ నిగ్రహించి సతతము ప్రాప్తిఁ
బనిగొని నిలుపుము దృఢముగ
జననుతగుణ! యోగశాస్త్ర సంగ్రహ మిదియా.

ఈ భిక్షుగీతంబులును శ్రద్ధతో ధరించి విని పఠించు నతఁడు బ్రహ్మనిష్ఠుండును ద్వంద్వరహితుండు నగు.

—♦ శ్రీకృష్ణుం డుద్ధవునకు సాంఖ్యయోగముఁ జెప్పుట. ♦—

ఉద్ధవా! యిఁక నీకు బూర్వమున వినిశ్చితంబైన సాంఖ్యయోగంబుఁ జెప్పెద వినుము. దాని నెఱుంగువాఁడు నేను వాఁడు నను భేదబుద్ధి కల్పకంబు దేహాత్మభ్రమంబు, స్వతంత్రాత్మభ్రమంబు వెంటనే విడువఁగలఁడు.

తొలుతఁ బ్రలయావస్థయందు నామరూప విభాగరహితంబై పరమాత్మస్వరూపంబు జ్ఞానం బొకండె యుండు. జగదాదియందు ననుపమానమైన కృతయుగంబున వివేకనిపుణులు బ్రహ్మోపాసనము గావించుచుండిరి. గుణవైషమ్య రహితంబును జాత్యాది వికల్పరహితంబును వాఙ్మనసంబుల కపరిచ్ఛేద్యంబైన స్వరూప స్వభావము గలదియు నిర్వికారము వాఙ్మనసంబుల కగోచరంబును నగు బ్రహ్మంబు తన్మాయా ఫలరూపములచే ద్విప్రకారంబయ్యె. అందొక్కటియైన మాయయగు ప్రకృతి. ఆ ప్రకృతి కార్యకారణాత్మకమై యుభయాత్మిక యయ్యె. రెండవది యగు ఫలరూపార్థంబు జీవస్వరూపంబు జ్ఞానంబయ్యె. దానినే ప్రత్యక్కని పురుషుఁడని యందురు. విచిత్రకార్యకరత్వ యోగంబునఁ బ్రకృతియందు మాయాశబ్దంబు వర్తించు. అనుకూల జ్ఞానాత్మకానందస్వరూపము నను నానందమే పురుషార్థమగుటను, ఫలశబ్దముచే జీవుఁడు పేర్కొనఁబడిరి. ప్రకృతి యుభయాత్మికయని చెప్పితిని గదా. తద్విధంబు వినుము. ప్రకృతి గుణంబు

లైన తమోరజస్సత్త్వంబులు సామ్యావస్థయందుండఁ గాలరూపి
యగు నాచే సంక్షోభింపఁబడి*యవి విషయంబులై వ్యక్తంబులయ్యె.
సంక్షోభింపఁ జేయ గారణ మేమందు వేని జీవుల ననుగ్రహించు
టయే యని తెలియుము. జీవులకు మదారాధనోప యుక్తకరణ
కళేబరము లనుగ్రహించుటయే నా సంకల్పము. ఆ గుణంబులవలన
సూత్రంబయ్యె. ఇదియే మహత్తత్త్వము. అనేక మణులను నొక
దారం బెట్లుధరించియుండు నట్లు బహుకార్యధారకత్వముచే మహత్త
త్త్వము సూత్రంబనంబడు. దానివలన నహంకారంబు జనించె. అది
యే దేహాత్మ భ్రమాదిహేతువు. ఆ యహంకారంబు వైకారికమని
తైజసమని తామసమని ముత్తెఱంగు. ఆ యహంకారమే శబ్దాదు
లైన తన్మాత్రలకు నింద్రియములకు మనస్సునకుఁ గారణభూతంబై
చిదచిన్మయంబయ్యె. తిలతైలన్యాయమున నచిత్తత్త్వంబులందు జిద్గ
ర్భత్వము ప్రదర్శించుటకై యహంకారంబు చిదచిన్మయం బనం
బడియె. తన్మాత్రలు కారణముగఁ దామసాహంకారమువలన నా
నాకాశాది పంచమహాభూతంబు లుదయించె. తైజసంబను రాజసా
హంకారంబున నింద్రియములును, వైకారికంబను సాత్త్వికాహంకా
రంబున మనస్సు నేకాదశేంద్రియాధిష్ఠానదేవతలును జనించిరి.
అంతరాత్మనై ప్రవేశించియుండు నాచేఁ బ్రేరితంబులై మహదాదులు
కూడుకొని కార్యోత్పాదన యోగ్యంబులై యండంబు సృజించె.
అదియే నా యుత్తమస్థానంబు. జలమం దుద్భవించిన యా యండం
బున నేను లీలావిగ్రహంబున నారాయణుండనై తోఁచితి. నా నాభి
నుండి జగదాఖ్యంబైన పద్మంబు పొడమె. ఆ పద్మంబునఁ జతుర్ముఖుం
డొదవె. ఆ స్వయంభువు రజోగుణయుక్తుండై తపంబు బలంబున
మదనుగ్రహంబున లోకంబుల లోకపాలుర సృజించె. భూలోకము,
భువర్లోకము, స్వర్లోకములని లోకములు మూఁడు. అందు దేవతలకు
స్వర్లోకంబు స్థానంబయ్యె. భువర్లోకం బనఁబడు నంతరిక్షము భూతం

*సంక్షోభింపఁబడి=కదలని నీటియందుఁ జలనము పుట్టించునట్లు చలనము కలుగఁ జేయఁబడి.

బులకు స్థానంబయ్యె. మర్త్యులకు భూలోకమయ్యె. సిద్ధులకు భృగ్వాది మహర్షులకు లోకత్రయమునకుఁ బరంబులైన మహర్లోకజన లోకాదులు స్థానంబులు. అసురులకు నాగములకు నతలాది లోకంబులు. పదునాల్గు లోకంబులు లోకత్రయంబున నంతర్గతంబులు. త్రిగుణాత్మలైన క్షేత్రజ్ఞుల సాత్త్విక రాజస తామస కర్మములకు ఫలభూతంబులై ప్రాప్తించు లోకంబు లామూఁడే. బ్రహ్మాండాంతర్గతంబులైనవి యామూఁడు లోకంబులే. నిర్మలులైన యోగులకుఁ దపస్వులకు సన్న్యాసులకు మహర్జన తపస్సత్యలోకంబులు ప్రాప్తించు. భక్తి యోగులకు మత్పదంబు పరమపదంబు ఫలంబగు. లోపలఁ బ్రవేశించి శాసించుటచే భర్తయు నెలుపలఁ గాలస్వరూపుఁడును నగు నాచే జగంబు కర్మయుక్తంబై గుణపరిణామాత్మకమైన ప్రకృతిమండలమందుఁ బుట్టుచు గిట్టుచు మునుఁగుచుఁ దేలుచు నున్నది. కొంచెమని గొప్పయని కృశమని స్థూలమని యేవేవిగలవో యవి యన్నియుఁ బ్రకృతి పురుషసంయోగముచేఁ గలుగును. దేని కేది తుదయు మొదలు నగునో దాని కదే మధ్యము. వికారంబు వ్యవహారార్థంబు. ఎట్లందువేని తేజోయుక్తంబులైన కడియములు కిరీటములును భూమి సంబంధములైన కుండలు చట్లు నాదియందు నంత్యమందు బంగారు మన్ను నెట్లగు నట్లే కడియములు కుండలని పేరువహించిన మధ్య దశయందును బంగారుమట్టియే కాని తద్భిన్నంబు కానేరదు. లోక వ్యవహారము జరుగుటకై కడియములని కుండలని చెప్పుదుము. కుండతో నీళ్లు తెమ్మందుము గాని మట్టితో నీళ్లు తెమ్మనము కదా. ఏ పదార్థ ముపాదాన కారణంబున * స్వావస్థం భజించు నయ్యది తత్పూర్వ పరావస్థలయందుఁ దదాత్మకమే. దేనియం దాద్యంతంబుల నేపదార్థంబు కానగునయ్యదియేనిత్యంబు. మనుష్యాది వివిధదేహ సంఘమున కుపాదాన కారణంబైన ప్రకృతి, ప్రకృతికంటెఁ బరుండై దాని కాధారంబుగ నుండు జీవుండు, స్వరూప స్వభావములచే నిత్యాం

* ఉపాదాన కారణము కుండలు చేయుటయం దుపాదాన కారణమున్ను. నిమిత్తకారణము కుమ్మరి.

యైన యీయాత్మ కభివ్యంజకంబైన కాలంబు, నను నీమూఁడును బ్రహ్మాం డంబగు నేన. నేను సంకల్పించునపుడు నిత్యముగఁ బూర్వాపరముగ మహదాది ప్రపంచమున సృష్టి స్థితి సంహారములు జరగుచునే యుండును. కాలనిరీక్షితుండనైన నాచే జనసర్గప్రవాహాద్రిక్తస్థిగల బ్రహ్మాం డము ప్రాంతిదగ్రియగు నాచే నాశము చేయఁబడుచున్నది. అన్న మందు నీరము లీయమగుచున్నది. అన్నంబు ధాన్యంబులందు లయించు. ధాన్యములు భూమియందును, భూమి గంధమునందు లయించు. నీటియందు గంధము లీనమగు; జలము రసమందు, రసము జ్యోతి యందు, జ్యోతి రూపమునందు, రూపము వాయువునందు, వాయువు రూపమునందు, స్పర్శము నంబరమున, నంబరము శబ్ద తన్మాత్రమందు, శబ్దము తామసాహంకారంబున లీనమగు. అహంకారంబు మహత్త త్త్వంబున లీనమగు. ఇంద్రియంబులు స్వకారణంబుల లయంబగు. ఇంద్రియాధిష్ఠాన దేవతలు మనస్సు, సాత్త్వికాహంకారంబున లయం బగు. మహత్తత్త్వంబు గుణంబుల లయించు. గుణంబు లవ్యక్తం బున నవ్యక్తం బవ్యయంబగు కాలంబునఁ, గాలంబు ప్రకృతి సంసృష్టుండగు జీవునియందు, జీవుఁడు నాఁడగు నాయందు లీనం బగు, సర్వాంతరాత్మభూతుండనగు నేను నాయందే యుందును. నాకు వికల్పాపాయములు లేవు. ఈ విధముగ నాలోచించువారి మనస్సులో స్వారోదయంబునఁ జీకటివలె నెట్లు వైకల్పిక భ్రమంబు నిలువఁ గలదు ? సమష్టి వ్యష్టితత్త్వముల యథార్థమెఱింగిన నేను సృష్టిసం హార క్రమవిధంబున దేహాత్మ, జీవేశ్వర, భేదాభేద సంశయమును బోఁగొట్టు సాంఖ్యయోగ విధంబు వివరించితి.

—♦ శ్రీకృష్ణుఁ డుద్ధవునకు గుణవృత్తి భేదములు వివరించుట. ♦—

సత్త్వాది గుణములు ప్రత్యేకముగను నొంటొంటితోఁ గలియుటచేతను, బురుషుఁ డెట్టిట్టివాఁడగుఁ దద్విధంబుఁ జెప్పెద వినుము. శమము, దమము, తితిక్ష, తపము, సత్యము, దయ, స్మృతి,

తుష్టి, త్యాగము, స్పృహ, శ్రద్ధ, హ్రీ, దానము, వినయార్జవములు, నాత్మానుభవసుఖము నివి సత్వగుణములు.

కామ, మోహ, మదము, తృష్ణ, గర్వము, ధనాది వాంఛ, నైషమ్యము, విషయభోగము, సాహసకర్మాభినివేశము, యశస్సునందు ప్రీతి, యుపహాసము, వీర్యము, బలోద్యోగము ననునివి రజోగుణములు.

క్రోధము, లోభ, మనృతము, హింస, యాచన, వంచనము, శ్రమము, కలహము, శోకము, మోహము, విషాద, ఆర్తి, నిద్ర, యాశ, భయము, జాడ్యము, ననునివి తమోగుణములు.

ఇంక మిశ్రగుణములు చెప్పెద వినుము. నేను నాది యను నభిప్రాయమునకు మనోదేహేంద్రియప్రాణములు కారణమైన వ్యవహారము గావున నది మిశ్రగుణము. ధర్మార్థకామంబులందలి నిష్ఠ శ్రద్ధారతి ధనాశహాయంబు గావున మిశ్రగుణంబు. త్రైవర్గికానుకూల వ్యాపారంబయిన ప్రవృత్తినిష్ఠగలవాడు సత్త్వయుక్తుడని, కామాదులు గలవాడు రజోయుక్తుడని, క్రోధాదులుగలవాడు తమోయుక్తుడని గ్రహింపనగు. ఫలాపేక్షలేక స్వవర్ణాశ్రమోచిత కర్మములచే భక్తియుక్తుండై యుండెడు పురుషుండొండె నన్ను సేవించెనేని యది సత్త్వప్రకృతి గుణమని యెఱుంగుము. ఆశాయుక్తుండై స్వకర్మములచే నైహలౌకిక కార్యముల నాచరించెనేని యది రజోగుణమని యెఱుంగుము. ఆశచే హింసాకార్యమొనర్చువాడు తమోగుణయుక్తుడని యెఱుంగుము. సత్త్వము రజస్సు తమస్సు నను నివి జీవుని బంధించునుగాని నన్ను బంధింపవు. ఏలన భూతపరిణామాత్మక దేహము తదనుబంధవిషయములలో నేదే నొకదానియందు దగులు గలిగి జీవుడు చిత్తసంభవములయిన సత్త్వాదులచే గట్టువడు. ఇతర గుణంబుల జయించి సత్త్వం బతిశయించెనేని చిత్తంబు సూక్ష్మార్థముల గ్రహింపగలిగి నిర్మలమై తత్ప్రతిబంధక మలరహితంబయి, శాంతంబయి, రాగాదుల నకలుషితంబయి యొప్పు. అప్పుడు పురుషుండె తద్గుణంబులను సుఖంబుగ బొందుటయేగాక సాత్త్విక దైవతారాధ

నాత్మక ధర్మంబును దదుపాసనాత్మక జ్ఞానంబును గలవాఁడగు. తమ
స్సత్త్వంబుల గెలిచి రజస్సు భాసించెనేని విషయాసక్తియు శబ్దాది
విషయభేదముచేఁ జలితత్వము లభించు. అప్పుడు పురుషుఁడు రాజస
దైవతారాధన కర్మముచే యశశ్శ్రీలఁ గూడినవాఁడగు. రజస్సత్త్వం
బుల జయించి తమ స్సతిశయించెనేని చిత్తంబు లయంబు మూఢంబు
జడంబు నగు. అప్పు డా పురుషుండు శోక మోహ నిద్రా హింసా
శీలుఁ డెక్కు డగు. చిత్తంబు ప్రసన్నంబయ్యెనేని యింద్రియంబులం
దభినివేశం బను దోషంబు లేక సుఖించు. మఱియు దేహంబు రోగా
దులవలన భయము లేకుండు. భయకారణంబులగు రోగాదులఁ
గలిగించు వస్తువులందు మనస్సున కభిలాష గలుగదు. ఇట్టి గుణం
బులు గల సత్త్వంబు సుఖోపలబ్ధిస్థానంబని తెలియంగుము. ఎప్పు డిది
సాధు విది యసాధు వను విచారము లేక కార్యములొనర్చి తత్ఫలం
బులయిన హర్ష శోకాది రూపవికారంబులకు లోనై చిత్తవిక్షేపము
నకు జ్ఞానేంద్రియముల మనోవిషయాభినివేశరూప జ్వరంబునకుఁ
శాణిపాదాది పీడలకు మనశ్చంచలత్వంబునకుఁ బాలుపడునప్పుడు
రజోగుణం బతిశయించి యున్నట్టు తెలియంగుము. ఎప్పుడు చిత్తంబు
తిరోభూతంబయి జ్ఞానేంద్రియ విషయరూపాది గ్రహణంబున నస
మర్థంబయి లయించు నప్పుడు సంకల్ప వికల్పాత్మక మనంబు లీనం
బయి యజ్ఞాన విషాదంబులు గలుగు నప్పుడు తమస్సుద్రేకించె
నని తెలియంగుము. సత్త్వం బతిశయించెనేని యాధిదైవిక కార్యం
బులఁ గావించు. తమస్సతిశయించెనేని రాక్షసకృత్యంబులు గావించు.
సత్త్వంబున జాగరణంబును, రజంబున స్వప్నంబును దమంబున
సుషుప్తియు నగు. తురీయావస్థ యాత్మతత్త్వంబు. సత్త్వంబు క్రమ
క్రమంబుగ నభివృద్ధియగుకొలఁది తారతమ్యగతులచే స్వర్లోకంబా
దిగ బ్రహ్మలోకపర్యంతంబు వేదనిష్ఠులు పొందుదురు. రాజసులు
మధ్యమలోకమున నుందురు. తామసులు తద్గుణ తారతమ్యంబును
బట్టి యధోలోకంబుల కరుగుదురు. సత్త్వ మతిశయించియుండ మర
ణించినవారు స్వర్లోకంబును, రజం బతిశయించియుండ మరణించిన

వారు నరలోకంబును, దమం బతిశయించియుండ నీల్గినవా రధోలోకంబును బొందుదురు.* నిర్గుణులు నన్నుఁ బొందుదురు. మదారాధన రూపకకర్మంబు ఫలంబులఁగోరక చేయుకర్మంబు సాత్త్వికంబు. ఫలము సంకల్పించి చేయు కర్మము రాజసంబు. హింసామాత్సర్యాది కలితంబు తామసంబు. ఉన్నదున్నట్లు తోఁపఁజేయు జ్ఞానము సాత్త్వికము. ఆరోపితాకార విషయంబు రాజసంబు. ప్రాకృతజ్ఞానంబు తామసంబు. మన్నిష్ఠాత్మక జ్ఞానంబు నిర్గుణంబు. వనము సాత్త్వికవాసము. గ్రామంబు రాజవాసంబు. ద్యూతపానాది సదనావాసంబు తామసంబు. నే నుండు ప్రదేశంబు నిర్గుణంబు. కామార్థసంగి కాని కర్తసాత్త్వికుఁడు. రాగాంధుఁడగుకర్త రాజసుఁడు. స్మృతివిభ్రష్టుఁడు తామసుఁడు. మదుపాశ్రయుండు నిర్గుణుండు. అధ్యాత్మశాస్త్రవిషయశ్రద్ధ సాత్త్వికము. కర్మశ్రద్ధ రాజసము. అధర్మమందలి శ్రద్ధతామసము. మత్సేవాశ్రద్ధ నిర్గుణము. హితము, పూత, మనాయాసలబ్ధమగు నాహారము సాత్త్వికము. ఆయాసలబ్ధ, మింద్రియ సుఖావహమగు నాహారము రాజసము. అశుచియు శాస్త్రనిషిద్ధము దేహేంద్రియ పీడాకరమగునది తామసము. ఆత్మానుభవ సంతోషరూపంబగు సుఖము సాత్త్వికము. శబ్దాదులవలనను, సుఖస్పర్శమువలనను, గలుగు సుఖము రాజసము. మోహకవస్తువుల ననుభవించుటచేఁ గలుగు చిత్తాపారవశ్యరూపంబును, బుత్రకళత్రాది ప్రభవంబును నగు సుఖము తామసము. మదీయ ధ్యానాది ప్రభవ సుఖము నిర్గుణము. ద్రవ్యము దేశకాలములు ఫలము కర్మను కారణము శ్రద్ధ యవస్థ యాకృతి నిష్ఠ యివి యన్నియుఁ ద్రిగుణకార్యభూతములు. ఎట్లన, ప్రాతఃకాలము మధ్యందినము సాయంతనము సాత్త్వికము. రాత్రులందుఁ బ్రహరంబుదాఁక రాజసము. అర్ధరాత్రము మొదలు తామసము. ఊర్ధ్వలోక సాధనములు బోధించు శాస్త్రము సాత్త్వికము. దేహసుఖముల గుఱించి బోధించునది రాజ

*నిర్గుణుండు=నిర్గుణత్వమును గలిగించు నిరతిశయ సత్త్వోల్లాస దశయందు మరణించినవారు.

సము. అభిచారాదుల బోధించునది తామసము. భగవత్ప్రాప్తి సాధ
నమును బోధించునది నిర్గుణము. వైదికి చేసిన సాత్త్వికము. అర్థకా
మార్జనానుకూలము రాజసము. పాశుపతాద్యాగమోక్తము తామ
సము. భగవచ్ఛాస్త్రోక్తము నిర్గుణము. ఈపదార్థములన్నియు గుణమ
యములు. అచిన్త్యసృష్టి పురుషవిషయములు, కానవచ్చు నైహి
కాదులు, వినఁబడు పారలౌకికములు, బుద్ధిచే ధ్యానింపఁబడునవి
యగు సుఖములు గుణమయములు. ఈ ద్రవ్యాదులన్నియుఁ బ్రా
చీన పుణ్యపాపాత్మక కర్మములచేఁ బ్రేరింపఁబడి ఘటించునవి. మఱియు
వానిని వదిలింపఁజేయునవి. ఏ పురుషుఁడు చిత్తసంభవంబులైన యీ సత్త్వాది
గుణములను భక్తియోగముచే సన్నిష్ఠుండై జయించు నతఁడు నా
సాధర్మ్యమును బొందును. కావున శాస్త్రయోగజన్య జ్ఞానోదయ
హేతువగు నీ మానుష్యదేహంబును బొంది శబ్దాది విషయసంగం
బును వదలి బుద్ధిమంతులు నన్ను భజింతురు. నిస్సంగుండు నప్రమ
త్తుఁడు జితేంద్రియుఁడు నగు ముని నన్ను భజించి సత్త్వసంసేవచే
రజస్తమస్సుల జయించి నిరపేక్షుఁడు శాంతబుద్ధియు నగువాఁడు
సత్త్వమును జయించు. ఇట్లు గుణవిముక్తుఁడు జీవుఁడు దేహమును
వదలి నన్నుఁ బొందును. గుణదేహముక్తుఁడయిన జీవుఁడు బ్రహ్మం
బయిన నాచే వ్యాప్తుఁడై సంసారనిమిత్త కర్మములఁగాని మోక్ష
సాధకమైన జ్ఞానయోగముఁగాని యాచరింపఁడు.

శ్రీకృష్ణుం డుద్ధవునకుఁ బురూరవోగీతలు చెప్పుట.

మద్దర్శన సాధనభూతంబైన మనుష్యదేహంబుఁ బొంది మదా
రాధనాత్మకంబైన నివృత్తిమార్గమందే యుండువాఁ డానందమయుం
డును, జీవాత్మయం దుండువాఁడును, బరమాత్ముఁడునగు నన్నుఁ
బ్రాపించును. ఇట్టివాఁడు ప్రకృతికార్యంబులగు శబ్దాదు లనుభవించు
చున్నను గుణత్రయాత్మక మాయాకార్యములైన దేవాది శరీరంబు
లందు నేను నాది యను నభిమానము లేనివాఁడై స్వాత్మపరమాత్మ
యాథాత్మ్యానుసంధానాత్మకమైన జ్ఞానయోగనిష్ఠచే దృశ్యమానంబు

త్తైన దేహానుబంధంబులఁ దనవిగా భావించుచున్నను దద్వస్తుగుణ
ములచే బద్ధుఁడుగాఁడు. శిశ్నోదరపరాయణుఁడైన యసజ్జనులతోఁ
గలయరాదు. అట్టివానితోఁ గూడియుండువాఁడు గ్రుడ్డివానివెంటఁ
బోవు గ్రుడ్డివానివలె సంధతమసంబను నరకంబునఁ బడును. పురూర
వుండను విపులకీర్తి చక్రవర్తి యూర్వశీవశవర్తియైయుండి యది తన్ను
విడిచిపోవ విరహంబున వాపోవుచుఁ దద్వశీకృత చైతన్యుండై
యత్యంత మోహంబున జడుండై దిగమొలతోఁ విరిసిన తలతోఁ
బిచ్చివానివలె దానివెంట నోజాయా! హోసీ కఠినాత్మురాలా! నిలు
నిలుమని యఱచుచుఁ బరువెత్తి విహ్వలుఁడై యతృప్తకాముఁడగు
నాసార్వభౌముఁడు రేలుపగళ్లు వచ్చుటపోవుటకూడ నెఱుఁగకయుండి
యావలవిషయంబులవలనఁగలుగు ననర్థకంబులాలోచించి జాతవైరా
గ్యుఁడై యిట్లు కొన్నిగాథలు పలికె. వినుము వినుము.

అయ్యయ్యో! కామకశ్మలచేతసుండనైన నా మోహవిస్తార
మేమనుకొందును! ఉర్వశీగృహీతకంఠుండనై దివారాత్రముల మోహ
మున నాయువు క్షీణించుట స్మరింపనైతిని. అయ్యో! యీ వెల
యాలిచే నపహృత వివేకుండనై యిప్పుడు నిర్ముక్తుండనైన నేను
సూర్యోదయాస్తమానంబులఁగాని యేండ్లు పూండ్లు గడచుట గాని
దెలియఁగనైతి. కష్టా! నాయాత్మ సమ్మోహ మేమనుకొందును, నర
దేవశిఖామణినైన చక్రవర్తినయ్యు నొక్క యాఁడుది క్రీడామృగంబు
వలె నాడింప నాడుచుంటిని. భాగ్య, భోగోపకరణ, భోగస్థానాది
సహితుండను సార్వభౌముఁడనగు నన్ను గడ్డిపరకవలెఁ ద్రోచివైచి
పోవు నాఁడుదాని వెంట దిసమొలతో వేదురెత్తినట్లు నేడ్చుచుఁ
బోయితిని. ఛీ ఛీ పాటిబ్రతుకు. ఆఁడుగాడిద గాళ్ళఁదన్నిన దాని
వెంటఁబోవు మగగాడిదవలె నన్ను నిరాకరించిపోవు స్త్రీ వెంటఁ
బోయిన నా యీశత్వము మాహాత్మ్యము తేజము గాల్పనా? స్త్రీచే
నపహృతంబైన మనస్సుగలవాని విద్యయేల తపమేల త్యాగమేల
శ్రుతమేల యేకాంతవాసిత్వము మౌనము వహించియునేల? స్వార్థమూఁ
దనమగ్నుఁడ మూర్ఖుడఁ బండితమానియునగు నాకేమి ప్రభుత్వము.

ఘూంఘూం! గోఖురంబులవలె స్త్రీచే జలుఁడున్నాతి. ఏండ్లు కొలఁదిగ నుర్వశి యధరాసవంబుఁ గ్రోలినను నాహుతులచే వహ్నివలె నా కామము తృప్తిఁగొనినది కాదు. లంజియచే నపహరింపబడిన మనస్సును దాని సంగమునుండి వదలించుటకు నాత్మారామేశ్వరుఁడు భగవంతుఁడు నగు సర్వోత్తముఁడును దప్పఁ దక్కవారు సమర్థులుకారు. ఆ వేలుపుసాని మంచి మాటలచే నెంత బోధించినను నజితాత్ముఁడ నగుట మనోగతంబైన మహామోహంబు వదలినది కాదు. దాని ననరాదు. త్రాటినిఁజూచి పామని భ్రమించుట మనుష్యుని భ్రాంతిచేఁ గదా. అట్టివాని కాత్రాఁడే యపరాధము గావించెను. కాలఁద్రోచినఁ బోదా? అట్టులే దేహాత్మల యాథాత్మ్యంబెఱుంగని యజితేంద్రియుఁడ నగు నేనే నింద్యుఁడ. దుర్గంధాదులచేఁ బూరితంబై యశుచి యగు నీ మలీమస దేహం బెక్కడ? సుగంధాది గుణము లెక్కడ? స్వరూపజ్ఞానంబు లేమిచేఁ జెడితిని. చెడితిని చెడితిని.

ఈ దేహం బెవరిది? కని పెంచుటచేఁ దల్లిదండ్రులదా? భోగ్యం బగుట భార్యదా? తదధీనంబగుట స్వామిదా? కడపటఁ గాల్చునది కావున నగ్నిదా? భక్ష్యంబగుటఁ గుక్కలది గ్రద్దలదా? సుఖదుఃఖ భోగాయతనం బగుటఁ నాత్మదా? ఉ కార్యత్వమున సుహృదులదా? ఇట్లాలోచించిన నిది యెవరిదో పరులసొత్తగుటచే దీనియందు దాసక్తి గలిగి దుఃఖింప నేల? స్వరూపజ్ఞానంబు లేనివాఁడు తుచ్ఛనిష్ఠంబై యమేధ్యంబయిన కళేబరంబుఁ గని యోహో యేమి ముక్కుచక్కన! యేమికనుబొమలసోయలు!! ఔరా దరహాససదనము వదనము!!! ఆహా దీని కన్నులు చెన్నులు. ఓహో నిక్కు టెక్కు మేని వన్నెలు బళే బళే యేమి నడలు! ఏమి జడలు!! ఏమి తొడలు!!! అని మరులు గొనుచున్నాఁడు గాని యవి చీమిడికిఁ బూసికి నెమ్ములకుఁ జీము నెత్తురులకు గ్రొవ్వులోనగు వానికి నిలయంబు లగుట యా యంధుఁడు పరికింపఁడు. తోలు, మాంసము, నెత్తురు, క్రొవ్వు, మెదస్సు, మజ్జ, యెముకలు కలిగి మూత్రపురీష పూరితంబైన దేహంబునందు రమించునట్టి పురుషునకుఁ బురుగునకు భేదమేమి?

ఇట్టులగుట నాత్మహితంబుగోరువాఁడు స్త్రీలతోఁగాని స్త్రీవశ్యులతోఁ గాని కలసి యుండరాదు. విషయేంద్రియ సంయోగంబు వలననె మనస్సు క్షోభచెందుఁ గాని యితరవిధమునఁ గాదు. కనని వినని పదార్థములచే మనఃక్షోభంబు కలుగదు. అట్టి సంయోగంబు లేని యింద్రియంబులు నిశ్చలంబులై రాగాదులఁ గలుషితంబులు గాక యుండును. కావున స్త్రీలతోడను తత్సంబంధులతోడను నింద్రియంబులతోడను, సంగంబు కర్తవ్యంబు గాదు. పండితులకైనను నింద్రియములు నమ్మరానివై యుండ నాయట్టివారి మాటనేమి చెప్పవలయు? అని యిట్లా నరదేవ దేవుండు గీతంబులు పలికి యుర్వశీలోకంబు విడిచి యాత్మయందుండు నన్ను నుపాసించి సాక్షాత్కారంబుఁ గావించుకొని జ్ఞానంబున దేహాత్మాభిమానరూప మోహంబునుబాసి ముక్తుఁడయ్యె. కావున బుద్ధిమంతుఁడు దుష్ట సాంగత్యము వదలి సజ్జన స్నేహంబుఁ గావింప వలయు. సాధువు లిట్టివారి మనోవ్యాసంగంబును దాని యందలి దోషంబుల నిరూపించు మాటలచే ఛేదింతురు.

సాధువుల లక్షణము

సాధువు లెట్టివారందువేని వినుము. నాకంటె నితరములయిన విషయములం దభిలాష లేనివారు, నాయందే చిత్తంబు నిలిపినవారు రాగాదులఁ గలుషితంబు గాని మనస్సుగలవారు, చిదచిదాత్మకమైన సమస్త ప్రపంచము బ్రహ్మాత్మకంబని చూచువారు, దేహమందును దదనుబంధములందును నహంకార మమకారములు లేనివారు, నిర్ద్వంద్వులు, నిష్పరిగ్రహులు నగువారు సాధువులు. మహాభాగా! యిమ్మహాభాగులు నా కథలు సర్వదా చెప్పుకొనుచుందురు. అవి నరులను పాపములనుండి పవిత్రులఁ జేయును. నాకథలను వినువారు, కీర్తించువారు, నామోదించువారు, నాదరించువారు, మదారాధనాసక్తులు, శ్రద్ధావంతులు, నాయందు భక్తి గలవారగుదురు. అనంత గుణంబును, బ్రహ్మంబును, నిరతిశయానంద జ్ఞానరూపుండు నగు

నాయందుఁ బరభక్తి లభించదా? సాధువుల కంటెఁ గోరఁదగిన దేది? భగవంతుఁడగు నగ్నిని నాశ్రయించిన వారికి శీతాంధకార భయంబువలె సాధువుల సేవించు వారికి నజ్ఞాన సంసారభయంబులు నశించు. నీట మునింగిన వారికి దృఢంబైన నావవలె సంసారసాగరంబున మునింగి తేలుచుండు వారికి బ్రహ్మవిదులు శాంతులు నగు సాధువులే దిక్కు. ప్రాణుల కన్నంబె ప్రాణంబు. ఆర్తులకు నేనే శరణము. మరణించిన వారికి ధర్మమే రక్షకము. ఇహలోక వాసులకు ధనమే దిక్కు. సంసారభీరువులకు సాధువులే ప్రాపు. ఉదయించు సూర్యుండు బాహ్య చక్షువులకు దృష్టి పాటవముఁ గలిగించును. సాధువులో చిదచిదీశ్వర యాథాత్మ్య జ్ఞానాత్మకమగు నేత్రము లొసఁగుదురు. కావున సాధువులే దేవతలు. బంధువులు వారే. వారే నా కాత్మ. వారే నేను. పూర్వరూపమును సర్వాశిలోక నిస్పృహుండయి ముక్తసంగుండయి యాత్మారాముండయి భూసంచారముఁ గావించెఁగదా.

శ్రీకృష్ణుఁ డుద్ధవునకు భక్తియోగము వివరించుట

అనిన నుద్ధవుం డిట్లనియె. పురుషపుంగవా! సాత్వతులు నిన్ను నేవిధముగ నర్చింతురో యట్టి నీయారాధనంబైన క్రియాయోగంబు నాకు బోధింపుము. భగవంతుఁడైన నారదుఁడు వ్యాసుఁడు నుద్గురువైన బృహస్పతియు లోనగు మునులు నరులకు మోక్షకరంబైన పరమోపాయ మిదియేయని చెప్పుచున్నారు. ఈ విధానము నీవలననే విని బ్రహ్మ తన పుత్రులైన భృగు ముఖ్యులకును, శివుఁడు తన దేవియగు పార్వతికిని, నుపదేశించిరి. ఇది సర్వవర్ణముల వారికి సర్వాశ్రమములవారికి స్త్రీలకు శూద్రులకును, సముచితమై నిశ్శ్రేయసకరంబులం దుత్తమమని తలంచెద. కమలాక్షా! విశ్వేశ్వర! భక్తుఁడును ననురక్తుఁడును నగు నాకొఱకుఁ గర్మబంధ విమోచనంబైన త్వదారాధన క్రమంబుఁ జెప్పుము, అనిన భగవంతుఁ డిట్లనియె.

మదారాధన కర్మకాండ మపార మనంతము గావున ననుపూర్వముగ సంక్షేపముగఁ జెప్పెదను. నా పూజాముఖము తాంత్రికము

వైదికము మిశ్రమని మూఁడువిధములు. తాంత్రికము పంచరాత్ర తంత్రోక్తము. పాంచరాత్రము పరము వైదికమైనను గోబలీవర్ద న్యాయమున వైదికమనునది వేదత్రయ సిద్ధ ధర్మమునందు వర్తించు. గర్భాష్టమైకాదశ ద్వాదశ సంవత్సర కాలంబున నుపనీతుండై ద్విజుం డగు పురుషుండు శ్రద్ధచే భక్తిచే నన్నారాధించు క్రమంబుఁ జెప్పెద వినుము. చక్రపద్మ మండలంబులందో ప్రతిమలయందో కాదేని యగ్నియందో, సూర్యునియందో, నీటియందో, హృదయమునందో, బ్రాహ్మణునియందో, భక్తియుక్తుండై గంధపుష్పాది పూజాద్రవ్య ములచే ఫలకాంక్షలేక నిర్వంచనబుద్ధి స్వగురుండగు నన్ను నర్చింప వలయు. తొలుతఁ బలుదోమి దేహశుద్ధికై వైదిక తాంత్రికము లిరు వురు మృద్గ్రహణాదుల మంత్రయుక్తముగ స్నానము గావింపవలయు. ఆవల సంధ్యోపాసనాదిగ మఱియు చోదితంబులైన వేద కర్మములు కావింపవలయు. ఇట్లు కావించునెడఁ గర్మపావనమగు పూజను సంక ల్పింపవలయు. శిలామయము, దారు స్వర్ణ రజత తామ్రాద్యన్య తమమయము, మృచ్చందనాదిమయము, చిత్రపటమయము, సైకత మయము, మనోమయము, మణిమయము నని ప్రతిమ లష్టవిధములు. ప్రాణప్రతిష్ఠ చేయఁబడిన నా ప్రతిమ చలమనియు నచలమనియు రెండు విధంబులు. అచల ప్రతిమాపూజయం దావాహనో ద్వాసన ములు గలుగవు. చలములం దారెండు వికల్పములు. స్థండిలమం దారెండును గలవు. విలేప్య, లేఖ్య, సైకతములందుఁ దప్పఁ దక్కినవానియందు స్నానము కర్తవ్యము. లేప్యాదులందు మార్జనంబు మాత్రము ఫలకాంక్షచే నన్ను నారాధించువారు విధాయకశాస్త్ర ప్రసిద్ధంబులైన సర్వ ద్రవ్యములచే నన్నారాధింపవలయు. ఫలకాంక్ష లేని నా భక్తులు హృదయభావలబ్ధ ద్రవ్యములను మనస్సుచేత సమ ర్పింపవలయు. హృదయపూజయందు మానసోపచారముల చేతనే నన్నర్చింపవలయు. అర్చలయందు స్నానాలంకరణంబులు నాకుఁ బ్రియంబులు. స్థండిలమందు యథాస్థానములందు నంగప్రధాన దేవ తా విన్యాసమును గాది మావసాన వర్ణబోధ్య పంచవింశతి తత్త్వం బులఁ దత్తద్వర్ణోచ్చారణముల విన్యాసము నాకుఁ బ్రియతమము.

సాకారార్చనమందు మూర్తిస్థానమున నారాధింపవలయు. జలమునందు జలగంధ పుష్పాక్షతలఁ దర్పణాదుల నర్పింపవలయు. వహ్నియం దాజ్యహోమము హవిస్సు ప్రియతమములు. భక్తుఁడు శ్రద్ధాభక్తుల నర్పించు నీరైనను శ్రేష్ఠము. ఇఁక గంధధూపపుష్పదీపాన్నాదు లర్పించినఁ జెప్పనేల? అభక్తుఁ డెంతవిశేషించి యేది యిచ్చినను నాకు సంతోషము కలుగదు.

శుచియు సంపాదిత పూజాపదార్థుండునై తూర్పు కొనలుగ దర్భలు పఱచి యాసనముఁ గల్పించుకొని పూర్వముఖుఁడై కాని యుత్తరముఖుఁడై కాని విగ్రహమునకు నెదురుగఁ గూర్చుండవలయు. అంగన్యాసము కరన్యాసముఁ గావించి మాతృకా ప్రణవ మూల మంత్రములచేఁ గృతన్యాసుండైన నా ప్రతిమను పాణిచే స్పృశింపవలయు. ప్రోక్షణీయకలశంబును నెడమపార్శ్వంబున నుంచుకొనవలయు. ఆ కలశోదకముచేఁ బూజాస్థలమును ద్రవ్యములను దన దేహమును మూఁడు పాత్రములను బ్రోక్షించి తులసీ దూర్వాంకుర విష్ణుక్రాంత కల్హారాదుల నర్పింపవలయు. శుద్ధోదకమునకు, నర్ఘ్యోదకమునకు, స్నానీయోదకమునకు మూఁడు పాత్రములుండుట ముఖ్యము. ఆరాధకుఁడు పాద్యాదులకై యుంచిన మూఁడు పాత్రములను హృదయమంత్రంబున శిఖామంత్రంబున, విష్ణుగాయత్రిచేతను మంత్రింపవలయు. శోషణ దాహన ప్లావనంబుల శోధిత శరీరుఁడై హృదయపద్మంబున నుండునదియు మదాత్మకమైనదియు దేహేంద్రియాది విలక్షణమైనదియు సుఖస్వరూపమైనదియుఁ ప్రణవాంత మకారమునఁ బ్రతిపాదింపఁబడి యోగులచే ననుభావితంబయిన జీవస్వరూపాత్మకంబైన జ్ఞానస్వరూపమును ధ్యానింపవలయు. స్వస్వరూప భూతంబయిన యా జీవకళ యింటియందు దీపప్రభవలె ధర్మభూత జ్ఞానమును * వ్యాపించినట్లు ధ్యానించి తన్మయుఁడై

* ధర్మభూతజ్ఞానము = జీవునకు రెండువిధములైన జ్ఞానములు గలవు. తన్నుఁ దాఁ దెలిసికొనునది యొకటి. ఇతర పదార్థములఁ దెలిసికొనునది యొకటి, రెండవది ధర్మభూతజ్ఞానము.

యిట్లు సంస్కృత శరీరహృదయ పద్మమునఁ దొలఁత మానసోపచారంబుల నర్పించి యావల నర్చావిగ్రహంబునకు నావాహనాదికంబులు గావించి హృదయాద్యంగ దేవతయగు నన్నుఁ బూజింపవలయు. అర్ఘ్యపాద్యాచమనాద్యుపచారంబులఁ గల్పింపవలయు. ధర్మాదులఁ బొమ్మిదింట నా కాసనంబుఁ గల్పింపవలయు. అష్టదళపద్మంబును, గర్ణికాకేసరోజ్జ్వలంబుగ వేదతంత్రంబుల రెంట స్వర్గాపవర్గ సిద్ధికై నాకుఁ గల్పింపవలయు. సుదర్శన పాంచజన్య గదాపద్మ ధనుర్హాలంబులను ముసల కౌస్తుభ వనమాలా శ్రీవత్సంబులను, బూజింపవలయు. నంద సునంద గరుడ చండ ప్రచండ బల మహాబల కుముద కుముదేక్షణ దుర్గావినాయక వ్యాస విష్వక్సేన గురుసురులను, వారివారి స్థానంబుల దేవుని కభిముఖులఁ గావించి ప్రోక్షణాదులఁ బూజింపవలయు. విభవంబు గలదేని ప్రతిదినము చందనోశీర కర్పూర కుంకు మాగురు వాసిత సలిలంబుల మంత్రయుక్తంబుగ స్నాతుఁ గావింపవలయు. సువర్ణం ఘర్మం పరివేద నేనేత్యాది స్వర్ణఘర్మానువాకంబులచేతను, "జితంతే పుండరీకాక్ష నమస్తే విశ్వభావన నమస్తేస్తు హృషీకేశ మహాపురుషపూర్వజ" యను మహాపురుషవిద్యచేతను, బురుషసూక్తంబుచేతను సామనీరాజనాదులను స్నానంబుఁ జేయింపఁదగును. నా భక్తుండు వస్త్రోపవీతాభరణ తులసీపత్ర పుష్ప హార గంధ లేపనంబుల నన్ను సప్రేమంబుగ యథోచితంబుగ నలంకరింపవలయు. పాద్యానుసీయ గంధపుష్పాక్షతలు ధూపదీపోపహారంబుల నర్చకుండు నాకు శ్రద్ధతో నొసంగవలయు. ఉన్నయెడల గుడపాయసఘృత శష్కుల్యాపూపమోదకంబులను, గోదుమపిండిచేఁ జేయఁబడిన భక్ష్యంబులను సూపంబును నాకు నైవేద్యంబుగఁ గల్పింపవలయు. అభ్యంగోన్మర్దనాదర్శ దంతధావన పంచామృత స్నానంబులు నన్నాదులు గీతనృత్యంబు లేకాదశ్యాదులందును విభవంబు గలదేని నిత్యమును గావింపవలయు.

ఇఁక నగ్నియందుఁ బూజించు ప్రకారము చెప్పెద వినుము. తంత్రోక్త విధానంబున నిర్మింపఁబడిన కుండమందుఁ గాని స్థండిల

మంటపముఁ గాని యగ్నినుంచి ప్రజ్వలింపఁజేసి పాణిచే నక్కుండవాటికిఁ ద్రోయవలయు. దర్భలుపఱచి ప్రోక్షించి స్వగృహ్యసూత్రోక్త విధిప్రకారము నర్వ మగ్నిముఖమున సంకల్పించి ప్రోక్షణాపాత్రోదకముచే నాజ్యస్థాలీప్రభృతికరణంబులఁ బ్రోక్షించి యగ్నియందు నన్ను భావింపవలయు. తప్తకనక సమానుండును, శంఖచక్ర గదాపద్మ విలసిత చతుర్బాహుండును, కింజల్క వర్ణ వస్త్రుండును, స్ఫురత్కిరీట కటిసూత్ర వరాంగదుండును, శ్రీవత్సవక్షుండును, కౌస్తుభ విరాజితుండును, వనమాలికుఁడునగు నన్ను ధ్యానించి యర్చించి నేతిలోఁ ముంచిన సమిధలచే దేవతలనుద్దేశించి యగ్నిలో నునిచి యావల శ్రీమదష్టాక్షర స్వాహాంతంబైన మూలమంత్రంబుతోఁ బురుషసూక్త షోడశ ఋగవదానంబులతో నాజ్యప్లుతహవిస్సు హోమంబుగావించి యథా న్యాయంబుగ ధర్మాదుల కాహుతులు వేల్చి స్విష్టకృదాహుతి సల్పి యావల వహ్నియందావాహితుండైన భగవంతు నర్చించి నందాది పార్షదులకు ననిమిది దిక్కుల బలిన్వైచి నారాయణాత్మకంబైన మూలమంత్రంబున నన్ను ధ్యానింపవలయు. ఆవల విష్వక్సేనున కాచమనం బర్పించి యుచ్ఛ్వాసంబు నమర్పించి కర్పూరాది యుక్తంబైన తాంబూలాదికంబుల ముఖవాసంబుల నొసఁగి మఱలఁ బుష్పాంజలిఁ బూజింపవలయు. నా చరిత్రంబులఁ బాడుచు, నాడుచు, మత్కర్మంబు లభినయించుచు వినిపించుచు వినుచు ముహూర్తకాలంబు వ్యాపారరహితుండై యుండి శ్రౌతపురాణ ద్రవిడాంధ్రభాషాత్మక నానావిధస్తుతుల స్తుతించి దేవా! భగవంతుఁడా! నన్ననుగ్రహింపుమని దండమువలెఁ బడి నమస్కరింపవలయు. తన రెండుచేతుల నా పాదంబుల రెంటిని గ్రహించి యీశ్వరా! మృత్యుతుల్య సంసారమునకు భయపడు నన్నాసముద్రమునుండి తరింపఁజేసి రక్షింపుము. అని ప్రార్థించి మదుపభుక్తంబైన తులస్యాదుల సాదరంబుగ శిరంబున ధరించి యుద్వాస్యంబగున మజ్జ్యోతిని మరల నంతరాత్మయందు నుద్వాసము చేయవలయు. ప్రతిమాదులందు దేనిపై నెవనికి శ్రద్ధ కలుగునో దానియందు సర్వభూతముల కాత్మనై ధారకుఁడనుగ సర్వ

శరీరకుఁడుగ నన్ను నర్చింపవలయును. ఇట్టి క్రియాయోగమార్గం బున వైదికుఁడైనను తాంత్రికుఁడయినను నర్చించిరేని యుభయలోక ములయందుఁ గోరినదానిని నావలనఁ బొందఁగలఁడు. మఱియు ప్రతి మను స్థాపించి మందిరంబు దృఢంబుగఁ గట్టింపవలయును. పూజా యాత్రోత్సవంబుల కనుకూలపడునట్లు రమ్యంబుగాఁ బుష్పోద్యాన ములఁ బ్రతిష్ఠింపవలయు, మహాపర్వంబులఁగాని ప్రతిదినముగాని పూజావిధానము తప్పక జరుగుటకు క్షేత్రంబు లర్పించియుఁ బుర గ్రామంబు లొసంగియు మత్సమానైశ్వర్యంబును బొందుదురు. విగ్రహప్రతిష్ఠచే సార్వభౌమమును మందిరనిర్మాణంబున ముల్లోకము లను బూజచే బ్రహ్మలోకంబును నీ మూఁడింట నా సామ్యమును బడ యును. అపేక్షారహితుఁడై యీ విధముగ భక్తియోగముచే నాచరించువాఁడు భక్తియోగి యగును. ఆ భక్తియోగ బలంబున నన్నుఁ బ్రాపించును. స్వదత్తంబుగాని పరదత్తంబుగాని దేవాదాయ బ్రాహ్మణాదాయంబులఁగాని హరించువాఁడయుతాయుత సంవత్స రంబుల మలభక్షకుఁడై జనించు. ఇట్లుచేయు కర్తయుఁ దత్సహకారి యు ననుమోదితుండును బ్రేరకుండును నా ఫలంబున సమభాగంబు లుగఁ బంచుకొని యనుభవింతురు.

సర్వము ప్రకృతిపురుషయుక్తమై మదంతర్యామికంబై యేకాత్మ కంబని తలఁచి పరుల స్వభావకర్మంబుల నిందింపనురాదు ప్రశంసిం పను రాదు. పరస్వభావ కర్మముల నిందించువాఁడును బ్రశంసించు వాఁడును దేహాభిమానముచే శీఘ్రకాలంబున స్వార్థంబయిన జ్ఞాన యోగంబునుండి భ్రష్టుఁడగును. అహంకార కార్యంబయిన దేహా త్మాభిమానముగల జీవుఁడు నిద్రాతుల్యమైన యవిద్యనుబొంది దే హస్థుఁడైనకతంబున నష్టసంజ్ఞానుండై మృత్యుతుల్యంబై సూక్ష్మరూ పంబయిన ప్రకృతికేఁ దిరోహితుఁడగుచున్నాఁడు. అట్లాలే నానావిధ దేహాభిమానియగు పురుషుఁడును మేలుకొనియుండియుఁ దత్త్వజ్ఞాన రహితుఁడై నిద్రపోవువానితో సముఁడగుచున్నాఁడు. ఏకవిధమైన రూపమునుండక నానావిధంబగు దేహమునకు మంగళమున నేమి ?

అమంగళమున నేమి? దేవాది శరీరములు క్రిమ్యాది శరీరములు ప్రకృతిపరిణామ రూపములై తారతమ్యము లేనివగుటను నిషేక గర్భాది కాలకృతావస్థాదుల సభేదం బగుటను మంగళామంగళ విచారమేల? అహో యభిమానాస్పదము శాస్త్రోక్తంబు మనోభ్యాతంబు నగు దేవాది శరీరంబు సత్యంబుగాదు. దేహగత దేవత్వాదికం బాత్మయం దెట్లు సత్యంబగు? కావున దేహదృష్టిచే నిందగాని స్తుతిగాని యుక్తంబుగాదు. ఆత్మయందు దేహగతాకారం బసత్యంబయ్యేనేని యిట్టి యసత్యపదార్థంబులందలి యభినివేశ మసత్యక మెట్లగునందు వేని యసత్యంబయ్యు రజ్జుసర్పముచేఁ బ్రతీయమానంబగు ఛాయ భయముగలిగించుఁగదా? అట్లులే ప్రతిబింబము స్వప్న బాధకవర్గంబున సత్యంబయ్యు స్వయముగఁ గార్యమేదియుఁ జేయఁజాలకుండియు యథార్థము గ్రహింపఁజాలనివారియందు దేహకంపాది కార్యకరణ సమర్థకంబు లగుచున్నవి. ఇట్లులే దేహాదిభావము లసత్యంబు లయ్యుఁ బ్రాకృత ప్రలయపర్యంతంబు సంసారభయ కారణంబులగు. ఈ సర్వప్రపంచంబు పరమాత్మయే. ఆయనయే ప్రపంచముగ సృజింపఁబడును, సృజించును. రక్షింపఁబడును, రక్షించును. ఆ విశ్వాత్మయే సమర్థుఁడై హరించును, హరింపఁబడును. ఇట్లు బ్రహ్మాత్మకంబు గానివస్తువే లేదు. కావున నిందయుఁ బ్రశంసయు నుపేక్షయు నను నీ మూఁడును బ్రమాణశూన్యంబు గావున భ్రమాత్మకంబు. కానవచ్చుచున్న జగంబు సత్త్వాది ప్రకృతిగుణవికార రూపంబు కావునఁ బరిణామాంధులైన వికారంబులు గుణగతంబులు, గుణమయమునకుఁ బరమాత్మ యెట్లుపాదానకారణ మందు వేని సంకల్పమాత్రజ్ఞానముచే గుణములందుఁ బ్రవేశింపఁజేసి యని తలంపుము. ఆయన సర్వాత్మకుండుగదా. ప్రకృతిపురుషుల పరస్పర వైలక్షణ్య జ్ఞానమును నారెంటికంటెఁ బరమపురుషుఁడు విలక్షణుఁడను విజ్ఞానముగల నిపుణులు నెవరిని నిందింపరు, స్తుతింపరు. సూర్యునివలె గుణదోషాభినివేశ రహితులై సంచరింతురు. ప్రత్యక్షానుమాన వేద స్వానుభవములను

ప్రమాణములచేఁ జూడ మొదలుగల దేదియైనను నసత్తని త్యజించి నిస్సంగుఁడై చరించు. అనిన నుద్ధవుఁ డిట్లనియె.

పరమాత్ముఁడు స్వయముగ నన్వయుఁడు నగుణుఁడు శుద్ధుఁడు స్వప్రకాశకుఁడు నావరణరహితుఁడునై యగ్నివలె నుండువాఁడు. దేహమన్ననో దారువువలె జడంబు. ఇందు దేనికి సంసారం బనిన భగవంతుఁ డిట్లనియె.

—♦శ్రీకృష్ణుం డుద్ధవున కాత్మకు సంసారము లేదని చెప్పుట.♦—

ఆత్మకు స్వతస్సిద్ధసంసారము లేకుండినను నవివేకముచే దేహేంద్రియ ప్రాణసంబంధమునంజేసి సంసారంబున్నట్లు తోఁచు. ఇట్లు అహంకార మమకారత్వంబులైన పుణ్యపాపంబుల కధీనమైన ప్రకృతి సంబంధంబునం జేసి యాత్మకు సంసారము గలుగు. స్వప్నం బనర్థాగమమగునట్లు లాత్మకు సంసారము లేకున్నను విషయంబుల ధ్యానించుచుండువఱకు సంసారంబు తొలఁగదు. దేహమెఱుంగక నిద్రించువానికి స్వప్నమువలన ననర్థకంబులు పెక్కులగును. అతఁడు మేలుకొన్న నేని యతనిని స్వప్నము మోహింపఁజేయ జాలదు. శోకహర్ష భయ క్రోధ లోభ మోహ స్పృహాజన్మమరణాదు లహంకారయుక్తుఁడైన యాత్మునకుఁ గలుగునుగాని దానిని విడిచి యుండువానికిఁ గలుగవు. దేహేంద్రియ ప్రాణమనంబులం దభిమానంబుగల జీవునకు సంసారంబు కర్మానుష్ఠానంబునఁ గలుగు. గుణకర్మములు తనకు విధేయంబులుగఁ గలుగు నంతరాత్మకు ఫలప్రదత్వంబు సంసారహేతువగు. అహంకారంబు సూత్రభూతంబు. సంసారంబు కాలవశంబై ప్రవర్తించు. దేహాదిబహురూపరూపితంబై మనోవాక్ప్రాణ శరీరకృతకర్మము సంసారమూలంబు. బహురూప రూపితంబగు దీని సమూలంబుగ నుపాసనంబను కరవాఁడి ఖడ్గముచే ఛేదించి ముని విగతతృష్ణుఁడై భూసంచారము గావించు. అట్టి జ్ఞానము, వివేకము, శాస్త్రాధ్యయనము, తపస్సు, ప్రత్యక్షానుభవము, నుపదేశము, ననుమానము వీనిచేఁ గలుగు దేహమున

కాద్యంతంబుల నెయ్యది కేవలంబై యుండు నయ్యాత్మ స్వరూపమే సత్యమునగును. ఇట్టి యాత్మకు దేహసంబంధమునకుం గాలమే సేతువు. పుటము వేయఁబడిన బంగారమే కడియములు కిరీటము లగుటకు ముందును వెనుకను నుండునట్లు సత్యమునగును నానా నామముల వ్యవహారయోగ్యమగుచున్నది. విశుద్ధమైన బంగారు కటకమకుటాదులుగాఁ జేయఁబడునపుడు వెండి లోనగు లోహములతోఁ గలిగియున్నది. అట్లు కలిసినను దానిచేనైన భూషణము బంగారు భూషణమనియే వ్యవహరింపఁ బడును. బంగారమను నేగు నొమ్ముగాఁ జేయుటకు ముందును దానిని జెఱిచి పుటము వేసిన తరువాతను దేనికిఁ జెల్లునో దానికే నగగా నున్నప్పుడును జెల్లునుగాని నగమఁగలసిన వెండికిఁ జెల్లదు. అట్లులే దేహసంబంధమునకుఁ బూర్వమును నది తొలఁగినపిమ్మటను నాత్మయెట్లు దేహమునకంటె భిన్నుఁడో యట్లే మధ్యదశయందును విలక్షణుఁడే. దేహముతోఁ జేరినంతమాత్రమున 'నే'ననునది తన కన్వయింపదని దేహమున కన్వయించునని యనుకొనుట భ్రాంతిచేతనే. కారణంబైన యింద్రియవర్గంబు, కార్యంబైన శరీరంబు, కర్తయగు నహంకారతత్త్వము నని త్రిగుణపరిణామాత్మకమగు చేతనము నీ మూఁటను నన్వయ వ్యతిరేకముల నవస్థాత్రయరహితంబగుట కార్యంబని చెప్పఁబడు నాత్మతత్త్వంబునందుఁ బ్రవర్తింపఁజాలవు. ఆ యాత్మతత్త్వంబు పరిణామరహితంబగుట సత్యంబు. ఇట్టి జ్ఞానంబె విజ్ఞానంబు. ఆత్మ దేహాంతరంబుననుండి నింద్రియాదులకుఁ బ్రవృత్తి చెప్పుట యన్వయంబు. అది తొలఁగినఁ బ్రవృత్తి లేదనుట వ్యతిరేకంబు. శరీర మది పుట్టుటకుముం దాత్మ కాదు. నాశానంతరము నాత్మ కాఁజాలదు కావున మధ్యంబునందును నాత్మ కాఁజాలదు. నేను లావు నేను బొడుగని చెప్పుట వ్యవహారమాత్రంబె. అట్టి వ్యవహారంబు భ్రాంతిమూలకంబు. దేహము పుట్టుటకుముందు నశించినపిమ్మట నేది ప్రమాణముచేఁ బ్రసిద్ధమో యట్టి యాత్మతత్త్వమే సదా నేకరూపంబై యుండు. ప్రకృతి వికార రూపంబైన రాజసంబే శరీర రూపంబుగ సృజింప

బడిన పదార్థం బాత్మయందు సవిద్యమానంబయ్యు స్వాభిమాన విష యత్వముచేఁ బ్రతీయమానంబగు బ్రహ్మంబు పరిశుద్ధంబు జీవాత్మ స్వరూపంబును స్వయంజ్యోతియుఁ గావునఁ బ్రకాశించు ప్రకృతియో యింద్రియ విషయరూపక వికారములచే జిత్రంబుగఁ బ్రకాశించు. ఇట్లు స్ఫుటంబుగ బ్రహ్మంబును బ్రకృతి పురుషులు వేఱువేఱను నిర్ణయమునకు హేతువులగు నవిచారాత్మక జ్ఞానములచేతను, దేహేం ద్రియ ప్రాణాదులయం దాత్మత్వ మారోపింప కుండుటచేతను, నాత్మసమ్మోహంబును భేదించి స్వానందమొప్పఁ జై కర్మలసంగనిహాన వలయు. పృథివీసంబంధమైన దేహం బాత్మగాదు. దేవశబ్ద వాచ్యంబు లైన యింద్రియంబులును నాత్మగావు. ప్రాణము వాయువు జలమును నగ్నియు నాత్మగావు. అన్నమాత్రంబగు మనంబు బుద్ధియు నంతః కరణ మహంకార మాకాశము భూమి యాత్మగావు. ఇవి యెల్లఁ బ్రకృతి పరిణామాత్మకముచే దేహంబుతో సమంబగుట నాత్మ యెట్లగు? నా స్వరూపంబు చక్కఁ దెలిసినవానికి సత్త్వాదిగుణ పరిణామాత్మ కంబులైన యింద్రియంబులు సమాహితంబులైన నం దేమి గుణము కలదు? అట్లుగాక విక్షేపంబులైనచో నేమి దోషము? సూర్యుని మేఘములు గ్రమ్మిన నాయన కేదోషంబు కలదు? క్రమ్మకుండిన గుణంబు కలదా? సూర్యునకు మేఘమునకు సంబంధము లేదు గావున నీ దృష్టాంతము చెల్లదంతు వేని యాకాశ వాయ్వగ్ని జలభూగుణంబు లైన శోషణ దహన క్లేదన రజో ఘోసరత్వాదులును, ఋతుగుణంబు లైన శీతోష్ణాదులును, నభంబునంటనిపగిది నశ్వరంబై సదైకరూపంబై ప్రకృతి విలక్షణుండనైన నేను సంసృతి హేతువులైన సత్త్వాది కార్య ములతో సంబంధించువాఁడను గాను గావునఁ గాముకసంగంబు దోషావహంబు గాదు. అయినను నెంతవఱకు వస్త్రమునంటిన కషాయవర్ణము వలెఁ దొలఁగింపరాని కామక్రోధాదులు భక్తియోగ ముచే నిరసింపఁబడి యాభక్తి వృద్ధియగునో యంతవఱకుఁ బ్రకృతి వలనఁ గలిగిన శబ్దాదిగుణముల సంగంబు పరివర్జనీయంబు. చక్కఁగఁ జికిత్స చేయఁబడని రోగము మరలమరల మొలకయెత్తి దేహమును

బాధించునట్లు పక్వకషాయమునఁ దొలఁగింపరాని పుణ్యాపుణ్యాత్మక ప్రాచీనకర్మము విషయాసక్తుండైనకుయోగిని బాధించుచు యోగభ్రష్టుఁ గావించు. పరసమృద్ధి సహింపలేని దేవతలు ప్రేరించిన మనుష్యసేవ్యులగు కాములు కలిగించిన విఘ్నములు గల కుయోగి ప్రాచీనాభ్యాస బలంబున మరల యోగంబు నభ్యసించుఁగాని కర్మములకు లోఁబడఁడు. అట్లులయ్యు శరీరపాతమువఱకు జంతువులు స్వయముగఁ గాని పరప్రేరణంబునఁ గాని కర్మములు చేయుచునే యుండును. సంగమునలనఁ గీడెఱింగిన విద్వాంసుఁడు స్వానందానుభవముచే విషయాభిలాషయుఁ దత్సంగతియు వదలి దేహస్థితుఁడయ్యు నంటియుండనివాఁడే యగును. కార్యములు చేసియుఁ జేయనివాఁడేయగు. తాను నిలుచుండినను గూర్చుండినను నడచుచుండినను బరుండినను [illegible] మూత్ర పురీషములు విడుచుచున్నను నన్నము భుజించుచుండినను నితరస్వభావ కార్యము లేవి చేయుచున్నను నాత్మయందు మనస్సు నిల్పియుండువాఁడు తన్నుఁదా నెఱుంగఁడు. ఇట్లు లాత్మస్థుండై దేహస్థములైన స్థితిగమన వ్యాపారములం దభిమానము నుంచకుండుటే యకర్తృత్వము. పండితుఁడు ప్రతికూలంబయిన శబ్దాది విషయంబులను నసత్తయిన శరీరమును ననుకూలములయిన నింద్రియార్థ సమూహమును బలువిధములఁ జూచుచుండినను నివి నిద్రపోవునపుడు కలఁగాంచి మేలుకొనినంతనె కనఁబడక పోవు పదార్థముల వంటివని వానియందు యథార్థబుద్ధి నుంచఁడు. సత్త్వాదిగుణముల కనుగుణములగు పుణ్యాపుణ్యాత్మక కర్మములచే నానావిధములయిన దేవమనుష్యాది శరీరంబు, దేహాత్మాభిమానరూప మజ్ఞానము జ్ఞానోత్పత్తికిఁ బూర్వము యథాతథంబుగ గ్రహింపఁబడియు జ్ఞానోదయానంతరము మద్విషయ జ్ఞానముచే నివర్తించు. ఆత్మ మనుపటివలె నేను స్థూలుఁడను లోనగు నిట్టి దేహాకారముచే గ్రహింపఁబడదు. సంహారాదులకుఁ బాలుపడదు. సూర్యోదయము మనుష్యనేత్రములఁ గప్పిన చీఁకటిని దొలఁగించునట్లు మద్విషయ జ్ఞానంబు పురుషుని నేను స్థూలుడను లోనగు నిట్టి బుద్ధిని దనుస్త్రాలం

బడయిన సంసారంబును దొలఁగించును. ఈ పరిశుద్ధ జీవాత్ముఁడు స్వయంప్రకాశకుఁడు. జన్మాది వికారరహితుఁడు. ప్రత్యక్షాది ప్రమాణంబులఁ బరిమాణము చెప్పరానివాఁడు. అపరిచ్ఛిన్న ధర్మ జ్ఞానముగలవాఁడు. సర్వార్థ గోచర జ్ఞానవంతుఁడు. అనేక ద్రవ్యాత్మకుఁడుగానివాఁడు ప్రాకృత దేహరహితుఁడు. కావున నే దేవ మనుష్యాది శబ్దములకు విషయముగాక తద్వారతి హేతుభూతుఁ డగుచున్నాఁడు. ఆయనచే ప్రేరితంబులై వాక్ప్రాణంబులుచరించు కేవల జ్ఞానైక స్వరూపుఁడైన యాత్మయందు 'నేను దేవతను' 'నేను మనుష్యుండను' 'నేను కృశుఁడ' లోనగు భేదము లభిమాన భేదంబునఁ గలుగు. స్వాత్మను వదలినయెడల నట్టి భేదమున కేది యాధారము? దేవ మనుష్యాది రూపంబులచే గ్రాహ్యంబై పంచభూతారబ్ధమగుటఁ బంచవిధంబైన శరీరంబును నేను బలసినవాఁడను నేను జిక్కినవాడను ననెడి యీ రెంటను నిత్యమని పండితమ్మన్యులు తలంతురు. యోగము పక్వముగాని యోగికి యోగంబు దేహసంబంధములైన రోగాద్యుపద్రవములచే నిహతంబయ్యెనేని దానికిఁ బ్రతివిధానం బిట్టు లాచరింపవలయు. సోమ సూర్యాగ్ని ధారణలచే సంతాపశైత్యములను, నాసనములచే వాతాది రోగములను, దపో మంత్రౌషధంబులఁ బాపగ్రహసర్పాదులను, మద్ధ్యాననామకీర్తనంబులఁ గామాదులను. యోగనిష్ఠ సదాచార్యానువృత్తిచే దంభాదులను, నిట్లునుపాయంబుల నశుభంబులైన యుపద్రవంబులను నణఁచి యోగంబు సాధింపవలయు. కొందఱు కాయసిద్ధిచే యౌవనవంతులుగానే యుండఁగోరియు మంత్రౌషధాది వివిధోపాయంబుల నద్వంద్వ పరకాయ ప్రవేశాది సిద్ధులకొఱకై యోగమును దేహవిషయమున నుపయోగింతురు. బుద్ధిమంతులు అట్టిదాని నాదరింపరాదు. దేహస్థిరీకరణాయాసంబు నిష్ఫలంబు. దేహ మున్నంటికైన నంతవంతమె. కావున దేహ దృఢీకరణమందుఁ గాలక్షేపము సేయక యాకాలముఁగూడ యోగమందేవిని యోగింపవలయు. వనస్పతివలె నాత్మ నిత్యంబు. ఫలంబువలె దేహం బస్థిరంబు. సమాధి యంగంబగుటఁ బ్రాణాయామాదుల

చేయువారు జరారోగంబులం బీడింపంబడరుగదా యుండునేని సత్యంబు,
అయినను సమాధిని విడిచి వానియం దాసక్తి వహింపరాదు. దేహ
పటుత్వమును నమ్మరాదు. కాయసిద్ధికై చేయు ప్రాణాయామంబు
వంద్యంబుగాదు. దేహపటుత్వము జననప్రభృతి కాచివేచి పొంచి
యుండు మృత్యువును వారింపజాలదు. విఘ్నభీతి నింత ప్రయాస
పడనేల? యోగి నన్ను శరణుసొచ్చి యణిమాది సిద్ధులం గోరక
స్వాత్మ సుఖమనుభవించుచు యోగచర్యయందుండునేని యట్టివాఁ
డెట్టి విఘ్నముల చేతను బాధపడఁడు.

—♦ శ్రీకృష్ణుం డుద్ధవునకు భక్తియోగసంగ్రహము జెప్పుట. ♦—

అనిన నుద్ధవుం డిట్లనియె. అచ్యుతా! జితేంద్రియులు కాని
వారి కీయోగచర్య మిక్కిలి దుష్కరమని తలంచెదను. అనాయాస
ముగఁ బురుషుండు సిద్ధినిబొందునుపాయము స్ఫుటముగఁ దెలుపుము.
మనస్సును స్వాధీనపఱచుకొను యోగులుపహాసాదులఁ గృశింతురు.
కావున వారి మనస్సెక్కుడుఁ బ్రాయికముగా క్షీణించుచున్నది.
కావుననేకదా పుండరీకాక్షా! సారాసారవివేక జ్ఞానసంధానసహాయమైన
నీ పదాంబుజంబులను యథాసుఖముగ నాశ్రయించుచున్నారు. ఆ
కారణంబున విశ్వేశ్వరా! వీరు భవదీయమాయ వంచితులు గారు.
ఏలయనిన; మేము యోగుల మను గర్వంబు వీరికిఁ గలుగఁజాలదు.
ఎట్టి గర్వంబులనను వినాశకారిగదా! ఆహా! యేమి యాశ్చ
ర్యము! అచ్యుతా? యశేషబంధూ! నిన్నాశ్రయించిన మాత్ర
మున మాయనుండి తరింపఁజేసెదవు. ఇతరుల శరణముగోరని దాసు
లకు నీవే యధీనుండవై యుందువు. గౌరీధవ వాణీధవాది శ్రీమ
త్కిరీటతటపీడిత పాదపీఠుండవయ్యు బృందావనంబున మృగంబుల
తోడను, రామావతారంబున వానరులతోడను గలసిమెలసి తిరిగి
తివి. ఇది నీ వాత్సల్యమును దెలుపునుగదా! పరత్వ, వాత్సల్య,
సౌశీల్య, సౌలభ్య యుక్తుండును నఖిలాత్మలకుఁ బ్రియతముండును, నీశ్వ
రుండును, నాశ్రితపురుషార్థప్రదుండును నై యుజ్జ్వలజ్ఞాన, శక్తి, పూర్త్యాఖ్య

గుణత్రయవంతుఁడ వగు నిన్నుఁ గృతజ్ఞుఁడెవ్వఁడు వదలిపెట్టును! ఏపురుషుఁడు నీకంటె నితరద్ధనమును, దన్నుఁ, దాను మఱచిపోవునట్లు సేయు నైశ్వర్యమునకై భజించును? ఆరోగ్యమునిమిత్తము సూర్యుని, శ్రీనిమిత్తము హుతాశనుని, గొలుతురుగాని భవదీయ చరణకమల పరాగ సేవాసక్తులమగు మాకు సులభంబుగఁ బొందరాని శ్రేయస్సేది గలదు? ఈశ్వరా! బ్రహ్మవేత్తలు త్వత్కృత ముపకారంబును దలఁచితలఁచి యుత్కటహర్షులై బ్రహ్మయువువఱకు జీవించినను నీకుఁ బ్రత్యుపకారము సేయఁజాలరు. నేనేమి యుపకారముఁ జేసితి నందు వేని భవత్ప్రాప్తి సాధనంబయిన కరణకళేబరంబొసఁగి యంతను వెలుపల నాచార్యరూపంబునను హృదయములోఁ జింత్యమాన రూపంబునను నుండి బోధకుండవు ప్రేరకుండవునై దేహధారులయమంగళంబులను దూరముగఁ దొలగించి స్వగతిని వ్యక్తీకరించెదవు.

అని యనురక్తచిత్తుఁడై యుద్ధవు డడిగిన జగత్క్రీడనకుండును, స్వశక్తిగృహీత మూర్తిత్రయుండును విశ్వేశ్వరుండును నగు కృష్ణుండు సప్రేమ మనోహర స్మితుండై యిట్లనియె. ఉద్ధవా! మేలు! చక్కఁగఁ బ్రశ్నించితివి. సుమంగళంబులైన భాగవతధర్మంబులను వర్ణించెదను. వానిని మర్త్యుండు శ్రద్ధతో నాలోచించెనేని దుర్జయంబైన సంసార రూప మృత్యువును జయించును.

వర్ణాశ్రమోచితంబులయిన కర్మంబు లన్నియు మదారాధన రూపంబులనుట స్మరించి మనస్సును జిత్తమును నాయం దర్పించి సంకల్పవికల్పాత్మకంబైన మనోవృత్తిని నాధర్మము చేయుకొఱకై వినియోగింపవలయును. నా భక్తులు సాధువులు నగువా రాశ్రయించియుండు పుణ్యక్షేత్రముల గౌరవింపవలయు. దేవాసుర మనుష్యులందఱు నాభక్తు లాచరించిన కథల వినవలయు. ఒంటరిగాఁ గాని నలువురితోఁ గలసిగాని యాత్రామహోత్సవంబులను మహారాజోపచారంబులతోడ, నృత్య గీత వాద్యంబులతోడ, నాకై యాచరింపవలయు. నిర్మలాంతఃకరణుండై యాకాశమువలె సర్వభూ

తములయందు నన్ను నావరణరహితుండనై వ్యాపించియున్నవాఁడ
నని పరికింపవలయు. కేవల జ్ఞానము నాశ్రయించి సర్వభూతములు
నేనని తలంచి గౌరవింపవలయు. బ్రాహ్మణునియందు, మాలని
యందు,దొంగయందు, బ్రహ్మణ్యునియందు, సూర్యునియందు, మిణుఁ
గురునందుఁ, గ్రూరునియందు, నక్రూరునియందు, సమదృష్టిగల
వాఁడే పండితుఁడు. పలుమాఱు మద్భావంబు భావించువానికి
శీఘ్రకాలమునందే స్పర్థాసూయా తిరస్కారాహంకారంబులునివర్తిం
చును. బంధువులు పరిహసింతురను బిడియమును, దేహసంబంధ
మైన మానమును, నేనుత్తముఁడను పీ రథము లను గర్వమును,
లజ్జను వదలి సర్వ మీశ్వరకళ యని తలంచి కుక్కలకుఁ జండాలు
రకు గోవులకు గాడిదలకుఁ గూడ నమస్కరింపవలయు. ఎంతవఱకు
సర్వము నేనను భావ ముదయింపదో యంతవఱకుఁ జూచినదాని
నెల్ల 'భగవతే నమ' యని వాక్కుచేతను, నీశ్వరకళయని మనస్సుచే
తను, నేలవ్రాలి నమస్కరించుటచే దేహముచేతను, నుపాసింప
వలయును. ఈవిధముగ నుపాసించువానికి సర్వము బ్రహ్మమని దృఢ
తరమైన నిశ్చయజ్ఞానము కలుగును. సర్వము పరమాత్మకత్వమను
బుద్ధిరూపకమైన విద్యచేఁ జూచుచు నిట్టిపురుషుఁడు ముక్తసంశయుఁడై
సమస్తమునుండి విరతినొందుచున్నాఁడు. సర్వభూతములు నేనని
మనోవాక్కాయ వ్యాపారములచే భావించుటే సమస్తోపాయములం
దుత్తమమైనదని నా మతము. అయ్యా యుద్ధవా! సర్వాత్మక బ్రహ్మో
పాసనమను పేరుగల యీ నాధర్మమునుమాత్ర ముపక్రమించినను
దానికి ఫలము కలుగకపోదని నా నిశ్చయము. ఏల యందువేని
నిష్కాముఁడై నా ధర్మమాచరించువానికి గుణబంధహేతువు లేదు.
దానిని బ్రారంభించినంత మాత్రమున నప్పుడో కాలాంతరమందో
గుణత్రయసంబంధమనునది లేకుండఁ జేయును. కోరికలులేని నాధర్మ
మెన్నటికిని జెడదు. ఏయేవ్యాపార మాయాసకరమై నిష్ప్రయోజన
మగునో దానిని ఫలాభిలాషలేక నావిషయమై కావించిన నది ధర్మ
మగు. ఫలహీన మెన్నఁటికిని గాదు. భయము నిరర్థకగుణమయ్యుఁ

గంసుఁడు దానిని నావిషయమున ననుసరించుటచే వానికి మత్ప్రాప్తి కలిగె. క్రోధమున శిశుపాలుఁడు, రాగమున గోపికలు నిశ్శ్రేయంబు గాంచిరి. బుద్ధిమంతుల నిశ్చయబుద్ధి మనీషుల హితాహిత విభాగ మనిత్యమైన మర్త్యశరీరముచే సత్యమై నిర్వికారమై యమృతమైన నన్ను బొందింపఁజేయును. సాధూత్తమా! బ్రహ్మవాదసంగ్రహము సంగ్రహముగాను విపులముగాను నీకుఁ దెలిపితి. ఇది దేవతలకైనఁ బొందరానిది. విస్పష్టములైన యుక్తులతో నెట్లెట్లు చెప్పవచ్చునో యట్లట్లు మరలమరల జ్ఞానప్రకారము నీకుపదేశించితి. దీని సత్యమెఱింగిన పురుషుఁడు నష్టసంశయుఁ డగును. నీవడిగిన ప్రశ్నలకు విశదముగాఁ బ్రత్యుత్తరమిచ్చితిని. పురాతనము వేదాంతరహస్యము నగు దీని నెవఁడు ధరించునో వాఁడు పరబ్రహ్మమును బొందును. నేను వివరించి చెప్పిన దీని నా భక్తులకు నీవు పుష్కలముగ నెఱిఁగింపుము. అట్టి బ్రహ్మోపదేష్టకు నన్ను నేనిచ్చి వానిని వశపఱుచుకొని యుండెదను. పరమపవిత్రము శుచియగు దీనిని బఠించుచు దినదినము జ్ఞానదీపముచే నన్ను దర్శించునో వాఁడు మత్ప్రాప్తి ప్రతిబంధరహితుండై శుద్ధుఁడగును. దీనిని నిత్యము సమాహితుఁడై శ్రద్ధతో వినువాఁడు నాయం దుత్తమభక్తి గలవాఁడై కర్మములచేఁ గట్టువడఁడు.

ఉద్ధవా! దీనిని నీవు చక్కఁగ మనస్సున నిలిపితివా? నీ మనస్సునఁ బుట్టిన మోహము శోకములో నైనవి దొలఁగిపోయెనా? దీనిని నీవు దాంభికులకు, శాస్త్రార్థమునందు విశ్వాసము లేనివారికి, మూర్ఖులకు, శుశ్రూష చేయనివారికి, భక్తులు గానివారికి, దుర్వినీతులకు, నెఱిఁగింపకుము. ఈ దోషములులేని బ్రాహ్మణోత్తమునకుఁ, బరోపకారపరులయి శుద్ధులై భక్తిశ్రద్ధలుగల శూద్రులకు స్త్రీలకును నుపదేశింపుము. అమృతముఁ ద్రావిన పిమ్మటఁ బానము చేయవలసిన దెట్లు లేదో యట్లు దీని నెఱిఁగినపిదప జిజ్ఞాసువులకుఁ దెలియఁదగిన దేదియు లేదు. ఆత్మోపాసన, కర్మ, యోగ, కృషి, దండధారణంబుల నేపురుషార్థంబులు లభించునట్టి చతుర్విధ పురుషార్థంబులు నీ యట్టి భక్తునకు నేన యగుదు. అట్టివాఁడు నన్ను విడిచి మఱిదేనినిగోరఁడు,

మనుష్యుఁడు సమస్తకర్మములను వదలినవాఁడై తన్ననుగ్రహింపనిచ్ఛగల నన్ను గుఱించి యాత్మసమర్పణంబు గావించి భారంబంతయు నాపైవైచునో యప్పుడు ముక్తిని గాంచినవాఁడై నాసాధర్మ్యమును బొందును. ఇట్లు యోగమార్గంబెల్ల నుపదేశించిన యా యుత్తమ శ్లోకుని వాక్యంబులవిని కృతాంజలియై డగ్గుత్తికపడఁ గన్నుల బాష్పంబులు గాఱుచుండ నేమియుఁ బలుకక యూరకుండి ప్రేమచే క్షుభితంబైన చిత్తంబును మెల్లగ స్వవశపఱిచికొని కృతకృత్యుఁడ నైతినని తలంచుచు యదుప్రవీరు చరణారవిందంబులు సోఁకఁ బ్రణమిల్లి యిట్లనియె.

దేవా ! నీ సన్నిధానమువలన నాశ్రితుఁడనైన నా మోహాంధకారంబు వాసె. పితామహజనకా ! ప్రభాకరుముంగలఁ జీఁకటియు మంచు నెట్లు నిలువఁగలవు ? నీ యాశ్రితుఁడనగుట నీదయకుఁ బాత్రుఁడనైన నా హృదయమునందు జ్ఞానమయ దీపంబు ప్రజ్వలింపఁ జేసితివి. కృతజ్ఞుఁడగువాఁ డెవ్వఁడు నీ పాదపంకజంబుల విడిచి వేఱొకని కాళ్ళు పట్టుకొనును ? దాశార్హ వృష్ణ్యంధక సాత్వతులయందలి సంసార వృద్ధికొఱకై వ్యాపించియుండిన నా దృఢస్నేహపాశమును నాత్మజ్ఞానమనెడు కత్తిచే ఛేదించితివి. మహాయోగివర్య! నమస్కారంబులు. భవదీయ చరణాంభోజములయందు ననపాయంబుగ భక్తి నిలుచునట్లు ప్రపన్నుఁడనగు నన్ను ననుగ్రహింపుము. అనిన భగవంతుఁ డిట్లనియె.

నా యనుజ్ఞగొని మదాశ్రమంబైన బదరికాశ్రమంబునకుఁ బొమ్ము. అందు మత్పాదతీర్థంబుల స్నానాచమనంబుల శుచివిగమ్ము. అలకానందలను నదుల సందర్శించుటచే నిరస్త సమస్త పాపుఁడవై వల్కలంబులు ధరించి వన్యంబులైన కందమూలఫలాదుల భుజించుచు విషయాభిలాష విడిచి సుఖముండుము. శీతోష్ణాది ద్వంద్వంబుల సహించుచు నార్జవాది స్వభావయుక్తుఁడవై జితబాహ్యేంద్రియుండవు శాంతుండవునై సమాహిత చిత్తుఁడవై జ్ఞానవిజ్ఞాన సంయుతుండ

వగుము. నేను నీ కుపదేశించిన దానిని మనస్సున నిలిపి వాక్కును మనస్సును నాయం దావేశింపఁజేసి సతతము మద్ధర్మ నిరతుండవై ప్రారబ్ధాంతమున సాత్త్విక రాజస తామసుల గతుల నతిక్రమించి యామీఁదఁ బ్రకృతిమండలమున కావలనుండు నన్నుఁ బొందఁగలవు. హరిమేధుండైన భగవంతుఁ డిట్లు చెప్పినఁ బ్రదక్షిణించి పాదంబులఁ దన శిరంబున మోపి భగవదనురాగాతిశయమున శ్లథమైన హృదయంబుగల యుద్ధవుం డశ్రుబిందువుల నమ్మహాత్ము నభిషేకించెను. దుస్త్యజ వియోగకాతరుండై యాతురుండై యాయనను విడిచి పోఁజాలక నిజభర్తృపాదుకల శిరసావహించి మఱిమఱి నమస్కరించుచు నెట్టెట్లో బదరికాశ్రమంబునకుఁ బోయెను. భగవంతుని మనస్సున నిలిపి యచ్చట భగవనుపదేశానుసారంబుగఁ దపంబున హరిం జేరెను. ఎవఁడు యోగేశ్వరుఁడైన శ్రీకృష్ణునిచే భాగవతుఁడైన యుద్ధవు నుద్దేశించి భాషింపఁబడిన నిరతిశయానంద పరబ్రహ్మ స్వరూపంబైన వేదాంత సముద్రమునుండి సముద్ధృతంబైన జ్ఞానామృతంబును శ్రద్ధచే సేవించునట్టివాని సంబంధులు కూడ సంసారమును దరించి ముక్తి నెరవునఁ బొందుదురు. ఎవ్వఁడు వేదకర్తయై వేదాంతకలశ వారాశినుండి జ్ఞాన విజ్ఞానామృతం బను పూఁదేనెను దుమ్మెదవలె వెలికిఁదీసి భవభయంబుఁ బాప నిజభృత్యవర్గమునకుఁ బ్రాననిచ్చె నట్టి జగత్కారణునకుఁ బరమపురుషునకు విష్ణువునకు నమస్కరించెదను.

మౌసలలీల.

భారతరణానంతగము ముప్పదియాఱవ యేఁడు దాపరించె. యదుకులనాశంబగునని గాంధారి శపించిన వర్షం బదియకదా. ఇట్లు

సీ. ప్రాప్తింప ముప్పది యాఱువర్షంబులు
విపరీత చిహ్నముల్ పృథివిఁ దోఁచె
వేఁడియుఁ బరుషమై గాడుపు లెల్లెడ
గులకరాపింతుతోఁ గూడివిసరె

నపసవ్యముగ మండలాకారముగఁ బక్షి
వితతులు చుట్లను బెట్టుచుండె
నేళులుపాఱఁ దా మెదురొడ్డి దిక్కులు
మంచుకప్పట తేజు మాసియుండె

గీ. నాకసంబునుండి యంగారవృష్టియు
నుల్కలనుధరిత్రి నొలుకుచుండె
ధూళిచేతఁగాంతి దూలిపోఁ దరణి క
బంధయుక్తిఁగానఁ బడియె వేగ.

క. మువ్వన్నె లగుచుఁ జివరల
నివ్వటిలన్ రూక్షమైన నీలిమ వెల్గుం
బువ్వయు రవి రెట్టిని మసి
యివ్విధమగు గుములఁజూడ నేటయుఁ గలిగెన్.

ఆంధ్రజయము-మౌసలపర్వము.

ఈ విపరీతచిహ్నములం గని బలరాముఁడు నరకపాథేయం బగు సురాపేయంబు సాపాయంబగుట యాలోచించి యుపాయంబు రోసి రాజ కృష్ణాద్యనుమతిఁగొని

చ. ఇదిమొదలెవ్వరైన బురి నెయ్యెడనైన సురాసవంబు నే
విధమునఁ జేయఁగూడ దలసేయము నెవ్వఁడు చేసెనేనియున్
బ్రదుకఁడగండు వాఁడు నిజబంధుసమూహముతోడఁ గొఱ్ఱునం
గొదుకక ద్రేయఁగాఁబడెడుఁగూరముగాఁ మొగ మోటపాయుచున్.

ఆంధ్రజయము.

అని పురంబున నెల్లయెడల వాడవాడల సంపులగొందులఁ జాటఁబనిచె. రామునాజ్ఞఁ బ్రజలు శిరసావహించి యుండిరి. కాని విధి యనివార్యంబుకదా. ఇట్లు చేసినను నంధ వృష్ణివీరుల యాల యములఁ గాలుఁడు విహారణశీలుఁడై సదా కానవచ్చుచుండెను.

క. ముండుఁడు వికటుండు కరా
ళుండును మఱి కృష్ణపింగళుండును నగు వాఁ

డిండుల స్వేచ్ఛగఁ దిరుగుచు
నుండెం, బ్రజలకును దోఁచుచుండెను, వారున్.

క. పెదపెద విండ్లను దాలిచి
గుదిగుదిగా బాణములను గురిసిరి వేవే
లదవద నాపురుషునిపై
నొదవద యొకగాయమేనియున్ వానిమెయిన్.

ఆ. సర్వభూతజాత సంహారకుండఁట
మర్త్యశస్త్రనిహతి మడియునొక్కొ
దినము దినమునకును దీవ్రవాత్యావళు
లతిశయిల్లె రోమహర్షణముగఁ

తే. ఎలుకలు చరించె వీథుల నిచ్చకోలఁదిఁ
గడవలెల్లను బగిలె నిష్కారణముగఁ
గూర్కువారల వెండ్రుకల్ గోళ్లుఁబట్టి
తినియె నెలుకలు రాత్రులఁ దనివిదీర.

తే. గోరువంకలు రేవగల్ కూయఁదొడఁగె
వీచికూఁచియటంచును విడువకెపుడు
సారసంబులు గూబల చందమునను
మేషములు నక్కలట్టుల ఘోషలిడియె.

క. కాలప్రేరితములు విహ
గాళులు శ్వేతములు లోహితాంఘ్రులు దిరిగెన్
బాలఁ గపోతంబులు గృహ
పాళులఁ జరియించె ద్వారవతి నెల్లెడన్.

క. ఒదవెను గరు లొంటెలకును,
మొదవులు గాడిదల నీనె; ముంగిసలకుఁ బె
ల్లుదయించె మూషికంబులు;
కదుకొని కుక్కలకు బిల్లికదుపులు పుట్టెన్.

సీ. రేవతీరమణుండు కృష్ణుండు నుం దక్క
వృష్ణ్యంధకుల వృథా ద్వేషములని
సురలను దేవ భూసురులను గురులను
బితరుల నిందింప బిడియపడరు
భార్యలు పతుల దుర్భాషలాడఁగఁబూని
రట్టుల పతులు భార్యల వంచింత్రు
పావకుండు జ్వలించె వామంబుగాఁగను
నీల మెట్టిన పచ్ఛదాలు లమర

తే. నాపురంబున నుదయ సాయంతనముల
నుండుఁదరణి కబంధసంయుక్తుఁడగుచుఁ
శాకశాలల శుద్ధమౌ వంటకముల
వేలకొలఁదులు పురుగులు వెడలుచుండె.

తే. పండువులయందుఁ బుణ్యాహవాచములను
బలుపు రెవ్వారొ గుములయి పరువులెత్తు
కరణి వినవచ్చు నెవ్వరుఁ గానరారు
తార లొండొంటిఁ బలుమాఱు దాఁకుచుండె.

క. ఒక్కండుఁ దనదుపుట్టిన
రిక్కను గనుఁగొనఁగలేఁడు శ్రీకరశంఖం
బక్కట! యెత్తిన వీథుల
నొక్కటఁ బరువముగ ఖరము లొండ్రలు పెట్టెన్.

ఆంధ్రభారతము.

ఈ యుత్పాతంబు లెల్లఁ గాంచి కాంచనచేలుండు యాదవవర్యుల నందఱ రావించి యిట్లనియె. యదూత్తములారా! కాలగతి తెలియంగు చెప్పెద వినుఁడు. పురంబునను గృహంబులను దోఁచు నవలక్షణంబులు మీరును విన్నారు కన్నారుకదా. త్రయోదశి చతుర్దశి యమావాస్యయు రాహుసంబంధమున నొక్కటిగఁ జేరెను. ఇట్టిమూఁడు తిథులు భారతరణవేళఁ బ్రాప్తించె. దాని ఫలంబు

గంటిరిగదా. మహావినాశమునకై మరల నవి యిట్లుచేరె. అంతియ గాదు. పుత్రశోకాతుర గాంధారి శపించిన ముప్పదియాఱవయేఁడు నిదియే. కావున ముప్పు తప్పదు. కౌరవ పాండవ భండనమునకు ధర్మరాజు సేనలఁ బన్నిన సమయమున నెట్టి యుత్పాతచిహ్నలు గానవచ్చె నట్టివే యిప్పుడును గానవచ్చెడిని. కావున మనమిఁక నీ నగరంబున నుండరాదు. తీర్థయాత్రకై యందఱు సముద్రతీరముఁ జేరుఁడని చాటింపుఁడని బోధించె. అందఱు నంగీకరించి తగిన సన్నాహములు చేయుచుండిరి.

క. తెల్లని రదములతోడను
నల్లనిమెయితోడ నొకతె నవ్వుచుఁ బురిలో
నెల్లెడ రేపరువిడునటు
లెల్లసతుల్ కలలు గనిరి హృదయం బగలన్.

తే. అగ్నిహోత్ర గృహంబుల నాలయముల
దారుణాకార గృధ్రముల్ తద్ద చొచ్చి
తమ పఱుంబడి తినెడి విధంబుగాఁగఁ
గలలు గనిరెల్ల పురుషులు కలఁగు మతుల.

క. కవచంబుల ఛత్రధ్వజ
నివహంబుల భూషణముల నిశిచరులు భయో
ద్భవముగఁగలఁ గొనిపోఁగిరి
సవడిం దెలియంగనిరి చయ్యన మఱియున్.

సీ. వజ్రనాభంబు దివ్యం బయోమయ మగ్ని
దత్తచక్రము దివిఁ దారుకొనియె
దివ్యరథంబు నాదిత్యవర్ణంబును
వాజిచతుష్కంబు వార్ధిమీఁద
దారుకు నెదుర నుదారవేగంబున
నీడ్చికొంచేగెను; నెల్లరకును
దరలుఁడు తీర్థయాత్రకునంచుఁ జెప్పుచు
సద్భరల్ రామరామానుజాత

తే. హలసుపర్ణధ్వజంబుల బలిమిఁ గొనుచుఁ
జనిరి; యివియెల్లఁ గన్నులఁ గనుచు వృష్ణి
కులులు శుద్ధాంతయుక్తులై లలితభంగిఁ
దీర్థయాత్రకు నేగ నుద్దేశపడుచు. ఆంధ్రభాగవతము.

ఇట్లందఱుఁ దరలి ప్రభాసతీర్థమున హర్షసముత్సుకులై పటకుటీరంబులు నిర్మించుకొని పారావారతీరభాగిని విహారలోలురై యుండిరి. ప్రత్యాసన్న విపత్తిమోహచిత్తులై మత్తులై యాయాదవులు భూమీసుర యోగ్యంబగు నిష్టమృష్టాన్నాదుల వానరులకు నిచ్చుచుండిరి. కృష్ణుసమ్మోహమ్మునను కృతవర్మతోడ బలరాముఁడు మదిరం గ్రోలె. అట్టులే గదయుయుధానులు బభ్రుఁడు గావించిరి. ఇట్లు మత్తెక్కిన చిత్తంబులు స్వాయత్తంబులు గాక తత్తరపడ యుయుధానుండు కృతవర్మంగని యోరీ నీవలె నెవ్వఁడు నిద్రావశులై మృతప్రాయులై పడియుండిన వారిని వధించు. నీ నిష్ఠురచరితంబు కడుంగడు గర్హ్యంబు. యాదవు లెట్లు దీని సహింతురని గేలిగావించె. ప్రద్యుమ్నుండు మేలు మేలు చక్కఁ జెప్పితివని నవ్వుచు నామోదించె. అంతఁ గృతవర్ముండు సాత్యకిని వ్రేలఁ జూపుచు సంగరముఁ బట్టగించి పరుండిన కరహీనుని యోగరతు భూరిశ్రవు నీవు చంపినవిధ మెవ్వ రెఱుంగరని యాక్షేపించె. ఆ పలుకులు విని కృష్ణుండు సరోషకటాక్షంబు లతనిపైఁ బఱపె. సాత్యకియు నీ కృతవర్మ తమ్ముఁడు గాఁడె నిష్ఠురపాపు సత్రాజిత్తును మణికై వధించెనని వచించె. అవు నవును దొలుత మాకు భార్యగ నిశ్చితయైన దానిని గాఁడే మరల సిగ్గుమాలి మీ యన్న పెండ్లి చేసికొనియె నని యతండు పూర్వవృత్తం బెత్తి పొడిచె. ఆమాటలు విని సత్యభామ రోషశోకవివశయై కృష్ణు సమీపించి కృష్ణా వింటివా? నీ సముఖమునందే నే నట్టిమాటలు వినవలసివచ్చెను, నా తలవ్రాఁత యింకెట్టివి వినఁజేయునో యని నిష్ఠురములాడుచు నేడ్చెను. సాత్యకియు వారల సంతుష్టికై చివాలున లేచి క్రోధాగ్ని యంతరంగంబునఁ బ్రజ్వలింప ద్రోణనందనుతోడ నిద్రాలోలుర బాలురఁ జంపిన బాలిసుండు వారితోడఁ బోవును

గాక యని యతని శిరంబు హరి యెదుటన నఱకివైచి యంతఁబోవక భోజాంధకులపై నడరె. వారిపైఁ గవియు తమ్ముని వారింపఁ గృష్ణుండు చనుదోన భోజాంధకులును దొమ్మి రేఁగి భోజనపాత్రంబు లాయుధంబులుగాఁ గొని యతనిపయిఁ గవిసిరి. కృష్ణుం డింతయు నిర్వికారుండై చూచుచుండెఁగాని యెందును బ్రవేశింపఁడయ్యె. తమ్మునకు సహాయపడఁడయ్యె. ప్రద్యుమ్నుండు బంధుర శౌర్య ధుర్యుండై యనివార్య జనపరాక్రమంబు లుల్లసిల్ల సాత్యకికిఁ దోడై భోజాంధకులఁ దునుమాడె. ఆ యదువీరయుగ్మము పరాక్రమంబు సహింపక బహుసంఖ్యాకులైన భోజాంధకులు వారిని మార్కొనిరి; వధించిరి. ఇట్లు యదువృష్ణి భోజాంధకులందఱుఁ గృష్ణుండు తక్క వీరు వారనక దొమ్మియుద్ధంబుఁ గావించిరి. అల్పసంఖ్యులైన యదు వృష్ణులు హతులు కాఁగ భోజాంధకులు తలమీఱి కృష్ణుపయిం గవయ నతండు తుంగలచేతనే వారల నెల్ల నిరవశేషంబు గావించె. మునివర శాపబలం బేమిచెప్ప! తీర్థయాత్రకుఁ బోవునపు డాయుధంబులు గొనిపోరాదని మున్న కృష్ణుండు నియమించె. ఆ కారణంబున నెవ్వరో ముఖ్యులొక యిరువురు తప్పఁ దక్కినవా రెవ్వరు సాయుధులై వచ్చినవారు కారు. వారి కెల్ల నాయుధంబులు సముద్రతీరంబున మొలచినతుంగలే. శాపకారణంబున జనించిన యినుపరోఁకటిని దుమురు గావించి సముద్రంబునఁ జల్లిన నది మునివాక్య బలంబునఁ జెడక ముమ్మొన తుంగలై మొలచియుండె. అవియే వారి కాయు ధంబులయ్యె. తుంగ దెబ్బ లాయుధమగుననియు దీన వ్రేసిన నెవ్వఁడు హతుఁడగుననియు నొక్కనికైనఁ దోఁచినది కాదు. శాపా యుధ శాపబలం బెట్టిదో! దాన వ్రేటుపడినవాఁడు మరల జీవించుట లేదు. వారు దానిని గేలఁ గొనినంతమాత్రమున నది యినుపరోఁకలి కత్తివలె నొప్పుచుండెను గాని తుంగవలె నుండుట లేదు. బ్రాహ్మణ శాపము రిత్తవోదయ్యె. యతినింద వంశక్షయకారణం బయ్యె. తగిలెడి వ్రేటు పడెడుపాటు చూచియుఁ దొలఁగిపోదమని తలంచినవాఁ డొక్కఁడును లేఁడు. సర్వ సంహారకర్త విశ్వభర్త కృష్ణుండు

సర్వంబు సాక్షియై చూచుచుండె, ఆయనకన్నుల యెదుటన యాయన కొడుకులు మనుమలు చుట్టములు నెల్లవారు నేలపాలైరి. జనకుఁడనక తనయుండనక, నన్నయనక తమ్ముఁడనక కొడుకనక తండ్రియుఁ దమ్ముఁడనక యన్నయు కోపబలంబున నుద్రేకించి మదిరాపానంబు కతంబున నొడలెఱుఁగక యొండొరుఁ బడనడిచిరి. అంత బభ్రుండును దారుకుండును గృష్ణుం జేరి యాదవబలంబు నిర్మూలంబయ్యె. కలహారంభ కాలమందే బలరాముండు తొలఁగి చనియె. ఆయన యెందున్నవాఁడో యరయుదము రమ్మనిన వాసుదేవుండును దారుకా! నీవు చయ్యన హస్తినాపురంబునకుఁ బోయి యాదవకులంబు నిరవశేషంబగు టెఱింగించి యర్జునుఁ దోడి తెమ్ము. వేగ పొమ్మని పంచి బభ్రుంగని నీవిమ్మిగిలిన మగువల నెల్లఁ జోరులపాలఁ బడకుండఁ బురిఁ జేర్పఁ బొమ్మని పంపిన వారట్ల చనిరి కాని కనుచూపు మేరలోన బభ్రుండుండఁ దూఁగ ముసలికిం బూనిచి యొకవేఁటకాఁ డాతని వధించె. కృష్ణుం డదిగని శాపంబు చక్కఁబడెనని తలంచి బలరాముం జేరంబోయి యన్నా! నేను స్త్రీల నెల్లఁ బురంబునఁ జుట్టంబులఁ జేర్చివచ్చెద. నావచ్చునంతకు నీవిందఁ యుండుమని యరిగి స్త్రీలనెల్లరఁ దోడ్కొని పురంబుఁ జేర్చి వసుదేవుంగని యాయనకు సర్వంబువినిచి నాకై యన్న వేచియున్నవాఁడు. ఇవి భవితంబగుట తప్పినదికాదు. అప్పుడు కౌరవకులనాశంబుఁ గంటి. ఇప్పుడు యదుకుల నాశంబుఁ గంటి. ఇఁకనే నిందుండరాదు. అర్జునుఁడువచ్చి సర్వకార్యంబులు తీర్చు. అతని రాకకై మీరు వేచియుండుఁడని తన పోకకై విలపించుస్త్రీలను బాలురను నూరార్చి రాముఁ జేరఁబోయి యోగసమాధినున్న యాయనం గనియె.

సీ. మధువైరి కనుచుండ మహిత యోగాన్వితుఁ
డగు నాతనిముఖంబు నందునుండి
వెడలి వేపడగల శ్వేతమహానాగ
మరుణ ముఖంబు నగాభతనువు

గ్రాలఁగాఁ జని మహార్ణవముచాయనుబట్టి
యమునఁ గెగుదెంచె నదీనుఁ డమల
సరిదన్వితుండయి సర్పవరేణ్యులు
వాసుకి తక్షక వరుణ మిత్ర

తే. కుముద ధృతరాష్ట్ర శంఖ కర్కోటకులును
చక్ర మందాది మండ కుంజరులు నంబ
రీష శిశికంఠ దుర్ముఖుల్ భీషణాంగు
లైన క్రోధాంబరీషులు ప్రహ్లదఫణియు.

క. వరుణుఁ డెదుర్కొని సవిధిగఁ
బరమమునంబునను నర్ఘ్యపాద్యము లిడి ము
ద్భరమునఁ బూజలు సలుపుచు
నిరవునకుం దోడుకొనుచు నేగిరి ప్రీతిన్.

ఆంధ్రజయము.

అంతఁ గృష్ణుఁడు వనాంతరమున నొంటిగ నిచ్చమెయిఁ దిరుగుచు భూతవృత్తంబంతయు నిట్టు లాలోచించె, మదీయ దర్శన స్పర్శనాదులను మదీయ సాంగత్యమునను నానంద మనుభవింపఁ గోరి జన్మించిన సాధువుల కోరికలఁ దీర్పను సాధువ్రాతంబునకు బాధలుగావించు నధర్మవర్తనులగు దురాత్ముల దండించి భూభారంబు తగ్గింపనుగదా నే నవతరించితిని. ప్రథమ వయోనటనకాలమందు సాధుపరిత్రాణంబుఁ గావించితి. ఏకారణంబుననైనను మనస్సు గాఢముగ నామీఁద నిలిపినవారు ముక్తులగుదురని గోపికాదుల వృత్తాంతంబున లోకంబున కెఱింగించితి. దుష్టసంహారంబున కంసరారోపణంబునందే కావించి రెండవప్రాయంబునటనంబున ఖలుల నెల్ల నిర్మూలించితి. అనివార్యంబైన కాలంబు బలీయంబనియుఁ గేవల పురుషప్రయత్నం బెట్టివారికైన వ్యర్థంబనియు దైవం బొందఁగలదని ప్రవర్తించువాఁడే సుఖపడుననియు లోకంబున కెఱింగించితి. పెద్దల నడవడిగని సదాచారప్రకారంబు గ్రహింపఁజాలనివారికై నాచార ననుష్ఠానవిధానం బాచార్యుండనై యుపదేశించితి. మఱియు ఫల్గునో

ధర్మముల నెపంబుగఁగొని యోగశాస్త్రంబెల్ల దేశికుఁడనై లోకంబునకు బోధించితి. సాధువులు రక్షితులై సుఖంబున్నవారు, భూభారంబడఁగె. అవతార ప్రయోజనంబెల్లఁ దీరె. ఇఁక నే నీలోకమునుండి చేయఁ దగు కార్యం బేదియు లేదు. స్వస్థానంబుఁ జేరు సమయంబయ్యె. నింద లేక పొందిపోదను లౌకికగాథ పాటింపవలసియున్నది. పాయస లేపనము నాఁడు దుర్వాసుం డిచ్చినట్లుచేసిన శాపమును మూఁడవ క్షయంబునకై మౌనులిచ్చిన శాపశేషంబును గొనసాగఁజేసి వారిని సత్యవచనులఁ జేయుభారం బొందుచున్నది. ఇదియు నాయీవేళ నెరవు పరికించెదఁ గాకయని తెలుపుచుఁ గాలి పాటునఁ బ్రవే లాడించుచుఁ బరుండె. తుంగతునుక బాణంబునకుఁ బూని వేటకై తిరుగు జరుఁడను బోయఁ డొక్కఁడు దూరంబుననుండి కని కదలెడి వ్రేలు మృగంబు చెవియని భ్రమించి బాణంబునవైచి చేరవచ్చి తాను ఛేదించినది మృగంబు గాదనియు శ్రీకృష్ణపాదాంగుష్ఠమనియు నెఱింగి శోకాతిరేకంబున విహ్వలుండై స్వామీ! దేవాదిదేవా! మహానుభావా! పురందర పురహరారవిందాసన ముఖ్యసురవర పూజితంబగు భవదీయ చరణకమలంబును బాణాగ్రంబున నొప్పించిన నాకంటెఁ బాపాత్ముఁ డెవ్వఁడు? ముకుందా! శరణాగతుఁడను, మూఢుఁడను, క్రూరుఁడను, నీచుఁడను. నామహాపరాధంబు దయాపరమూర్తీ! క్షమింపుము. అపూర్ణకుక్షియగు నీదయకు నాయపరాధం బెంతమాత్రము. శరణు శరణు దేవా క్షమింపుము క్షమింపుమని పదంబులవ్రాలి లేవకున్న నతనింగని యోయీ క్షమించితి లెమ్ము. నీకట్టిభ్రాంతి కార్యార్థమై నేనే కల్పించితినని చెప్పి మునివరులెల్లఁ బూజింప తన తేజంబు లోకంబు నిండ నూర్ధ్వంబున కేగుచో దివంబుఁ జేరవచ్చు నమ్మహాతేజోమూర్తిని వసు రుద్ర విశ్వులు సిద్ధ చారణ గంధర్వులు నప్సరలతో నెదుర్కొని కీర్తించిరి. అందుండి భగవంతుఁడు నుగ్రతేజుఁడు ప్రభవుఁడు నవ్యయుఁడు యోగాచార్యుఁడు నగు నారాయణుండు కాంతిపూరంబున నంతరాళంబు నించుచు నప్రమేయంబైన స్వస్థానంబుఁ బ్రాపించె. అవలఁ గృష్ణుఁడు దేవ ఋషి చారణ గంధర్వాప్సర సిద్ధ

సాధ్యులు నతశిరంబులఁ బూజింపఁ బూజితుఁడయ్యె. దేవతలు మునులు గంధర్వు లా యోగుని ఋక్కుల స్తుతించిరి. ఇంద్రుండును నాయనను నభినందించి యిట్లనియె. భగవంతుఁడా! శార్ఙ్గధన్వీ! నమస్కారంబులు నమస్కారంబులు. ధర్మరక్షణార్థంబు భూమిపైఁ దోఁచి దేవశత్రువులైన కంసాదుల వధించి భారతఖ్యయగు భూమిని యథాస్థితి నిలిపితివి. ప్రభూ! దివ్యము నజరము నప్రమేయము దుర్విజ్ఞేయము నాగమగమ్యము ననాదియునగు స్థానంబున కరుగుము. పరిపన్నులగు మానవుల యార్తిని గల్పకల్పంబున నిస్తారించి రక్షింపుము. అని పుష్పవృష్టి గురియించె. అంత నెల్లవారు వినుచుండ సూర్యమండలంబునుండి యొకధ్వని వినవచ్చె. దేవతలారా! నేను భూమియందుఁ జతుర్భుజుండనై జనించుట వర్తించుట లోనగు మదీయ చరిత్రంబులు శ్రద్ధాభక్తులతో స్మరించుచు మద్దివ్యరూపంబు నర్చించు సాధువులయందు నే ననురాగయుక్తుఁడనై వసింతును. అను పలుకులు విని దేవతలు ఋషులు నిర్భరానందమునఁ బొంది ముకుంద చరణారవింద మిళిందంబులైన డెందంబుల గోవిందు ముకుందుఁ గీర్తించుచుఁ దమ తమ మందిరంబుల కరిగిరి.

కావున నగాధాపార సంసారపారావారంబున మగ్నులై భగ్నాశులై యుద్విగ్నులై ధర్మకామార్థ లగ్న చిత్తులైనవారికి నిరపాయంబైన తరణోపాయంబు భగవచ్చరణారవిందసమాశ్రయం బొండె యగు. తపోయోగాదులు సాపాయంబులు. వివిధవ్యాధులచేఁ గామక్రోధాద్యాధులచే సర్వదాబాధితంబగుచు దుర్బలంబయిన యీ శరీరంబుచే నిక్కాలంబునఁ దపోయోగాదులనే ముక్తి సాధింతుననుట మోడకు బండగట్టుకొని సముద్రము నీదఁగోరుటయే. కామక్రోధ ధ్వజంబు విచ్చలవిడి విజృంభించి యెగురుచుండు నిక్కాలంబున దుష్కరంబయిన జితేంద్రియత దుస్సాధం బననేల యసాధ్యంబయి యుండుటఁ జేసి తపోయోగాదుల యతిక్రమించి సమ్మహిమ లభింపనది యహంకారకారణంబై కామసంతర్పణమునకో క్రోధదాస్యంబునకో వినియోగపడుట సిద్ధంబు. కావుననే పెద్దలు మోక్షసాధనం

బులందెల్ల భక్తియే గరీయంబని వాక్రోనిరి. ఈ భక్తియు తైలధారవలె నవిచ్ఛిన్నంబుగ నైనఁ గాక సద్యఃఫలంబొసంగఁ జాలదు. నిరంతర వ్యవహార తంత్రతంతునిబద్ధబుద్ధులైనవారికి సర్వకాలసర్వావస్థల సత్త్రి భగవచ్చింతన లభించుట దుర్లభంబు. కావున నొక్కసారి స్వామీ నీ వాఁడ నన్ను రక్షింపుమని మనసారఁ బ్రార్థించువాని కభయం బొసంగుట నావ్రతమనియు స్వామిచే వ్రాసిన వానిని నేను జేఁ విడు వను. వానియందు దోషమున్నను నాకది గ్రాహ్యము కాదు. కావున వేలువేలు దైవములకై పరువులెత్తక యితరోపాయములెల్ల వీడి నన్నొకనినే శరణుపొందితివేని నీకు మోక్షమిచ్చెద నన్న భగవద్వాక్యములు స్మరించి నిర్వంచనముగా నట్లాచరించి సంసారంబునుండి తరించుట యుత్తమపురుషార్థంబు. అనేక సహస్రజన్మ పరిణామంబు బహుకష్టసాధ్యంబు దుర్లభంబునైన మనుష్యదేహంబు సంపాదించి యది యెట్టులబ్ధ మేలలబ్ధము దానిని సద్వినియోగపఱుచు టెట్టులని యాలోచింపక పశుపక్ష్యాదులవలె శిశ్నోదర పరాయణత్వంబున మెలంగువారు మిగుల శోచనీయులు. కావునఁ బరమదయాళుండును సౌశీల్య వాత్సల్య సౌహార్దాద్యనంత కల్యాణగుణవిశిష్టుండునైన భగవంతుఁడే రక్షకుఁడని నమ్మి సన్యస్త సమస్తభరుఁడై దేహాత్మాభిమానంబును స్వతంత్రాభిమానంబును వదలి లోకతంత్రంబున వర్తించువాఁడు ధన్యుఁడు లోకైకమాన్యుఁడు. సమస్త సన్మంగళాని భవంతు.

ఉ. పావనమైన యీచరిత భక్తియు శ్రద్ధయు నిల్కడఁ బొంద స
ద్భావముతోడుతం జదువు పంచజనుండు సురేంద్రభాత్మ సం
భావితమున్ మునీంద్రజన వర్ణితమున్ జపమంత్రతంత్ర ని
ష్ఠావిభవాది దుర్లభము శాశ్వతసౌఖ్యముఁ గాంచుఁ గ్రక్కునన్.

క. సంసారరూపమృత్యు
ఘోరంసారపరతంత్రబుద్ధి గలిగినవారిన్.
కంసారి పదసరోరు
హంసాత్మతఁ గాంచుఁ జెందెడి రాముఁ గొలుచున్.

సీ. దానంబు సేయంగ ధనములు లేవని
వెత నొందఁబోకుఁడీ వెఱ్ఱులార
మనసు నిల్వని యోగమును సాధనము సేయ
నని దుఃఖపడకుఁడీ యజ్ఞులార
దేహ మస్వస్థంబు తీర్థయాత్రల కని
మదిఁ గుందఁబోకుఁడీ మందులార!
అధ్యయనము సేయ నధికారి గానని
యంగలార్పకుఁడు మూఢాత్ములార
గీ. జపము లేటికి నోయథాజాతులార!
చేయ నేటికిఁ దపము నైర్ధేయులార!
రామ! కృష్ణ! యటంచుఁ గీర్తనము సేయ
నన్ని చేసిన ఫలమబ్బు నన్నలార.
సీ. పుచ్చిన పోఁకైన వెచ్చింపఁబని లేదు
వాకిలి దాఁటెడి పనియు లేదు
కదలక కూర్చుండ కష్టంబునుం లేదు
శ్వాసంబుఁ బిగబట్టు చావు లేదు
బుడికోళ్ళవలె నీట మునుఁగు కార్యము లేదు
నోరెండ వల్లించు తీరు లేదు
పొగ సోఁకి కన్నులు పోవెడిపని లేదు
కసువుగాల్చి శ్రమంబు పడఁగ లేదు
గీ. పరుల సాహాయ్యంబుఁ గోరుచు వారి వెన్కఁ
బరువుపాఱఁగఁ బని లేదు భ్రాతలార!
నాల్క మీసొత్తు రెండు వర్ణములు పల్క
ముక్తి కన్యక మీసొత్తు పుణ్యులార!
సీ. ఆటఁగాఁజెడి బాలలార! మీ బొమ్మల
హరిపేరఁ బిల్వుఁడీ సార్థమునను
గాంతుని వరియించు కన్యకలార! శ్రీ
పతిని గామింపుఁడీ భర్తగాఁగ

బతిసేవచేసెడి సతులార ! మీసేవ
        కృష్ణసేవయటంచు నెంచరమ్మ
తనయుని నాడించు తల్లులారా ! వాఁడె
        శ్రీకృష్ణుఁడని యాదరింపరమ్మ
గీ. భర్తలకు ద్రోహమొంచి పాపంబుచేసి
    వారి యాయువు మ్రింగిన వనితలార !
    యతులపోలిక వ్రతమూని హరిని సతము
    కీర్తనముసేయ ముక్తి తంగేటిజున్ను,
సీ. కామంబు మీయందు ఘనముఁగ యుండెనా
        గోపవధూమణుల్ గుఱుతు మీకు
    క్రోధంబు మీయందుఁ గొనసాగు చుండెనా
        శిశుపాలుఁ గొనుడు దేశికునిగాఁగ
    దారిద్ర్య మింటను దట్టముట్టాడెనా
        యల కుచేలునిఁ గనుఁ డన్నఁగాఁగ
    ద్రోహంబు మీయందు దోహద మొందెనా
        పూతన నెంచుఁడీ మాత గాఁగ
గీ. ద్వేషబుద్ధియు మీయందు విస్తరింపఁ
    గడఁగుడీ సేయ ఘంటికాకర్ణుభంగి
    హరికి వినియోగమును జేయ నవగుణంబె
    మేటి సద్గుణముగు చాల మేలుదెచ్చు.
చ. హరికి నివేదితంబు, మరితోపహారంబుఁ, బవిత్రముఁ, యశ
    స్కరమును, దుష్టిపుష్టి శుభకారణముఁ, సుముదావహంబు, శ్రీ
    కర, మపవర్గదాయకముఁ గాంతు గ్రహింపరె యాప్రసాదముఁ
    నిరయమఃత్రోవఁ బోవ మది నిష్టములేని సమస్త సజ్జనుల్ !
    తే. ఎంతగాలించి శోధింపఁ గృష్ణచరిత
        గొల్లపిల్లల సరిగ రారెల్లవారు
        రామకథ యెంతయును విమర్శనముసేయ
        గాలికి జనించు కపికన్న ఘనుఁడు లేఁడు.

చ. మరలి చనుండ టన్నసుడి మానక లోపడి యజ్ఞవాటికై
యరగిన బ్రాహ్మణీమణులె యారయ శ్రేష్ఠలొ, పోమటంచుఁ ద
చ్చరణ సరోజసేవకయి సంభ్రమ మొందిన గోపకన్యలే
గురుతరలో మనీషగలకొమ్మలు చెప్పుఁడు తారతమ్యముల్.

చ. మగలును బంధువుల్ సతులు మానుఁడటంచనఁ గ్రోచిపుచ్చి బల్
తెగువను జన్నగొల్లెతలె తెంపరికత్తెలొ, నైజలజ్జలన్
బగటను నోడివారు గనువారిని యెంచక కొల్లపెట్టి బ
త్తిగ నిలబడ్డ కన్యకలొ ? చెప్పుఁడు భావము తెల్వి గల్గినన్.

చ. తరుణులు నీచజన్మలని తర్కము సేయు మహాత్ములార ! గో
పరమణు లల్లపుత్తెనయుఁ బాండవపత్ని నిషాది బ్రాహ్మణుల్
దరుణులు గారొ వారలకుఁ దార్కొనదో యపవర్గ; మారయన్
బురుషభవంబుకంటె నొకపొల్తిగఁ బుట్టుట మేలు జ్ఞానికిన్.

సీ. మనమునందైన మీతనయునిగా నెంచి
చన్నుఁ బాలిచ్చెడి చనవుగలదె ?
మచ్చికఁ జనుచేపఁ గ్రుచ్చి కౌఁగిటనొత్తి
యద్దుముద్దాడు భాగ్యంబు గలదె ?
కలనైన హరిని మీ కాంతునిఁగా నిష్ట
గతుల రమించు సౌఖ్యంబు గలదె ?
స్వప్నమందైనను సర్వస్వతంత్రత
సరసనిల్చెడి యదృష్టంబు గలదె ?

తే. పురుషతాజ్ఞానమే మీకు హరికి నడుమ
దయ్యపుపట్టుల నిల్చి భేదంబుసేయు
వత్సలతయు దాంపత్యంబు ప్రకృతిసిద్ధ
మతివ కదిమీకు నరులార ! యరిది సుంపు.

ఆ. గరళమెంతొ చెట్ట గరళంబుకన్నను
బెట్టయంత్రము కావు మట్టివాని
రక్తి హరి కొసంగి ముక్తిని గైకొన్న
యతివలార యెంత చతురమతులొ,

సీ. కర్మయోగియటంచు ఖ్యాతుఁడౌ జనకుండు
 భార్యను విడిచెనే భ్రాతలార !
వనవాసు లగుచును వర్తిల్లు మునివరుల్
 భార్యల విడిచిరే యార్యులార
రాజయోగులకును భార్యాత్యాగ మొందైన
 విధియింపఁబడియెనే పెద్దలార
ప్రహ్లాద ఫల్గున బల్యంబరీషులు
 భార్యల విడిచిరే ప్రాజ్ఞులార
గీ. మీరు పతితులైన మిమ్ముద్ధరించును
నాలు శీలవతిగఁ గాంతనేని
శీలవతిగఁగాక చెడిపయ యగునేని
ముక్తిఁ గూర్చు మది విరక్తిఁ గూర్చి.
క. కర్మస్వరూప సంచ్యుతి
ధర్మం బని కృష్ణుఁ డెంచుఁ దత్త్వం బనెనే ?
ధర్మము ఫలసంత్యాగము
కర్మతరం బదియె సుంహ సకలజనులకున్.
గీ. బ్రహ్మచారికంటె వనవాసికంటెను
జ్ఞానికంటె గేస్తు సదయుఁ డరయ
వానియందె ప్రేమ వర్తిల్లు బహురీతి
స్వాత్మరతులు మువ్వు రల్లవారు.
గీ. తమశుభంబును మాత్రమె తలఁచుచుంద్రు
పరుల కుపకారమును జేయు సరణిలేను
పరుల యుపకార మాశించి బ్రతుకుచుంద్రు
ధరణిని గృహస్థు విడిచినతక్కువారు.
క. భగవంతుం డిరు తెగలై
జగముగను దదాత్మగాఁగ సంశోభించున్
జగతీజనసేవావిధి
దిగ విడుచుట పాడిగాదు ధీమంతులకున్.

గీ. తాముగా ఋణబంధముల్ దలఁగుదనుక
నేకపత్నీవ్రతుండయి చెలిమిఁ గనుచుఁ
గాపురాసుండుగాఁక యఖండభక్తి
పథచరిష్ణుతఁ గనుట శుభప్రదంబు.

సీ. జానకీరామ లక్ష్మణదివ్యమణులకు
నుదిరి బంగరుగుట్ట యొంటిమిట్ట
సాధుమందారమా సంజీవరాయుని
కొప్పించనెట్ట మా యొంటిమిట్ట
భక్తాగ్రగణ్యులౌ పరమసాధువు లుండ
యోగ్యమౌ మెట్ట మా యొంటిమిట్ట
భవ్యచరిత్రులౌ కవిచంద్రకోటికి
నుదయించుమిట్ట మా యొంటిమిట్ట

గీ. ఉగ్రశీలురకును శెట్ట యొంటిమిట్ట
యొంటితనమునకును హట్ట యొంటిమిట్ట
యొఱపుఁబున్నెంపుఁ బూఁబుట్ట యొంటిమిట్ట
యురవు ధర్మాళి కసకట్ట యొంటిమిట్ట.

చ. అవనిని క్షీరవార్ధియను ఖ్యాతివహించెను పోతరాజ భా
గవత సుధాఘటంబునకుఁ గ్రమ్మఱ నయ్యలరాజవంశ్య స
త్కవివరపాళి నిల్వఁగను గల్పధరారుహమన్న సత్ప్రథన్
దవిలిన యొంటిమిట్టకును దక్కపురంబులు సాటి యెట్లగున్.

సీ. ఓ రాఘవా యన్న నోహో యనుచు వచ్చు
రా యొంటిమిట్ట శ్రీరాముఁ డొకఁడె
అన్నా యనుచుఁబిల్వ నాఁ యని బదులాడు
తల్లి మాయూరి సీతమ్మ యొకతె
అన్నా యటన్న నేమన్నా యనుచు, బల్కు
గాదిలితోడు లక్ష్మణుఁ డొకండె
ఏమయ్యా రావునా నిదిగో వచ్చితి నను
రాయఁడు సంజీవరాయఁ డొకఁడె

గీ. ప్రణవమునఁగల మూఁడక్కరముల కెనయు
మూఁడు మూర్తుల ధరియించి మ్రొక్కు భక్త
కోటికిని దారకంబయి కూర్చుచున్న
రామచంద్రుఁడె సర్వదా రక్షకుండు.

తే. అరయ నామ్నాయబద్ధులౌ నార్యులిచటఁ
వేదమూర్తిని గొలుచుట వింతయగునె?
వేదబాహ్యులు మ్లేచ్ఛులు విదితభక్తిఁ
గొలుతు రీ యొంటిమిట్ట రఘుప్రవీరు.

ఉ. నేరను గుళ్ళుగట్టఁగను, నేరను గోపురముల్ ఘటింపఁగా
నేరను భూరిదానముల నీకయి సల్పఁగ రిక్తహస్తుఁడన్
గూరిమి నేయు దాస్యమునకుం దనువున్ మది నప్పగించితిన్.
నేరము లెంచఁబోక దయ నీరజనేత్ర! పరిగ్రహింపవే.

ఉ. లోకులుఁ బండితాగ్రణు లలోభమనస్కత వీని నాంధ్రవా
ల్మీకి యటంచుఁ బిల్వ నది మిథ్యగఁగాక యథార్థమౌటకై
శ్రీకర రాజయోగమును జేకుఱఁ జేసిన రామమూర్తి మా
యేకశిలావిహారి నను నేల స్వకింకరుఁగా గ్రహింపఁడో.

గీ. తానె బోధకుఁడయి కవిత్వంబు నేర్పె
తానె యాచార్యుఁ డగుచుఁ దత్త్వంబుఁ గఱపె
తానె గురుఁడయి యోగపద్ధతులఁ దెలిపె
ధరణి శ్రీరాముఁడే నాకుఁ బరమగురువు.

గీ. ఆపదలవేళ దాతయై యాదరించెఁ
గష్టవేళల నేతయై ఘనతఁగూర్చె
నన్నివేళలఁ దోడయి యుంటిబిరుగు
రామచంద్రుండె సర్వదా రక్షకుండు.

క. పరమేష్టదైవతం బని
గురుఁ డనుచుం దండ్రియంచుఁ గొడుకంచును నా
పరమప్రియుఁడని హితుఁడని
కరమున్ భజియింతు రాముఁ గరుణాధామున్.

శా. ధ్యేయుండిష్టుఁడు రామచంద్రుఁడని ప్రార్థింపంగఁ గృత్యాది నీ
వోయారంబుగ వేఁడుకొందుచును రావో నిల్వవో ముంగలన్
జేయం జేసితి నీచరిత్రమిది నాచే బాలగోపాలకృ
ష్ణా! యీనాకృతిఁగొమ్ము రాధికబలెన్ సంపూర్ణ రాగంబునన్.

క. వందనము కృష్ణమూర్తికి
వందనములు నందుమంద వనజాక్షులకున్
వందనము భక్తకోటికి
వందనములు దీనిఁ జదువువారల కెల్లన్.

గద్యము.

శ్రీ రామచంద్ర
చరణారవింద మిళిందా
యమాన మానసత్వ మహావై
భవ వావిలికొలను రామచంద్రరాయ
తనూభవ సుజనవిధేయ సుబ్బరాయ నామధేయ
ప్రణీతంబైన శ్రీ కృష్ణలీలామృతం బను
మహా వచన ప్రబంధమున భవ
తారకలీల యను తృతీయ
చుళుకము సర్వము
సంపూర్ణము.

శ్రీరామార్పణమస్తు.
ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

